అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శనివారం 08-02-2025
సంపుటి : 11 సంచిక : 39 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



ఎట్టకేలకు పావు శాతం వడ్డీ కోత

రెపోరేటును తగ్గించిన ఆర్బీఐ

ఐదేండ్లలో తొలిసారి...ముగిసిన ఎంపీసీ భేటీ

6.4 శాతం వృద్ధి అంచనా : నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

వివరాలు 15లో



మహారాష్ట్రలో 39 లక్షల ఓట్లు ఎక్కడివి ?

నాలుగున్నరేండ్లలో 32 లక్షల ఓటర్ల నమోదు

కేవలం ఐదు నెలల్లోనే 7 లక్షల ఓట్లు ఎలా ..!

ఓటర్ల జాబితాల్లో భారీగా అవకతవకలు : రాహుల్

వివరాలు 3లో

పోరాటం కొనసాగిస్తా
మరోసారి గెలిపించండి

ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీఅభ్యర్థిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి నామినేషన్ దాఖలు





ఉపాధ్యాయ అధ్యాపక సంఘాలు బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి

వేలాది మందితో నల్లగొండలో భారీ ర్యాలీ

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ పత్రాలను నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠికి అందజేశారు. నామినేషన్ దాఖలు చేయడానికి ముందు నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు వేలాది మంది ...8లో

ఎమ్మెల్సీ ఎన్నికలకు 43మంది నామినేషన్లు 8లో..

ఎట్టకేలకు కొత్త రేషన్‌కార్డులు

మీ సేవా ద్వారా దరఖాస్తుల స్వీకరణ | పాతకార్డుల్లో మార్పులు చేర్పులు కూడా..

- ప్రస్తుతం ఉన్న తెల్ల కార్డులు 89,21,907
- కొత్తగా 10 లక్షల దరఖాస్తులు వస్తాయని అంచనా
- బియ్యంతో పాటు ఇతర నిత్యావసరాలు ఇవ్వాలని డిమాండ్లు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎట్టకేలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించి మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు పౌరసరఫరాలశాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ శుక్రవారం ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (ఈఎస్‌డి) కమిషనర్‌కు లేఖ రాశారు. కొత్త రేషన్ కార్డులతో పాటు ప్రస్తుత రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకొనేందుకు కూడా అవకాశం కల్పించాలని ఆ లేఖలో కోరారు. ఇవే అంశాలను మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఈ సిఫార్సులకు జనవరి 4వ తేదీ జరిగిన రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కొత్త రేషన్‌కార్డుల విధివిధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. ఆ మేరకు మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరించేందుకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేసింది. మీ-సేవా కేంద్రాలకు అవసరమైన వెబ్ సర్వీసుల్ని అందించాలని నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌కు అదే లేఖలో పేర్కొన్నారు.

ఆరు గ్యారంటీల్లో భాగంగా కొత్త రేషన్ కార్డులను అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. గతేడాది ప్రజాపాలనలోనూ మిగిలిన హామీలతో పాటు కొత్త రేషన్‌కార్డుల దరఖాస్తులనూ స్వీకరించారు. అయితే అప్పటికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులపై నిర్ణయం తీసుకోలేదు. అయితే స్వీకరించిన దరఖాస్తుల్ని పరిగణలోకి తీసుకుంటామని మంత్రులు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 89,21,907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. కొత్తగా మరో 10 లక్షల తెల్లరేషన్ కార్డులు అవసరమవుతాయనీ, దీనివల్ల మరో 31 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం వద్ద 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. పదేండ్లుగా అదనంగా పేర్లను చేర్చుకునేందుకు అవకాశమివ్వకపోవడంతో ఇవి పేరుకుపోయాయి. 2014కు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో 91,68,231 రేషన్ కార్డులుండగా, 3.38 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ నుంచి తరలి వెళ్లిన వారికి సంబంధించి 2,46,231 కార్డులు రద్దయ్యాయి. దీంతో రాష్ట్రంలో 89,21,907 తెల్ల రేషన్ కార్డుల ద్వారా 2.7 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారు.

2016 నుంచి 2023 వరకు కొత్తగా 6,47,479 ఆహార భద్రతా కార్డులను మంజూరు చేయగా అదనంగా 20,69,000 మందికి లబ్ధి చేకూరింది. అదే సమయంలో 19 లక్షల మంది లబ్ధిదారులను అనర్హులుగా గుర్తించి 5,98,000 ఆహార భద్రతా కార్డులను తొలగించారు. దీంతో 10 ఏండ్లలో నికరంగా మంజూరు చేసిన కార్డుల సంఖ్య 49 వేలు మాత్రమే. వీటిని కలుపుకుని మొత్తం 89.95 లక్షల తెల్ల రేషన్ కార్డులతో 2.81 కోట్ల మంది లబ్ధిదారులు ప్రస్తుతం ఉన్నారు.

రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ ...8లో

క్యాబినెట్ విస్తరణ లేనట్టే!

అధిష్టానానిదే నిర్ణయం

- నాకు, రాహుల్‌గాంధీకి మధ్య గ్యాప్ లేదు : ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మంత్రి వర్గంలో ఎవరెవరుండాలో అధిష్టానానిదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం అక్కడి మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పలు అంశాలపై మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ కోసం తాను ఎవరి పేర్లు ప్రతిపాదించడం లేదని తెలిపారు. ప్రభుత్వం, పార్టీ నిర్ణయాలు అధిష్టానం దష్టిలో ఉంటాయని, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడమంటూ ఉండదని స్పష్టం చేశారు. పీసీసీ కార్యవర్గం కూర్పు ఓ కొలిక్కి వచ్చిందనీ, ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటిస్తామని అన్నారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని సమస్యలకు తనకు ఉన్న అవకాశం మేరకు శాశ్వత పరిష్కారం దిశగా పని ...8లో

బాలికలకేదీ రక్ష..?





రంగారెడ్డి జిల్లాలో మానవ మృగాలు

ముగ్గురు బాలికలపై లైంగికదాడులు

నార్సింగి పీఎస్ పరిధిలో సామూహిక లైంగికదాడి

ఇబ్రహీంపట్నం లయోలా మోడల్ స్కూల్‌లో విద్యార్థినిపై ప్రిన్సిపాల్ ఘాతుకం

మంచాలలో చిన్నారిపై వ్యాన్ డ్రైవర్ అసభ్య ప్రవర్తన

ఆలస్యంగా వెలుగులోకి ఘటనలు...నిందితులపై ఫోక్సో కేసు నమోదు, అరెస్ట్

స్కూల్స్ వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన

నవతెలంగాణ-గండిపేట్, ఇబ్రహీంపట్నం, మంచాల, శంషాబాద్

మానవ మృగాలు రెచ్చిపోయాయి.. విచక్షణ మరిచి చిన్నారులపై పాశావికంగా లైంగికదాడులు చేశాయి. ప్రతిఘటించలేని స్థితిలో అమాయక ఆ బాలికలు దుండగుల చేతిలో చితికిపోయారు. ఓ ఘటనలో విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడే కామాంధుడిగా మారితే.. మరో ఘటనలో క్షేమంగా ఇంటికి చేర్చే డ్రైవరే చిన్నారిపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. మరో ఘటనలో బాలికపై ఐదుగురు దుండగులు సామూహిక లైంగికదాడి చేశారు. ఈ దారుణాలు రంగారెడ్డి జిల్లాలో ...6లో

ఫార్మా గ్రామాల్లో మళ్లీ ఉద్రిక్తత

ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూ సర్వే చేపట్టిన అధికారులు

- అడ్డుకున్న రోటిబండ తండా గ్రామస్తులు
- రైతులను కట్టడి చేసిన పోలీసులు
- లగచర్ల, రోటిబండ తండాల్లో భారీగా బలగాల మోహరింపు
- పోలీసుల పహారాలో సర్వే
- ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇవ్వబోమంటున్న రైతులు



నవతెలంగాణ-కొడంగల్

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని ఫార్మా గ్రామాల్లో మళ్లీ ఉద్రిక్తత నెలకొంది. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూ సర్వే చేపట్టేందుకు వచ్చిన అధికారులను రోటిబండ తండా రైతులు అడ్డుకున్నారు. ప్లకార్డులు పట్టుకొని భూమి సర్వేను అడ్డుకునే ప్రయత్నం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రైతుల అనుమతి లేకుండా పొలాల్లో సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. వీరిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీస్ పహారా మధ్య అధికారులు సర్వే కొనసాగించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే...కొడంగల్ నియోజక వర్గంలోని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటిబండా తండా, పులిచర్లకుంట తండాలో ఫార్మాసిటీ ఏర్పాటు కోసం దాదాపు 1300 ఎకరాల భూమి సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడు నెలల కిందట ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టగా... 15లో

పోలవరం ముంపులో
గోదారి దేవరలు

ఇది రేవు కథకాదు..జీవన వ్యథ

ప్రాజెక్టు పూర్తయితే 2వేలకుపైగా మత్స్యకారుల కుటుంబాలు చిన్నాభిన్నం

చేపల వేటను వదిలి రోడ్డున పడాల్సిందే

మరో పని తెలియక భవిష్యత్‌పై ఆందోళన

ఇప్పటికే తెలుగు ప్రభుత్వాల చిన్నచూపుతో బతుకులు దుర్భరం

ప్రత్యామ్నాయ పనులు చూపిస్తారనే ఆశ లేదంటూ ఆవేదన


"గోదావరి ఇసుక తిన్నెల్లో జీవనం సాగిస్తున్న వారికి పోలవరం భయం పట్టుకుంది. ప్రాజెక్టు పూర్తయితే బ్యాక్‌వాటర్ ఎఫెక్ట్‌తో వృత్తిని వదులుకొని 'ఒడ్డున పడిన చేపల్లా విలవిల్లాడాల్సిన' దుస్థితి నెలకొంది. కారుచీకట్లో వలలు వేస్తూ.. బతుకు నావ నడుపుతున్న మత్స్యకారులు భవిష్యత్ ఊహకొస్తే భయాందోళన చెందుతున్నారు. కరెంట్ లేకున్నా.. సెల్‌ఫోన్ సిగ్నల్ రాకున్నా.. కుటుంబాలకు దూరంగా గోదారి అంచున గుడిసెల్లో ఉంటున్నా.. వచ్చిన, నచ్చిన వృత్తి చేస్తున్నామన్న కాస్త సంతృప్తిని కూడా పోలవరం ముంపు కలవరపరుస్తోంది. గోదారి దేవరల వ్యథ వింటే గుండె తరుక్కుపోతోంది."

భద్రాచలం సరిహద్దు కాపవరం రేవు నుంచి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి

గోదావరి రేవే తమ ఇల్లూ వాకిలిగా.. ఆస్తిపాస్తులుగా.. ఇసుక తిన్నెల్లోని గుడిసెల్లో జీవించే దేవరల చుట్టూ పోలవరం ముంపు కలవరం అలుముకుంది. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. చలికి వణుకుతూ.. వృత్తిపై మక్కువతో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారుల జీవనం సందిగ్ధంలో పడింది. తెలంగాణ- ఆంధ్రా సరిహద్దు ప్రాంతాలు బూర్గంపాడు, నెల్లిపాక, మణుగూరు, చర్ల, భద్రాచలం, కొండాయిగూడెం, తోటపల్లి, కుక్కునూరు, కూనవరం, వడ్డెగూడెం, శ్రీరాంగిరి, జీడిగుప్ప, పాపికొండలు, సింగనపల్లి, పేరూరు, పోలవరం తదితర ప్రాంతాల్లోని రేవుల్లో జీవించే చేపలు పట్టేవారు భవిష్యత్‌ను తలచుకొని తల్లడిల్లుతున్నారు. ఒకప్పుడు వర్షాకాలంలో రెండు, మూడు నెలలు మినహా మిగిలిన ఏడాదంతా గోదావరి ఒడిలో వేట సాగించిన వీరంతా పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో ఇప్పుడు ఐదారు నెలలు మాత్రమే రేవును అట్టిపెట్టుకొని ఉంటున్నారు.

వ్యథలెన్ని ఉన్నా.. వృత్తిలోనే సంతృప్తి..

గోదావరి రేవులో జీవిస్తున్న సుమారు రెండువేలకు పైగా మత్స్యకార కుటుంబాల జీవనయానం తెలంగాణ- ఆంధ్రా ప్రభుత్వాలకు పట్టడం లేదు. ఇక కేంద్రానికి వీరి ఊసే ఉండదు. గోదారి ఒడ్డున అక్కడో నాలుగు.. ఇక్కడో నాలుగు గుడిసెలు.. వేసుకుని పొద్దుమాపెరుగక చేపల వేట సాగిస్తున్నారు. కరెంటు లేక సోలార్ లైట్, అదీ లేకుంటే దీపపు బుడ్డను వెలిగించుకొని.. మాటైనా.. మంచైనా ఆ నాలుగు కుటుంబాలే పంచుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. సాంకేతిక సాధనాలు ఇంత విస్తృతమైనా



వీరికి మాత్రం సెల్‌ఫోన్ సిగ్నలే అందదు. సెలవు రోజు కుటుంబ సభ్యులు వస్తే వారితో రేవులో ఆనందంగా గడపటమే వీరికి తెలిసిన సరదా. తినడానికి తెచ్చుకోవడానికి పదుల కి.మీ నడిచి వెళ్లాల్సిందే. పాలు, కూరగాయలు వంటి నిత్యావసర వస్తువులను చేపల కొనుగోలుదారు తీసుకొస్తారు. రాత్రిపూట విషపురుగులు కుడితే వైద్యం చేయించుకునే దిక్కు కూడా ఉండదు. గుండెపోటు వంటి ప్రాణాపాయ జబ్బులకు సకాలంలో వైద్యం అందక ప్రాణాలు విడిచిన వారూ అనేక మంది ఉన్నారు. ఇన్ని ఒడిదొడుకుల మధ్య కూడా వీరు వంశపారంపర్యంగా వస్తున్న చేపల వేటను వదులుకోవడం లేదు. ఏనాడూ వీరి బాగోగులను పట్టించుకోని ప్రభుత్వాలు.. వృత్తిలోనే సంతృప్తిని వెతుక్కుంటున్న వీరి బతుకులను పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంచేందుకు సమాయత్తం అవటం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది.

వంతుల వారీగా వేట..

గోదారి రేవులో మత్స్యకారుల వేట వంతుల వారీగా సాగుతోంది. పరస్పరం సహకరించుకుంటూ చేపల ...15లో



ఎస్సీవర్గీకరణతో ఎవరికీ అన్యాయం జరగదు

ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణతో ఎవరికీ అన్యాయం జరగదని ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ వెల్లడించారు. అయితే ఇంకెవరికీ న్యాయం జరగదని అభిప్రాయపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం 2011 జనాభా లెక్కల ప్రకారం తీసుకున్నట్టు తెలిపారు. మాలలతో పోల్చితే మాదిగల జనాభా రెండింతలు ఉందని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఏకసభ్య కమిషన్ వేసి నివేదిక ఆధారంగా మూడు గ్రూపులు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో విడిపోయాక కొన్ని కులాలు తెలంగాణలో లేవన్నారు. అందువల్ల మూడూ మూడు గ్రూపులు మాత్రమే చేసిందన్నారు. మూడు గ్రూప్‌లను కుదించేందుకు భావస్వరూప్యతా, సంప్రదాయాలు కలగాల్సిన కులాలను ఒక్కటి చేశారని తెలిపారు. ఏ కులం కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.

భారతీయులకు అమెరికా అన్యాయం



కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆందోళన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అమెరికా నుంచి భారత పౌరులను నిర్దాక్షిణ్యంగా బేడీలు వేసి బలవంతంగా తరలిస్తుండటంతో విదేశాంగ మంత్రిత్వ శాఖ వైఫల్యం, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ...శుక్రవారం గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, నాంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి ఫిరోజ్‌ఖాన్ మాజీ ఎంపీ వీహెచ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు బేడీలు వేసుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమెరికాకు గులాంగిరి బంద్ ఖరో అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత పౌరులకు బేడీలు వేసి పంపిస్తున్నా... ప్రధాని మోడీలో ఎలాంటి చలనం లేదని విమర్శించారు. అమెరికాలో భారతీయులను అక్రమ వలసదారులుగా పేర్కొంటూ ట్రంప్ ప్రభుత్వం అమానవీయంగా, అవమానకరంగా కాళ్లకు, చేతులకు బేడీలు వేసి ఇండియాకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ. సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ రావు తదితరులు ఉన్నారు.

బీజేపీపై ఆరోపణలకు ఆధారాలు ఇవ్వండి

- కేజ్రీవాల్‌కు ఏసీబీ నోటీసులు

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆప్ అభ్యర్థులకు బీజేపీ లంచం ఇవ్వడానికి ప్రయత్నించిందనే ఆరోపణలకు సంబంధించిన వివరాలు, ఆధారాలు ఇవ్వాలని కేజ్రీవాల్‌ను ఢిల్లీ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆదేశించింది. ఈ మేరకు శుక్రవారం కేజ్రీవాల్‌కు లీగల్ నోటీసు జారీ చేసింది. ఢిల్లీ ఎన్నికల ఫలితాల వెల్లడికి ఒక రోజు ముందు ఈ నోటీసు జారీ చేయడం గమనార్హం. 16 మంది ఆప్ అభ్యర్థులకు పార్టీ మారడానికి బీజేపీ లంచం ఆశ చూపిందని ఆరోపిస్తూ ఎక్స్‌లో కేజ్రీవాల్ చేసిన పోస్టును నోటీసుల్లో ఏసీబీ ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఈ పోస్టును కేజ్రీవాల్ స్వయంగా చేశారా..లేదా అనే విషయాన్ని ధృవీకరించాలని, ఈ ఆరోపణలపై వివరణాత్మక సమాచారాన్ని అందించాలని నోటీసుల్లో ఏసీబీ స్పష్టంగా కోరింది. అలాగే ఫోన్స్ కాల్స్ అందుకున్న 16 మంది అభ్యర్థుల పేర్లు, వారిని సంప్రదించిన వారి ఫోన్ నంబర్లు, ఈ ఆరోపణలను ధ్రువీకరించడానికి ఇతర సహాయక ఆధారాలు కూడా ఇవ్వాలని ఏసీబీ కోరింది. అలాగే, ఢిల్లీ ప్రజల్లో భయాందోళనలు, అశాంతి పరిస్థితులు సృష్టించడానికి మీడియా, సోషల్ మీడియాల్లో ఇటువంటి సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై ఎందుకు విచారణ చేయకూడదో వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌ను ఎసిబి కోరింది. ఈ నోటీసుకు స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.కాగా, ఫిరోజ్‌షా రోడ్‌లోని కేజ్రీవాల్ నివాసంలో ఏసీబీ ఈ నోటీసులను జారీ చేసింది. ఈ సమయంలో హైడ్రామా నడిచింది. నోటీసులు జారీ చేయడం కోసం కేజ్రీవాల్ నివాసం వద్దకు ఉదయమే చేరుకున్న ఏసీబీ అధికారులు దాదాపు రెండు గంటల పాటు భవనం బయట ఎదురుచూశారు. తరువాత నోటీసులను అందచేశారు. అయితే ఈ నోటీసుల జారీని ఆప్ తీవ్రంగా ఖండించింది. నోటీసులను 'రాజకీయ ప్రేరేపిత చర్య'గా విమర్శించింది. ఆప్ లీగల్ సెల్ ఛీప్ సంజీవ్ నాసిర్ మాట్లాడుతూ 'ఏసీబీ అధికారులు ప్రారంభంలో ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. అధికారులు వారు ఎందుకొచ్చారో, వారి ఉద్దేశ్యం చెప్పకుండా కేజ్రీవాల్ నివాసం బయట దాదాపు రెండు గంటల సేపు కూర్చున్నారు. తరువాత నోటీసులు జారీ చేశారు' అని తెలిపారు. ఎల్‌జీ కార్యాల యం, బీజేపీ కుమ్మక్కై ఈ డ్రామాను నిర్వహించారని, అధికా రులు ఒత్తిడిలో ఉన్నారని విమర్శిం చారు. ఆప్ రాజ్యసభ సభ్యులు సంజయ్ సింగ్ మాట్లాడుతూ కేజ్రీవాల్ ఆరోపణల ను సమర్థించారు. అలాగే, 'ఈ ఆరోపణల పై తాము ఇప్పటికే ఒక వ్యక్తి ఫోన్ నంబర్ ఇచ్చామని, ఇప్పుడు ఫిర్యాదు కూడా చేశాం. కనీసం ఒక్కరిపైనా అయినా చర్యలు తీసుకోవాలని మేం సవాల్ చేస్తున్నాం' అని అన్నారు.

బీజేపీ సర్కారు విచిత్రాలు

తమకు అనుకూలంగా ఉండే సినిమాలకు అందలం | వ్యతిరేకంగా ఉంటే అధికార బలంతో తొక్కివేత



పదేండ్లలో కాషాయపార్టీకి ప్రచారంలా పని చేసిన పలు చిత్రాలు

వాస్తవాలను వక్రీకరిస్తున్నారు: బాధితులు, మేధావులు, విశ్లేషకులు

న్యూఢిల్లీ : 2002 గుజరాత్ మారణ హోమం.. దాని బాధితులను ఇప్పటికీ వెంటాడుతున్నది. అప్పటి భయానక ఘటనలు వారిని ఇప్పటికీ నిద్ర లేకుండా చేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో సదరు ఘటనను ఆధారంగా చేసుకొని సబర్మతి రిపోర్ట్ అనే ఒక చిత్రం కొన్ని రోజుల క్రితం విడుదలైంది. బీజేపీకి సానుకూలంగా ఉండేలా ఈ చిత్రం కథ నిర్మాణం జరిగింది. దీంతో బీజేపీ ఈ సినిమాకు మంచి ప్రచారాన్ని కల్పించింది. అయితే, ఇదే అంశం ఆధారంగా వచ్చిన కొన్ని చిత్రాలు, డాక్యుమెంటరీలను మాత్రం తొక్కి పెట్టే ప్రయత్నాలను చేసింది. ఈ సినిమాను ప్రధాని మోడీ కోసం పార్లమెంటు భవనంలోని బాలయోగి ఆడిటోరియంలో ప్రదర్శించారు. మోడీతో పాటు కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, అశ్వినీ వైష్ణవ్‌లు ఈ చిత్రాన్ని వీక్షించారు. సినిమాను ప్రశంసిస్తూ ఆ తర్వాత దానికి సంబంధించి మోడీ 'ఎక్స్'లో పోస్ట్ కూడా పెట్టారు. అందరికీ అందుబాటులో ఉండేలా నిజాన్ని బయటకు తీసుకొచ్చారని పేర్కొన్నారు.

హత్య, నిరాశ, ప్రజాస్వామ్య వైఫల్యం, చట్టాన్ని విచ్ఛిన్నం చేసిన పాలన.. ఈ చేదు జ్ఞాపకాలు మాత్రం బాధిత కుటుంబాలను ఇప్పటికీ వెంటాడుతున్నాయి. గతేడాది నవంబర్ 15న ఈ సినిమా విడుదలైంది. గుజరాత్ అల్లర్లు, అప్పటి బీజేపీ ప్రభుత్వం తీరుపై ఒక 'సానుకూల కోణం'లో ఈ సినిమాలో వివరించారు. 2002, ఫిబ్రవరి 27న అయోధ్య నుంచి హిందూ యాత్రికులతో తిరిగి వస్తున్న రైలు గుజరాత్‌లోని పంచమహల్ జిల్లా గోద్రాలో ఆగింది. ఆ సమయంలో స్టేషన్‌లో పని చేస్తున్న ముస్లిం వ్యాపారులకు, సబర్మతి ఎక్స్‌ప్రెస్ లోపల ప్రయాణికులకు మధ్య వాగ్వాదం.. ఆ తర్వాత రైలులోని ఒక కోచ్‌లో మంటలు చెలరేగి 59 మంది మృతి చెందటం.. ఆ తర్వాతి రోజు హిందూత్వ శక్తులు ముస్లింలను టార్గెట్‌గా చేసుకోవటం.. గుజరాత్ అల్లర్లకు దారి తీసింది. ఆ సమయంలో తీవ్ర హింస చెలరేగింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకుంటూ లైంగికదాడులు, దోపిడీలు, హత్యలు చోటు చేసుకున్నాయి. ఈ హింసాకాండ రెండు నెలలకు పైగా సాగింది. ఈ ఘటన జరిగి దాదాపు 23 ఏండ్లు పూర్తవుతున్నా.. అగ్ని ప్రమాదానికి ముందు ఏమి జరిగిందో అనే వివరాలు అస్పష్టంగానే ఉన్నాయి.

ఏడాదికి పైగా ఈ సినిమా గురించి పరిశోధన సాగించామని చిత్ర నిర్మాతలలో ఒకరైన ఏక్తాకపూర్ అన్నారు. అయితే, విమర్శకులతో పాటు చాలా మంది ఈ సినిమాలోని లోపాలను ఎత్తి చూపారు. సబర్మతి రిపోర్ట్‌లో వాస్తవ ఘటనలతో పోలిస్తే అనేక తప్పులున్నా అది విడుదలైందనీ, ఇదే అంశంపై తీసిన ఇతర చిత్రాల విషయంలోనూ ప్రభుత్వం నుంచి అదే తీరు కనబడాల్సిందని గుజరాత్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాజీవ్ షా అన్నారు. ప్రజలు అప్పటి ఘటనకు సంబంధించి నిర్దిష్ట వెర్షన్‌ను చూడాలంటే.. ఇదే అంశంపై రూపొందిన ఇతర చిత్రాల విడుదలకూ అనుమతించాలని ఆయన తెలిపారు.

గత దశాబ్ద కాలంలో బీజేపీకి, కాషాయవాదానికి అనుకూలంగా ఉన్న సినిమాలు చాలా విడుదలయ్యాయి. ఇవి బీజేపీకి ఒక ఎన్నికల ప్రచారంలా పని చేశాయి. కాషాయ జాతీయవాద ఆలోచనలు, పాక్ వ్యతిరేఖ వైఖరి, గాంధీ ద్వేషులను దేశభక్తులుగా చూపెట్టటం, బీజేపీయేతర సంస్థల, ముస్లిం మైనారిటీల గురించి అపోహలను సృష్టించటం వంటివి ఇలాంటి సినిమాల్లో కనిపించాయి. ఉరి: ది సర్జికల్ స్ట్రైక్, యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్, స్వతంత్ర వీర్ సావర్కర్, ది కాశ్మీర్ ఫైల్స్, ది కేరళ స్టోరీ, జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ, ఆర్టికల్ 370, రజాకార్: ది సైలెంట్ జెనోసైడ్ ఆఫ్ హైదరాబాద్, గాంధీ గాడ్సే వంటి చిత్రాల ఈ కోవలోనివేనని విశ్లేషకులు చెప్తున్నారు. వాస్తవ ఘటనల ఆధారంగా అంటూ నిర్మించిన ఈ సినిమాలు ప్రజల మెదళ్లను తీవ్రంగా కలుషితం చేశాయని అప్పటి ఘటనలను ప్రత్యక్షంగా అనుభవించిన కొందరు అంటున్నారు. "ది కాశ్మీర్ ఫైల్స్, ది కేరళ స్టోరీ, ది సబర్మతి ఎక్స్‌ప్రెస్ వంటి సినిమాలు దేని కోసం నిర్మించారో చాలా మందికి తెలుసని నేను భావిస్తున్నాను. వాటి కథనాలు మాత్రమే కాదు.. వాటి శీర్షికలూ ఒకేలా అనిపిస్తాయి" అని 2002నాటి గుజరాత్ హింస నుంచి బయటపడిన ఖైరున్ పఠాన్ అన్నారు.

ఇదే గుజరాత్ అల్లర్లపై ప్రముఖ వార్త సంస్థ బీబీసీ ఒక డాక్యుమెంటరీని రూపొందించింది. అందులో అప్పటి గుజరాత్ సీఎంగా ఉన్న మోడీ పాత్రను విమర్శించేలా కథనం ఉన్నది. వెంటనే అప్రమత్తమైన బీజేపీ సర్కారు.. 2023 జనవరిలో బీబీసీ డాక్యుమెంటరీ ప్రదర్శనన నిలిపివేసింది. అధికార బలాన్ని ఉపయోగించింది. రెండు భాగాల షో అయిన 'ఇండియా: ది మోడీ క్వశ్చన్' మొదటి ఎపిసోడ్‌పై వివాదం చెలరేగింది. అయితే, బీబీసీ డాక్యుమెంటరీ బ్లాక్ అయిన తర్వాత.. అదే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ, ముంబయిలలోని బీబీసీ కార్యాలయాలపై ఆదాయపు పన్ను(ఐటీ) శాఖ దాడులు జరపటం గమనార్హం. ఈ దాడులు మూడ్రోజులు సాగాయి.

2021 అమెజాన్ ప్రైమ్ వీడియో తాండవ్ మతపరమైన మనోభావాలు దెబ్బతీసిందని ఆరోపణలు వచ్చాయి. హిందూ దేవుడు శివుడి వేషంలో ఉన్న నటుడు మహమ్మద్ జీషన్ అయ్యూబ్.. 'ఆజాది' గురించి మాటలు మాట్లాడుతున్న దృశ్యం అనేక ఫిర్యాదులను అందుకున్నది. దీంతో నిర్మాతలు క్షమాపణల చెప్తూ ఒక ప్రకటనను విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సినిమాపై బీజేపీ ఎమ్మెల్యే ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ పార్టీ ఎంపీ ఇంకొకరు అప్పటి కేంద్ర మంత్రి ప్రకాశ్ జవదేకర్‌కు లేఖ రాశారు. షోపై నిషేధం విధించాలన్నారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లన నియంత్రించాలని కోరారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాండవ్ రెండో సీజన్ రాలేకపోయింది.

2002 మత అల్లర్లను చిత్రీకరించటం ద్వారా హిందూ సమాజాన్ని కించపరుస్తున్నారంటూ హిందీ చిత్రం కై పో చేపై కొందరు గుజరాత్ హైకోర్టును 2013లో ఆశ్రయించారు. సెన్సార్ బోర్డు అనుమతిని రద్దు చేయాలని కోరుతూ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు కావటం గమనార్హం. ఇదే గుజరాత్ అల్లర్ల అంశమే ఆధారంగా తెరకెక్కిన చిత్రం పర్జానియా. 2007లో ఇది దేశవ్యాప్తంగా విడుదలైంది. కానీ, మోడీ ముఖ్యమంత్రిగా ఉన్న బీజేపీ పాలిత రాష్ట్రం గుజరాత్‌లో మాత్రం ప్రదర్శనలకు నోచుకోలేకపోయింది. సబర్మతి రిపోర్ట్ చిత్రానికి యూపీ, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒడిశా వంటి బీజేపీ పాలిత రాష్ట్రాలు పన్ను మినహాయింపును ప్రకటించాయి. ఒకే ఘటనపై రూపొందిన రెండు చిత్రాల విషయంలో బీజేపీ ద్వంద్వ వైఖరిని కొందరు విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు.

గుజరాత్ హింసా కాండ సమయంలో క్షేత్రస్థాయిలో వార్తలను కవర్ చేసిన సీనియర్ జర్నలిస్ట్, విద్యావేత్త దర్శన్ దేశాయ్ మాట్లాడుతూ.. ఈ చిత్రాన్ని ఒక రాజకీయ స్టంట్ కంటే కొంచె ఎక్కువ అని అభివర్ణిస్తున్నారు. చాలా కాలంగా మరుగు నపడిన సమస్యను సజీవంగా ఉంచే ప్రయత్నమని అన్నారు. బీజేపీ నుంచి ప్రశంసలు, గుర్తింపు పొందిన ఇలాంటి చిత్రాల యువతరాన్ని ప్రభావితం చేయటానికి, మత విభజనలను మరింతగా పెంచటానికి మాత్రమే రూపొందించబడ్డాయని అన్నారు. ఈ చిత్రం ఒక కల్పిత అనుభవాన్ని సృష్టించటంలో నిమ గ్నమై ఉన్నదని ఈ మారణహోమాన్ని ప్రత్యక్షంగా చూసిన గుజరాత్‌కు చెందిన సామాజిక కార్యకర్త హోజెఫా ఉజ్జయిని అన్నారు.

ముసాయిదా నిబంధనలపై రాజకీయ గందరగోళం

అభిప్రాయాల స్వీకరణకు గడువును పొడిగించిన యూజీసీ



న్యూఢిల్లీ : దేశంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అధ్యాపకులు, విద్యా సిబ్బంది నియామకంపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) వివాదాస్పద ముసాయిదా నిబంధనలపై రాజకీయ గందరగోళం నెలకొన్నది. ఈ నేపథ్యంలో యూజీసీ ముసాయిదా రెగ్యులేషన్స్‌పై ప్రజల అభిప్రాయాలను స్వీకరించటానికి ఈనెల 28 వరకు గడువును పొడిగించినట్టు ప్రకటించింది. యూజీసీ రెగ్యులేషన్స్ 2025 ముసాయిదాపై అభిప్రాయాన్ని సమర్పించటానికి చివరి తేదీని పొడిగించాలని వాటాదారుల నుంచి వచ్చిన అభ్యర్థనల దృష్ట్యా.. యూజీసీ చివరి తేదీని ఈనెల 28 వరకు పొడిగించాలని నిర్ణయించిందని యూజీసీ కార్యదర్శి ప్రొఫెసర్ మనీశ్ ఆర్ జోషి ఒక పబ్లిక్ నోటీసులో పేర్కొన్నారు. ఈ ముసాయిదాను యూజీసీ వెబ్‌సైట్‌లో గతనెల 6న అప్‌లోడ్ చేశారు. ఈనెల 5 వరకు వాటాదారుల నుంచి అభిప్రాయాన్ని కోరింది. ఇప్పుడు ఆ తేదీ 28కి పొడిగించినట్టయ్యింది. ముసాయిదా నియామకాలు, పదోన్నతుల నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఇప్పటికే ఆరు బీజేపీయేతర రాష్ట్రాలు కోరాయి. తెలంగాణ, కర్నాటక, కేరళ, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ప్రతినిధులు.. యూజీసీ ముసాయిదా నిబంధనలపై ఇప్పటికే 15 అంశాల తీర్మానాన్ని ఆమోదించారు.

తమిళనాడులోని అధికార పార్టీ, ఇండియా బ్లాక్‌లోని కీలక భాగస్వామి అయిన డీఎంకే దేశ రాజధాని ఢిల్లీలో నిరసనను వ్యక్తం చేసింది. దీంతో ఇండియా బ్లాక్ పార్టీలు ఈ అంశాన్ని తీవ్రతరం చేశాయి. డీఎంకే విద్యార్థి విభాగం నిరసనపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు కూడా. 'ఒక చరిత్ర, ఒక సంప్రదాయం, ఒక భాష' అనే తన ఆలోచనను దేశంపై రుద్దాలనే తన ఆలోచనను సాధించటానికి ఆర్ఎస్ఎస్ ఎజెండాను నెట్టటానికి ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

అమెరికా ఆంక్షలకు ఐసీసీ ఖండన

- బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ
- ఐసీసీ ఉద్యోగుల ఆస్తులను స్తంభింపజేస్తూ ట్రంప్ ఉత్తర్వులు



ది హేగ్, వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా నిలబడాల్సిందిగా అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసీసీ) తన సభ్య దేశాలకు పిలుపిచ్చింది. తమ స్వతంత్ర, నిష్పాక్షిక జ్యుడీషియల్ కార్యకలాపాలకు హాని కలిగించాలన్నదే ఈ చర్యల ఉద్దేశ్యమని విమర్శించింది. ఐసిసిపై ఆంక్షలు విధిస్తూ అమెరికా తీసుకున్న చర్యను శుక్రవారం ఖండించింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు ఐసీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. న్యాయం కసం, ప్రాథమిక మానవ హక్కుల పరిరక్షణ కోసం సమైక్యంగా నిలబడాల్సిందిగా 125 సభ్య దేశాలకు, పౌర సమాజ సంస్థలకు, అన్ని దేశాలకు పిలుపిచ్చింది. మానవ హక్కుల గ్రూపులు అమెరికా నిర్ణయాన్ని ఖండించాయి. సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్న వారికి ఈ ఆంక్షలను ఒక బహుమతిగా అందించారంటూ విమర్శించాయి. అమెరికా, దాని మిత్రపక్షం ఇజ్రాయిల్‌ను లక్ష్యంగా చేసుకుని నిరాధారమైన దర్యాప్తులు చేపడుతున్నారంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గురువారం ఆంక్షలు విధించారు. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహుకు అరెస్టు వారంటు జారీ చేయడం ద్వారా ఐసిసి తన అధికారాలను దుర్వినియోగం చేస్తోందని ట్రంప్ విమర్శించారు. చట్టవిరుద్ధమైన, నిరాధారమైన చర్యలకు పాల్పడుతోందంటూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఐసీసీ అధికారుల, ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల ఆస్తునలు స్తంభింప చేస్తూ, వారి ప్రయాణాలపై నిషేధం విధించారు.

మహారాష్ట్రలో 39 లక్షల ఓట్లు ఎక్కడివి ?

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



మహారాష్ట్ర ఎన్నికల్లో కేవలం ఐదు నెలల్లోనే 39 లక్షల ఓట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలప్పుడు లేని ఆ ఓట్లు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలప్పుడు జాబితాల్లోకి ఎలా వచ్చాయని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడిక్కడ కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివసేన (ఠాక్రే) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ (పవార్) నేత సుప్రియా సూలేతో కలిసి మాట్లాడారు. ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఓటు కోసం నమోదు చేసుకున్న వారి సంఖ్య కంటే ఎక్కువ మందిని ఎన్నికల సంఘం చూపిస్తోందని తెలిపారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయని అన్నారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల తరువాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు మహారాష్ట్రలో కొత్తగా 32 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా.. కేవలం ఐదు నెలల్లోనే 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా బ్లాక్‌ని ఓడించడానికే బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నారు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం విచ్చలవిడిగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో చేర్చారని అన్నారు. దాంతో మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య ఆ రాష్ట్ర జనాభాను మించిపోయిందని తెలిపారు. రాష్ట్ర వయోజన జనాభా 9.54 కోట్లని, కొత్త ఓటర్లతో ఆ సంఖ్య 9.7 కోట్లకు చేరిందని అన్నారు. ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఐదు నెలల్లో పెరిగిన ఓటర్ల సంఖ్య ఇంచుమించుగా హిమాచల్ ప్రదేశ్ జనాభాకు సమానమని అన్నారు.

రాతపూర్వకంగా స్పందిస్తాం : ఈసీ

మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) వెంటనే స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలను తాము గౌరవిస్తామని, దేశవ్యాప్తంగా ఒకేలా తామూ అనుసరించిన విధానపరమైన అంశాలతో త్వరలోనే లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తామని తెలిపింది.

ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలి

శివసేన (ఠాక్రే) ఎంపీ సంజయ్ రౌత్

ఎన్నికల సంఘం బతికే ఉంటే మహారాష్ట్ర ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని శివసేన (ఠాక్రే) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. ఎన్నికల సంఘం సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో ఉందని, అది మహారాష్ట్రలో అధికార పార్టీకి బానిసగా మారిందని ఆరోపించారు. ఈ కొత్త ఓటర్లు ఎన్నికలు ఎక్కడుంటే అక్కడికి వెళ్తారని, రేపు బీహార్‌లో ఎన్నికలుంటే బీహార్‌కు వెళ్తారని, వారిలో కొందరి పేర్లు ఢిల్లీ ఓటర్ల జాబితాలో కూడా ఉన్నాయని తెలిపారు. వాళ్లు తరువాత బీహార్‌కు, ఆ తరువాత ఉత్తరప్రదేశ్‌కు కూడా వెళ్తారని విమర్శించారు.

మార్చి 24, 25న బ్యాంక్ ఉద్యోగుల దేశవ్యాప్త సమ్మె



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా మార్చి 24, 25 తేదీల్లో బ్యాంక్ ఉద్యోగులు రెండు రోజుల సమ్మెలో పాల్గొననున్నారు. వారానికి ఐదు రోజుల పనిదినాలు, అన్ని విభాగాల్లోనూ ఖాళీలను భర్తీ చేయడం వంటి డిమాండ్లతో ఈ సమ్మెను నిర్వహిస్తున్నారు. ఈ సమ్మెకు తొమ్మిది బ్యాంక్ ఉద్యోగుల సంఘాల వేదిక యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. అనేక వరుస చర్చలు విఫలమైన తరువాత ఈ రెండు రోజుల సమ్మెకు దిగుతున్నట్లు యూఎఫ్‌బీయూ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. వర్క్‌మెన్, ఆఫీసర్ డైరక్టర్స్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు, ఉద్యోగుల భద్రతకు ముప్పు కలిగించే, ఉద్యోగుల మధ్య విభజనను సృష్టించే పనితీరు సమీక్ష, పనితీరు సంబంధిత ప్రోత్సాహకాలపై ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) ఇటీవల జారీ చేసిన ఆదేశాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కూడా యూఎఫ్‌బీయూ డిమాండ్ చేసింది. పీఎస్‌బీల విధానపరమైన విషయాలపై డీఎఫ్ఎస్ మైక్రో-మేనేజ్‌మెంట్ వలన ఆయా బోర్డుల స్వయం ప్రతిపత్తి దెబ్బతింటుందని యూఎఫ్‌బీయూ ఆరోపించింది. అలాగే, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ)తో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల పథకం తరహాలో గ్రాట్యూటీ చట్టాన్ని సవరించి ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని యూఎఫ్‌బీయూ డిమాండ్ చేసింది. యూఎఫ్‌బీయూలో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబీఈఏ), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఎఐబీఓసీ), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ (ఎన్‌సీబీఈ), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఎఐబీఓఏ), బ్యాంక్ ఎంప్లాయిస్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఈఎఫ్ఐ) ఉన్నాయి. కాగా, ఎఐబీఓసీ గతంలో ఈ నెల 24, 25 తేదీల్లో దేశవ్యాప్త సమ్మెకు వెళతామని హెచ్చరించింది. అయితే ఇప్పుడు యూఎఫ్‌బీయూ నిర్ణయించిన తేదీలకు అనుగుణంగా సమ్మె తేదీలను మార్చాలని ఎఐబీఓసీ నిర్ణయం తీసుకుందని సంఘం ప్రధాన కార్యదర్శి రూపం రాయ్ తెలిపారు.

బంగ్లాదేశ్‌లో హింసాకాండ

- అవామీ లీగ్ నేతల ఇండ్లపై దాడులు, దోపిడీలు, గృహ దహనాలు



ఢాకా : దేశవ్యాప్తంగా అవామీ లీగ్ నేతల ఇండ్లపై ఆందోళనకారులు దాడులు చేసి ధ్వంసం చేయడం, ఇండ్లను తగలబెట్టడం వంటి హింసాత్మక చర్యలకు పాల్పడ్డారు. దేశ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రహమాన్ కుడ్య చిత్రాలను నాశనం చేశారు. దాదాపు 24 జిల్లాల్లో ఇటువంటి హింసా యుత ఘటనలు చోటు చేసుకున్నాయి. మాజీ ప్రధాని షేక్ హసీనా ఆన్‌లైన్‌లో ప్రసంగించిన తర్వాత ఈ అశాంతి పెచ్చరిల్లింది. ఢాకాలో అవామీ లీగ్ నేత షేక్ సలీమ్ ఇంటికి శుక్రవారం నిప్పంటించారు. షేక్ ముజిబుర్ రహమాన్ నివాసానికి నిప్పంటించిన తర్వాత ఆందోళనకారులు అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి, మాజీ రోడ్డు రవాణా మంత్రి ఇళ్ళపై దాడులు చేసి, దోచుకుని, దగ్ధం చేశారు. రాజ్‌షాహిలో ఆందోళనకారుల బృందం మాజీ మంత్రికి చెందిన మూడంతస్తుల ఇంటిని తగలబెట్టింది. వందమందికి పైగా ఆందోళనకారులు మోటాం బైక్‌లపై వచ్చి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు జిల్లాల్లో, ప్రాంతాల్లో ఆందోళనకారులు రెచ్చిపోయి, హింసకు పాల్పడ్డారు. బుల్డోజర్లను తీసుకువచ్చి మరీ ఇండ్లను కూల్చివేశారు. గేట్లను విరిచి, ఇండ్లల్లోకి చొరబడి, వస్తువులను చెల్లాచెదురుచేసి, చేతికి అందిన వాటిని దోచుకుని, చివరగా వెళ్ళేటపుడు ఇండ్లకు నిప్పంటించడం వంటి ఘాతుకాలకు పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

రెండు ముక్కలుగా వాల్తేరు డివిజన్

- ఒక భాగం విశాఖపట్నం డివిజన్‌గా మార్పు
- కొత్తగా ఏర్పాటు చేయనున్న రాయగడ డివిజన్‌లో రెండో భాగం
- తూర్పు కోస్ట్ రైల్వే జోన్‌లోకి రాయగడ డివిజన్
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



విశాఖపట్నం కేంద్రంగా ప్రతిపాదిత సౌత్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోని డివిజనల్ అధికార పరిధిని విభజించారు. వాల్తేరు డివిజన్‌ను రెండు ముక్కలుగా చేశారు. దీంతో ఇక నుంచి వాల్తేరు డివిజన్ మొత్తం విశాఖ జోన్‌లో భాగస్వామ్యం కాదు. శుక్రవారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

వాల్తేరు డివిజన్‌ను విశాఖపట్నం డివిజన్‌గా పేరు మార్చాలని 2019 ఫిబ్రవరి 28 నాటి మంత్రివర్గం తీసుకున్న మునుపటి నిర్ణయాన్ని ఆమోదించినట్టు తెలిపారు. వాల్తేరు డివిజన్‌లోని ఒక భాగం పలాస-విశాఖపట్నం-దువ్వాడ, కూనేరు-విజయనగరం, నౌపడ జంక్షన్-పర్లాఖేముండి, బొబ్బిలి జంక్షన్-సాలూరు, సింహాచలం నార్త్-దువ్వాడ బైపాస్, వడలపూడి-దువ్వాడ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్-జగ్గయపాలెం (సుమారు 410 కిలో మీటర్ల) స్టేషన్లు ఉంటాయి. దీనిని కొత్త సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కింద వాల్తేరు డివిజన్‌గా కొనసాగించనున్నారు. వాల్తేరు పేరు బ్రిటిష్ వారసత్వం కాబట్టి దీనిని విశాఖపట్నం డివిజన్‌గా పేరు మార్చనున్నారు.

కొత్తగా రాయగడ డివిజన్

వాల్తేరు డివిజన్‌లోని మరో భాగం కొత్తవలస - బచేలి, కూనేరు - తెరువాలి జంక్షన్, సింగపూర్ రోడ్ - కోరాపుట్ జంక్షన్, పర్లాఖేముండి - గన్పూర్ (సుమారు 680 కిలో మీటర్ల) స్టేషన్ల మధ్య ఉంటాయి. దీనిని తూర్పు కోస్ట్ రైల్వే పరిధిలోని రాయగడలో ప్రధాన కార్యాలయంతో కొత్త డివిజన్‌గా మారుస్తారు. వాల్తేరు డివిజన్‌ను దాని కుదించిన రూపంలో కూడా నిలుపుకోవడం వల్ల ఈ ప్రాంత ప్రజల డిమాండ్, ఆకాంక్షలు నెరవేరుతాయని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు.

జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ పదవీకాలం పొడిగింపు

జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ (ఎన్ సీ ఎస్ కే) పదవీకాలాన్ని మూడేండ్ల పాటు పొడిగిస్తూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. 2025 మార్చి 31తో కమిషన్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో 2028 మార్చి 31 వరకు పొడిగించారు. మూడేండ్ల పొడిగింపునకు సుమారు రూ.50.91 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. పారిశుధ్య కార్మికుల సామాజిక-ఆర్థిక అభ్యున్నతిని సులభతరం చేయడంలో, పారిశుధ్య రంగంలో పని పరిస్థితులను మెరుగుపరచడంలో, శుభ్రపరచడం చేస్తున్నప్పుడు సున్నా మరణాలను సాధించాలనే లక్ష్యంతో ఇది పని చేస్తుంది.

స్కిల్ ఇండియా కార్యక్రమం కొనసాగింపు


స్కిల్ ఇండియా కార్యక్రమం కొనసాగించడానికి, పునర్నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2026 వరకు కేంద్ర రంగ పథకం స్కిల్ ఇండియా ప్రోగ్రామ్ (ఎస్ఐపీ)' కొనసాగింపునకు ఆమోదం తెలిపినట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 (పీఎంకేవీవై 4.0), ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ (పీఎం-ఎన్ఏపీఎస్), జన్ శిక్షాన్ సంస్థాన్ (జెఎస్ఎస్) ఈ మూడు కీలక పథకాలు ఇప్పుడు "స్కిల్ ఇండియా ప్రోగ్రామ్" అనే మిశ్రమ కేంద్ర రంగ పథకం కింద విలీనం చేయబడ్డాయన్నారు. ఈ కార్యక్రమాలు నిర్మాణాత్మక నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ శిక్షణ, సమాజ ఆధారిత అభ్యాసాన్ని అందించడం, అణగారిన వర్గాలతో సహా పట్టణ, గ్రామీణ జనాభా రెండింటికీ అధిక నాణ్యతతో వృత్తి విద్య పొందేలా చూడటం లక్ష్యంగా పెట్టుకున్నాయని అన్నారు.

సంపాదకీయం

సూ(పా)త్రధారి..బీరెన్!

ఐదు వందల మంది ఉన్న పంచాయతీకి సర్పంచ్‌గా ఎన్నికైనవారు కూడా ప్రజలకు ఎంతో భరోసాగా ఉంటారు. అలాంటిది, సుమారు అటుఇటుగా అరకోటి జనాభా నివసిస్తున్న రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నవారు ఇంకెంత బాధ్యతాయుతంగా ఉండాలి? బీజేపీ పాలిత రాష్ట్రమైన మణిపూర్ సీఎం బీరెన్‌సింగ్ వ్యవహార శైలి అలా లేదు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికై విద్వేషాగ్నితో ఆ రాజ్యాన్నే బలి చేసే ప్రయత్నం చేస్తే అంతకుమించిన అమానవీయత ఉండదు. రెండు తెగల మధ్య సృష్టించిన వైరాన్ని సున్నితంగా పరిష్కరించాల్సిందిపోయి నిస్సిగ్గుగా అగ్గికి ఆజ్యం పోస్తున్నారా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇరవైనెల్లకుపైగా జరుగుతున్న అల్లర్లకు, హత్యలకు, విధ్వంసాలకు కారణం, ఇప్పటివరకు 'కుకీ తీవ్రవాదులు- భద్రతా దళాల' ఘర్షణగా చిత్రీకరించారు. కానీ, ఇందులో బీజేపీ డబులింజన్ సర్కార్ హస్తముందని వామపక్ష మీడియా, నిజనిర్ధారణ కమిటీలు, పలు సంఘాలు, బాధితులు మొత్తుకున్నా రాష్ట్రపతి సైతం స్పందించలేదు. చివరకు ఐక్యరాజ్యసమతి, అంతర్జాతీయ న్యాయ స్థానం ఈ మరణ మృదంగానికి బీజేపీయే కారణమని తేల్చినా 'బీరెన్ తప్పేమీలేదని' మోడీ, అమిత్‌షాలు సీఎంను వెనుకేసుకొచ్చారు. ఆ మంటలకు ఆజ్యం పోసింది, ఆరని చిచ్చును రగిలించింది, సాక్షాత్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రేనని రుజువుచేసే ఆడియోటేపు ఇప్పుడు వైరలవుతున్నది. ఇంతకాలం దుష్ప్రచారంతో ప్రజల్ని పక్కదారి పట్టించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి దీనికేం సమాధానం చెబుతారు?

ఇంతకీ ఆడియోటేపులో ఏముంది? 'మైతీలను తుపాకులు దోచుకోనివ్వండి, వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో లూటీలు చేసేందుకు అవకాశమివ్వండి' అంటూ అధికారులను ఆదేశించిన సంభాషణ. ఒక మనిషి ఇంకో మనిషిని చంపేందుకు డైరెక్టుగా ఆయుధాలివ్వాలని ముఖ్యమంత్రి హోదాలో ప్రేరేపించడం ఆందోళనకరం. ఆ స్థాయిలో ఉన్నవారు చేయాల్సిన పనేనా? ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వాధినేత ఒక జాతి నిర్మూలనకు కుట్రపన్నడం సహించరానిది. చట్టసభలకు ప్రజా ప్రతినిధిగా ఎన్నికైనవారు అవినీతి, బంధుప్రీతి, రాగ ద్వేషాలకతీతంగా పనిచేయాలనే రాజ్యాంగ మౌలిక సుత్రాన్ని పాటించని వ్యక్తికి ఆ పదవిలో కొనసాగే అర్హత ఉంటుందా?



250కి పైగా మృతులు, 865 కాల్పులు, వందలాది బాంబులు, 320 చర్చీలు, వేలాది ఇండ్లపై దాడులు. ఇంకా ఊచకోతలు, కిడ్నాపులు, అఘాయిత్యాలు. ఆపైన హాహాకారాలు, ఆర్తనాదాలు, డెబ్బయి వేలమంది శరణార్థుల ఆకలికేకలు, ఇవి మణిపూర్ మారణహోమపు అగ్నికీలలు. కుకీ మహిళల్ని వివస్త్రలు చేసి ఊరేగించిన దుశ్చర్య దేశాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురిచేసింది. వీటన్నింటికీ సూత్రధారి బీరెన్‌సింగ్‌యేనని తేలింది. ఆయన ఆడియో టేపుల సంభాషణ బయటపడటంతో వీటిని నిర్ధారించి చర్యలు తీసుకోవాలని కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్టు సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అంతకుముందు మణిపూర్ హింసాకాండపై విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నియమించిన జ్యుడిషియల్ కమిషన్‌కు ఆ ఆడియో టేపుల్ని అందజేసింది. దాని ప్రామాణికతను పరీక్షించాలని న్యాయస్థానం ఆదేశించడంతో దేశంలోనే పేరెన్నిక గల ట్రూత్ ల్యాబ్‌కు పరిశీలన నిమిత్తం పంపించింది. టేపుల్లో ఉన్న వాయిస్ బీరెన్‌సింగ్ స్వర నమూనాతో సరిపోయినట్టు ఇటీవల ట్రూత్ ల్యాబ్ నిర్ధారించింది. ఈకేసుపై విచారణ చేపట్టిన కోర్టు ప్రభుత్వ ల్యాబ్ సీఎఫ్ఎస్ఎల్ వెరిఫికేషన్‌కు పంపి మూడు వారాల్లో నివేదికను ఇవ్వాలని ఆదేశించింది.

ఇంతకీ ఆడియోటేపులో ఏముంది? 'మైతీలను తుపాకులు దోచుకోనివ్వండి, వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో లూటీలు చేసేందుకు అవకాశమివ్వండి' అంటూ అధికారులను ఆదేశించిన సంభాషణ. ఒక మనిషి ఇంకో మనిషిని చంపేందుకు డైరెక్టుగా ఆయుధాలివ్వాలని ముఖ్యమంత్రి హోదాలో ప్రేరేపించడం ఆందోళనకరం. ఆ స్థాయిలో ఉన్నవారు చేయాల్సిన పనేనా? ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడాల్సిన ప్రభుత్వాధినేత ఒక జాతి నిర్మూలనకు కుట్రపన్నడం సహించరానిది. చట్టసభలకు ప్రజా ప్రతినిధిగా ఎన్నికైనవారు అవినీతి, బంధుప్రీతి, రాగ ద్వేషాలకతీతంగా పనిచేయాలనే రాజ్యాంగ మౌలిక సుత్రాన్ని పాటించని వ్యక్తికి ఆ పదవిలో కొనసాగే అర్హత ఉంటుందా? పౌరుల మధ్య ఎలాంటి వివక్షా చూపించకూడదని పదిహేనవ అధికరణం పేర్కొంది. కానీ, ముఖ్యమంత్రి మైతీ తెగకు చెందినవ్యక్తి గనుక కుకీలపై విద్వేషాన్ని పెంచుతూ ఆయన వర్గానికి చెందినవారికి రక్షణగా నిలవడం, కుకీలను వేరుచేయడం క్షమించరానిది. ఇదిలా ఉంటే, వాస్తవాల్ని పరిశీలించి బాధితులకు భరోసానివ్వాలని, అందుకుగాను ప్రధాని మణిపూర్‌ను సందర్శించాలని పార్లమెంటులో ప్రతిపక్షాలు పట్టుబట్టినా మన 'విశ్వగురు' మనసు కరగలేదు. అక్కడ అల్లర్లు ప్రారంభమైనప్పటి నుంచి నేటివరకు ఆ వైపు కన్నెత్తి కూడా చూడలేదు.

ముఖ్యమంత్రి బీరెన్‌సింగ్ మాత్రం ఏడాది ఆరంభంలో రాష్ట్రంలోని అల్లర్లపై మాట్లాడుతూ "ఏడాదిన్నరగా జరుగుతున్న అశాంతి, హింసాత్మక ఘటనలతో ఎంతోమంది ఆప్తులను, అనుయాయులను కోల్పోయాం. చాలామంది తమ ఇండ్లను వదిలి వెళ్లిపోయారు. దానికి నేనెంతో బాధపడుతున్నా. అందుకు నా క్షమాపణలు. ఈ కొత్త సంవత్సరంలోనైనా జాతులు ఐక్యంగా ఉండాలి" అని కన్నీరు కార్చారు. ఆయన చెప్పే 'నీతివాక్యాల్లో' నిజాయితీ నేతిబీర చందమని ఇటీవల వెలుగుచూసిన ఆడియో టేపుల సంభాషణలు స్పష్టం చేస్తున్నాయి.


ఇప్పటికే బీరెన్‌సింగ్‌ను పదవినుంచి తొలగిస్తే పరిస్థితి చక్కబడేదని ప్రతిపక్షాలే కాదు. బీజేపీ మిత్రపక్షాలు చెబుతున్నా ప్రధాని పట్టించుకోవడం లేదు. ఆయన్ను అలాగే కొనసాగిస్తే గనుక మొదటి దోషి మోడీనే అవుతాడు!

బతుకు మార్చని బడ్జెట్ ఎవరికోసం?



ఎస్.వీరయ్య

కేంద్ర బడ్జెట్ ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తుందా? ఉద్యోగులకు ఇచ్చిన పన్ను రాయితీ సర్వరోగ నివారిణి అవుతుందా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలేమిటి? ఆర్థిక సర్వే రిపోర్టు ఏమి చెపుతున్నది? ఇదే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. గత ఆర్థిక సంవత్సరం భారతదేశ స్థూల జాతీయోత్పత్తి అంచనాల కన్నా తగ్గింది. ఇందుకు కారణాలను ఆర్థిక సర్వే లోతుగా విశ్లేషణ చేసింది. దేశంలో సరుకుల అమ్మకాలు తగ్గిపోయాయని, తగిన వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు పడిపోయాయని, ద్రవ్యోల్బణం సమస్యగా మారిందని తేల్చింది. నెలసరి వేతన జీవులకు, స్వయం ఉపాధి కార్మికులకు గత ఐదేండ్లలో నిజవేతనాలు దిగజారిపోయాయి. 22 కోట్ల ప్రజల దినసరి ఆదాయం కేవలం రూ.300. మోడీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం క్షేత్రస్థాయి దినసరి కనీస వేతనం రూ.78 -ఇస్తే చాలు. అంటే నెలకు రూ.4628లతో కుటుంబం బతకాలి! ఉపాధి హామీ చట్టం ప్రకారం కల్పించవలసిన వందరోజుల పనిదినాలు కూడా 2019 తర్వాత సగటున 45కు తగ్గాయి. వీటన్నింటి ఫలితంగానే దేశ ప్రజలు సరుకుల కొనుగోలుపై పెట్టే ఖర్చుగానీ, పొదుపుగానీ తగ్గి పోయాయి. ఈ పరిస్థితి మారాలంటే, కేంద్ర ప్రభుత్వం చెపుతున్న వికసిత భారత్‌ను సాధించాలంటే రానున్న పది నుంచి ఇరవై సంవత్సరాల పాటు స్థూల జాతీయోత్పత్తి ఎనిమిది శాతానికి తగ్గవద్దని ఆర్థిక సర్వే రిపోర్టు చెప్పింది. కానీ రానున్న ఆర్థిక సంవత్సరంలో స్థూల జాతీయో త్పత్తి 6.3నుంచి 6.8శాతం మధ్య మాత్రమే ఉండే అవకాశం ఉందని కూడా ఇదే రిపోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇవన్నీ ప్రతిపక్షాల కుట్రలు కాదు. విదేశీ కుట్రలు అంతకంటే కాదు. దేశద్రోహుల ఆరోపణలు కూడా కాదు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితం. చెప్పింది భారతదేశ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్. ఈ రిపోర్టును పార్లమెంటు ముందుంచింది సాక్షాత్తూ దేశ ఆర్థికశాఖా మంత్రి. బడ్జెట్ ప్రతిపాదనలు ఈ సమస్యల జోలికే పోలేదు. పైగా ఇప్పటిదాకా అమలు జరుపుతున్న సరళీకృత ఆర్థిక విధానాలనే మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రతిపాదించారు. ఇప్పటికే కార్మిక చట్టాలు రద్దుచేశారు. వాటి స్థానంలో కోరలు లేని లేబర్‌కోడ్స్ తెచ్చిపెట్టారు. రద్దయిన చట్టాల్లో వలస కార్మికుల భద్రతా చట్టం కూడా ఒకటి. ఇప్పుడు పరిశ్రమల్లోగానీ, అసంఘటితరంగంలో గానీ దాదాపు సగం మంది వలస కార్మికులే. యూనియన్ల ఏర్పాటు కూడా కష్టంగా మారింది. ఫలితంగా సమిష్టి బేరసారాల శక్తి కూడా తగ్గింది. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, కౌలు రైతుల ఊసెత్తడానికి కూడా పాలకులు సిద్ధంగా లేరు. రైతు పండించిన పంటకు మద్దతుధర చట్టబద్ధం చేసేందుకు మోడీ ప్రభుత్వం నిరాకరిస్తున్నది. వీటన్నింటి ఫలితంగానే ప్రజల ఆదాయాలు పడిపోయాయి. ప్రజల అవసరాలు కూడా పెరిగాయి. మోటార్ సైకిల్, సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యం నిత్య జీవితావసరాలుగా మారాయి. విద్యుత్తు వినియోగం పెరిగింది. మారుమూల గ్రామాల్లో కూడా మంచినీరు కొను క్కోవలసి వస్తున్నది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల ప్రజలమీద తీవ్ర ప్రభావం చూపుతున్నది. అంతిమంగా చదువు, వైద్యం కూడా ఖర్చుతో కూడినవిగా మారాయి. ఇంటి కిరాయిలూ పెరిగాయి.



జనం సమస్యలతో సతమతమవుతుంటే మోడీ ప్రభుత్వం మాత్రం బడాబాబుల పంచన చేరింది. సబ్సిడీలకు 'ఉచితాలు' అని పేరు పెట్టింది. వీటిని ప్రోత్సహించకూడదని సుప్రీం కోర్టుకు తన అభిప్రాయంగా తెలియజేసింది. బడా పెట్టుబడిదారులకు, ఫామ్‌హౌజ్‌ల యజ మానులకు మాత్రం ఖజానాను దోచిపెట్టింది. 'రాయితీలు' అని ముద్దుపేరు పెట్టింది. రైతుల రుణమాఫీకి అంగీకరించని మోడీ ప్రభుత్వం, గత పదేండ్లలో బడాబాబులు బ్యాంకులకు అప్పులు చెల్లించకుండా బకాయిపెట్టిన రూ.14.46లక్షల కోట్లు మాఫీ చేసింది. ఎగవేతదారులకు అండగా నిలిచింది. కార్పొరేట్ సంస్థలు చెల్లించవలసిన పన్ను పదిశాతం తగ్గించింది. బడాబాబులకు పండగే కదా. ఏడాది కాలంలో దేశంలో శత కోటీశ్వరుల సంఖ్య 109 నుంచి 200లకు పెరిగిందని ఫోర్బ్స్ నివేదిక బట్టబయలు చేసింది. కార్పొరేట్ సంస్థల లాభాలు 22.3శాతం పెరిగాయని ఎకనమిక్ సర్వే రిపోర్టు తేల్చింది. అంతేనా, గత పదిహేనేండ్లలో వీరి ఆదాయం అనూహ్యంగా పెరిగిందని చెప్పింది. దేశ జనాభాలో ఒక్క శాతంగా ఉన్న ధనికుల చేతుల్లో 40.1శాతం దేశ సంపద పోగైందని ప్రపంచ అసమానతల రిపోర్టు తేల్చింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే ఎకనామిక్ సర్వే రిపోర్టు, ప్రజల కొనుగోలుశక్తి మీద దృష్టి సారించింది. అంటే బడ్జెట్‌లో ప్రజల ఆదాయాలు పెంచే విధంగా ప్రతిపాదనలుండాలి. ప్రభుత్వం చేసే ఖర్చు పెరగాలి. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆర్థిక సర్వే చెప్పింది. తయారీరంగం అభివృద్ధి గురించి హెచ్చరించింది. ఆహార సరుకుల ద్రవ్యోల్బణం పెరిగిన నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు పెంచాలన్నది. పెద్దఎత్తున నిల్వ చేయాలన్నది. కొరత సమయంలో ఆహార నిల్వలను మార్కెట్‌లోకి విడుదల చేయడం ద్వారా ధిగుమతులను అరికట్టాలని చెప్పింది. తగిన నెలసరి ఆదాయం ఉన్న ఉద్యోగాలు కనీసం ఏడాదికి 78.5లక్షలు కల్పించాలన్నది. కార్మిక చట్టాల రద్దుతో 8గంటల పనిదినం స్థానంలో ఇప్పటికే పన్నెండు గంటల పనిదినం అమలులోకి వచ్చింది. దీనివల్ల కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యాలు దెబ్బతింటాయని, స్థూల జాతీయోత్పత్తి మీద దాని ప్రభావం ఉంటుందని ఆర్థిక సర్వే రిపోర్టు హెచ్చరించింది. పారిశ్రామికవేత్తల సంఘాలకు మాత్రం ఇది రుచించడం లేదు. ఆర్థికసర్వే రిపోర్టు చైనా గురించి కూడా ప్రస్తావించింది. గత పదేండ్లలో చైనా ప్రజల ఆదాయాలు పెరగడం వల్ల అంత ర్గతంగా సరుకుల వినిమయం బాగా పెరిగింది. తయారీరంగం బాగా అభివృద్ధి చెందింది. ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఉత్పత్తి కూడా శరవేగంగా పెరిగింది. మరోవైపు భారతదేశం మాత్రం ఈ కాలంలో ఇటు అభివృద్ధి చెందుతున్న దేశాలతో గానీ, అభివృద్ధి చెందిన దేశాలతో గానీ పోటీ పడగల స్థితిలో లేదని గుర్తుచేసింది. రానున్న కాలం కూడా అంత ఆశాజనకంగా ఏమీ లేదని పెదవి విరిచింది. ట్రంప్ ప్రభుత్వ టారిఫ్ విధానాలు భారతదేశం ఆశల మీద నీళ్లు చల్లుతున్నాయని ఆర్థిక సర్వే హెచ్చరించింది. అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులు కూడా మనకు ఆటంకమేనన్నది. దేశంలో పారిశ్రామిక సరుకుల ధరలు కూడా సమస్యగా మారవచ్చునన్నది.

కార్మిక చట్టాల రద్దుతో 8గంటల పనిదినం స్థానంలో ఇప్పటికే పన్నెండు గంటల పనిదినం అమలులోకి వచ్చింది. దీనివల్ల కార్మికులు, వారి కుటుంబాల ఆరోగ్యాలు దెబ్బతింటాయని, స్థూల జాతీయోత్పత్తి మీద దాని ప్రభావం ఉంటుందని ఆర్థిక సర్వే రిపోర్టు హెచ్చరించింది. పారిశ్రామికవేత్తల సంఘాలకు మాత్రం ఇది రుచించడం లేదు. ఆర్థికసర్వే రిపోర్టు చైనా గురించి కూడా ప్రస్తావించింది. గత పదేండ్లలో చైనా ప్రజల ఆదాయాలు పెరగడం వల్ల అంత ర్గతంగా సరుకుల వినిమయం బాగా పెరిగింది. తయారీరంగం బాగా అభివృద్ధి చెందింది. ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ఉత్పత్తి కూడా శరవేగంగా పెరిగింది. మరోవైపు భారతదేశం మాత్రం ఈ కాలంలో ఇటు అభివృద్ధి చెందుతున్న దేశాలతో గానీ, అభివృద్ధి చెందిన దేశాలతో గానీ పోటీ పడగల స్థితిలో లేదని గుర్తుచేసింది. రానున్న కాలం కూడా అంత ఆశాజనకంగా ఏమీ లేదని పెదవి విరిచింది.

ఇవన్నీ గమనించిన వారెవరికైనా మన దేశంలో ప్రజల ఆదాయాలు పెంచే చర్యలు తీసుకోవాలన్నది సులభంగానే అర్థమవుతున్నది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లేనిది కూడా ఇదే. ఇప్పుడు మనం ఎగుమతుల మీద ఆశలు పెంచుకోవడం హాస్యాస్పదం. ఏవిధంగా చూసినా ప్రజల కొనుగోలు శక్తి పెంచడం అత్యంత కీలకం.

గతేడాది బడ్జెట్‌లోనే విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి హామీ, ఎరువులు, వంటగ్యాస్, ఆహార సబ్సిడీలకు కేటాయింపులు బాగా తగ్గించింది. ఈసారి బడ్జెట్‌లో కూడా సుమారు అవే మొత్తాలను ప్రతిపాదించింది. పెరిగిన ధరలతో పోల్చినా, బడ్జెట్‌తో లేదా స్థూల జాతీయోత్పత్తితో చూసినా వీటికి కేటాయింపులు తగ్గించింది. విద్యుత్తు రంగాన్ని ప్రయివేటుపరం చేయాలన్నది. బీమా రంగంలో నూటికి నూరు శాతం విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పించింది. నగదీకరణ పేరుతో ప్రభుత్వ ఆస్తులను అమ్మకానికి పెట్టి రూ.10లక్షల కోట్లు సమకూర్చుకోవాలని చెప్పింది. ఇప్పటికే జీఎస్టీ పేరుతో ప్రజల మీద పన్నుల భారం పెరిగింది. నిరుద్యోగుల అప్లికేషన్ ఫారాలను కూడా వదలకుండా పద్దెనిమిది శాతం పన్ను విధించింది. దేశంలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి సమకూరుతున్న పన్ను ఆదాయంలో ధనికులు చెల్లిస్తున్న దానికన్నా సాధారణ ప్రజలు చెల్లిస్తున్నదే ఎక్కువ. జీఎస్టీతో సంబంధం లేని చమురు ధరల గురించి ప్రశ్నిస్తే చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ స్పందించలేదు. ప్రజల ఆదాయాలు పెంచేందుకు తగిన కేటాయింపులు జరగాలంటే

గత పదిహేనేండ్లుగా క్రమంగా స్థూల జాతీయోత్పత్తితో పోల్చితే బడ్జెట్ సైజు తగ్గుతూ వస్తున్నది. 18శాతం నుంచి ఈ బడ్జెట్ 14.2శాతానికి పడిపోయింది. ఇందులో బడాబాబులకిచ్చే రాయితీల పేరుతోనే ప్రభుత్వానికి రావలసిన ఆదాయం ఏటా రూ.1,45,000 కోట్లు కోల్పోతున్నది. మోడీ అధికారంలోకి రాగానే 2015లోనే సంపద పన్ను రద్దు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వారసత్వపు పన్ను విధిస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వం మాత్రం సిద్ధంగా లేదు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆర్థికవేత్త పికెట్టీ సూచించిన విధంగా రూ.10కోట్లు అంతకుమించిన ఆదాయం ఉన్న ధనికుల మీద సంపద పన్ను పునరుద్ధరించి కనీసం 33శాతం వారసత్వపు పన్ను విధిస్తే కేంద్ర ప్రభుత్వానికి కావలసినంత ఆదాయం పెరుగుతుంది. తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెంచేవిధంగా ప్రభుత్వ కేటాయింపులు బాగా పెంచవచ్చు. కానీ పాలకులు ఇందుకు సిద్ధంగా లేరు.

కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరగాలి. బడ్జెట్ సైజు పెరగాలి. కానీ గత పదిహేనేండ్లుగా క్రమంగా స్థూల జాతీయోత్పత్తితో పోల్చితే బడ్జెట్ సైజు తగ్గుతూ వస్తున్నది. 18శాతం నుంచి ఈ బడ్జెట్ 14.2శాతానికి పడిపోయింది. ఇందులో బడాబాబులకిచ్చే రాయితీల పేరుతోనే ప్రభుత్వానికి రావలసిన ఆదాయం ఏటా రూ.1,45,000 కోట్లు కోల్పోతున్నది. మోడీ అధికారంలోకి రాగానే 2015లోనే సంపద పన్ను రద్దు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో వారసత్వపు పన్ను విధిస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వం మాత్రం సిద్ధంగా లేదు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆర్థికవేత్త పికెట్టీ సూచించిన విధంగా రూ.10కోట్లు అంతకుమించిన ఆదాయం ఉన్న ధనికుల మీద సంపద పన్ను పునరుద్ధరించి కనీసం 33శాతం వారసత్వపు పన్ను విధిస్తే కేంద్ర ప్రభుత్వానికి కావలసినంత ఆదాయం పెరుగుతుంది. తద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెంచేవిధంగా ప్రభుత్వ కేటాయింపులు బాగా పెంచవచ్చు. కానీ పాలకులు ఇందుకు సిద్ధంగా లేరు. నెలజీతం పొందుతున్న ఉద్యోగులనుంచి ఆదాయం పన్ను రూపంలో 30శాతానికి పైగా వసూలు చేస్తున్న కేంద్రం శతకోటీశ్వరుల నుంచి మాత్రం తక్కువ పన్ను వసూలు చేస్తున్నది. ఇప్పుడు 12లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయించి సంబురపడమంటున్నది. బడాబాబులకు ఇస్తున్న రాయితీల్లో ఉద్యోగులకిచ్చిన రాయితీ సముద్రంలో నీటిబొట్టు. సంపద పోగవుతున్న కుబేరులను నొప్పించడం పాలకులకు ఇష్టం లేదు. అందుకే ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్. ఇప్పుడే కాదు కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు కూడా ఇదే జరిగింది. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఒక నిజం చెప్పారు. 'నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో గత యూపీఏ ప్రభుత్వంగానీ, ఇప్పుడు ఎన్డీయే సర్కార్ గానీ రెండూ విఫలమ య్యాయి' అన్నారు. నిజమే! బడాబాబుల మీద పన్నులు పెంచడం ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచుకోకుండా ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యం కాదుగదా. ఈ మౌలిక విషయాన్ని పరిష్కరించగలిగే రాజకీయ ప్రత్యామ్నాయం అవసరం. అది ఎర్రజెండాకు మాత్రమే సాధ్యం. ■

నిరుపేద భారతి - ప్రధాని ఊకదంపుడు

అన్నిటికంటే పెద్ద సమస్య పేదరికమే. పేదలు ఎప్పుడూ ఆడంబరాలకు దూరంగానే ఉంటారు. అత్యాశలకు పోలేరు. వారికి కనీస అవసరాలు తీరితే చాలు. పేదరికాన్ని నిర్మూలించాలన్న రాజకీయ దృఢ సంకల్పం లేని నేతలే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతుంటారు. వారి జీవన శైలి కూడా తదనుగుణంగానే అసంబద్ధంగా ఉంటుంది. పేదల గుడిసెల్లోకి వెళ్లి ఫొటోసెషన్లు పెట్టుకుని సంబరపడే కొందరు నాయకులు అదే పేదల గురించి పార్లమెంటులో మాట్లాడుతున్న ప్పుడు బోర్‌గా ఫీలవడం ఆశ్చర్యం గొల్పుతున్నదని ప్రధాని మోడీ విపక్షాలను ఉద్దేశించి విమర్శించారు. "గరీబీ హటావో" నినాదం ఐదు దశాబ్దాలుగా విన్పించినా ఫలితం శూన్యం. తాము అధికారంలోకి వచ్చి పదేండ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటపడేసినట్టు ఆయన చెప్పుకున్నారు. గరీబీ హటావో (పేదరికాన్ని తొలగిద్దాం) నినాదం ఇచ్చింది మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అన్న విషయం అందరికీ తెలిసిందే.

అక్కడితో మోడీ ఆగలేదు. 'మేం స్వయంగా పేదరికం అనుభవించా.ం పేదల కష్టాలేమిటో మాకు తెలుసు. నిరుపేదల అగచాట్లు, సామాన్య ప్రజల ఈతిబాధలు అర్థం చేసుకోవాలంటే స్పందించే హృదయం ఉండాలని అన్నారు. "కొందరు నేతల మాదిరి మేం జనం సొమ్ముతో అద్దాల మేడలు కట్టుకోలేదని ఖరీదైన షవర్లు, వేడినీటి కొల నులు ఏర్పాటుచేసుకోలేదని" ఎద్దేవా చేశారు. ప్రధాని మాటలకు తగిన విధంగా పార్లమెంటు సభ్యుల వ్యవహారశైలి నిజాయితీగా, పారదర్శకంగా ఉంటే ఎంత బావుండును అని ఎవరికైనా అనిపిస్తుంది. అదే విషయాన్ని ఆయన కూడా సెలవివ్వడం గొప్ప విశేషం!"పేదల సంక్షేమం గురించి కొందరు మాట్లాడుతున్నారు. వారి మాటలకు చేతలకు ఎంతో తేడా ఉన్నది. భూమ్యాకాశాలకు చీకటి వెలుగులకు ఉన్నంత తేడా?" అని అన్నారు. పార్లమెంటులో ప్రధాని చేసిన ఈ ప్రసంగంలోని మాటలు విపక్షాలకే కాక తనకూ తమ పార్టీ బీజేపీ వారికి, వారిని బలపరిచే పార్టీల వారికీ తగలక మానవు. ప్రజలు అత అజ్ఞానంలో లేరు మరి!

ప్రస్తుత లోక్‌సభలో 93శాతం మంది ఎంపీలు కోటీశ్వరులే. అసలు కోటీశ్వరులు కానివారు పార్లమెంటుకు రావడం అసాధ్యం అని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సంస్థ తెలిపింది. రాజ్యసభలో అయితే సగటు సభ్యుని ఆస్తి విలువ రూ.87 కోట్లకు పైగా ఉందట. పట్టణంలో నివసించే సగటు మనిషి ఆస్తి విలువ కంటే పార్లమెంటులోని సగటు సభ్యుని ఆస్తివిలువ 27 రెట్లు ఎక్కువ అని ఆ అధ్యయనం తెలిపింది.మన ప్రజాస్వామ్యంలో ఆర్థిక వ్యత్యాసం చట్టసభల ద్వారా ఇంత స్పష్టంగా కనపడుతున్నపుడు పేదరిక నిర్మూలనా పథకాలు, విధానాలు నిత్యం ప్రశ్నార్థకంగానే మారతాయి. బడ్జెట్ సందర్భంగానూ, ఆ తర్వాత, కార్పొరేట్ కోటీశ్వరులకు కల్పించే వేల కోట్ల రాయితీలు, రుణమాఫీలు, రుణాలు, ప్యాకేజీలు అన్నీ నల్లధనం గుట్టలుగా పేరుకుపోవడానికి తోడ్పడుతున్నాయి. ఇదంతా బహిరంగ రహస్యమే.అక్రమ సంపాదనగా డబ్బు పేరుకుపోవడం, ఆ డబ్బుతో చట్టసభలు ఏర్పాటుకావడం, మరల ఆ పాలక విధానంతోనే కోట్లకు పడగెత్తేలా బాటలు పరవడం - ఇదో పెట్టుబడిదారీ విషవలయం- అందుకే దీన్ని పెట్టుబడిదారీ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంగా మార్క్సిస్టులు పేర్కొంటారు.

"ప్రభుత్వం అనేది ఆస్తి రక్షణ కోసం స్థాపించబడింది. బీదల నుండి ధనికుల్ని, లేనివారి నుండి కలవారిని రక్షించుట కొరకే ఏర్పడింది' అని ప్రముఖ ఆర్థిక వేత్త ఆడం స్మిత్ తన వెల్తు ఆఫ్ నేషన్స్ గ్రంథంలో ఇలానే తెలిపాడు. ఇదంతా నాణానికి ఒకవైపే.. మరోవైపు పరిశీలిస్తే.. ప్రపంచవ్యాప్తంగా 800 కోట్లకుపైగా జనాభాఉంటే దాదాపు పదిశాతం ప్రజానీకం అంటే 80కోట్ల మంది భయంకరమైన పేదరికంలో మగ్గుతున్నట్టు సర్వేలు చెబుతున్నాయి. అందులో సగం మందిఅంటే 40 కోట్ల మంది మన భారతదేశంలోనే ఉన్నారు. మనం జనాభాలోనే కాదు, అత్యంత ఎక్కువ పేదలు గల పెద్ద దేశంగా మన భారతదేశం నమోదైంది.ఆక్స్‌ఫాం నివేదిక ప్రకారం మన దేశంలో ఒక శాతం కోటీశ్వరుల చేతుల్లో 73 శాతం దేశ సంపద ఉంటే 50 శాతం జనాభా (70 కోట్లు) చేతిలో కేవలం ఒక శాతం సంపద మాత్రమే ఉన్నది. టెండూల్కర్ నివేదిక ప్రకారం సగటున ఓ వ్యక్తి రూ.1,622లు కంటే తక్కువ ఖర్చుతో జీవిస్తున్న వారిని దారిద్ర్య రేఖకు దిగువుగా ఉన్నవారిగా పరిగణించవచ్చని తెలిపింది.

ఈ కటిక దారిద్ర్యంలోని పేదలను మనం చూడాలంటే పట్టణాల్లో నివసించే అడ్డాకూలీల్లోను, మురికి వాడల్లోని వలస కార్మికుల్లోను చూడవచ్చు. కనీస అవరాలు తీరక మారుమూల పల్లెల్లోను, కొండాకోనల్లో బతికే ఆదివాసుల్లోనూ చూడవచ్చు. రైళ్లల్లో అనారక్షిత బోగీల్లో కిక్కిరిసిన ప్రయాణికుల్లో చూడవచ్చు. అలాగే అనాథలైన బాలలు చెత్తకుండీల్లో పారేసిన ఎంగిలాకుల కోసం కుక్కలతో కొట్లాడుకునే దృశ్యాలను కూడా చూస్తున్నాం. ఇదెంత అవమానకరం? పార్లమెంటులోని నేతలకే కాదు, సగటు భారతీయులకు కూడా! ఈ పేదరికం తొలగించడానికి నిర్దిష్ట ప్రణాళికలు రూపకల్పనలు చేసి అమలుపరచకుండా ఎవరెంత గంభీరంగా మాట్లాడినా..అవి ఊక దంపుడుగానే ఉంటాయి.

- కె. శాంతారావు,
9959745723

బలపడుతున్న బీజేపీ-ఆరెస్సెస్ బంధం



సబా నఖ్వీ

2024 జనవరి 22న అయోధ్యలో రామమందిరానికి జరిగిన ప్రాణప్రతిష్టను, దశాబ్దాలుగా బయటిదాడుల్ని ఎదుర్కొన్న భారతదేశానికి "నిజమైన స్వాతంత్ర్యం"గా గుర్తుంచుకోవాలని ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ పేర్కొన్నాడు. భారతదేశం తన సొంత కాళ్లపై నిలబడి, ప్రపంచానికి ఒక మార్గం చూపడానికే భారత్ స్వీయ శక్తిని మేల్కొలిపేందుకు రామమందిర ఉద్యమాన్ని ప్రారంభించామని ఆయన అన్నాడు. ప్రతీ మసీదులో శివలింగాల (శివుని చిహ్నం) కోసం వెతకాల్సిన అవసరం లేదని ప్రకటించడం ద్వారా భగవత్ డిసెంబర్‌లో ఒక సంచలనం సృష్టించాడు. అలాంటి శివ లింగాల కోసం వెతికేవారు మొదట, ఆయన మాటల్ని హెచ్చరికగా భావించినప్పటికీ, భారతదేశం నిజమైన విశ్వగురువు (ప్రపంచ నాయకుడు) అనే నిర్ధారణకు రావడానికి అలాంటి అదుపుచేసే మాట లు కూడా అవసరం అనే అభిప్రాయాలు వచ్చాయి.

భారతదేశం రామమందిరాన్ని నిర్మించినప్పుడు, వివిధ సందర్భాల్లో మసీదుల్ని తవ్వినప్పుడు మాత్రమే స్వీయ (వ్యక్తిగత, జాతీయ) సామర్థ్యం బయటపడుతుంది అనేది ఈ మొత్తం మాటల సారాంశ సందేశం. ఆయన మాటల ప్రకారం, సమీప భవిష్యత్తులో ఏదో ఒకరోజు అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట చేసిన జనవరి 22ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలనే డిమాండ్ కూడా రావచ్చు. అన్నిటికంటే కూడా ఇది భారతదేశ "నిజమైన స్వాతంత్ర్యానికి" ప్రారంభమని ఆరెస్సెస్ అధినేత ప్రకటించాడు. 2024వ సంవత్సరాన్ని బీజేపీ-ఆరెస్సెస్‌ల మధ్య అధికార సమతుల్యత పునరుద్ధరణ జరిగిన సంవత్సరంగా కూడా చూడవచ్చు. 2024 సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన సీట్ల సంఖ్యలోని ఆకస్మిక తగ్గుదల, ఆ పార్టీని సాంకేతికంగా ఒకే పార్టీ ఆధిపత్యం నుండి సంకీర్ణ ప్రభుత్వపాలనా యుగా నికి మళ్లీ వెనక్కి తీసుకొని వచ్చింది. అది, ఆరెస్సెస్ మాతృత్వంలోని క్షేత్రస్థాయి కార్యకర్తలపై ఆధారపడే పరిస్థితి అవసరాన్ని పెంచింది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లోని కొన్ని స్థానాల్లో ఆరెస్సెస్ కార్యకర్తలు భాగస్వాములు కాకపోవడం వల్ల బీజేపీ తీవ్రంగా నష్టపోయినట్లు గమనించారు.

జరిగిన నష్టాల నుండి గుణపాఠాలు నేర్చుకుని, ఆ వెంటనే రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కార్యకర్తలు తమను తాము ఉత్తేజ పరచుకొని, స్పష్టమైన కార్యాచరణతో రంగంలోకి దూకారు. ఆరెస్సెస్ ఎన్నికల బూత్‌ల నిర్వహణ, క్షేత్రస్థాయిలో సమాచారం అందిం చిన ఫలితంగా కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఊహించిన హర్యానా రాష్ట్రంలో బీజేపీ విజ యం సాధించింది. అదే విధంగా మహారాష్ట్రలో కూడా అభ్యర్థులు, కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేశారు. రెండు రాష్ట్రాల్లో కూడా బీజేపీ ప్రభుత్వాలున్నాయి. ఈ ప్రభుత్వాలు, నిర్మాణాత్మ కమైన ఎన్నికల అంశాలను అదుపుచేయడంలో ఉపయోగకరంగా ఉన్నాయని రుజువు చేశాయి. మొన్న ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగిన ఢిల్లీలో కూడా ఆరెస్సెస్ కార్యకర్తలు స్థానిక స్థాయి కథనాలను అదుపు చేశారు.

దీర్ఘకాలంగా ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్రమోడీ అనే ఒకేఒక వ్యక్తి పైనే అధికంగా ఆధారపడటం బీజేపీ సంస్థాగత ఆరోగ్యానికి మంచిది కాదనే ఒక అభిప్రాయం ఇప్పుడు సంఘ్ పరివార్‌లో ఏర్పడింది. కాబట్టి, పార్లమెంట్ స్థానాల తగ్గుదల వాస్తవానికి బీజేపీ -ఆరెస్సెస్‌లకు మంచిది, అవి రెండూ కలిసి పనిచేసి అదనపు బలం పొందే అవకాశం ఉంటుంది. కొన్నినెల్లుగా ప్రతిపక్షాల పరిమితులు కూడా బహిర్గతమయ్యాయి. నిజం, ఇది సమఉజ్జీల ఆటస్థలం కాదు. కానీ భవిష్యత్తులో, తమ ప్రాంతాలపై పట్టును తిరిగి సాధించడానికి తీవ్ర పోరా టానికి సిద్ధమవుతూ, బాగా పాతుకుపోయిన పార్టీల నుండి బీజేపీకి సవాల్ వస్తుంది. రెండవ జాతీయ ప్రత్యామ్నాయమైన కాంగ్రెస్ పార్టీ బీజేపీ ముందు అసమర్థంగా కనపడుతుంది. కాంగ్రెస్ పార్టీ కొన్ని రాష్ట్రాల్లో ఒక బలమైన క్షేత్రస్థాయి



కార్యకర్తల్ని తయారు చేయకపోతే, ఊహాజనిత శత్రువుపై దాడిచేసి తన శక్తిని నిర్వీర్యం చేసినట్లవుతుంది. దానివల్ల బీజేపీకి ఒక జాతీయ ప్రత్యామ్నాయ పునర్నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న మిలియన్ల సంఖ్యలో ఉన్న భారతీయులు నిరాశ చెందుతారు.

సంకీర్ణ ప్రభుత్వయుగం తిరిగి రావడం అనేది బీజేపీ, ఆరెస్సెస్‌ల నాగరికతకు సంబంధించిన ప్రణాళికల వేగాన్నేమీ తగ్గించలేదు. వాస్తవానికి కొన్ని మార్గాల్లో ఇది మరింత తీవ్రమవుతోంది. సవాల్ ఎదురైనప్పుడు హిందూ వర్సెస్ ముస్లిం కథనాలు, బీజేపీ, ఆరెస్సెస్ ల ప్రధాన వ్యూహంగా మిగిలి ఉంటున్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలు జరిగిన నాటి నుండి ముస్లిం మైనార్టీలను, వారి జీవితాల్ని, వారి ఆచారాల్ని, ప్రజల్ని, చరిత్రలను లక్ష్యంగా చేసుకునే వారి మౌలిక ప్రణాళిక ఏ మాత్రం వెనక్కి వెళ్లలేదు. పాఠ్య పుస్తకాల్లో పాఠ్యాంశాల మార్పు, మీడియా సంస్థలు, వ్యాపార సంస్థలు వారికి అనుకూలత, టీవీ ఛానెళ్ల హిందూ వర్సెస్ ముస్లింల కథనాల కోసం అత్యుత్సాహంతో కూడిన వెతుకులాట కొనసాగుతూనే ఉన్నాయి. ద్వేషపూరిత నేరాలకు ఎవర్నీ శిక్షించడం లేదు. ఎందుకంటే గతంలో ఉన్న బెదిరింపులు, రెచ్చగొట్టడాలు, ద్వేషపూరిత ప్రసంగాలు నేటికీ కొనసాగు తున్నాయి.హిందూత్వ చైతన్యానికి సామాజిక అంగీకారం, అంతరీకరణలు (ఇంటర్నలైజేషన్) కూడా ఇతర రాజకీయ పార్టీల స్థితిపై ప్రభావం చూపుతున్నాయి. మైనారిటీల ఓట్లను కోరుకుంటున్నప్పటికీ కూడా ఆ పార్టీలు "ముస్లింల బుజ్జగింపు" అనే అంశాన్ని నివారించడానికి ఆసక్తిగా ఉంటున్నాయి.

ఒకప్పుడు మతపరమైన కథనాలకు పెద్ద ప్రతిఘటన, బాలీవుడ్ నిర్ణయించిన విధంగా ప్రజాదరణ పొందిన సంస్కృతి, తెలి యని లౌకికవాదం - అంటే పాటల్లో, సంభాషణల్లో, భాషలో, స్క్రిప్ట్‌ల్లో నుండి వచ్చింది. ఇవన్నీ మైనారిటీ పాత్రలను చాలా సానుభూతితో చిత్రీకరించాయి. ఇది క్రమంగా గత దశాబ్దకాలంగా మారుతూ వస్తోంది. 2024 చివరిలో మహారాష్ట్రలో తుడిచిపెట్టిన తరువాత, ఎంతోకొంత కోల్పోయేవారు జాగ్రత్తగా ఉండటమే కాక, పాలకులు వంగమంటే వారి ముందు పాకులాడుతారు కూడా అనే సంకేతాలు తగినన్ని బాలీవుడ్ నుండి వచ్చాయి. హిందీ సినిమా రంగంలో ఓ ప్రముఖ కుటుంబం ప్రధానిని కలిసిన దృశ్యాల్ని మేము ఉచితంగా చూశాం. ఇతర మెగాస్టార్ లు ప్రభుత్వానికి తమ మద్దతు అత్యవసరంగా తెలియజేసేందుకు సామాజిక మాధ్యమాన్ని, ప్రభుత్వ కార్యక్రమాల్ని ఉపయోగించు కున్నారు. ఇప్పుడు విస్తృత ప్రచారంలో ఉన్న హింసాత్మక యాక్షన్ సినిమాలు మనచుట్టూ ఉన్న దేశ శత్రువుల సైద్ధాంతిక చట్రంతో తరచుగా వచ్చి చేర తాయి. బీజేపీ, సాంస్కృతిక యుద్ధాలను గెలుస్తున్నట్లు కనపడుతుంది, కానీ ఇదొక దూరదృష్టి లేని యుద్ధభూమి. దక్షిణాసియా, యూరోప్, చైనా, జపాన్ లాంటి ప్రగతిని సాధించిన దేశాలు ఎక్కువ మతతత్వ ధోరణులను ప్రదర్శించవు. యూరోప్, అమెరికాల్లో మితవాదం ఇతర ప్రేరణల ద్వారానే ఎక్కువగా పెరిగింది.చర్చ్‌లకు వెళ్లడం ద్వారా పెరిగిన మితవాదం తక్కువే.

మతపరమైన ఆచారాలను అనుసరించే వారి సంఖ్య తగ్గిందని అమెరికాలో జరిపిన సర్వే తెలుపుతోంది (తాము ఎంత తరచుగా చర్చ్‌కు వెళ్తారని అడిగినప్పుడు). అమెరికాలో కంటే యూరోప్‌లో మతపరమైన ఆచారాలు తక్కువ, ఇప్పుడు అదే ధోరణి కొనసాగుతోంది. భారతదేశం, ఇండోనేషియా, నైజీరియా, ఫిలిప్పైన్స్ లాంటి దేశాల్లో మతతత్వం పెరుగుతుందని 'ద ప్యూ-టెంపుల్టన్ గ్లోబల్ రిలిజియస్ ఫ్యూచర్స్ ప్రాజెక్ట్' ఒక 2022 నివేదికలో పేర్కొంది. దీనికి విరుద్ధంగా అభివృద్ధి చెందుతున్న సమాజాల్లో ప్రజలు మానవ హక్కులకు, వ్యక్తిగత స్వేచ్ఛలకు విలువనిచ్చే ఒక లౌకికవాద ధోరణి ఉంది. అయితే బీజేపీ-ఆరెస్సెస్‌లు మనల్ని దీనికి వ్యతిరేక మార్గంలోకి తీసుకుని వెళ్లాలనుకుంటున్నాయి.

సమ ఉజ్జీల క్రీడా రంగంలో విజయం సాధిస్తామన్న విశ్వాసం లేనప్పుడు బెదిరించడం, భయపెట్టడం, అణచివేయడం ద్వారా పని చెయ్యడం మోడీశకంలో బీజేపీ ప్రత్యేక లక్షణం. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఓటమిని ఎదుర్కొంటున్నది. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యంలో ఉన్నప్పుడు వ్యవహరించిన విధంగా వేళ్లూనుకోలేక పోతుంది. కానీ అపారమైన నిధులు, సామాజిక మాధ్యమాలను, కార్యకర్తలను ఉపయోగించి బీజేపీ ఇప్పటికీ ప్రతీచోటా ఉండేందుకు ప్రయత్నిస్తున్నది. ఈ ప్రాంతాల్లో తన ముద్ర వేయడానికి తన మతతత్వ సందేశాలను ఉపయోగిస్తూనే ఉన్నది. రాజ్యమే, రాజ్యంలో మతోన్మాద, మతపరమైన ఉత్సాహాన్ని సృష్టించే బీజేపీ, ఆరెస్సెస్‌ల అనుకూల ఆధిపత్య వ్యూహం భారతదేశాన్ని విశ్వగురువుగా మారుస్తుందా లేక వాస్తవానికి దాని అభివృద్ధి మార్గంలో అడ్డంకిగా మారుతుందా అని ఎవరైనా ఆశ్చర్యానికి గురవుతారు.

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)
అనువాదం: బోడపట్ల రవీందర్,
9848412451

గృహ రుణాల్లో 17.30 శాతం వృద్ధి

పీఎన్‌బీ జోనల్ మేనేజర్ శ్రీవాస్తవా

పీఎన్‌బీ హోమ్ లోన్ ఎక్స్‌పోకు స్పందన

నవ తెలంగాణ - హైదరాబాద్

ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) శుక్రవారం హైదరాబాద్‌లోని లీ-మెరిడియన్‌లో హోమ్ లోన్ ఎక్స్‌ను ఏర్పాటు చేసింది. దీనిని క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి, పీఎన్‌బీ హైదరాబాద్ జోనల్ మేనేజర్ దీపక్ కుమార్ శ్రీవాస్తవా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీవాస్తవ



మాట్లాడుతూ.. గృహ రుణాల్లో తమ బ్యాంక్ ప్రతీ ఏడాది 17.30 శాతం వృద్ధిని సాధిస్తుందన్నారు. హైదరాబాద్ జోన్ 17.67 శాతం పెరుగుదలను కలిగి ఉందన్నారు. ఈ తరహా ఎక్స్‌పోలను దేశ వ్యాప్తంగా 138 సెంటర్లలో ఏర్పాటు చేస్తున్నామన్నారు.

చౌక వడ్డీ రేట్లతో సరళంగా గృహ రుణాలు జారీ చేస్తున్నామన్నారు. నగరంలోని ఐటీ కంపెనీలు, ఓఆర్ఆర్ విస్తరణ, పర్యాటకం, పారిశ్రామిక వృద్ధితో ఈ ప్రాంతంలో రుణాలకు విశేష డిమాండ్ ఉందన్నారు. దీనికి పీఎన్‌బీ డిప్యూటీ జోనల్ హెడ్ సంజయ్ మానె, హైదరాబాద్, సికింద్రాబాద్ సర్కిల్స్ హెడ్స్ అర్వింద్ కల్రా, సుజీత్ కుమార్ ఝ, ఇతర అధికారులు, ఉద్యోగులు హాజరయ్యారు.

పీజీ సెమిస్టర్స్ వాయిదాకు విద్యార్థుల ధర్నా

రాత్రి అయినా బైటాయింపు

నవతెలంగాణ-ఓయూ



సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని హైదరాబాద్ ఓయూలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఓయూ సైన్స్, నిజాం కాలేజ్, సైఫాబాద్ పీజీ కాలేజ్, సికింద్రాబాద్ కాలేజ్ సైన్సు విద్యార్థులు శుక్రవారం మధ్యాహ్నం ఓయూ పరిపాలనా భవన్ వద్దకు తరలివచ్చి రాత్రి వరకు భారీగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ నెల 18 నుంచి జరగనున్న మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. పలు పరీక్షలు అదే సమయంలో ఉండటంతోపాటు సిలబస్ పూర్తిస్థాయిలో కాలేదన్నారు. అయితే, సదరు కళాశాలల ప్రిన్సిపాల్స్ మాత్రం సిలబస్ పూర్తయిందని అంటున్నారు. కొన్ని వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు కాబట్టి పరీక్షలు వాయిదా వేసే అవకాశాలు లేవని ఓయూ అధికారులు చెబుతున్నారు. విద్యార్థులు రాత్రి అయినా ధర్నా కొనసాగించారు.

మాజీ ఐజీ ప్రభాకర్‌రావును తీసుకురావటం ఎలా?

మరో నిందితుడు శ్రవణ్‌కుమార్ కోసం ఆరా

ఫోన్‌ట్యాపింగ్ కేసు దర్యాప్తు పురోగతిపై చర్చించిన అధికారులు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా పేర్కొనబడిన ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావును తీసుకురావటంపై ఎదురవుతున్న సమస్యల గురించి దర్యాప్తు అధికారులు శుక్రవారం చర్చించారు. ఈ కేసులో మరో నిందితుడైన ఐ న్యూస్ సీఈఓ శ్రవణ్ కుమార్ గురించి కూడా అధికారులు ఆరా తీసినట్టు తెలిసింది. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఫోన్‌ట్యాపింగ్ కేసు వెలుగులోకి వచ్చి ఏడాది దాటుతున్నది. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టయిన పోలీసు అధికారులు అదనపు ఎస్పీ తిరుపతన్న, మరో అదనపు ఎస్పీ భుజంగరావు, నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావులకు కోర్టులు బెయిల్‌లు మంజూరు చేశాయి. మరో నిందితుడు ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్‌రావు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. దీనిపై ఒకట్రెండ్రోజుల్లో హైకోర్టు నిర్ణయం తీసుకోనున్నది.

ఈ నేపథ్యంలో ఈ కేసులో ప్రధాన నిందితుడైన ప్రభాకర్‌రావును అమెరికా నుంచి తీసుకొచ్చి విచారించాల్సిన ఆవశ్యకత దర్యాప్తు జరుపుతున్న స్పెషల్‌టీం అధికారులకు ఏర్పడింది. కేసు నమోదు కాకముందే చికిత్స నిమిత్తం అమెరికాకు వెళ్లిన ప్రభాకర్‌రావు, శ్రవణ్‌కుమార్‌ల కోసం ఇప్పటికే రెడ్‌కార్నర్ నోటీసులు కూడా రాష్ట్ర పోలీసు శాఖ ద్వారా కూడా జారీ అయ్యాయి. ఈ ప్రక్రియను సీబీఐ ద్వారా ఇంటర్‌పోల్ కొనసాగిస్తున్నట్టు రాష్ట్ర డీజీపీ జితేందర్ ఒకటి, రెండు మార్లు ప్రకటించారు కూడా. కానీ, ఏడాది గడుస్తున్నా.. ప్రధాన నిందితుల్ని తీసుకురావటానికి ఎలాంటి సాంకేతిక పరమైన అవరోధాలు ఏర్పడుతున్నాయో దర్యాప్తు వర్గాలు తేల్చి చెప్పటం లేదు. ఒక దశలో విదేశాల నుంచి నిందితులను తీసుకురావటానికి చాలా సమయమే పడుతుందని మాత్రం డీజీపీ అన్నారు. అయితే, న్యాయ నిపుణులు మాత్రం ఈ ప్రక్రియను సజావుగా సాగించటానికి కేంద్ర హోం శాఖ, విదేశాంగ శాఖతో రాష్ట్ర దర్యాప్తు అధికారులు మంతనాలు జరిపితే త్వరగా ఫలితం తేలుతుందని చెప్తున్నారు.

ఈ ఫోన్‌ట్యాపింగ్ కేసు విషయంలో ఇటు బీఆర్ఎస్, అటు అధికార కాంగ్రెస్ మధ్య ఆయా సందర్భాలలో విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతోన్నాయి. ఒకపక్క, అరెస్టయిన నలుగురు అధికారులు బెయిల్‌పై విడుదల కావటం, మరోపక్క, అరెస్టయినవారికి సంబంధించి కోర్టులో ఛార్జిషీటును కూడా దాఖలు చేయటం వంటి కీలక ప్రక్రియలు ముగియటంతో ఇక తదుపరి కింకర్తవ్యం ఏమిటన్నదానిపై దర్యాప్తు అధికారులు దృష్టిని సారించినట్టు తెలిసింది. ఈ కేసులో అప్పటి అధికారపక్ష రాజకీయ ప్రముఖుల హస్తం కూడా ఉన్నట్టు కొంత సమాచారం దర్యాప్తు అధికారుల వద్ద ఉన్నప్పటికీ.. వారిని విచారించే విషయంలో అధికారులు మీనమేషాలు ఎందుకు లెక్కబెడుతున్నారనే విమర్శ కూడా బీఆర్ఎస్ మినహా ఇతర విపక్షాల నుంచి ఉన్నది. అయితే, ప్రభాకర్‌రావును విచారించాకే రాజకీయ ప్రముఖుల హస్తాలపై నిగ్గు తేల్చాలనే ఆలోచనలో దర్యాప్తు అధికారులున్నట్టు తెలిసింది. ఏదిఏమైనప్పటికీ.. మొదట జెట్‌స్పీడ్‌లో ప్రారంభమైన ఈ కేసు.. ప్రస్తుతం నత్తనడకకు చేరుకోవటంపై సర్వత్రా చర్చ సాగుతున్నది.

కల్తీ ఆహార ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట

హరీశ్‌రావు ట్వీట్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కల్తీ ఆహార ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని వైద్యారోగ్య శాఖ మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. గురుకులాల్లో వందల సంఖ్యలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని తెలిపారు. కల్తీ ఆహారం పెడితే అరెస్టు చేస్తామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారని గుర్తుచేశారు. ఆయన హెచ్చరిం చినా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆచరణలో అమలు కావడం లేదనడానికి గురుకులాల దీనస్థితే నిదర్శనమని తెలిపారు. ఆహార కల్తీ ఘటనల్లో వందల మంది విద్యార్థులు ఆస్పత్రుల పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏడుగురు చొరబాటుదార్ల కాల్చివేత

శ్రీనగర్ : వాస్తవాధీన రేఖ వద్ద గల సైనిక పోస్టుపై పాకిస్తానీ చొరబాటుదారులు పొంచి వుండి జరిపిన దాడిని భారత సైన్యం విజయవంతంగా తిప్పికొట్టింది. ఏడుగురు చొరబాటుదారులను కాల్చివేసింది. వారిలో ఇద్దరు ముగ్గురు పాకిస్తాన్ ఆర్మీ సిబ్బంది వున్నారని సైనిక వర్గాలు తెలిపాయి. ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ దాడి జరిగిందని వెల్లడించాయి. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో కృష్ణ ఘటి సెక్టార్‌లో ఈ దాడి జరిగింది. సరిహద్దులు దాటి తీవ్రవాద కార్యకలాపాలు చేపట్టడంలో సిద్ధహస్తులైన పాకిస్తాన్ సరిహద్దు కార్యాచరణ బృందాని (బిఎటి)కి చెందిన కొంతమంది భారత సైనిక పోస్టుపై దాడికి ప్రయత్నించారు. కాల్చి చంపిన వారిలో ఇద్దరు ముగ్గురు పాక్ సైనికులు వున్నారని, మిగిలిన వారు అల్ బదర్ గ్రూపు తీవ్రవాదులై వుండొచ్చునని ఆ వర్గాలు తెలిపాయి.

అక్రమ కట్టడాలను కూల్చాల్సిందే

- అనుమతుల్లేకుండా నిర్మిస్తుంటే జీహెచ్ఎంసీ అధికారులేం చేస్తున్నారు..హైకోర్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి సర్వే నంబర్ 51, 52, 53లోని 42 ఎకరాల్లో అనుమతులు ల్లేకుండా నిర్మాణాలు చేస్తుంటే జీహెచ్ఎంసీ అధికారులు ఏం చేస్తున్నారని హైకోర్టు ప్రశ్నించింది. అక్రమ నిర్మాణాలపై గతంలో తామిచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా కూల్చివేత చర్యలు తీసుకోవాలంది నుంచి ఎలాంటి అనుమతి పొందకుండా చేపట్టిన నిర్మాణాల వివరాలపై నివేదిక అందజేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌ను ఆదేశించింది. ధనవంతుల విషయంలో చూసీచూడనట్లుగా, పేదలు,మధ్యతరగతి ప్రజల విషయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే కుదరదని, చట్టం అందరి విషయంలోనూ ఒకే విధంగా అమలు చేయకపోతే తాము చూస్తూ కూర్చోబోమని హెచ్చరించింది. గచ్చిబౌలి సర్వే నంబర్ 51, 52, 53తోపాటు అనుబంధ నంబర్లలోని 42.24 ఎకరాల్లో అక్రమ నిర్మాణాలు తొలగించాలన్న గత హైకోర్టు ఉత్తర్వులు అమలు కాలేదంటూ యాదయ్య వేసిన కోర్టుధిక్కార పిటిషన్‌ను జస్టిస్ భాస్కర్‌రెడ్డి విచారించారు. విచారణకు ఆన్‌లైన్ ద్వారా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవెలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ హాజరయ్యారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలు తీసుకోవాల్సింది తాము కాదని ఆయన చెప్పడంతో తదుపరి విచారణకు హాజరుకానవసరం లేదని హైకోర్టు చెప్పింది. జీహెచ్ఎంసీ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది. అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కూడా ప్రశ్నించింది. విచారణ మార్చి 7కు వాయిదా వేసింది.

ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దు

తెలంగాణ హైకోర్టు జడ్జీల ఫోన్లను కూడా నిందితులు ట్యాపింగ్ చేసే ప్రయత్నాలు చేశారని, నిందితుల కంప్యూటర్స్‌లో జడ్జీల ప్రొఫైల్స్ ఉన్నాయని, దర్యాప్తులో కీలక విషయాలు రాబట్టాల్సివున్నందున నిందితుడు శ్రవణ్‌కుమార్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. పరారీలో ఉన్న నిందితుడు శ్రవణ్‌కుమార్‌కు బెయిల్ ఇవ్వవద్దన్నారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కంప్యూటర్లలోని డేటాను ఎఫ్ఎస్ఎల్ పరీక్షిస్తే 19 మంది న్యాయమూర్తుల ప్రొఫైల్స్ ఉన్నాయని తేలిందన్నారు. ముందస్తు బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరిస్తామని శ్రవణ్‌కుమార్ లాయర్ చెప్పారు. అమెరికాలో ఉన్నప్పటికీ పిటిషనర్ పలు వివరాలు పోలీసులకు పంపారన్నారు. వాదనలు పూర్తి కావడంతో న్యాయమూర్తి తీర్పు రిజర్వు చేశారు.

ఐటీడీఏ ముగ్గురు అధికారులకు కోర్టుధిక్కార నోటీసులు

ములుగు జిల్లా ఏటూరునాగరాంలోని ఐటీడీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డి. వీరభద్రం సహా ముగ్గురికి హైకోర్టు కోర్టుధిక్కార నోటీసులు ఇచ్చింది. ఒక ఉద్యోగి మరణించడంతో అతనికి చెల్లించాల్సిన బెనిఫిట్స్ విషయంలో చర్యలు తీసుకోవాలన్న గత ఉత్తర్వులను అమలు చేయలేదంటూ బి జయలక్ష్మి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను జస్టిస్ టి. మాధవీదేవి విచారించారు. చారణను ఈనెల 21కి వాయిదా వేశారు.

అన్యాయంగా కేసు పెట్టారు

నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలని, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని బీజేపీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొంటే పోలీసులు అన్యాయంగా తమపై కేసు పెట్టారంటూ గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ మరో 20 మంది హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేశారు, జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట 2021 జూన్‌లో ధర్నా నిర్వహించినప్పుడు సైఫాబాద్ పోలీసులు కోవిడ్ రూల్స్ ఉల్లంఘించారని కేసు పెట్టారని, దీనిని కొట్టేయాలని పిటిషన్ వేశారు. జస్టిస్ కె లక్ష్మణ్ విచారణ చేపట్టి సైఫాబాద్ ఆనాటి ఎస్ఐకి నోటీసులు ఇచ్చారు. విచారణను ఈ నెల 21కి వాయిదా వేశారు.

లైంగికబాబాపై ఓటీటీలో సిరీస్

- డిస్కవరీ ఛానెల్‌కు ఆశారాం అనుచరుల బెదిరింపులు
- ఉద్యోగులు, ఆస్తులకు రక్షణ కల్పించండి : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : స్వయం ప్రకటిత ఆధ్యాత్మిక నాయకుడు, లైంగికదాడి దోషి ఆశారాం బాపుపై డాక్యుమెంటరీ సిరీస్ విషయంలో డిస్కవరీ ఛానెల్ బెదిరింపులను ఎదుర్కొంటోంది. లైంగికబాబా ప్రస్తుతం బెయిల్‌పై విడుదలయ్యారు. ఆశారాం అఘాయిత్యానికి గురైన సాక్ష్యులను అనుచరులు బెదిరిస్తుంటే... తాజాగా ఆయనపై తీసిన ఓటీటీ సీరియల్ తీసిన డిస్కవరీ ఛానెల్ అంతు చూస్తామని బెదిరింపులు ఎక్కువయ్యాయి. ఆ సంస్థ ఉద్యోగులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఛానెల్ ఉద్యోగులు, ఆస్తులకు భద్రత కల్పించాలని కేంద్రం, బెంగాల్, ఇతర ఆరు రాష్ట్రాలను న్యాయస్థానం ఆదేశించింది. డిస్కవరీ ఛానెల్.. గతనెల 29న దానిని ఓటీటీ ప్లాట్‌ఫామ్ డిస్కవరీ ప్లస్‌లో 'కల్ట్ ఆఫ్ ఫియర్ : ఆశారాం బాపు' సిరీస్‌ను విడుదల చేసింది. జీవితఖైదు అనుభవిస్తున్న ఆశారాం.. ప్రస్తుతం మెడికల్ బెయిల్‌పై ఉన్న విషయం విదితమే. సిరీస్ విడుదలపై బెదిరింపుల విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిత (సీజేఐ) సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం కేంద్రం, బెంగాల్‌తో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు నోటీసులు జారీ చేసింది. అంతకముందు, సినిమాటోగ్రాఫర్ అయిన శశాంక్ వాలియా, ఛానెల్ ఇతర ఉద్యోగుల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభినవ్ ముఖర్జీ.. తన క్లయింట్లు నిరంతరం బెదిరింపులకు గురవుతున్నారని ధర్మాసనానికి వివరించారు.

ట్రంప్ దురహంకారంతోనే బేడీలు

- మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దురహంకారం వల్లే భారతీయులకు బేడీలు వేసి తరలిస్తున్నారని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ అరాచక, ఫాసిస్టు విధానాలను అవలంభిస్తున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారంలోకి రాగానే 200 జీవోలను రద్దు చేశారని పేర్కొన్నారు. మెక్సికోను 51వ రాష్ట్రంగా స్వీకరిస్తామనీ, పనామా కాలువను స్వాధీనం చేసుకుంటామంటూ అహంకారపూరితంగా ప్రకటించారని గుర్తు చేశారు. అక్రమ వలసలను అరికడతామన్నారని తెలిపారు. వలసజీవుల వల్లే అమెరికా ఈ స్థాయికి ఎదిగిందనే విషయాన్ని మరిచిపోయి ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీసాలు లేని వారి కాళ్లకు, చేతులకు బేడీలు వేసి సైనిక విమానాల్లో తరలించడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. అమెరికా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నా ప్రధాని మోడీ నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం దేశానికే అవమానకరమని తెలిపారు. ట్రంప్ మంచి దోస్తు అంటూ చెప్పిన మోడీ మౌనంగా ఉండడం ఏ రకమైన దేశభక్తో చెప్పాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్, వికారాబాద్ జిల్లాల్లో 10 మంది నకిలీ వైద్యులపై కేసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్, వికారాబాద్ జిల్లాల్లో 10 మంది నకిలీ వైద్యులపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసినట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తెలిపింది. ఈ మేరకు శుక్రవారం కౌన్సిల్ పౌర సంబంధాల అధికారి డాక్టర్ నరేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇక ముందు హైదరాబాద్, వరంగల్ తదితర ముఖ్య నగరాల్లో తనిఖీలు ముమ్మరం చేయనున్నట్టు హెచ్చరించారు. తెలంగాణ వైద్య మండలిలో రిజిస్ట్రేషన్ లేకుండా వైద్యం చేసే నకిలీ వైద్యులపై 91543 82727 నెంబర్‌కు వాట్సప్ ద్వారా వారు రాసే ప్రిస్క్రిప్షన్, అడ్రస్ తెలపాలని కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

భూములు కాజేసేందుకే డంపింగ్ యార్డు

- పచ్చటి పంట పొలాలతో పారానగర్
- భూముల సర్వేకు హైకోర్టు ఆదేశం
- స్టేటస్‌కో ఉన్నా.. పట్టించుకోని అధికారులు
- బీఆర్ఎస్ హయాంలో ప్రతిపాదనలొచ్చినా వ్యతిరేకించిన జనం
- ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే పరిస్థితి
- ఊరికి రోడ్డేసేందుకు అనుమతివ్వని ఫారెస్ట్ సిబ్బంది
- డంపింగ్ యార్డ్‌కు మాత్రం రాత్రికి రాత్రే రోడ్డు
- చుట్టూ 13 గ్రామాలకు జవహర్‌నగర్ దుస్థితే..
- ప్రాణం పోయినా డంపింగ్ యార్డ్ రానియ్యం: రైతులు

"నల్లగొండ, వరంగల్ జిల్లాల నుంచి మా తాతల కాలంలోనే పారానగర్‌కు వచ్చి స్థిరపడ్డాం. ముదిరాజ్, మున్నూరుకాపు, గిరిజన, వడ్డెర, ఎస్సీ కులాలకు చెందిన తాము.. భూముల్ని నమ్ముకుని వ్యవసాయం చేస్తూ కూరగాయలు, ఇతర పంటలు పండిస్తాం. అమ్మాయిల పెళ్లిండ్లు చేసి కట్నం కింద ఒకటి రెండు ఎకరాలు రాసిచ్చాం. భూమికి విలువలేనప్పుడు కొనుకున్నం. విలువ పెరిగే సరికి మా భూములపై అందరి కన్ను పడింది. ఎయిర్‌పోర్ట్, డీఆర్‌డీఏ పేరిట 25 వేల ఎకరాల్ని లాక్కున్నారు. ఇప్పుడు డంపింగ్ యార్డు పెట్టి మళ్లీ 750 ఎకరాల్ని కాజేయాలని చూస్తున్నారు. మా ప్రాణం పోయినా డంపింగ్ యార్డ్ పెట్టనీయం. చెత్త వేయనీయం" ఇదీ..! పారానగర్ రైతులు జి.నర్సింహులు, శ్రీనివాస్, రామనర్సయ్య, వేణుగోపాల్, మీనయ్య, లక్ష్మణ్, మల్లేశం, శ్రీనివాస్, మల్లయ్య కన్నీటి ఆవేదన.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్ మహానగరానికి కూతపెట్టు దూరంలో ఉన్న పారానగర్ ప్రాంత భూములు పచ్చటి పంట పొలాలతో నిండి ఉంటాయి. నల్లవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పారానగర్‌లో 50 కుటుంబాలున్నాయి. డెబ్బైయేండ్ల కిందటే ఊరు ఏర్పాటు చేసుకున్నారు. ఆ ప్రాంతంలో 1 నుంచి 66 సర్వే నెంబర్లల్లో 750 ఎకరాల పట్టా భూములున్నాయి. టమాటా, వంకాయ, మిరప, బెండ, దొండ వంటి కూరగాయలు పండిస్తారు. కొందరు ఆడపిల్లల పెళ్లిండ్లు చేసి కట్నకానుకల కింద ఎకరం అరెకరం పొలం రాసిచ్చారు. అయితే, పంటలు పండే పారానగర్‌తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లోని విలువైన భూముల్ని కాజేయాలనే కుట్రలు ఎప్పటి నుంచో సాగుతున్నాయి. నర్సాపూర్ అటవీ ప్రాంతం విస్తరించి ఉన్న ఏరియా కావడంతో అక్కడి భూముల్ని పెద్దల పేరిట మార్చేందుకు ప్రయత్నాలు సాగాయి.

స్థానికులు న్యాయపరంగా పోరాడిన ఫలితంగా రైతులకే దక్కాయి. గత ప్రభుత్వంలోనే పారానగర్‌లో చెత్త డంపింగ్ యార్డు పెట్టాలనే ప్రతిపాదనలొచ్చాయి. అప్పట్లో బీఆర్ఎస్‌కు చెందిన 13 గ్రామాల ప్రజాప్రతినిధులు తీవ్రంగా వ్యతిరేకించి ప్రభుత్వానికి తీర్మానాలు పంపడంతో డంపింగ్ ప్రతిపాదనలు విరమించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం డంపింగ్ యార్డు ఏర్పాటుకు జీవో జారీ చేయడంతో జీహెచ్ఎంసీ అధికారులు రాత్రికి రాత్రే పనుల్ని ప్రారంభించారు.

ఆ భూములపై హైకోర్టు స్టే

పారానగర్ భూములపై హైకోర్టులో స్టేటస్‌కో ఉంది. 1 నుంచి 66 సర్వే నెంబర్లలో సుమారు 900 ఎకరాల వరకు భూములున్నాయి. ఆ భూముల్లో పలు వివాదాలు తలెత్తడంతో రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. చెత్త డంపింగ్ యార్డు కోసం గతంలోనే ప్రతిపాదనలు వచ్చినందున వ్యతిరేకించారు. యార్డ్ కోసం ప్రతిపాదించిన భూములు తమవేనంటూ రైతులు కోర్టుకెళ్లారు. జీహెచ్ఎంసీకి కేటాయించిన 152 ఎకరాల్లో చెత్త డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే ముందు ఆ గ్రామానికి చెందిన భూములన్నింటినీ సర్వే చేసి సరిహద్దులు నిర్ధారించాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటి వరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, సర్వే అధికారులు పట్టించుకోలేదు. హైకోర్టులో స్టేటస్ కో ఉన్న తర్వాత కూడా జీహెచ్ఎంసీ అధికారులు హడావుడిగా రాత్రికి రాత్రే వచ్చి డంపింగ్ యార్డ్ పనులు చేస్తున్నారు. రైతులు నిలదీసే సరికి డంపింగ్ యార్డ్ వేశాక రైతులకు నోటీసులిచ్చి సర్వే చేస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉంది.

డంపింగ్ యార్డ్ రద్దు కోసం పోరాటం

పారానగర్‌లో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటును 13 గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గతంలోనే పాలక వర్గాలున్నప్పుడు తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపారు. తాజాగా పనులు జరుగుతుండటంతో రాజకీయ పార్టీలకతీతంగా ప్రజలు జేఏసీగా ఏర్పడి పోరాడుతున్నారు. గ్రామాల్లో వేల మంది పోలీసుల్ని మోహరించి పనులు ప్రారంభించడాన్ని వ్యతిరేకిస్తూ సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతిపత్రమిచ్చారు. వినూత్న రీతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జేఏసీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ఆదర్శనగర్ కార్పొరేటర్ బాల్‌రెడ్డి తెలిపారు.

13 గ్రామాల్లో కాలుష్య కుంపటి

పారానగర్‌లోని 152 ఎకరాల్లో పెట్టే చెత్త డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల 10 గ్రామాలు పూర్తిగా కాలుష్య కుంపటిగా మారే ప్రమాదముందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. పారానగర్ దిగువనే నర్సాపూర్, రాయరావు చెర్వులున్నాయి. వీటి కింద వెయ్యి ఎకరాలకుపైనే ఆయకట్టు ఉంది. డంపింగ్ యార్డు వ్యర్థాల్లోంచి వర్షపు నీరు వచ్చి చెరువుల్లో చేరితే నీరంతా కలుషితమై చేపల పెంపకముండదు. పంటలు పాడవుతాయి. నిత్యం వెలువడే పొగవాయువులు చుట్టూరా వ్యాప్తించి శ్వాసకోస, అస్తమా, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముంటుందని అంటున్నారు.

భూములు కాజేసే కుట్ర : రైతులు

పారానగర్‌కు చెందిన పలువురు రైతులు 'నవతెలంగాణ' ప్రాంతీయ ప్రతినిధితో మాట్లాడారు. శ్రీనివాస్‌కు 13 ఎకరాలు, జి.నర్సింహ్మకు 8 ఎకరాలు, రామనర్సయ్యకు 14 ఎకరాలు, వేణుగోపాల్‌కు 16 ఎకరాలు, మీనయ్య, శ్రీనివాస్, మల్లయ్య అన్నదమ్ములకు 10 ఎకరాలు, లక్ష్మణ్‌కు 3, మల్లేశంకు 5 ఎకరాల భూములున్నాయని తెలిపారు. డంపింగ్ యార్డ్ పెట్టి చెత్త పోస్తే భూముల్ని పడావు పెట్టి ఊరిడిచి పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరి క్రాంతి పిలిచి ఊర్లో 100 పడకల ఆస్పత్రి కట్టిస్తామని హామీ ఇచ్చారు. చెత్త కుంపటితో ఊరి జనమంతా సచ్చాక ఆస్పత్రి కట్టుకుని ఏం చేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు.

అదేవిధంగా పారానగర్‌లో ఉన్న 750 ఎకరాల్లో నుంచి నిత్యం హైదరాబాద్‌కు టన్నుల కొద్ది కూరగాయలు వెళ్తాయి.

ఫారెస్ట్ అధికారుల ద్వంద్వ నీతి

పారానగర్ ప్రజలకు రోడ్డులేక దశాబ్దాలుగా ఇబ్బందులు పడటానికి ఫారెస్ట్ అధికారులే కారణం. ఆ ఊరికి బీటీ రోడ్డేసేందుకు నిధులు మంజూరయ్యాయి. రోడ్డు కోసం స్థలం ఇవ్వడానికి, చెట్లు కొట్టడానికి ఫారెస్ట్ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఎన్నో ఏండ్లుగా రోడ్డుకు నోచుకోలేదు. షేర్‌ఖాన్‌పల్లిలో పేదలు గుడిసెలేసుకుంటే కూల్చేశారు.

ఇప్పుడేమో ప్రధాన రోడ్డు నుంచి డంపింగ్ యార్డ్ వరకు చెట్లను నరికేశారు. రాత్రికి రాత్రే భారీ వాహనాలు వెళ్లేందుకు పెద్ద రోడ్డు వేశారు. అటవీ అధికారుల తీరును రైతులు ప్రశ్నిస్తున్నారు.

పారానగర్‌లో డంపింగ్ యార్డ్ నిర్మాణం ఆపండి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పారానగర్‌లో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డు నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలని, దానికి వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులపై కేసు పెట్టడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సీపీఐ(ఎం) ప్రతినిధి బృందంతో కలిసి కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. గుమ్మడిదల మండలం పారానగర్ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 40,41లో 151 ఎకరాల భూమిలో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ కోసం ప్రభుత్వం బలవంతంగా రైతుల నుంచి భూములు గుంజుకోవడం దారుణ న్నారు. పారానగర్‌ను మరో జవహర్‌నగర్‌గా చేసే కుట్ర జరుగుతోందన్నారు. డంప్‌యార్డు నిర్మాణం వెంటనే నిలిపివేయాలని, ప్రజల పోరాటానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య , మాణిక్యం, జి.సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకేదీ రక్ష..?

(మొదటిపేజీ తరువాయి)

ఒకేరోజు వెలుగులోకి రావడం గమనార్హం. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో బాలికపై ముగ్గురు యువకులు సామూహిక లైంగికదాడి చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ హైదర్‌షాకోట్‌కు చెందిన బాలికకు మాయమాటలు చెప్పి యువకులు మధుసూదన్, జయంత్, తరుణ్‌కుమార్, సాయికుమార్ బయటకు తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై ముగ్గురు లైంగికదాడి చేశారు. అనంతరం బాలికను వదలిపెట్టడంతో ఇంటికి వెళ్లింది. తనపై జరిగిన అఘాయిత్యాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దాంతో వారు నార్సింగి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. వారు నేరం ఒప్పుకున్నారు. వారిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

స్కూల్ డ్రైవర్ ఘాతుకం

మంచాల పీఎస్ పరిధిలో స్కూల్ వ్యాన్ డ్రైవరే చిన్నారిపై దారుణానికి ఒడిగట్టాడు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇన్ఫాంట్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఈనెల 4వ తేదీన మంచాల మండంలోని సిరి వెంచర్ రిసార్ట్ కాగజ్‌ఘాట్‌కు విహారయాత్రకు వెళ్లారు. అక్కడ స్కూల్ వ్యాన్ డ్రైవర్ జోసఫ్ ఓ బాలికను వాష్‌రూంకి తీసుకెళ్లాడు. ఆ క్రమంలో ఆమెపై లైంగికదాడి చేశాడు. శుక్రవారం బాధితురాలికి రక్తస్రావం కావడాన్ని గమనించిన తల్లి వెంటనే డాక్టర్ వద్దకు తీసుకెళ్లింది. చిన్నారి ప్రయివేట్ పార్ట్ వద్ద బలమైన ఒత్తిడి జరగడంతోనే ఇలా జరిగిందని డాక్టర్ తల్లిదండ్రులకు చెప్పాడు. ఆ విషయంపై బాలికను వారు అడగ్గా, విహార యాత్రకు వెళ్లిన రోజు జరిగింది చెప్పింది. వెంటనే తల్లిదండ్రులు మంచాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేశారు.

శంషాబాద్ ఇన్ఫాంట్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్ద..

ఇన్ఫాంట్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదుట కూడా తల్లిదండ్రులతోపాటు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం బాలికతో కలిసి తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చారు. జరిగిన ఘటనపై యాజమాన్యాన్ని నిలదీశారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాఠశాలకు చేరుకున్న పోలీసులు బస్సు డ్రైవర్లు అందరినీ పిలిచి గుర్తుపట్టాలని బాధితురాలికి చూపించగా.. నిందితున్ని గుర్తుపట్టింది. దీంతో నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు మంచాల పీఎస్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు, రాజకీయ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అక్కడికి పెద్దఎత్తున చేరుకున్నారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఆందోళనకు దిగారు. బాధిత తల్లిదండ్రులకు, చిన్నారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల వద్ద ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. యాజమాన్యం స్పందిస్తూ.. పిక్నిక్ దగ్గర డ్రైవర్లు అందరినీ రిసార్ట్ లోపలికి అనుమతించలేదని తెలిపారు. బాలిక నిందితున్ని గుర్తు పట్టిందని అందులో భాగంగానే అతన్ని అదుపులోకి తీసుకొని మంచాల పోలీస్ స్టేషన్‌కు తరలించామని సీఐ చెప్పారు. లైంగికదాడి జరిగిందా లేదా అనే విషయంలో దర్యాప్తు జరుగుతుందని తెలిపారు.

ఇబ్రహీంపట్నంలో కీచక ప్రిన్సిపాల్..

ఇబ్రహీంపట్నంలోని లయోలా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న దినావస్‌రావ్ 16 ఏండ్ల విద్యార్థినిపై లైంగికదాడి చేశాడు. బాలిక పట్ల అమానుషంగా ప్రవర్తించాడు. ఇంటికి వెళ్లిన తరువాత బాలిక తన తల్లితో జరిగిన విషయం చెప్పింది. దాంతో తల్లి ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ప్రిన్సిపాల్‌పై ఫోక్సో కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం. గతంలోనూ విద్యార్థినులపై లైంగికదాడి చేసినట్టు అతనిపై ఆరోపణలున్నాయి.

పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన

విద్యార్థినిపై లైంగికదాడిని నిరసిస్తూ లయోలా పాఠశాల ఎదుట ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేపట్టారు. పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు గంటసేపు నిరసన తెలిపిన అనంతరం పాఠశాలలోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, ఎస్ఎఫ్ఐ నాయకుల మధ్య తోపులాట జరిగింది. వారిని అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థినులపై దారుణాలకు పాల్పడితే వారికి రక్షణ ఎక్కడ ఉటుందని ఆందోళన వ్యక్తం చేశారు. నిందితునిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం


- హెల్త్‌కార్డులపై త్వరలో సమీక్ష
- టీడబ్ల్యూజేఎఫ్‌కు మంత్రి దామోదర రాజనర్సింహ హామీ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హెల్త్‌కార్డుల విషయంలో త్వరలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులతో సమీక్ష చేస్తానని ప్రకటించారు. ప్రజలు, జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో రాజీపడేది లేదన్నారు.అందుకే ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంచినట్టు వివరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధి బృందం మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా హెల్త్‌కార్డులు సరిగ్గా పనిచేయడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేస్తున్నా, ప్రయివేటు. కార్పొరేట్ ఆస్పత్రులు పట్టించుకోవడం లేదని గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం రూపొందిస్తున్న కొత్త ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని కోరారు. ఉద్యోగుల నుంచి వసూలు చేసే ఒక శాతం కంట్రిబ్యూషన్‌ను జర్నలిస్టులకు సంబంధించి ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి ఈ విషయాన్ని పరిశీలిస్తామని ఫెడరేషన్ నాయకత్వానికి హామీ ఇచ్చారు. త్వరలో ఆరోగ్యశ్రీ అధికారులతో జర్నలిస్టుల విషయమై సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు గుడిగ రఘు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి.విజయ, హెచ్‌యూజే అధ్యక్షులు బి. అరుణ్‌కుమార్, బి. జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఐదు శాతం నిధులు కేటాయించాలి : ఎన్‌పీఆర్‌డీ

- ఢిల్లీలో 10న జరగబోయే ధర్నాకు తరలిన వికలాంగులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగులకు పింఛన్ పెంచాలనీ, బడ్జెట్‌లో ఐదు శాతం నిధుల కేటాయించాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సోమవారం వికలాంగుల జాతీయ హక్కుల వేదిక(ఎన్‌పీఆర్‌డీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర నుంచి వికలాంగులు శుక్రవారం పెద్దఎత్తున కదిలారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో వికలాంగులకు అన్యాయం చేసిందని విమర్శించారు. పింఛన్ పెంపు కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మోడీ పాలనలో వికలాంగులు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఇందిరా గాంధీ నేషనల్ వికలాంగుల పెన్షన్ స్కీం వికలాంగులందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర నాయకులు రాజు, స్వామి, ఉపేందర్, మధుబాబు, అరిఫా, శశికళ, ప్రభుస్వామి, భుజంగారెడ్డి, చంద్రమోహన్, మల్లేష్, గంగాధర్, సుల్తాన్ రమేష్, లలిత లక్ష్మి, మంగమ్మ భాగ్య, షాహిన్ బేగంలతో పాటు వివిధ జిల్లాల నుంచి వందలాది మంది వికలాంగులు తరలారు.

రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు మృతి

నవతెలంగాణ-విలేకరులు

వేర్వేర్లు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో శుక్రవారం ఐదుగురు మృతిచెందారు. మరికొందరు గాయపడ్డారు. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల పరిధిలోని బుడిదంపాడు రైతు వేదిక సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతిచెందారు. ఖమ్మం అర్బన్ మండలం పువ్వాడ ఉదయనగర్ గ్రామానికి చెందిన తేజావత్ వీరబాబు(35), భూక్య విజయ్(33) కారేపల్లి మండలం పేరేపల్లి గ్రామంలో దశదిన కర్మకు బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదానికి గురయ్యారని పోలీసులు తెలిపారు. మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించినట్టు రఘునాథపాలెం సీఐ ఎండి ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన తాళ్లూరు నాగేశ్వరరావు(55) టీవీఎస్ వాహనంపై మధిర వెళ్లి వస్తుండగా ఓ మోటార్ సైకిల్ ఎదురుగా ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై ఉన్న పృథ్వీరాజ్‌కు తీవ్రంగా, నరేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ కడగండ్ల మధుబాబు కేసు నమోదు చేశారు.సత్తుపల్లి పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయ సెక్రటరీ సప్పిడి భాస్కర్ ఎన్టీఆర్ కెనాల్ రోడ్డు నుంచి సైకిల్‌పై ఇంటికి వస్తుండగా బైక్ ఢీకొట్టింది. భాస్కర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడుకు చెందిన షేక్ అక్తర్ సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో ఎంప్లాయిగా విధులు నిర్వహిస్తున్నాడు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల పరిధిలోని ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి రింగ్ రోడ్ వద్ద తెల్లవారు జామున ఆగి ఉన్న లారీని కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో గోదావరిఖని పట్టణానికి చెందిన లింగం(48), బినేష్(28) అక్కడి కక్కడే మృతిచెందారు.

మాదిగ అమరులకు మోత్కుపల్లి నివాళి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు విజయాన్ని అంకితం చేస్తూ మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు నివాళులర్పించారు. శుక్రవారం హైదరాబాద్‌లో అమరుల తల్లిదండ్రులకు పాదాభివందనం, అమరుల విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ వారి త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని అన్నారు. మాదిగ అమరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్కా ఇండ్లు కట్టివ్వాలని కోరారు. హైదరాబాద్‌లో అమరుల స్మృతివనాన్ని నిర్మించాలని సూచించారు. ఉద్యమకారులపై నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు, ఓయూ జేఏసీ చైర్మెన్ రుద్రవరం లింగ స్వామి మాదిగ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ మాదిగ, ప్రసాద్, ఎర్రోళ్ల భూపాల్, కొల్లూరి వెంకట్, నక్క వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేతకానీలకు ప్రత్యేక గ్రూపు కేటాయించాలి



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ - బంజారాహిల్స్

నేతకానీలకు ప్రత్యేక గ్రూపు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. కులగణనలో నేతకానీ సమాజాన్ని తక్కువ జనాభాగా చూపించారన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నేతకానీ కులసంఘాల జాతీయ ప్రతినిధి డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత ఆధ్వర్యంలో శుక్రవారం నేతకానీ నిరసన గళం పేరిట పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ సామాజిక తరగతుల్లో అధిక జనాభాను కలిగిన మూడో పెద్ద తరగతి నేతకానీలన్నారు. కానీ కులగణనలో వారికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. వాస్తవ లెక్కలను దాచిపెట్టి తక్కువ సంఖ్యను ప్రపంచానికి తెలియజేశారన్నారు. నేతకానీ సామాజిక తరగతికి రావల్సిన వాటాను అందించకుండా కొందరు మాలలు కుట్ర చేశారని ఆరోపించారు. నేతకానీల న్యాయబద్ధ పోరాటానికి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, భవిష్యత్‌లో వాస్తవ జనాభాను తెలియజేసి వారి వాటాను వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ కార్యాచరణలో నేతకానీలు ఐక్యంగా పోరాటానికి సిద్ధపడాలని సూచించారు. నేతకానీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత మాట్లాడుతూ.. ఈ రిజర్వేషన్ వర్గీకరణ ద్వారా భవిష్యత్ అంధకారమవుతుందని, విద్యార్థుల జీవితాలు ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జనాభాను సీ గ్రూప్ నుంచి వేరుచేసి ప్రత్యేకమైన డీ గ్రూపులో చేర్చి 3 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతకానీ కుల సంఘ అధ్యక్షులు దుర్గం రాజేష్, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్శనాల భువనచంద్ర, కులసంఘ నాయకులు బోర్లకుంట దీపక్ కుమార్, దుర్గం శేఖర్, చల్లూరి ప్రకాష్, కామెర ప్రకాష్, అనపర్తి యువరాజ్, దుర్గం వినోద్, జాడి రాజ్ కుమార్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ వర్సిటీలో బీఎడ్ (ఓడీఎల్) వెబ్‌ఆప్షన్లకు రేపే గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఏఓయూ)లో 2024-25 సంవత్సరానికి బీఎడ్ (ఓడీఎల్) కోర్సులో చేరేందుకు వెబ్‌ఆప్షన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసే గడువు ఆదివారం వరకు ఉన్నది. ఈ మేరకు వర్సిటీ విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ వై వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఎడ్ (ఓడీఎల్) ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు వెబ్ ఆప్షన్ కోసం రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. స్కాన్ చేసిన ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి నిర్ధారిత రుసుం ఆదివారంలోపు చెల్లించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 040-23680333/444/544 ఫోన్ నెంబర్లను సంప్రదించాలనీ, లేదంటే విశ్వవిద్యాలయ పోర్టల్ www.braouonline.in లేదా www.braou.ac.in సందర్శించాలని కోరారు.

వీఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఆజామాబాద్, హైదరాబాద్ - 500 020.
Phone: 91-40-27688000; Fax:91-40-27615336;
CIN: L29150TG1930PLC000576, Email:investors@vstind.com, website: www.vsthyd.com

31 డిసెంబర్ 2024 తో ముగిసిన మూడు నెలలు మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు యొక్క సారాంశము

(₹ లక్షలలో)

క్ర. సం.	వివరములు	ముగిసిన ప్రస్తుత 3 నెలలు 31-12-2024 (ఆడిట్ చేయనివి)	ముగిసిన ప్రస్తుత కాలం కొరకు సంవత్సరం మొదటి తేదీకి సంఖ్యలు 31-12-2024 (ఆడిట్ చేయనివి)	ముగిసిన క్రితం ఈ కాలపు 3 నెలలు 31-12-2023 (ఆడిట్ చేయనివి)
1ఎ	కార్యాకలాపాల నుండి మొత్తం ఆదాయం	47055	135545	46842
1బి	ఇతర ఆదాయం	789	2498	872
	మొత్తం ఆదాయం	47844	138043	47714
2	కాలానికి నికర లాభం (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు)	6514	20210	7102
3	కాలానికి నికర లాభం పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	16563	30259	7102
4	కాలానికి నికర లాభం పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	13626	23740	5372
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది]	13580	23741	5401
6	ఈక్విటీ వాటా మూలధనం (సూచన 2 చూడుడు)	16986	16986	1544
7	ఇతర ఈక్విటీ			
8	ప్రతి వాటా ఆర్జనలు (ఇపిఎస్) (ఒక్కొక్కటి ₹ 10/-) (వార్షికం కానిది) సూచన 2 చూడుడు			
	ఎ) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ ఐటంలకు ముందు	8.02	13.97	3.16
	బి) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ ఐటంల తరువాత	8.02	13.97	3.16

సూచన :

1. పైన తెలిపిన ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజీలతో దాఖలు చేసిన 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లు (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.vsthyd.com) లలో అందుబాటులో ఉన్నవి.
2. 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసిక కాలం నందు కంపెనీ 15,44,19,200 సాధారణ వాటాలను బోనస్ రూపంలో కొత్తగా 10 ఈక్విటీ వాటాలను ప్రస్తుతమున్న ప్రతి ఒక్క వాటా కల్గిన వాటాదారులకు రూ.10/- విలువను జారీ చేసి మరియు మూలధనంగా చెల్లించబడినది. తదనుగుణంగా ప్రతి వాటా రాబడులు (ఇపిఎస్) అన్ని కాలంల కొరకు తిరిగి సవరించబడినది.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ అవసరాలు) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం పైన పేర్కొన్న ఫలితాలు సంస్థాగత ఆడిటర్లచే పరిమిత సమీక్ష చేపట్టబడినవి, వారు దానిపై ఎటువంటి ఆక్షేపణలు లేని నివేదికను జారీ చేసినారు. ఈ ఫలితాలు దిగువనీయబడిన QR కోడ్ స్కాన్ చేయడం ద్వారా కూడా చూడవచ్చును.

వీఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
నరేష్ కుమార్ సేథి
చైర్మన్
DIN : 08296486

స్థలం : హైదరాబాద్
తేది : 07 ఫిబ్రవరి, 2025

TCI FINANCE LIMITED

Regd Office: Plot No 20, Survey No 12, 4th Floor, Kothaguda, Kondapur, Hyderabad - 500081.
CIN: L65910TG1973PLC031293, www.tcifl.in
Phone No : 040-71204284 & Fax No : 040-23112318

31 డిసెంబర్, 2024తో ముగిసిన కాలవ్యవధి కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ. లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు 31-12-2024 ఆడిట్‌చేయనివి
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	-	-	-
పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	(23)	27	(95)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	(23)	27	(95)
కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కంప్రైజింగ్ లాభం/(నష్టం) మరియు కాలవ్యవధిలో ఇతర సమగ్ర ఆదాయం)	(362)	(572)	(137)
ఈక్విటీ వాటామూలధనం	1287	1287	1287
రిజర్వులు (గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రివాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)			
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/-చొప్పున)			
బేసిక్ :	(0.18)	0.21	(0.74)
డైల్యూటెడ్ :	(0.18)	0.21	(0.74)
వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున)			
బేసిక్ :	(0.18)	0.21	(0.74)
డైల్యూటెడ్ :	(0.18)	0.21	(0.74)

గమనికలు:

1) పైన తెలిపిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 7 ఫిబ్రవరి, 2025న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేసిన 31 డిసెంబర్,2024తో ముగిసిన కాలవ్యవధికి వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పైవిధంగా వున్నది. 31 డిసెంబర్, 2024తో ముగిసిన తొమ్మిది నెలల కాలానికి పూర్తి వివరాలు: www.tcifl.in, www.bseindia.com and www.nseindia.com వద్ద పెట్టుబడిదారుల కొరకు అందుబాటులో ఉంటాయి.

బోర్డు కొరకు మరియు తరఫున
సం/-
ఐ ఎం ఉస్మాన్ షరీఫ్
డైరెక్టర్ (డిఐఎన్-02794895)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 07-02-2025

టీజేఎమ్‌యూ సమ్మె నోటీసు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, కార్మిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎమ్‌యూ) శుక్రవారం టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చింది. అదే సమయంలో కార్మిక శాఖ జాయింట్ కమిషనర్‌కు కూడా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ నోటీసు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎమ్‌యూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీవీకే రావు, కే హన్మంతు ముదిరాజ్‌తో పాటు సంఘం సభ్యులు పాల్గొన్నారు.వేతన సవరణ, వెల్ఫేర్ బోర్డుల రద్దు, కార్మిక సంఘాలకు అనుమతి, కొత్త నియామకాలు, మహిళా కండక్టర్లు, కారుణ్య నియామక అభ్యర్థుల సమస్యలు సహా మొత్తం 19 డిమాండ్లతో కూడిన నోటీసులను అందచేశారు.

10న చర్చలకు రండి

ఆర్టీసీ యాజమాన్యానికి కార్మికశాఖ లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై చర్చించేందుకు ఈనెల 10వ తేదీ చర్చలకు రావాలని కార్మికశాఖ జాయింట్ కమిషనర్, టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యానికి లేఖ రాసారు. పలు అంశాలపై కార్మిక సంఘాలు సమ్మె నోటీసులు ఇచ్చాయనీ, వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని టీ అంజయ్య భవన్‌లోని కార్మికశాఖ హైదరాబాద్ జాయింట్ కమిషనర్ (జంటనగరాలు) కార్యాలయానికి చర్చల కోసం రావాలని ఆ లేఖలో కోరారు.

Orchasp Limited

CIN : L72200TG1994PLC017485
19 & 20, Moti Valley Trimulgherry, Secunderabad - 500015, Telangana.
Email id: secretarial@orchasp.com website: www.orchasp.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 31.12.2024	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30.09.2024	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 31.12.2023	ముగిసిన తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయనివి 31.12.2024	ముగిసిన తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయనివి 31.12.2023	ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31.03.2024
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	603.45	504.67	344.19	1,458.40	983.10	1,404.54
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)-పన్నుకు ముందు	50.34	(1,431.72)	24.54	(1,353.90)	80.67	81.89
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)-పన్ను తరువాత	50.10	(1,427.58)	27.41	(1,354.63)	67.21	67.95
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-			
5	ఈక్విటీ వాటా మూలధనం	6,391.01	6,391.01	2,996.83	6,391.01	2,996.83	2,996.83
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు						
	బేసిక్ ఇపిఎస్ (రూ.) వార్షికం కానిది	0.01	(0.37)	0.02	(0.35)	0.05	0.03
	డైల్యూటెడ్ (రూ.) వార్షికం కానిది	0.01	(0.37)	0.02	(0.35)	0.05	0.03

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(పూర్తి మొత్తాలు రూ.లక్షల్లో, ఇపిఎస్ డేటా మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 31.12.2024	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30.09.2024	ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 31.12.2023	ముగిసిన తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయనివి 31.12.2024	ముగిసిన తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయనివి 31.12.2023	ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31.03.2024
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	603.45	504.67	344.19	1,458.40	983.10	1,404.54
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)-పన్నుకు ముందు	50.34	(1,431.72)	24.54	(1,353.90)	80.67	81.89
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం)-పన్ను తరువాత	50.10	(1,427.58)	27.41	(1,354.63)	67.21	67.95
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-			
5	ఈక్విటీ వాటా మూలధనం	6,391.01	6,391.01	2,996.83	6,391.01	2,996.83	2,996.83
6	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు						
	బేసిక్ ఇపిఎస్ (రూ.) వార్షికం కానిది	0.01	(0.37)	0.02	(0.35)	0.05	0.03
	డైల్యూటెడ్ (రూ.) వార్షికం కానిది	0.01	(0.37)	0.02	(0.35)	0.05	0.03

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా: www.nseindia.com మరియు www.bseindia.com అందుబాటులో వుంటాయి. అవి కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.orchasp.com పై కూడా అందుబాటులో ఉన్నాయి.

కంపెనీ యొక్క వెబ్‌సైట్‌లో ఫలితాలను వీక్షించుటకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

For Orchasp Limited
సం/-
పి. చంద్ర శేఖర్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 01647212

ప్రదేశం: హైదరాబాద్
తేది: 7 ఫిబ్రవరి, 2025

AUROBINDO PHARMA LIMITED

(CIN - L24239TG1986PLC015190)
Regd. Office: Plot No.2, Maithrivihar, Ameerpet, Hyderabad - 500 038, Telangana, India.
Tel: +91 040 23736370 Fax: +91 40 23747340 Email: info@aurobindo.com

31.12.2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో, పేర్కొనపోతే)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	79,785.2	233,416.1	73,517.8
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	11,998.5	37,312.0	12,624.2
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	11,998.5	37,312.0	12,624.2
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	8,455.7	25,807.4	9,399.7
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	7,803.0	27,447.0	11,286.7
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/- చొప్పున)	580.8	580.8	585.9
7	ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల్లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-
8	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)	మార్చి 31, 2024 నాటికి 297,842.1		
9	వాటా ఒక్కింటికి రాబడి రూ. 1/-చొప్పున	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)
	(ఏ) బేసిక్: (రూ.లో)	14.56	44.25	16.04
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	14.56	44.25	16.04

31.12.2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో, పేర్కొనపోతే)

క్ర. సం		ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	29,166.3	82,013.1	26,920.3
2	కాలవ్యవధి కొరకు కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు లాభం	6,329.4	18,029.3	6,872.0
3	కాలవ్యవధి కొరకు కొనసాగుతున్న ఆపరేషన్ల నుండి పన్ను తరువాత లాభం	4,720.5	13,386.2	6,237.7
4	కాలవ్యవధి కొరకు నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్నుకు ముందు లాభం	-	-	-
5	కాలవ్యవధి కొరకు నిలిచిపోయిన ఆపరేషన్ల నుండి పన్ను తరువాత లాభం	-	-	-
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	4,706.0	13,342.7	6,234.8
7	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 1/- చొప్పున)	580.8	580.8	585.9
8	ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల్లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-
9	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ (రివాల్యువేషన్ రిజర్వు మినహాయించి)	మార్చి 31, 2023 వరకు		
10	వాటా ఒక్కింటికి రాబడి రూ. 1/-చొప్పున	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)	(వార్షికం కానిది)
	కొనసాగుతున్న ఆపరేషన్లు			
	(ఏ) బేసిక్: (రూ.లో)	8.13	22.94	10.65
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	8.13	22.94	10.65
	నిలిచిపోయిన ఆపరేషన్లు			
	(ఏ) బేసిక్: (రూ.లో)	-	-	-
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	-	-	-
	మొత్తం ఆపరేషన్లు			
	(ఏ) బేసిక్: (రూ.లో)	8.13	22.94	10.65
	(బి) డైల్యూటెడ్ (రూ.లో)	8.13	22.94	10.65

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి(లు) వెబ్‌సైట్లు అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.aurobindo.com నందుఅందుబాటులో ఉంటాయి. ఈ సమాచారాన్ని దిగువ ఇచ్చినక్యూఆర్ కోడ్ స్కాన్‌చేయుట ద్వారా పొందవచ్చును.

బోర్డు ఉత్తర్వుల మేరకు
Aurobindo Pharma Limited
సం/-
కె.నిత్యానంద రెడ్డి
వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 9 ఫిబ్రవరి, 2025

www.aurobindo.com

Astra Microwave Products Limited

EXPLORE INNOVATE INVENT

Regd. office: Astra Towers, Survey No: 12(Part), Opp. CII Green Building, Hitech City, Kondapur, Hyderabad-500084 Telangana, India.
Phone: +91-040-46618000, 46618001, Fax: +91-040-46618048
Email: info@astramwp.com, Website: www.astramwp.com, CIN: L29309TG1991PLC013203

డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్స్ (ఐఎన్‌డి ఏఎస్)కు అనుగుణంగా కలవు

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ ముగిసిన తొమ్మిది నెలల కాలం 31.12.2024 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ ముగిసిన తొమ్మిది నెలల కాలం 31.12.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్‌అలోన్ ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.12.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన తొమ్మిది నెలల కాలం 31.12.2024 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన తొమ్మిది నెలల కాలం 31.12.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1. ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	25666.46	22883.08	63944.42	55168.11	90425.73	25853.85	22961.17	64332.80	55486.52	90882.02
2. కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	5275.89	3267.23	9263.67	8377.26	15165.17	5400.19	3264.27	9411.78	7949.14	14698.66
3. పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు అసాధారణ ఐటెంల తరువాత)	5275.89	3267.23	9263.67	8377.26	15165.17	6155.92	3370.45	10461.41	8773.70	15901.34
4. పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటెంల తరువాత)	3861.66	2444.92	6829.48	6259.72	11299.07	4742.71	2539.23	8002.37	6666.47	12106.63
5. కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు (సమీకృత లాభం/(నష్టం)(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	3899.43	2541.22	6942.79	6334.89	11216.05	4793.68	2639.46	8132.59	6749.44	12056.32
6. ఈక్విటీ వాటా మూలధనం	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90	1898.90
7. ఇతర ఈక్విటీ	0	0	0	0	94919.56	0	0	0	0	94719.88
8. వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున)										
బేసిక్ :	4.07	2.58	7.19	6.67	12.00	5.00	2.67	8.43	7.10	12.86
డైల్యూటెడ్ :	4.07	2.58	7.19	6.67	12.00	5.00	2.67	8.43	7.10	12.86

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో దాఖలు చేసిన డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలు యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్‌లలో (www.bseindia.com) మరియు (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్‌లో (www.astramwp.com) అందుబాటులో ఉన్నాయి.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 తో పాటు అందులో జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవదగిన మరియు ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)కు అనుగుణంగా పైన పేర్కొన్న ఫలితాలు ఇవ్వబడ్డాయి.

SCAN QR CODE FOR RESULTS

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
సం/-
ఎస్ గురునాథ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00003828

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : 07-02-2025

www.astramwp.com

యూపీఎస్‌తో ఉద్యోగుల భవిష్యత్తు కార్పొరేట్లకు తాకట్టు

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

ఎన్‌ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్)తో ఉద్యోగుల భవిష్యత్తును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు తాకట్టు పెడుతుందని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్‌ఎంఓపీఎస్) సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ విమర్శించారు. శుక్రవారం కర్ణాటకలోని బెంగళూరులో ఉన్న ఫ్రీడమ్ పార్క్‌లో ఎన్‌ఎంఓపీఎస్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ ధర్నాను నిర్వహించారు. కర్ణాటక రాజ్య సర్కారీ ఎన్‌పీఎస్ నౌకరా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు శాంతారామ తేజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ సీపీఎస్ వద్దంటూ దేశవ్యాప్తంగా దశాబ్ద కాలంగా పోరాటం జరుగుతున్నదని చెప్పారు. కొత్తగా యూపీఎస్ పేరుతో ఉద్యోగులను మభ్య పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నదని అన్నారు. దీనివల్ల ఉద్యోగుల జీవితాలు మరింత దుర్భరం అవుతాయనీ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు ఉద్యోగుల జీవితాలను తాకట్టు పెడుతుందని విమర్శించారు. ప్రభుత్వానికి గాని ఉద్యోగులకు గాని ఏ విధంగానూ భద్రత కల్పించబోదని అన్నారు. యూపీఎస్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనీ, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరిం చాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎస్‌లో నుంచి ఎగ్జిట్ పాలసీ లేదనీ, రాష్ట్రాలకు ఓపీఎస్ ఇవ్వకుండా కేంద్ర ఆర్థిక శాఖ అడ్డుపడుతున్నదని విమర్శించారు. కానీ సీపీఎస్ నుంచి యూపీఎస్‌లోకి వెళ్లే విధానాన్ని అదే శాఖ తయారు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలను వాటి హక్కులను కాలరాయడమే అవుతుందనీ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. జార్ఖండ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, హిమాచల్‌ప్రదేశ్‌లో ఏ విధంగా అయితే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారో అదే విధంగా కర్ణాటకలోనూ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ మాట్లాడుతూ యూపీఎస్‌ను వ్యతిరేకిస్తూ కేరళ, కర్ణాటకలో ఆందోళనలు జరిగాయని వివరించారు. ఇవి దేశవ్యాప్తంగా మరింత ఉధృతమవుతాయని హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేనెల రెండున హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో యుద్ధభేరిని మోగించబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగన్న, నాయకులు మహాదేశ్వర్మ, మాజీ ఎంపీ మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు

- ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీ వర్గీకరణను ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు స్వాగతించారు. ఎస్సీ వర్గీకరణ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకుగాను శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంత్రి దామోదర రాజనర్సింహ చేసిన కృషిని పాటగా మలిచి డక్కలి కళాకారుడు పోచప్ప పాడి మంత్రికి వినిపించారు. ఈ సందర్భంగా మంత్రి 12 మెట్ల కిన్నెరను పరిసీలించి పోచప్ప అభ్యర్థన మేరకు వాయించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరి వెంకటేశం, బత్తుల పాండు, ఉపాదే సనాదన్, కోల్పుల నవీన్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోరాటం కొనసాగిస్తా మరోసారి గెలిపించండి

(మొదటిపేజీ తరువాయి)

ఉపాధ్యాయులు, అధ్యాపకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి నర్సిరెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. ఫ్లకార్డులను ప్రదర్శిస్తూ సమస్యల పరిష్కారం కోసం నర్సిరెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులు, అధ్యాపకులు నినాదాలు చేశారు. నామినేషన్ దాఖలు అనంతరం నర్సిరెడ్డి మీడియాతో మాట్లాడారు. విద్యారంగ సమస్యలపైనా, ఉపాధ్యాయ అధ్యాపకుల హక్కుల కోసం గతంలో గెలిచిన నాటి నుంచి నేటి వరకు నికరంగా పోరాటం చేశానని, మరోసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యతా ఓటేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గత ప్రభుత్వం మొండిగా వ్యవహరించినప్పటికీ ప్రభుత్వరంగ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు పోరాటం చేశానన్నారు. విద్యారంగా సమస్యల పట్ల నల్లగొండ నుంచి హైదరాబాద్‌కు పాదయాత్ర చేసిన విషయాన్ని కూడా అందరూ చూశారని, ప్రజల కోసమే నిజాయతీగా పని చేశానని వివరించారు. పీఆర్సీ అమలుకు 30శాతం వచ్చేందుకు ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేసినట్టు గుర్తు చేశారు. డిసెంబర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వానికి నివేదిక అందించి ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియలో ముందుండి పోరాడానని, 22వేల మందికి పదోన్నతులు చేయించినట్టు తెలిపారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండుసార్లు జీతాలు పెంచడంలో తనవంతు పాత్ర పోషించానని అన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలలో బదిలీలు చేయించానన్నారు. నిధులను ప్రభుత్వ పాఠశాలలకు, విద్యారంగాభివృద్ధికి కేటాయించినట్టు తెలిపారు.

నామినేషన్ మీటింగ్...

ఎస్‌ఆర్‌గార్డెన్స్‌లో జరిగిన నామినేషన్ మీటింగ్‌కు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి అధ్యక్షత వహించారు. పదేండ్లలో ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందని నర్సిరెడ్డి విమర్శించారు. కార్పొరేట్ శక్తులు విజృంభించడం, ప్రయివేట్‌రంగంలో యూనివర్సిటీలు నెలకొల్పడం వల్ల సామాన్యునికి విద్య అందుబాటులో లేకుండా పోయిందన్నారు. తాను ప్రభుత్వపక్షం, ప్రతిపక్షం కాదని, కేవలం ఉపాధ్యాయుల పక్షమన్నారు. చావ రవి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ నర్సిరెడ్డి రోల్ మోడల్‌గా, ఉపాధ్యాయ ప్రతినిధిగా, ప్రజల మనిషిగా పని చేశారన్నారు. అందుకోసం నర్సిరెడ్డిని మరోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. టీపీటీఎఫ్ సంఘం తరఫున కరీంనగర్‌లో పోటీ చేస్తున్న ఉమ్మడి అభ్యర్థి అశోక్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.

హాజరైన సంఘాలు

ఈ సమావేశానికి నర్సిరెడ్డిని బలపరిచిన సంఘాల నేతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె. సురేష్, తెలంగాణ గురుకులాల ఉపాధ్యాయసంఘాల చైర్మెన్ మామిడినారాయణ, ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్లసంఘం అధ్యక్షులు శ్రీధర్‌కుమార్, టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఎం తిరుపతి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్, తెలంగాణ మోడల్ స్కూల్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కొండయ్య మహేష్, కేజీబీవీ సంస్థల నాయకులు మంజుల, టీపీటీఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మనోహర రాజు, అడిషనల్ జనరల్ సెక్రెటరీ రవీందర్, నల్లగొండ జిల్లా యూటీఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత, టాప్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, ప్రభుత్వ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు సురేష్, పౌర స్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధే శ్యామ్, సాంఘిక సంక్షేమ గురుకులాల అధ్యక్షులు ఎల్లయ్య తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అధ్యక్షులు మహేష్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నితిన్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర కోశాధికారి రవికుమార్, బీసీ వెల్ఫేర్ గురుకుల విద్యాసంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లివిన్ స్టాన్, గిరిజన సంక్షేమ పాఠశాలల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.జంగయ్య, సిహెచ్.దుర్గాభవాని, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక సంపాదకులు మాణిక్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ముదిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కె.సోమశేఖర్, జి.నాగమణి, సింహాచలం, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణారెడ్డి నాగిరెడ్డి, గురుకుల సంస్థల రాష్ట్ర కార్యదర్శులు మహేష్ రాంబాబు,నల్లగొండ జిల్లా టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు బక్కా శ్రీనివాసాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు బడుగు అరుణ, నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి వడిత్య రాజు, టీఎస్‌యూటీఎఫ్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా కార్యదర్శి సిహెచ్ రామలింగయ్య వీరనర్సింహ, మిట్టపల్లి మురళయ్య, నలపరాజు వెంకన్న శ్రీనివాస్‌రెడ్డి, అరుణ, రమాదేవి, కొమ్మురాజు సైదులు పాల్గొన్నారు.



క్యాబినెట్ విస్తరణ లేనట్టే !

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నానని చెప్పారు. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని కుల గణన చేపట్టామని, దీనివల్ల ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కుల గణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారని అన్నారు. బీసీలు పెరిగిన విషయం పాయల్ శంకర్ లెక్కలతో సహా చూసిన తర్వాతే అసెంబ్లీలో ఒప్పుకున్నారని చెప్పారు.

రాహుల్‌గాంధీకి, నాకు మధ్య గ్యాప్ లేదు

తాను లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం గురించి తెలియని వారు మాట్లాడితే నాకేం సంబంధం అని ప్రశ్నించారు. ప్రతి విమర్శకు తాను స్పందించాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు

తెలంగాణ ముఖ్యనేలతో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ విడి విడిగా చర్చలు జరిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీతో చర్చించారు. అదే విధంగా పీసీసీ కార్యవర్గం కూర్పు మంత్రి వర్గ విస్తరణపై ఆయన నేతల అభిప్రాయాలను సేకరించారు.

తెలంగాణ కుల గణన దేశానికే ఆదర్శం : ఖర్గే

తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ విజయవంతంగా చేసిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. 50 రోజుల పాటు ఆక్యూరేట్‌గా చేసిన ఈ సర్వే భేషుగ్గా ఉందని ప్రశంసించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని చేసి చూపిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం, పార్టీ నేతలకు అభినందనలు తెలిపారు. శుక్రవారం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్వర్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో మల్లికార్జున ఖర్గేకి కుల గణన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. కుల గణన చేపట్టిన తీరు, ప్రస్తుతం సామాజిక వర్గాల వారీగా తేలిన లెక్కల వివరాలను తెలిపారు. ఈ లెక్కలకు అనుగుణంగా భవిష్యత్‌లో అమలు చేయబోయే రిజర్వేషన్లు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వివరించారు. వీటితో పాటు మంత్రి వర్గ విస్తరణ, నూతన పీసీసీ కార్యవర్గంపై చర్చించారు. అలాగే రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

బహిరంగ సభలకు ఆహ్వానం

కుల గణన, ఎస్సీ వర్గీకరణ విజయవంతమైన నేపథ్యంలో రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కుల గణనపై సూర్యాపేటలో, ఎస్సీ వర్గీకరణ అంశంపై గజ్వేల్‌లో బహిరంగ సభలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ఈ రెండు సభలకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానం పలికారు. వీటితో పాటు మండల, జిల్లా స్థాయిలో విజయోత్సవ సభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కాగా సీఎం, రాష్ట్ర ముఖ్య నేతల ఆహ్వానంపై ఖర్గే సానుకూలంగా స్పందించారని పార్టీ నేతలు పేర్కొన్నారు.

సుమారు 25 మందితో రాష్ట్ర పీసీసీ కొత్త కార్యవర్గం

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కొత్త కార్యవర్గం నియామకం తుది అంకానికి చేరింది. సామాజిక సమతుల్యంతో కూడిన సుమారు 25 మందితో జాబితా సిద్ధం అయినట్లు తెలిసింది. ఇందులో కొత్తగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, 20కి పైగా వైస్ ప్రెసిడెంట్లకు చోటు కల్పించనున్నారు. ఈ జాబితా నేడో, రేపో అధిష్టానం ప్రకటించనున్నట్టు ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. కొత్త కార్యవర్గం కోసం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్య నేతల నుంచి పలువురి పేర్లను స్వీకరించారు. ఈ జాబితాలోని పేర్లకు పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోద ముద్ర వేయగానే, పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటిస్తారు. కాగా ఇప్పటి వరకు ఒకే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఉండగా, రాష్ట్ర నేతల సూచనలతో తొలిసారి ఆ సంఖ్యను నాలుగుకు పెంచారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, రెడ్డి, మైనార్టీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వనుంది. అయితే, పీసీసీ చీఫ్ బీసీ సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి బీసీ సామాజిక వర్గం నుంచి ఎవర్నీ తీసుకునే అవకాశం లేదు. అయితే ఈ నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల కోసం, ఆయా సామాజిక వర్గాల నుంచి ముగ్గురు చొప్పున మొత్తం 12 మంది పేర్లను రాష్ట్ర నేతలు అధిష్టానానికి అందజేశారు. దీంతో పాటు మరో 15-20 పేర్లను పార్టీ ఉపాధ్యక్షుల పదవులకు సూచించినట్లు తెలిసింది.

అమ్మా.. ఒక్కసారి మాట్లాడమ్మా..

రాత్రి ముచ్చట చెప్పి నిద్రపుచ్చిన తల్లి తెల్లారేసరికే మృతి



- అనాథలైన ఇద్దరు చిన్నారులు
- ఎవ్వరూ లేకపోవడంతో వాళ్లతోనే తలకొరివి
- విరాళాలతో అంత్యక్రియలు
- గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఇచ్చేందుకు నిరాకరణ
- సంగారెడ్డి జిల్లా కేరూరు గ్రామంలో ఘటన

నవతెలంగాణ-వట్‌పల్లి

'అమ్మా తెల్లారింది.. అందరూ లేచారు. నువ్వు కూడా లే అమ్మా. మేం బడికి పోవాలి.. అమ్మా. ఒక్కసారి మాట్లాడమ్మా.. అమ్మా ఏమైంది' అంటూ విగతజీవిగా పడుకున్న తల్లి మృతదేహం పక్కన ఆరేండ్ల వయస్సులోపు ఇద్దరు చిన్నారుల మాటలు స్థానికులకు కలచివేశాయి. మా అమ్మ నిద్రలోంచి లేవడం లేదంటూ కేకలు పెట్టగా.. పక్కన వారు వచ్చి మీ అమ్మ చనిపోయిందని చెప్పడంతో.. పసి హృదయాలు విలవిల్లాడాయి. ఈ హృదయవిదారకర ఘటన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండల పరిధిలోని కేరూరు గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. అయితే, వారు చిన్న పిల్లలు కావడం, ఆ కుటుంబానికి చెందిన వారు ఎవరూ లేకపోవడం, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కూడా ఇవ్వకపోవడంతో గ్రామస్తులు విరాళాలు వేసుకుని అంత్యక్రియలు పూర్తి చేయగా, ఆ పసి పిల్లలే తలకొరివి పెట్టారు. ఇందుకు సంబంధించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

కేరూరు గ్రామానికి చెందిన బాగమ్మ, దుర్గయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వారిలో పెద్ద కుమార్తెను వేరే గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. చిన్న కుమార్తె బూదెమ్మ(36)కు 15 ఏండ్ల కిందట వివాహం జరిపి అల్లుడిని ఇల్లరికం తెచ్చుకున్నారు. అయితే, బూదెమ్మకు భాగ్య(ఆరేండ్లు), భార్గవి(నాలుగేండ్లు) కుమార్తెలు. ఇద్దరూ ఆడపిల్లలు అని బూదెమ్మ భర్త ఆమెను వదిలిపెట్టి వెళ్లిపోయాడు. ఆమె తల్లిదండ్రులు కూడా కొన్నాళ్లకు చనిపోయారు. దాంతో ఒంటరైన బూదెమ్మ ఇద్దరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిపిస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చింది. అయితే, కొన్నాళ్లుగా బూదెమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. కూలి డబ్బులు మొత్తం వైద్యానికే ఖర్చు పెట్టినా ఆరోగ్యం కుదుట పడలేదు. పైపెచ్చు వైద్య ఖర్చుల కోసం అప్పు పుట్టలేదు. దాంతో రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే ఉంటున్నది. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందింది. అయితే, తెల్లారినా రోజూ లేచే తల్లి లేవకపోవడంతో ఇద్దరు చిన్నారులు ఆమె దగ్గరికి వెళ్లి ఏడుస్తూ లేపే ప్రయత్నం చేశారు. పక్కన వారు వెళ్లి పరిశీలించి చనిపోయినట్టు గుర్తించారు. తల్లి మరణ వార్త విని ఆ చిన్నారులు గుక్కపెట్టి ఏడుస్తుండగా గ్రామస్తులందరూ కన్నీటిపర్యంతమయ్యారు. ఉన్న ఒక్క ఆధారం తల్లి కూడా వారిని విడిచి వెళ్లడంతో ఆ పిల్లలు బిక్కుబిక్కుమంటూ కూర్చున్నారు.

విరాళాలతో అంత్యక్రియలు..

బూదెమ్మ అంత్యక్రియలకు చిల్లి గవ్వ కూడా లేకపోవడంతో.. మాజీ సర్పంచ్ కుమారుడు ప్రభాకర్ విరాళాలను సేకరించారు. ఆ వచ్చిన డబ్బులతో అంత్యక్రియలు నిర్వహించారు.

అంతిమయాత్రకు పంచాయతీ ట్రాక్టర్ నిరాకరణ

బూదెమ్మ అంత్యక్రియల కోసం గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను అడగ్గా కొందరు నాయకులు నిరాకరించారని స్థానికులు చెబుతున్నారు. గతంలో చాలామందికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌నే వినియోగించారని, బూదెమ్మ దళిత మహిళ కావడంతోనే అంత్యక్రియలకు పంచాయతీ ట్రాక్టర్‌ను నిరాకరించారని సీపీఐ మాజీ నాయకులు ఎల్లయ్య ఆరోపించారు. ఆ చిన్నారులను చూసి కూడా కనికరించకుండా నిరాకరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా అనాథలైన ఇద్దరు పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చొరవ చూపి చిన్నారులకు న్యాయం చేయాలని కేరూరు దళిత సంఘాల నాయకులు కోరారు.

శంషాబాద్‌లో హోర్డింగుల తొలగింపు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలన



నవతెలంగాణ-శంషాబాద్

రంగారెడ్డి జిల్లా జాతీయ రహదారి-44కు ఇరువైపులా హోర్డింగులను హైడ్రా అధికారులు తొలగించారు. శుక్రవారం సిద్ధాంతి గ్రామం వద్ద నేషనల్ హైవే పెట్రోల్ పంపు వద్ద భారీ హోర్డింగ్‌లను తీసేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శంషాబాద్‌లో రెండు రకాల యూనిపోల్స్, అడ్వర్టైజ్‌మెంట్ హోర్డింగులు ఉన్నాయని తెలిపారు. ఇందులో యాజమాన్యాలు మున్సిపాలిటీకి రూపాయి చెల్లించకుండా హోర్డింగ్‌లను ఏర్పాటు చేసుకున్నాయని చెప్పారు. రెండోది ప్రభుత్వానికి ట్యాక్స్ కడుతూ రెన్యువల్ కోసం ఎదురు చూస్తున్న వారు ఉన్నారని తెలిపారు. మొదటగా చట్టవిరుద్ధంగా నెలకొల్పిన వాటన్నింటినీ తొలగిస్తామని, తర్వాత ప్రభుత్వం కొత్తగా అనుమతులు ఇచ్చే విషయం పరిశీలిస్తుందని అన్నారు. ప్రస్తుతానికి చట్టవిరుద్ధంగా ఉన్న అన్ని యూనిపోల్స్, అడ్వర్టైజ్‌మెంట్ హోర్డింగ్స్‌ను పూర్తిగా తొలగిస్తామని ప్రకటించారు.

శంషాబాద్‌లో 140 హోర్డింగ్‌లు

మున్సిపాలిటీ పరిధిలో 140 హోర్డింగులు ఉన్నాయని మున్సిపల్ కమిషనర్ బి.సుమన్‌రావు తెలిపారు. ఇందులో 130 హోర్డింగులకు 2022-23 వరకు అనుమతులు ఉన్నాయని, మిగతా పదింటికి ఎలాంటి అనుమతులూ లేవని చెప్పారు. వీటి ద్వారా సంవత్సరానికి సుమారు రూ.85 లక్షల నుంచి కోటి రూపాయల వరకు మున్సిపాలిటీకి ఆదాయం సమకూరేదన్నారు. 2023-24, 2024-25 కాలంలో శంషాబాద్ మున్సిపాలిటీ నుంచి తాము హోర్డింగ్‌లకు రెన్యువల్ చేయలేదని తెలిపారు. ప్రభుత్వం నేషనల్ హైవేలపై హోర్డింగ్ ఏర్పాటు చేసుకోవడం కోసం కొత్త జీవో తెచ్చే వరకు వీటిని హైడ్రా సంస్థ ఆధ్వర్యంలో పూర్తిగా తొలగిస్తామని చెప్పారు.



యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

- రూ.500 కోట్ల పెట్టుబడితో హెచ్‌సీ రోబోటిక్స్ విస్తరణ
- ఈ ఏడాది కొత్తగా 500 మందికి ఉద్యోగాలు
- మూడేండ్లలో రెండు వేల మందికి అవకాశం
- ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాలకు ఐటీ కంపెనీలు
- పెట్టుబడులు తీసుకొస్తుంటే తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా ఉంటాం.. బకాయిలు చెల్లిస్తాం :రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించి, తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరో రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సెంటిలియాన్ నెట్‌వర్క్స్ కు చెందిన హెచ్‌సీ రోబోటిక్స్ ముందుకొచ్చినట్టు తెలిపారు. ఆ వివరాలను శుక్రవారం కంపెనీ ప్రతినిధులతో కలిసి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. "హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా సెంటిలియాన్ నెట్ వర్క్స్, హెచ్‌సీ రోబోటిక్స్ తొమ్మిది దేశాల్లో డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ సాఫ్ట్ వేర్, టెలి కమ్యూనికేషన్, రోబోటిక్స్, విమాన రక్షణకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ అభివృద్ధితో పాటు పలు రంగాల్లో సేవలందిస్తూ.. 2వేల మందికి ఉపాధి కల్పిస్తుంది. తాజాగా మరో రూ.500 కోట్లు పెట్టేందుకు ముందుకొచ్చారు. ఫలితంగా ఈ ఏడాది 500 మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయి. ఈ సంఖ్య మూడేళ్ల లో 2వేలకు చేరుతుంది" అని మంత్రి వివరించారు. 'ఇప్పటి వరకు ఐటీ రంగంలో పెట్టుబడులన్నీ హైదరాబాద్‌కే పరిమితమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల యువతకు ఉద్యోగాలను కల్పించాలనే సంకల్పంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు ఐటీ రంగాన్ని విస్తరించాలని సంకల్పించాం. అందుకనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఆ దిశగా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం. సెంటిలియాన్ నెట్‌వర్క్స్ సంస్థ ఇప్పటికే తమ కార్యకలాపాలను కరీంనగర్‌లో ప్రారంభించింది. మరికొన్ని సంస్థలు కూడా ముందుకొచ్చాయి" అని విశదీకరించారు. 'రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా ఉంటాం. వీరికి రావాల్సిన ప్రోత్సాహకాలు రూ.4500 కోట్లు 2016 నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. మేం అధికారంలోకి రాగానే ఆ బకాయిలను చెల్లించేందుకు చొరవ తీసుకున్నాం. సహేతుక కారణాలు చూపకపోతే గతంలో పరిశ్రమల ఏర్పాటుకు గతంలో కేటాయించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం. ఇతర అవసరాలకు భూములను వినియోగిస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం. పరిశ్రమల పునరుద్ధరణకు గతంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్‌పై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నాం. దీని వల్ల పరిశ్రమలకు మేలు జరుగుతుందని భావిస్తే అధిక నిధులు కేటాయించి యథావిధిగా కొనసాగిస్తాం" అని చెప్పారు.'రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉంది. గతేడాది దావోస్‌లో చేసుకున్న 18 ఒప్పందాల్లో 17 పట్టాలెక్కాయి. 10 ఒప్పందాల పురోగతి 50 శాతం కంటే ఎక్కువగా ఉంది. కేవలం ఒప్పందాలు చేసుకుని రావడమే కాదు..వాటిని కార్యరూపంలోకి తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం. ఈ ఏడాది కూడా మేం రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నాం. మేం ఉద్యోగాలను కల్పించేందుకు పాటు పడుతుంటే.. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ పారిశ్రామికవేత్తలను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయి" అని విమర్శించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నడూ భూసేకరణ పనులను అడ్డుకోలేదనీ, రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచించామని తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొడుతూ అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. తమకు రాజకీయాలు కాదు..రాష్ట్రాభివృద్ధే ముఖ్యమని స్పష్టం చేశారు. పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వం తీసుకున్న పాలసీలను కొనసాగిస్తామని నొక్కి చెప్పారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సెంటిలియాన్ నెట్ వర్క్స్ చైర్మెన్, ఎమ్‌డీ వెంకట్, డైరెక్టర్ రాధా కిషోర్, ఆ సంస్థ ఇండియా ఆపరేషన్స్ హెడ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణాదిలో తొలిసారిగా బుద్ధ వనంలో పఠనోత్సవం

- హాజరైన పర్యాటక శాఖ కార్యదర్శి స్మితాసబర్వాల్
- పాల్గొన్న 115 మంది అంతర్జాతీయ బౌద్ధ భిక్షువులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

సికింద్రాబాద్‌కు చెందిన మహాబోధి బుద్ధ విహార, అంతర్జాతీయ తిపిటక సంగాయన మండలి(లైఫ్ ఆఫ్ బుద్ధదమ్మ ఫౌండేషన్ ఇంటర్నేషనల్), తెలంగాణ పర్యాటక శాఖ సహకారంతో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో దక్షిణ భారతదేశ తొలి అంతర్జాతీయ తిపిటక పఠనోత్సవం నిర్వహించినట్టు సీనియర్ బౌద్ధాచార్యులు ఆనంద బంతే తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బుద్ధవనం ప్రవేశద్వారం వద్దకు చేరుకున్న వివిధ దేశాల బౌద్ధ భిక్షువులను తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారుల నృత్యాలతో, డప్పుల వాయిద్యాలతో బుద్ధుని బొమ్మలతో అలంకరించిన పల్లకితో అశోక ధర్మచక్రం నుంచి సాగిన ధర్మ యాత్రలో దేశ వ్యాప్తంగా 27 మంది, దక్షిణాసియా దేశాలైన శ్రీలంక, కంబోడియా, వియత్నాం, థాయ్‌లాండ్ నుంచి 88 మంది బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు. బుద్ధ వనంలోని స్థూప వనంలో నిర్మించిన బౌద్ధ స్మారక స్థూపాన్ని లైఫ్ బుద్ధ ధర్మా ఫౌండేషన్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు వాంగ్ మే డిక్సీ బౌద్ధాచార్యులతో కలిసి ఆవిష్కరించారు. మహా స్థూపం లోపల ఆనంద బంతే ఆధ్వర్యంలో తిపిటక పఠణోత్సవ ప్రారంభ సమావేశంలో బుద్ధవనం రూపశిల్పి చెన్నూరు ఆంజనేయరెడ్డి బౌద్ధ భిక్షువులకు ఆహ్వానం పలికారు. ఇలాంటి కార్యక్రమాలను 20 ఏండ్లుగా ప్రోత్సహిస్తున్న అంతర్జాతీయ లైఫ్ ఆఫ్ బుద్ధధర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకలు వాంగ్ మే డిక్సీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఎట్టకేలకు కొత్త రేషన్‌కార్డులు

(మొదటిపేజీ తరువాయి)

చేయనున్నట్టు ప్రకటించిన తర్వాత రేషన్ కార్డుల కోసం ఎదురు చూసే వారి సంఖ్య మరింత పెరిగింది. పీడీఎస్ రైస్ దారి మళ్ళుతుండటంతో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే గతంలో రేషన్ షాపుల ద్వారా బియ్యంతో పాటు ఇతరత్రా కొన్ని నిత్యావసర వస్తువులను చౌకగా అందించేవారు. కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి ఎన్ కిరణ్‌కుమార్‌రెడ్డి దాదాపు 13 రకాల నిత్యావసర వస్తువులను కిట్‌గా అందించారు. వాటిని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 43మంది నామినేషన్లు

నవతెలంగాణ - కరీంనగర్/ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మూడు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి శుక్రవారం మొత్తం 43 మంది నామినేషన్లు వేశారు. మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికలకు శుక్రవారం మొత్తం 30నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి 28మంది, ఉపాధ్యాయ స్థానానికి ఇద్దరు నామినేషన్లు సమర్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు. శుక్రవారం నాటికి మొత్తం 58 మంది నామినేషన్లు వేశారు. ఇందులో 49 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి, 9 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు.

కరీంనగర్, మంచిర్యాల, జగిత్యాల, మెదక్, సూర్యాపేట జిల్లాలకు చెందిన పలువురు అభ్యర్థులు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో దయ్యాల ఓం ప్రకాష్, బండారి రాజ్ కుమార్, వి.నరేందర్ రెడ్డి, రాపాల రాజు, న్యాంతాబాద్ జనార్ధన్, చిన్నమైల్ అంజిరెడ్డి, సంకినేని మధుసూదన్ రావు, బక్వాడ బాలాజీ, మెక్కు హేమలత పటేల్, చందా సాయికుమార్, ఎనరెల్లి సాయిబాబా, సర్దార్ రవీందర్ సింగ్, దార మనోహర్, లింగం కృష్ణ, శనిగరపు రమేష్ బాబు, సిహెచ్ పురుషోత్తం, ప్రసన్న హరికృష్ణ, ఎన్.శ్రీనివాస్, జంక్షన్ బక్క, సోమగాని నరేందర్, జావిద్ అహ్మద్, బడే నరసయ్య, అంగ సంపత్ యాదవ్, మహమ్మద్ ముస్తాక్ అలీ, నాచారం చంద్రశేఖర్, మధనం గంగాధర్, దేవునూరు రవీందర్, పెద్దపల్లి సత్యనారాయణ ఉన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి..

సిద్దిపేట, నిజామాబాద్‌కు చెందిన వంగ మహేందర్‌రెడ్డి, ముత్తారం నరసింహస్వామి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి యాదగిరి శేఖర్ రావు తరఫున రంగు శ్రీనివాస్, సిలివేరి శ్రీకాంత్, వేముల కరుణాకర్ రెడ్డి, వేముల విక్రం రెడ్డి, అబ్బగోని అశోక్ గౌడ్, రాపాల రాజు, బక్వాడ బాలాజీ, సాయిబాబా మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఉపాధ్యాయ స్థానానికి ఇదివరకే నామినేషన్ వేసిన మల్కా కొమురయ్య తరఫున మల్కా నవీన్, వై.అశోక్ కుమార్, వంగ మహేందర్‌రెడ్డి మరో సెట్ అందజేశారు.

వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి..

13 మంది 16 సెట్ల నామినేషన్లు దాఖలు

వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా శుక్రవారం 13 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్టు నల్లగొండ జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. నామినేషన్లు వేసిన వారిలో బీజేపీ నుంచి పులి సరోత్తమ్‌రెడ్డి ఒక సెట్, 12 మంది స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. వారిలో ఏలే చంద్రమోహన్, ఎస్.సుందరరాజ్, దామెర బాబురావు, పూల రవీందర్, తలకోల పురుషోత్తంరెడ్డి, డాక్టర్ కొలిపాక వెంకటస్వామి, చాలిక చంద్రశేఖర్, కంటే సాయన్న, జంగిటి కైలాసం, గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఒక్కో సెట్ నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. పింగిలి శ్రీపాల్ రెండ్లు సెట్లు, అలుగుబెల్లి నర్సిరెడ్డి 3 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని కలెక్టర్ వెల్లడించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
ఎల్బీనగర్ -మహేశ్వరం
శనివారం | ఫిబ్రవరి 08, 2025 | www.navatelangana.com



రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ఆదిల్ల జంగయ్య.. తన సొంత డబ్బులతో మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మామిడిపల్లి రంగనాయకుల కాలనీకి చెందిన 20 మంది దళితులకు డప్పులను పంపిణీ చేశారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ-నాగోల్

రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి, వేద పండితుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. తెలంగాణ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం, యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయాన్ని శుక్రవారం ఆయన తన సతీమణి ఉప్పల స్వప్నతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్బీనగర్

జీహెచ్ఎంసీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నియోజకవర్గ బాధ్యులు సామిడి శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఎల్బీనగర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సర్కిల్-3 హయత్‌నగర్ డివిజన్, హుడా సాయి నగర్ కమ్యూనిటీ హాల్లో సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షులు బోయపల్లి రాములు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్.రత్నం, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నియోజకవర్గ బాధ్యులు సామిడి శేఖర్ రెడ్డి హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రతి సంవత్సరం మున్సిపల్ కార్మికులకు అవసరమైన కిట్లు, సేఫ్టీ గ్లౌజులు, నూనె, సబ్బులు, ష్, తువాలులు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే డ్యూటీలో ప్రాణాలు కోల్పోయిన కార్మికులకు బీమా వసతి కల్పించి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. అదేవిధంగా వేల సంఖ్యలో కార్మికులు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, పని భారం పెరుగుతున్న నేపథ్యంలో వయసు అధికమై ఉద్యోగం కోల్పోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. నగరంలో పెరుగుతున్న అపార్ట్మెంట్లు, నూతన కాలనీల నేపథ్యంలో జనాభా అవసరాలకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బాతరాజు నరసింహ, ఏఐటీయూసీ ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, రాములు గౌడ్, పూజారి శ్రీను, గోల్కొండ నాగరాజు, చెంది వెంకట్, అంకన్న తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తల ద్వారా

అగ్ని ప్రమాదాలను నివారించవచ్చు



సీపీ సుధీర్ బాబు

సత్వర స్పందన ద్వారా నష్ట తీవ్రతను తగ్గించవచ్చు

అధికారులు, సిబ్బంది విపత్తు నిర్వహణ విధానాల మీద సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ముందస్తు జాగ్రత్తల ద్వారా అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. ఇటీవల తరచుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో విపత్తు నిర్వహణ కోసం తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, నష్ట నివారణ కోసం తీసుకోవాల్సిన అత్యవసర చర్యలపై అవగాహనా కల్పించారు. అందులో భాగంగా కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ కార్యాలయంలో రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు మరియు కమిషనరేట్ పరిధిలోని అందరు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విపత్తు నిర్వహణ చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ పెట్రోలియం సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ విపత్తు నిర్వహణ బృంద ప్రతినిధులు తాము పాటించే విపత్తు నిర్వహణ విధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు అనేవి ఆకస్మాత్తుగా సంభవించేవని, సరైన అవగాహన లేకపోవడం వల్ల ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా జరిగే ప్రాణ, ఆస్తినష్టం అత్యధికంగా ఉంటుందన్నారు. కర్మాగారాల్లో, పారిశ్రామిక వాడల్లో అకస్మాత్తుగా జరిగే అగ్నిప్రమాదాలను అదుపు చేయడంలో సరైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతోపాటు, విపత్తు నిర్వహణ బృందాలకు సత్వరమే సమాచారం అందించకపోవడంతో నష్టం మరింతగా పెరుగుతోందని తెలిపారు. పారిశ్రామిక వాడల్లో జరిగే బాయిలర్ పేలుళ్ల వల్ల సమీప కర్మాగారాలకు మంటలు అంటుకోవటంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం అధికంగా జరుగుతోందని అభిప్రాయపడ్డారు. పెట్రోలియం కర్మాగారాల్లో జరిగే ప్రమాదాలు మరియు పెట్రోలియం ఉత్పత్తులను ట్యాంకర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేసే సమయంలో జరిగే రోడ్ల ప్రమాదాలలో సంభవించే అకస్మాత్తు భారీ అగ్నిప్రమాదాల వల్ల సామాన్య ప్రజల వాహనాలు మంటల్లో చిక్కుకోవడంతో పాటు భారీస్థాయిలో ట్రాఫిక్ జామ్ వంటి పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. సంఘటనా స్థలానికి వీలైనంత తక్కువ సమయంలో చేరుకోవడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో అత్యవసర విపత్తు నిర్వహణలో పాల్గొనే సిబ్బంది తగిన జాగ్రత్తలు, శిక్షణ తీసుకోకపోవడం వల్ల వారు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. తప్పని సరిగా వారు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విపత్తు నిర్వహణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని, అధికారులు తమ సిబ్బందికి ఎప్పటికప్పుడు అంతర్గత శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. పెట్రోలింగ్ వాహనాల్లో విపత్తు నిర్వహణ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. విపత్తు నిర్వహణ మరియు అగ్నిమాపక సేవల శాఖ ద్వారా రాచకొండ పరిధిలో నివాస గృహాలు, పరిశ్రమలు, పాఠశాలలు, గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర ప్రదేశాల్లో అకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాలను నివారించడానికి అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఎటువంటి అగ్ని ప్రమాదం జరిగినా తక్షణమే 101 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు పద్మజ, రాజేష్ చంద్ర, ప్రవీణ్ కుమార్, అరవింద్ బాబు, సునీత రెడ్డి, రమణారెడ్డి, నరసింహారెడ్డి, అడ్మిన్ ఇందిర, శివకుమార్‌తోపాటు ఏసీపీలు నరేందర్ గౌడ్, సీసీఆర్‌బీ రమేష్‌తోపాటు తదిఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్ల అద్దాల బ్లాక్ ఫిలింల తొలగింపు



ట్రాఫిక్ ఎస్ఐ రాము

నవతెలంగాణ-చంపాపేట్

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి కార్ల అద్దాలకు అంటించుకున్న బ్లాక్ ఫిలిం (టింటెడ్ గ్లాస్) ల తొలగింపుపై మలక్‌పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన అనేక ఘటనల నేపథ్యంలో ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ నేతృత్వంలో బ్లాక్ ఫిలింల తొలగింపుపై స్పెషల్ డ్రైవ్ జరుగనుందని తెలిపారు. చట్టాల ప్రకారం కారు కిటికీలు, ముందు, వెనుక అద్దాలకు కనీసం 70 శాతం, సైడ్ గ్లాసులకు 50 దృశ్యమానత కలిగి ఉండాలని చెప్పారు. ఆర్టీవో అనుమతి లేకుండా టింటెడ్ గ్లాస్‌ను ఉపయోగించడం నేరమని, అందుకు రూ.100జరిమానా విధించనున్నట్లు తెలిపారు. చాలామంది వేడిని, కాంతి ప్రసరణను తగ్గించేందుకు, గోప్యతను పెంచేందుకు, వాహనం రూపాన్ని మెరుగుపరుచుకోవడం కోసం టింటెడ్ గ్లాస్‌ను వాడుతారని, అయితే దేశంలో టింటెడ్ గ్లాస్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని తెలి పారు. బ్లాక్ ఫిలిం వాడకం సెక్యూరిటీ దృష్ట్యా కేవలం వీవీఐపీలకు మాత్రమే అనుమతి ఉందని, సామాన్య ప్రజలు ఎవరూ వాడడానికి వీలులేదని తెలిపారు. బ్లాక్ ఫిలిం కలిగిన వాహనదారులు వెంటనే వాటిని తొలగించుకోవాలని సూచించారు. డ్రైవ్లో పట్టుబడితే ఫిలిం తొలగింపుతోపాటు జరిమానాను కూడా విధించనున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ రాము తెలిపారు.

బ్యాంక్ అప్పులు, రైతుల

బిల్లులు చెల్లించేందుకు స్థిరాస్తుల అమ్మకం



చైర్మెన్ మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-హయత్‌నగర్

మదర్ డెయిరీ రైతుల లాభ సాటి కోసం కొనసాగుతుందని, అందుకే బ్యాంక్‌ల్లో ఉన్న అప్పులు, రైతులకు ఇవ్వాల్సిన పాల బిల్లుల కోసం సంస్థ స్థిరాస్తులను అమ్మకానికి పెడుతున్నట్టు చైర్మెన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం హయత్ నగర్‌లో ఉన్న మదర్ డెయిరీ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014వరకు లాభాల్లో ఉన్న డెయిరీ ఆ తర్వాత10సంవత్సరాల్లో 60వేల కోట్ల రూపాయలు అప్పుల్లో ఉందని తెలిపారు. మార్కెట్‌లో పోటీ, కరోనా, ఇతరత్ర యాజమాన్య నిర్ణయాలతో సంస్థ అప్పుకు పలు కారణాలుగా వివరించారు. సంస్థ లాభాల్లో ఉన్నట్లు చూపుతూ బ్యాంక్‌ల నుండి రుణాలు పొందామన్నారు. సంస్థ నష్టాల్లో ఉన్నట్లు బ్యాంకు లు గుర్తిస్తే ఆస్తులను మార్ట్ గేజ్ చేసుకున్న నికర ఆస్తులను వేలం వేసే ప్రమాదం ఉందన్నారు. తప్పని పరిస్థితుల్లో మార్ట్ గేజ్ చేసిన చిట్యాలలోని 29.36ఎకరాలతో పాటు నకిరేకల్, చండూర్‌లోని స్థలాలను విక్రయించి అట్టి నగదుతో సంస్థ అప్పులు, రైతులకు పాల బిల్లులు, సంస్థకు అవసరమైన మిషనరీలు కొనడం సముచితమైనదని నిర్ణయించారు. గత సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశామని, దానిపై పాలసీతలీరణ కేంద్రాల వారిగా ఇప్పటికే అభిప్రాయాలు సేకరించినట్లు వెల్లడించారు. మెజార్టీ సభ్యుల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే సర్వసభ్య సమావేశం నిర్వహించామన్నారు.

మాజీ చైర్మెన్లు, మాజీ డైరెక్టర్లు, సొసైటీల అధ్యక్షులు సమస్యలు అర్థం చేసుకుని సంస్థ మనుగడకు, స్థిరాస్తిల విక్రయాల్లో పారదర్శకత పాటించాలని విజ్ఞప్తి చేశారు. మదర్ డెయిరీ ఢిల్లీ వారితో ఒప్పందం రద్దు, కరోనా పరిస్థితుల కారణంగానే గతంలో సంస్థ లాభాలు నుండి నష్టాల్లోకి వెళ్లిందన్నారు. మార్కెట్‌లో పోటీ కారణంగా నష్టాలు పెరుగుతూ వచ్చాయన్నారు. నష్టాలను పూడ్చడానికి ఆస్తులను విక్రయాల్లో పారదర్శకంగా ఉండాలని సూచించారు. భవిష్యత్‌లో తిరిగి నష్టాలు వస్తే పాలకవర్గం బాధ్యత తీసుకుని రాజీనామా చేయాలని కోరారు. పాల విక్రయాలకు సంబంధించి డిస్ట్రిబ్యూటర్‌లు చెల్లింపుల్లో వ్యత్యాసాలపై నిజ నిజాలు బయట పెట్టాలన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టం చేయాలని రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ చైర్మెన్లు, శ్రీకర్ రెడ్డి, గంగుల కృష్ణా రెడ్డి, ఎండీ కృష్ణ, పాలక వర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

నవతెలంగాణ-చంపాపేట్

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ శ్వేత మధుకర్ రెడ్డి శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ వెంకన్న నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అత్యధిక టాక్స్ కట్టేది యాకుత్‌పురా నియోజకవర్గంలో మా డివిజన్.. కానీ మా డివిజన్‌కి అభివృద్ధి పనులకు గత 18 నెలలుగా ఎటువంటి బడ్జెట్ కేటాయించడం లేదని జోనల్ కమిషనర్‌కు వివరించారు. వినతి అందజేసిన వారిలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్



నవతెలంగాణ-హస్తినాపురం

ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను జోనల్ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఎన్‌డిపి నిధులతో మంజూరైన నాలా పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు కార్పొరేటర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుజాత నాయక్ మాట్లాడుతూ ఎస్ఎన్‌డిపి నిధులు సుమారుగా రూ.12.30 కోట్లు మంజూరయ్యాయని, ఏపీఎస్‌సిబి కాలనీ నుండి బైరామల్‌గూడ చెరువు వరకు పనులు చేపట్టాలని కోరారు. వర్షాకాలం రాకముందే పనులు పూర్తయితే ఆయా ప్రాంతాల వారు వరద నీటితో ఇబ్బందులు పడరని, వెంటనే ఆ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే పనులు ప్రారంభించే విధంగా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు డివిజన్లో పలు సమస్యలను పరిష్కరించే విధంగా నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

'సైదాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా'

నవతెలంగాణ -చంపాపేట్

సైదాబాద్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సన్‌షైన్ కాలనీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, మలక్‌పేట నియోజకవర్గం



ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బాలాల ఆదేశం అనుసారంగా డివిజన్ పరిసరాల ప్రాంతాల్లో డ్రైనేజీ, తాగునీటి సరఫరా, సీసీ రోడ్డు తదితర సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అని సూచించారు. హనఫియా మసీద్ కాలనీ పరిసరాల ప్రాంతాల్లో పెరిగిన చెట్ల కొమ్మలను తీయించినట్టు పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరిశుభ్రత పరిరక్షణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వెంకన్న, సూపర్వైజర్ రాజ్ కుమార్, కాలనీ సభ్యులు, సీనియర్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లయోలా అకాడమీలో సెమినార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

వింగ్స్ మీడియా, జీ5 మీడియా గ్రూప్ 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సహకారంతో "మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించడం ఎలా" అనే అంశంపై లయోలా అకాడమీలో శుక్రవారం ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ సమాజ సేవ కోసం అధికారాలను వినియోగించుకునే సివిల్ సర్వెంట్ పాత్రను వివరించారు. సివిల్ సర్వీసెస్ లక్ష్యాన్ని చేరుకోవడంలో నిబద్ధత, పట్టుదల, సేవా దృక్పథం ఎంతో కీలకమని చెప్పారు. రోడ్డు రవాణా సదుపాయం లేని గ్రామానికి వంతెన నిర్మించిన ఐఏఎస్ అధికారి రేవు ముత్యాల రాజు సేవా భావానికి ఉదాహరణగా పేర్కొన్నారు.

21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అండ్ చీఫ్ మెంటర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ యూపీఎస్సీ పరీక్ష విధానం గురించి వివరిస్తూ, సివిల్స్ విజయం ఐఐటీల్లో చదివిన విద్యార్థులకే పరిమితం కాకుండా అన్ని విద్యా నేపథ్యాల నుంచి వచ్చిన వారికి సాధ్యమేనన్నారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, మౌలిక కాన్సెప్ట్‌లపై పట్టు ఉంటే ఏ విద్యార్థి అయినా సివిల్స్‌లో రాణించగలరని చెప్పారు. ఈ సందర్భంగా 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ బృందం రచించిన సివిల్ సర్వీసెస్ పుస్తకాలను లయోలా అకాడమీ ప్రిన్సిపాల్ ఫాదర్ డాక్టర్ ఎన్.బి. బాబు ఎస్.జె. ఆవిష్కరించారు. సదస్సులో విద్యార్థి వ్యవహారాల డీన్ సరశ్చంద్ర, డాక్టర్ పి. సాయి మమత (విద్యార్థి వ్యవహారాల సమన్వయకర్త), భారతి (అసిస్టెంట్ ప్రొఫెసర్, మాస్ మీడియా)తో పాటు అధ్యాపకులు డాక్టర్ భవానీ, డాక్టర్ షఫీక్ అహ్మద్ పాల్గొన్నారు. వింగ్స్ మీడియా, జీ5 మీడియా తరఫున గిరి ప్రకాష్, గణేష్ హాజరయ్యారు.

నైపుణ్యంతో ఆర్థిక, వృత్తిపరమైన అభివృద్ధి సాధ్యం

ప్రపంచ వ్యాప్తంగా కెరియర్ అవకాశాలు

స్పెషల్ సెక్రటరీ డా.ఈ.విష్ణు వర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

నైపుణ్యం ఉంటే చాలు ఆర్థికంగా, వృత్తిపరమైన అభివృద్ధి సాధ్యమని స్పెషల్ సెక్రటరీ (ఇండస్ట్రీస్ అండ్ టీఓఎంసీఓఎమ్ సీఈఓ) డా.ఈ.విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ కంపెనీ లిమిటెడ (టీఓఎంసీఓఎం), ఇండో యూరో సింక్రోనైజేషన్ ఆర్పీ సొల్యూషన్స్ సంయుంక్తంగా అంతర్జాతీయంగా ఉద్యోగ ఒప్పందాల సదస్సను నిర్వహించారు. హైటెక్స్‌లోని న్యాక్‌లో నిర్వహించిన ఈ సదస్సులో డా.ఈ.విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. వృత్తిపరంగా ఇతర దేశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వారికి టీఓఎంసీఓఎం ద్వారా స్కిల్‌డెవలప్ మెంట్ చేసి, ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తోం దన్నారు. తెలంగాణకు చెందిన వృత్తి పరులను అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది ఎలక్ట్రీషియన్లకు ఉద్యోగా ఒప్పందాలను పంపిణీ చేశారు. టీఓఎంసీఏఎమ్, ఐఈఎస్, ఆర్పీ సొల్యూ షన్స్‌ల సంయూక్త ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా సమగ్రమై ఉపాధి అవకాశలు కల్పిస్తుందని జర్మన్ వర్సిటీ అండ్ ఐఈఎస్ మేనేజింగ్ డైరెక్టర్స్ శ్రీరాజ్‌వెంకట్, ఇండో యూరో సింక్రోనైజేషన్ సీఈఓ డా.ఎన్.బంగారు రాజు తెలిపారు. నైపుణ్యం కల్గిన కార్మికులను ప్రపంచానికి పరియం చేస్తామని, వారికి మంచి ఉపాధి అవకాశాలు లభించేవిధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ డైరెక్టర్ (పీఆర్ అండ్ బీడీ) ఐ.శాంతి శ్రీ, పీఆర్ సొల్యూషన్స్(జర్మనీ) జీఎంబీహెచ్ ఎండీ వెంకట్‌రెడ్డి, అల్వారో పైరైరాతోపాటు తదితరులు పాల్గొన్నారు.





'బీసీల శాతాన్ని తక్కువ చూపడం బాధాకరం..'



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీసీ కుటుంబ సర్వే సరిగా చేయకుండా బీసీ జనాభాను తక్కువ చేసి బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే దిశగా ప్రయత్నం చేస్తుందని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ బీసీ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ శేఖర్ అన్నారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూ..రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణన సర్వేలో లక్షలాది కుటుంబాలను సర్వే చేయకుండానే బీసీ జనాభాపై స్పష్టత ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. ఇంకా 16 లక్షల మంది వివరాలు సేకరించలేకపోయామని చెప్తున్న సర్కార్ తుది లెక్కలను ఎలా తేల్చారో చెప్పాలన్నారు. గతంలో చేసిన సర్వేలు, అంచనాల మేరకు రాష్ట్రంలో బీసీ జనాభా 60 నుంచి 62 శాతం ఉండాలని, కాంగ్రెస్ సర్కార్ కేవలం 48.2 శాతం బీసీలు ఉన్నట్లు చూపడం బాధకారమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరైన సర్వేను ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.

'నగరంలో హీలియోస్ వాచ్ స్టోర్ ప్రారంభం'

- టైటాన్ కంపెనీ లిమిటెడ్ ప్రీమియం మార్కెటింగ్ ఆఫీసర్ కల్పన రంగమణి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

టైటాన్ కంపెనీ లిమిటెడ్‌కు చెందిన భారతదేశంలో అతిపెద్ద ప్రీమియం మల్టీ బ్రాండ్ వాచ్ రిటైల్ చైన్ అయిన హీలియోస్ తమ ప్రీమియం వాచ్ స్టోర్‌ను హైదరాబాద్ లో ప్రారంభించినట్లు టైటాన్ కంపెనీ లిమిటెడ్ ప్రీమియం, డబ్ల్యూ అండ్ డబ్ల్యూ డివిజన్ చీఫ్ సేల్స్, మార్కెటింగ్ ఆఫీసర్ కల్పన రంగమణి, టైటాన్ కంపెనీ లిమిటెడ్ సౌత్ రీజియన్ బిజినెస్ హెడ్ అజయ్ ద్వివేది, ఇన్ సైట్స్, అనలిటిక్స్ హెడ్ ఉప్పల సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంస్థకు 11వ స్టోర్ అని, ఈ ప్రాంతంలో సంస్థ విస్తరణ వ్యూహంలో గణనీయమైన పురోగతిని ప్రదర్శిస్తుందన్నారు. ఇక్కడ ప్రదర్శించే బ్రాండ్లలో సీకో, మొవాడో, అన్నే క్లీన్, అర్మానీ ఎక్స్ఛేంజ్, సెరుటి, సిటిజన్, ఎంపోరియో అర్మానీ, ఫాసిల్, గస్, కెన్నెత్ కోల్ వంటి ప్రఖ్యాత సంస్థలు ఉన్నాయన్నారు. నగరంలో పెరుగుతున్న వాచ్ ప్రియుల అభిరుచులకు అనుగుణంగా లీనమయ్యే షాపింగ్ అనుభవాన్ని అందించాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నందిల్ల బలరాం



నవతెలంగాణ-ముషీరాబాద్

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు నందిల్ల బలరాం రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర సదస్సు బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సందర్భంగా ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు సందిల్ల బలరాం, ప్రధాన కార్యదర్శి పి. వెంకటరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో కాలంగా పదోన్నతులకు నోచుకోకుండా ఒకే గ్రేడ్‌లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు వెంటనే వివిధ గ్రేడ్లలో ఉన్న ఖాళీలలో ఒకటి రెండు మూడు పదోన్నతులు కల్పించి భర్తీ చేయాలన్నారు. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 కన్నా ముందు ఉండిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 మాదిరిగా గ్రామపంచాయతీలను వివిధ అంశాలు ఆధారంగా చేసుకుని 12769 గ్రామపంచాయతీలను వెంటనే జనాభా ప్రతిపాదికన పునరుద్ధరించి క్యాడర్ నిర్ధారణ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 317 వలన స్థానికత కోల్పోయి సుదూర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన పంచాయితీ కార్యదర్శులను వెంటనే వారి సొంత జిల్లాలకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ 2019 బ్రాచ్ నాలుగు సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకోవాలని కోరారు. 2018 నియామకాల ద్వారా వచ్చిన ఔట్‌సోర్సింగ్ పంచాయతీ సెక్రెటరీలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, రంజిత్ కుమార్, సదానందం, ఎండి.రఫీ, కోశాధికారి నిరంజన్, ఉపాధ్యక్షులు సురేందర్, కల్పన, రమాదేవి, మల్లేష్ గౌడ్, భాస్కర్, ఇంద్రసేనారెడ్డి, కార్యవర్గ సభ్యులు నర్మదా రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు శశికాంత్ గౌడ్ తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి పంచాయతీ కార్యదర్శులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదు

- బాధితులకు హైడ్రా కమిషనర్ భరోసా
- ప్రజావాణితోపాటు స్థానికంగా వచ్చిన ఫిర్యాదుల పరిశీలన

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బాధితులకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ భరోసా కల్పిస్తున్నారు. ప్రజావాణితో పాటు స్థానికంగా హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల మేరకు సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. పలు లే అవుట్లను కమిషనర్ పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఇరు చోట్ల సమావేశాలు ఏర్పాటు చేసిన కమిషనర్.. బాధితుల విన్నపాలను పరిశీలించారు. ఇదిలా ఉండగా ఐలాపురం, చక్రపురి కాలనీలలో



హైడ్రా కమిషనర్ పర్యటిస్తున్న సమయంలో కొందరు బాధితులు

కమిషనర్‌ను కలిసి తమకు న్యాయం చేయాలంటూ విన్నవించారు. 1980లలో తాము కొన్న ఇంటి స్థలాలను ముఖీం అనే వ్యక్తి కబ్జా చేశారంటూ ఐలాపురం గ్రామ లేఔట్ వాసులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అయితే లేఔట్‌పై కోర్టులో కేసులు ఉన్న నేపథ్యంలో కోర్టు ఉత్తర్వులను పరిశీలించి నిజమైన లబ్ధిదారులు ఎవరన్నది తేల్చుతామని, అంతవరకు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే హైడ్రా పోలీసు స్టేషన్ కూడా ఏర్పడుతోందని, కబ్జాదారులపై చర్యలుంటాయని హెచ్చరించారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా పారదర్శక అందరి సమక్షంలో సర్వే జరుగుతుందన్నారు. ప్రభుత్వ ప్రజావసరాలకోసం ఉద్దేశించిన భూములను కాపాడాలనే సదుద్దేశంతో హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కబ్జాదారులపై వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

యాదగిరన్న ఆదర్శ విప్లవకారుడు

- కర్నాటి యాదగిరి సంతాప సభలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్



సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సీనియర్ నాయకులు, నిజామాబాద్ జిల్లా మాజీ కార్యదర్శి కర్నాటి యాదగిరి ఆదర్శ విప్లవకారుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి కె.ఎస్. ప్రదీప్ అధ్యక్షతన శుక్రవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో యాదగిరన్న సంతాప సభ నిర్వహించారు. యాదగిరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో మాస్‌లైన్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ఎం. హన్మేశ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.ఎల్. పద్మ, టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యంలు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో యాదగిరన్న అవసరం చాలా ఉండిందన్నారు. జీవితం మొత్తం ఆదర్శంగా, నీతి, నిజాయితీతో, ప్రజలపట్ల ప్రేమగా, పార్టీ నిబద్ధతతో కొనసాగాడన్నారు. చిన్నతనంలోనే తను సంపాదించుకున్న ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి, పార్టీకి అంకితమయ్యి పనిచేశాడన్నారు. చివరి దాకా తన కుటుంబాన్ని మొత్తం పార్టీ, ప్రజాసంఘాల్లో పనిచేసేటట్లు చేయడం గొప్ప విషయమన్నారు. నల్గొండలో పుట్టి, నిజామాబాద్ జిల్లా ఉద్యమంలో బీడీ, రైతాంగం, షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల్ని ఆర్గనైజ్ చేయడంలో ముందున్నాడన్నారు. అలాంటి ఆదర్శ విప్లవకారుడి ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు స్వరూప, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.పృథ్వీ, ఎస్.అనిల్, నరేందర్, జిల్లా అధ్యక్షు లు రాకేష్, లక్ష్మీబాయి, పుష్ప (పీఓడబ్ల్యు), దీక్షిత, చైతన్య, నవీన్ (పీడీఎస్‌ఈయు), మాజీ కార్యదర్శి బోయిన్పల్లి రాము, రవి (పీవైఎల్) తదితరులు పాల్గొన్నారు.

12న సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం

మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గే శ్రీనివాస్ పటేల్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

12న సీఎం రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గే శ్రీనివాస్ పటేల్ అన్నారు. మున్నూరుకాపులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5,000 కోట్ల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమైనందున 12న సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక శాతం జనాభా కలిగిన మున్నూరుకాపులకు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాచిగూడలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహాన్ని ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించి తిరిగి మున్నూరుకాపులకు అప్పగించాలని కోరారు. మున్నూరుకాపుల పేరు చివరన పటేల్ అని ప్రభుత్వం గెజిట్ చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా బీసీలకు, మున్నూరుకాపులకు అధిక స్థానాలు



కేటాయించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి మున్నూరుకాపు కుల సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి సమస్యలపై చర్చించి పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘాల ప్రతినిధులు బత్తుల రాములు, అమరం శ్యామ్ కుమార్, వెంపటి సోమన్న, కిష్టంగారి ప్రకాష్, కటికం మహేష్, పుప్పాల ప్రభాకర్, బిలకంటి శ్రీనివాస్, పత్తి అనిల్, రామిని సందీప్, మల్లేష్, కునిగిరి అశోక్, బత్తుల శ్రీనివాస్, గాజుల సంజీవ్, పుప్పాల సత్యనారాయణ, ఏనుగుల నరేష్, పి.యాదయ్య, పటోళ్ళ రవి, నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి దేవాలయంలో వెండి రేకు తొడుగు పనులకు టెండర్ ఖరారు



నవతెలంగాణ-ముషీరాబాద్

చిక్కడపల్లి వివేక్ నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గర్భాలయములకు చౌకోట్లు, ద్వారములకు వెండి నగిషీ రేకుతో తొడుగులు 187 కేజీలతో తయారుకు గతంలో ప్రకటించిన టెండర్ ఆహ్వానం మేరకు శుక్రవారం ఆలయ చైర్మెన్ జానకి సుధాకర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ దేవానందం ధర్మకర్తలు టెండర్ దారులు సమక్షంలో ఈ టెండర్‌ను తెరవగా రామకృష్ణ జ్యువెలర్స్ అండ్ స్మిత్ వారికి టెండర్ ఆమోదమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ రెన్నొవేషన్ కమిటీ సభ్యులు జి.పద్మావతి ఎం. నిర్మల, నేతరాణి, సుబ్బారావు, కుమార్, శ్యాం కుమార్, గణేష్, బాల కుమార్, స్థానికులు సాయిచంద్ ,శ్రీనివాస్, తదితరులున్నారు

'ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాలకు తీవ్ర అన్యాయం'



- ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం దళితుల్లో అత్యంత వెనుకబడిన 57 ఎంబీఎస్సీ కులాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వకపోవడమే కాకుండా ఆ కులాలకు తీవ్ర అన్యాయం చేసిందని ఎస్సీ 57 ఎంబీఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో అమలు జరిగిన ఎస్సీ వర్గీకరణ వల్ల 57 ఎంబీఎస్సీ ఉప కులాలకు తీరని అన్యాయం జరిగిందని పోరాటం చేస్తే నేడు అదే విధంగా అన్యాయం చేశారన్నారు. సుప్రీంకోర్టు వెనుకబడిన దళిత కులాలను ప్రత్యేక గ్రూపులో ఉంచి ప్రత్యేక కోటా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే దానికి విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాల కులం గ్రూపులో అత్యంత నిరుపేదలైన రెల్లి, హెూలీయ దాసరి, మాల జంగం, పాకీ, డోల్ తదితర కులాలు ఎలా పోటీ పడాలో చెప్పాలని ప్రశ్నించారు. ఉప కులాల కోసమే పోరాటం చేస్తున్నామని చెప్పిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఉన్న 15 శాతంలో 9 శాతం మాదిగల కు దక్కగా 11 శాతం ఇవ్వాలనడం అత్యాశ కాదా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే 57 ఎంబీఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.2 వేల కోట్ల నిధులు కేటాయించాలని, 57 ఎంబీఎస్సీ కులాలను 'ఏ' గ్రూపులో చేర్చి 5శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమితి రాష్ట్ర నాయకులు అంతోని వెంకన్న, ఉపాదె సనాధన్, సుద్దాల కుమారస్వామి, కోటూరు శ్రీనివాస్, బత్తుల పాండు, కోల్పుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ బడ్జెట్ రూ.2లక్షల కోట్లకు పెంచాలి



- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి : ఎంపీ ఆర్ కృష్ణయ్య
- బీసీల డిమాండ్లు పరిష్కరిస్తాం : పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర బీసీ బడ్జెట్ రూ. 2లక్షల కోట్లకు పెంచాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, జనగణన, కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లను 50 శాతంకు పెంచాలని ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని జనాభా లెక్కలలో బీసీ కులాల వారి లెక్కలు సేకరించాలన్నారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బీసీ యాక్టును తీసుకరావాలని తెలిపారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పీయూష్ గోయల్ మాట్లాడుతూ బీసీల డిమాండ్ న్యాయమైనవి సంఘం ఇచ్చిన డిమాండ్లపై ప్రత్యేక చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీజేపీ బీసీల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. ఇప్పటికే కేంద్రంలో 27 మంది బీసీలకు కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఆరు మంది గవర్నర్లను నియమించామని జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధమైన హెూదా కల్పించామని బీసీల రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీ వర్గీకరణకు కమిషన్ నియమించామన్నారు. ఇక తొందరలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని, బీసీల పెద్ద ఎత్తున బడ్జెట్ పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రధాన మంత్రితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్చలలో గుజ్జ కృష్ణ, బోను దుర్గా నరేశ్, కర్రీ వేణుమాధవ్, భీమవరపు సురేశ్, రాజు నేత, మణికంఠ తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ 30వ వార్షికోత్సవం



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్‌లోని ఇంగ్లీష్ యూనియన్ హైస్కూల్ 30వ వార్షికోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐపీఎస్ పి.విశ్వప్రసాద్, లెఫ్ట్ అండ్ నెట్ కర్నల్ కుమారి సంఘాల్, పాఠశాల కరస్పాండెడ్ పులిహార గోవర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను అపురూపంగా చూసుకుంటున్నారని వారి అతి ప్రేమ జాగ్రత్త వలన సహజ సిద్ధమైన జన్మాత నైపుణ్యాలు విద్యార్థుల్లో అణిచివేయబడుతున్నాయన్నారు. సెల్ ఫోన్ టీవీ యూట్యూబ్ ఇతర ఇతర వాటకి ఆకర్షితులై చెడు వ్యసనాలకు లోనవుతున్నారన్నారు. తల్లిదండ్రులు అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులను క్రమశిక్షణ వైపు అడుగు వేసే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు శ్రోతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

పీడీఎస్‌యు రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా కాంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శిగా సాయిబోలా అనిల్

నవతెలంగాణ-ముషీరాబాద్

పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. శుక్రవారం పీడీఎస్‌యు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్ మార్క్స్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కంపాటి పృధ్వి, ప్రధాన కార్యదర్శిగా సాయిబోలా అనిల్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలలో విద్య పూర్తిగా ప్రైవేటీకరించబడిందన్నారు. ప్రభుత్వ ప్రాథమిక విద్యను పట్టించుకోకుండా పాలకులు ధ్వంసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంటర్మీడియట్ విద్య కొందరి పెట్టుబడిదారుల కబంధహస్తాల్లోకి పోయిందని వృత్తి విద్యా కోర్సులు సైతం ప్రైవేటుకరించబడ్డాయన్నారు. ఇంజనీరింగ్ విద్య మొత్తం ప్రయివేటీకరణలోనే కొనసాగడంతో పేద విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అదని ద్రాక్షలా మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో 17 విశ్వ విద్యాలయాలలో సరిపడా అధ్యాపకులు, సౌకర్యాలు లేక



పాలకుల వివక్షకు గురౌతున్న పరిస్థితి ఉందన్నారు.

పీడీఎస్‌యు రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక -

రాష్ట్ర అధ్యక్షులుగా కాంపాటి పృథ్వీ (భద్రాద్రి కొత్తగూడెం-ఇల్లెందు), ప్రధాన కార్యదర్శిగా సాయిబోల అనిల్ (హైదరాబాద్), ఉపాధ్యక్షులుగా నర్సింహారావు (వరంగల్), బి.భాస్కర్ (నారాయణపేట), నరేందర్ (నిజామాబాద్), అఖిల్ (సూర్యాపేట), రాకేష్ (హైదరాబాద్), సహాయ కార్యదర్శులుగా సాయి కుమార్ (నారాయణపేట), గణేష్ (నిజామాబాద్), వెంకటేష్ (ఖమ్మం), సురేష్ (కామారెడ్డి), సంధ్య (మక్తల్), కోశాధికారిగా మహేందర్ (నిర్మల్)లతోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులుగా 23 మందిని ఎన్నుకున్నారు.

మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి,ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దాడులు అరాచకాలపై ప్రత్యేక సమావేశాలు జరగాలని మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఉద్యమకారుల జేఏసీ అత్యవసర సమావేశం చిక్కడపల్లిలో జరిగింది. ఈ సమావేశంలో 9న మేడిపల్లి, పీర్జాదిగూడ ఉప్పల్ ప్రాంతంలో జరుగు ఉద్యమకారుల మహిళా వేదిక తరగతులకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ప్రముఖ జేఏసీ చైర్మెన్ సుల్తాన్ యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రామిరెడ్డి, కోశాధికారి చంద్రన్నప్రసాద్, కళాకారుల వేదిక ప్రధాన కార్యదర్శి డోలకు యాదగిరి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ తరగతులలో ఉద్యమకారుల భవిష్యత్తులో తీసుకోబోయే కార్యక్రమాలు గత ప్రభుత్వం ఉద్యమకారులకు చేసిన మోసాలు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పై జరుగుతున్న దాడుల గురించి సనాతన ధర్మాలపై మతవాదులు చేస్తున్న అసంబధ ప్రచారాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై శిక్షణ శిబిరాలు ఉంటాయని రాజకీయ నాయకులు ప్రొఫెసర్‌లు, రచయితలు నిశ్చయతులైన వక్తల ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు గంగిరాజు కొమ్ము శంకర్, సురేష్, ఉమేష్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

మున్సిపల్ కార్మికుల కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి మిసాల శ్రావణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల హాజరు పాయింట్స్ వద్ద నిర్వహించిన సమావేశంలో వారు కార్మికుల నుద్దేశించి మాట్లాడారు. కార్మికుల వేతనాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. పెరుగుతున్న ధరలకను గుణంగా వేతనాలు అమలు చేయాలన్నారు. వారికి పని భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, నర్సింహ్మ , నర్సింగ్ రావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు హాస్పటల్ యజమాన్యాలు సేవభావంతో వైద్య సేవలందించాలి

- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రయివేట్ హాస్పిటల్ యాజమాన్యాలు మానవసేవే మాధవ సేవ అనే ధర్మంతో సేవాభావంతో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. అత్యధిక సేవలు, ఆధునిక వసతులతో కూడిన రాంనగర్‌లోని సౌమ్య హాస్పిటల్ పునర్ ప్రారంభ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై హాస్పటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంనగర్ పరిసరప్రాంత ప్రజలకి కాకుండా తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వస్తున్న పేద ప్రజలకు గత నాలుగు దశాబ్దాలుగా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న సౌమ్య హాస్పిటల్ సేవలను ఆయన అభినందించారు. హాస్పటల్ ఎండి డాక్టర్ రాజేశ్వర్ రావు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలను అందించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అతని సతీమణి దివంగత డాక్టర్ వరలక్ష్మి పేరు మీద పేదలకు ఉచిత వైద్య సేవలు సేవా



కార్యక్రమాలు నిర్వ హించడం సంతోషకరమన్నారు. అతని ఇద్దరు కుమారులు , కుమార్తె కోడలు అందరూ డాక్టర్లుగా వైద్య సేవలు అందించడం హాస్పిటల్ యొక్క ప్రత్యేకత అని ముఠా గోపాల్ పేర్కొన్నారు. స్థానిక ప్రజలు సౌమ్య హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచిం చారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ సేవా భావంతో తమ హాస్పిటల్‌ను కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షాన్ శ్రీని వాస్, డాక్టర్ సాహిత్య, డాక్టర్ సౌమ్య డాక్టర్ శ్యామ్ సాకర్, డాక్టర్ శ్రీ కీర్తి తోపాటు పలువురు ప్రముఖ వైద్యు లు, శ్రీనివాస షాపింగ్ మాల్ యజమాని చెరుపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను సవరించి కార్మిక వర్గ సంక్షేమానికి నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి కార్మిక వర్గ సంక్షేమానికి నిధులు కేటాయించాలని సౌత్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు తుపాకీ ఆంజనేయులు, కె.జంగయ్యలు డిమాండ్ చేశారు. తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ - 2025 నూతన క్యాలెండర్, డైరీలను హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ గౌలిగూడ చమాన్ లేబర్ అడ్డా వద్ద సౌత్ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ అధ్వర్యంలో నిర్వహించి ఆవిష్కరణలో వారు పాల్గొని కార్మికులతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారన్నారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించకుండా పెట్టుబడుదారుల ప్రయోజనం కోసం నిధులు కేటాయించారని వాపోయారు. ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సవరించి కార్మిక వర్గ సంక్షేమానికి నిధులు కేటాయించాలన్నారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 10న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నెమ్మాది గోపాల్, గౌలిగూడ చమాన్ లేబర్ అడ్డా ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేష్, ఉపాధ్యక్షులు కె.హన్మంతు, సహాయ కార్యదర్శి పి.బాగ్యమ్మ , కమిటీ సభ్యులు పాండు , బైరప్ప, లింగప్ప , మౌలానా , నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరకటికే సమాజ్ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఆరెకటిక సమాజ్ సమస్యల పరిష్కారానికి కృషి తన వంతు చేస్తానని ఓబీసీ సెంట్రల్ కమిటీ జాతీయ అధ్యక్షులు భాగ్యలక్ష్మి శుక్రవారం ఆమె నివాసంలో ఆరెకటిక తెలంగాణ సమాజ్ అధ్యక్షులు నిరంజన్, ఉపాధ్యక్షులు నరేందర్‌లు భాగ్యలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వారు ఆమెకు విజ్ఞప్తి చేశారు.అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. ఆరెకటిక న్యాయమైన డిమాండును రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ఆరెకటిక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్లు కేటాయించాలన్నారు. బీసీ 'డి' నుంచి బీసీ 'ఏ' కు మార్చాలన్నారు. నామినేటేడు పోస్టులలో ఆరెకటిక పెద్ద పీట వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆరకటికే న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని వారి హామీ ఇచ్చారు.

సెంటర్ ఫర్ స్లీప్ మెడిసిన్ ప్రారంభం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలోని ప్రతిమ హాస్పిటల్‌లో అధునాతన టెక్నాలజీతో, ఎర్రబెల్లి హర్షిణి ప్రవేశపెట్టిన, స్లీప్ థెరపెటిక్స్ అడ్వాన్స్ సెంటర్ ఫర్ స్లీప్ మెడిసిన్ ప్రారంభోత్స వానికి, ఇటలీ నుంచి ముఖ్య అతిథులుగా హాజరై.. డాక్టర్ లోరేంజో కార్సేట, డాక్టర్ పీరో కాండోలిలు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీ వినోద్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి కృషి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామారం డివిజన్ పరిధిలోని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధి చంద్రగిరినగర్ ముస్లిం స్మశాన వాటికలో జరుగుతున్న పనులను స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి పనులు త్వరితగతిన పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనార్టీ నాయకులు నవాబ్ పాషా,స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పరికిచెరువును కాపాడుకుందాం





- చెరువుల పరిరక్షణ కమిటీ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, గాజులరామారం ప్రాంతాలకు విస్తరించి ఉన్న పరికిచెరువు నేడు భూ బకాసురుల చేతుల్లో అన్యాక్రాంతమవుతుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని చెరువుల పరిరక్షణ కమిటీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒకవేళ కాపాడుకోలేకపోతే గత సంవత్సరం బెంగళూరులో జరిగిన ఆ నీటి కొరత ఏర్పడి ప్రజలు మంచినీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాబట్టి గాజులరామారం, కూకట్‌పల్లి, జగద్గిరిగుట్ట ప్రాంతవాసులందరూ ఈ చెరువు పరిరక్షణ కొరకు తమ వంతుగా పాటుపడాలన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మక్దుమ్ నగర్ కార్యాల యంలో చెరువుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 62 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సిన పరికిచెరువు నేడు కబ్జాలకు గురి కావడం వల్ల 10 నుంచి 15 ఎకరాల లోపు మాత్రమే ఉందని ఇప్పటికైనా దీన్ని కాపాడుకోలేకపోతే రానున్న రోజుల్లో తీవ్ర సమస్యలు ఏర్పడతాయన్నారు. వెంటనే పరికిచెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ ని ఏర్పాటు చేస్తే ఉపయోగపడుతుందని కమిటీ సభ్యులు భావించారు. గత మూడు వారాల క్రితం హైడ్రా కమిషనర్ ఏవీ. రంగనాథ్ పరికిచెరువుని సందర్శించి పరికిచెరువును కాపాడుతానని గత సమావేశంలో కూడా చెప్పడం జరిగింది. కానీ నేడు మళ్లీ భూకబ్జాదారులు పరికిచెరువులో మట్టిని పోసి పుడుస్తున్నారన్నారు. ఈ విషయాన్ని మళ్లీ ఒకసారి హైడ్రా కమిషనర్‌కు, అదేవిధంగా ప్రజాదర్బార్ లో కూడా ఫిర్యాదు చేసి పరికిచెరువు కాపాడేందుకు పని చేస్తామని దానికి రాజకీయ పార్టీల నాయకులు, పార్టీలకు అతీతంగా నాయకులందరూ కలిసి రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు ఈ.ఉమామహేష్, సాయి కుమార్ పంతుల, పవన్, జంబు, మోహన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ విజేత శశిధర్



నవతెలంగాణ-దుండిగల్

అంతర్జాతీయ కరాటే పోటీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లో గల ప్రగతి విద్యా నికేతన్ విద్యార్థి 4వ తరగతి చదువుతున్న దండుగుల శశిధర్ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 హైపర్ కప్ విజేతగా నిలిచాడు. ఏపీలోని విశాఖపట్నం కేంద్రంగా జరుగుతున్న రెండవ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ హైపర్ కప్-2025లో అండర్-10 సంవత్సరాల విభాగంలో పోటీపడిన శశిధర్ మూడో స్థానంలో నిలిచి హౌరా అనిపించాడు. నిరుపేద వడ్డెర కులానికి చెందిన శశిధర్ కరాటే పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సెన్సి కరాటే నిర్వాహకులు వేణు కుమార్ మాస్టర్ శిక్షణలో గత కొన్ని రోజులుగా దండుగుల శశిధర్ శిక్షణ పొందుతున్నాడు. భవిష్యత్తులో మరెన్నో ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని విజయం సాధించి.. తెలంగాణ రాష్ట్రానికి, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని పలువురు ఆశిస్తున్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి



నవతెలంగాణ-దుండిగల్

పేదలకు గొప్పవరం సీఎం సహాయనిధి అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసీ రెడ్డి బాల్‌రెడ్డి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2,50,000 ల సీఎం సహాయనిధి - ఎల్వోసీని మంజూరి చేయించారు. రూ.2,50,000 సీఎం రిలీఫ్ ఫండ్-ఎల్ఓసీ మంజూరి పత్రాలను కేసీ రెడ్డి, రామ్ గోపాల్ రెడ్డికు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మ రావు, మోహన్, ఎన్ఎస్‌యూఐ నాయకులు గొంగుల నవీన్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

హాల్ టికెట్‌లోనే క్యూ ఆర్ కోడ్ ద్వారా
పరీక్ష కేంద్రం లొకేషన్ పొందుపరచాలి



- స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హాల్ టికెట్‌లోనే క్యూ ఆర్ కోడ్ ద్వారా పరీక్ష కేంద్రం లొకేషన్‌ను పొందుపరచాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం నాయకులు రాహుల్ నాయక్, శివ కృష్ణలు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ మహానగరంలో ప్రముఖ ఏరియాలలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం బృందం జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ భవనంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ప్రవేశ పరీక్షల ప్రాథమికకీ అభ్యంతరాలకై నిర్ణయించినటువంటి 500 రూపాయల ఫీజును 200 రూపాయలకు తగ్గించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్య నిమిత్తం ప్రభుత్వం వివిధ రకాల ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తుందన్నారు. నిర్వహించే క్రమంలో కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని అభ్యర్థులకు, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కాకుండా చూడాలని కోరారు. ప్రవేశ పరీక్షలకు ఇస్తున్నటువంటి హాల్ టికెట్ లోనే క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసి స్కాన్ చేయడం ద్వారా పరీక్ష కేంద్రం యొక్క లొకేషన్‌ను చేరుకునే విధంగా తగు ఏర్పాటు చేయాలన్నారు. లక్షలాది మంది విద్యార్థులు హైదరాబాద్ మహానగరంలోనే ప్రవేశ పరీక్షలు రాస్తున్నందున ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రముఖమైన ఏరియాలలో(అబిడ్స్, మెహదీ పట్నం, కొంపల్లి, మొయినాబాద్, ఎల్‌బి నగర్, ఉప్పల్) కొన్ని హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి అభ్యర్థులను విద్యార్థులను గైడ్ చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించినటువంటి ఉన్నత విద్యా మండలి చైర్మెన్ బాలకృష్ణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. చాలావరకు ప్రాథమిక కీపై వస్తున్నటువంటి అభ్యంతరాలు కొన్ని ఇన్స్టిట్యూట్ వారు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నందుకు గాను, అభ్యంతరాలు నిజమైతే వారు ఫీజును తిరిగి ఇవ్వటానికి కూడా ఆమోదించామని తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా లొకేషన్ చేరుకునే విధంగా సంబంధిత పరీక్షలను నిర్వహించే ఏజెన్సీతో సంప్రదించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. హెల్ప్ డెస్క్‌ల విషయంపై సంబంధిత ప్రవేశ పరీక్షల అధికారులు, కన్వీనర్లతో చర్చించి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకురాలు ఇంద్రాణి, హేమంత్ సిద్ధార్థ, దుర్గాప్రసాద్, బూర్ల తనూజ్, జవ్వాజీ దిలీప్ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు
నిపుణుల బోధనను అందించడమే లక్ష్యం



- జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాలకిష్టరెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యార్థులకు, హైదరాబాద్ ప్రధాన క్యాంపస్‌లో బోధిస్తున్న నిపుణుల బోధనను అందించడమే ప్రధాన లక్ష్యమని జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ వి. బాలకిష్టరెడ్డి అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) గ్రామీణ ప్రాంతాల అనుబంధ కళాశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు శుక్రవారం ప్రత్యేకంగా ఆన్‌లైన్ తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం జేఎన్‌టీయూహెచ్-యూసీఈఎస్‌టీ ప్రిన్సిపాల్ కార్యాలయంలోని కమిటీ గదిలో అధికారికంగా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమాన్ని జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి (ఇన్‌ఛార్జీ) ప్రొఫెసర్ వి.బాలకిష్ట రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ అనుబంధ కళాశాలల విద్యార్థుల కోసం ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించి విద్యా మార్గాన్ని వేగంగా మెరుగుపర్చే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రధాన క్యాంపస్‌లో అందించబడుతున్న విద్యను కనీసం 15శాతం నుంచి 20శాతం వరకు ఇతర గ్రామీణ అనుబంధ కళాశాలల విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ఈ ఆన్‌లైన్ తరగతులు రూపొందించామన్నారు. ఈ తరగతులు శుక్రవారం, శనివారం లేదా అధ్యాపకుల అందుబాటులో ఉన్నప్పుడు నిర్వహించబడతాయని వివరించారు. పాఠశాలల్లో అధ్యాపకుల కొరతను దృష్టిలో ఉంచుకొని కొంతమంది కళాశాలలు అధ్యాపకుల నియామక సమస్యలను ఎదుర్కొంటున్నాయని, దీని ప్రభావం విద్యా ప్రమాణాలపై పడుతోందని తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు, జేఎన్‌టీయూహెచ్ ప్రధాన క్యాంపస్ నుంచి ఆన్‌లైన్ తరగతులను అనుబంధ కళాశాలలకు అందించేందుకు కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి విద్యార్థి, వనపర్తి, సిరిసిల్ల, మహబూబాబాద్ లేదా ఇతర ఏదైనా అనుబంధ కళాశాలలో చేరిన విద్యార్థులకు, ప్రధాన క్యాంపస్‌లో అందించే నాణ్యమైన విద్యను అందించాలని ఈ కార్యక్రమం ప్రారంభించామన్నారు. జేఎన్‌టీయూహెచ్ యొక్క విద్యా ప్రతిష్టను, అకడమిక్ స్థాయిని మరింత పెంచేందుకు, అందుబాటులో ఉన్న ఈ-వనరులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కుంటూ ఈ తరగతులను అందించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇది కేవలం ఒక ఆరంభం మాత్రమే, త్వరలో మరిన్ని కళాశాలలకు ఈ అవకాశాన్ని విస్తరించే లక్ష్యంతో ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యా సమానత్వం దిశగా ఒక కీలక ముందడుగు, ప్రాంతం మీద ఆధారపడకుండా ప్రతి జేఎన్‌టీయూహెచ్ విద్యార్థికి నాణ్యమైన బోధన, అకడమిక్ మద్దతు అందించేందుకు ఇది ముఖ్యమైన చర్య అని అన్నారు. ప్రస్తుతం జేఎన్‌టీయూహెచ్-సిరిసిల్ల, జేఎన్‌టీయూహెచ్-వనపర్తి కళాశాలలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాయని, త్వరలో మరికొన్ని కళాశాలలు కూడా ఈ అవకాశాన్ని పొందనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమం యొక్క భాగంగా, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన డా. ఈ. హేమలత రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు "ఆపరేటింగ్ సిస్టమ్" అనే అంశంపై ఆన్‌లైన్ తరగతిని నిర్వహించారు.అధికారులు, ఈ ఆన్‌లైన్ తరగతుల ద్వారా విద్యార్థులకు నిపుణుల బోధన అందించడానికి , గ్రామీణ ప్రాంతాలలో అధ్యాపకుల కొరతను అధిగమించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కోరుతోంది. ఈ కార్యక్రమంలో రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో గత ఎన్నో ఏండ్లుగా ఉన్నత పాఠశాల భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు అండగా నగరంలోని గ్లాండ్ ఫార్మా పరిశ్రమ యాజమాన్యం సహకారంతో నూతనంగా పాఠశాల భవనాన్ని నిర్మించారు. పాఠశాల భవనం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, గ్లాండ్ ఫార్మా డైరెక్టర్ రఘురామన్, వైస్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని అత్యధికంగా రూ.6 కోట్ల వెచ్చించి అత్యాధునిక ప్రమాణాలతో మీటింగ్ హాల్, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ రూమ్, గేమ్స్ రూమ్, క్లాసు రూములు మొత్తం 20 రూములు 6 కోట్లతో గదులను నిర్మించి ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో అత్యధికంగా కార్మికుల నివసిస్తున్న ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా గ్లాండ్ ఫార్మా సంస్థ నిర్మాణం చేపట్టారన్నారు. గ్లాండ్ ఫార్మా సంస్థ యాజమాన్యం సేవా దృక్పథంతో ముందుకు వచ్చి నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచినందుకు వారికి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ పరిశ్రమకు చెందిన సీఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు రఘువరన్, సంపత్, ఉన్నత పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట జర్నలిస్టు కాలనీలో శుక్రవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు నవీన్ శర్మ బృందం అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మీ గణపతి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేశారు. జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తస్నీరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర చారి, గోవిందరావు, సత్యనారాయణ, మల్లికార్జున్, పితాని శ్రీనివాసరావు, జగదీశ్వర్ గుప్తా, దేవేందర్ గుప్తా, స్థానికులు పెద్ద సంఖ్యలో గణపతిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళలు ఆరోగ్యంగా ఉంటే.. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా
- కలెక్టరేట్‌లో రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్‌కు హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని తద్వారా వ్యవస్థ అంతా ఆరోగ్యంగా ఉంటుందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్‌పై నిర్వహించిన హెల్త్ క్యాంపునకు అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, విజయేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ మెడికల్ డిపార్ట్‌మెంట్ వారు మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా వైద్య చికిత్సలు, పరీక్షలు అందించడం ఎంతో హర్షనీయమన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది అందరూ ఈ క్యాంపునును సద్వినియోగం చేసుకుని అవసరమైన పరీక్షలన్నీ చేయించుకోవాలని సూచించారు. మహిళా ఉద్యోగులు ఇంటి పనులు, కార్యాలయ విధుల్లో నిమగ్నమై తమ ఆరోగ్యం పట్ల కొంత నిర్లక్ష్యం వహిస్తారనీ, ముఖ్యంగా వారి కోసం ఈ మెడికల్ క్యాంపు ఎంతో ఉపయోగకరమన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దష్టితో రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఎంతో ఖరీదుతో కూడుకున్నవైనప్పటికీ వైద్య శాఖ వారు మహిళా ఉద్యోగులకు ఈ పరీక్షలు ఉచితంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ మెడికల్ క్యాంపులో అధిక సంఖ్యలో సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్లు రక్త, బీపీ పరీక్షలు చేయించుకున్నారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ టి.రఘునాథస్వామి మాట్లాడుతూ ఈ ఉచిత మెడికల్ క్యాంపులో జనరల్ ఫిజీషియన్, గైనకాలజీ, డెర్మాటాలజీ, డెంటల్, రేడియాలజీ విభాగాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రాన్యుల్స్ ఇండియా లిమిటెడ్, స్పతవ క్యాన్సర్ కేర్ వారి భాగస్వామ్యంతో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 224 మంది ఉద్యోగులు పాల్గొనగా, 448 రక్త నమునాలు తీసుకున్నామన్నామని తెలిపారు. 61 మందికి సర్వైకల్, 124 మందికి ఓరల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ మెడికల్ క్యాంపులో డీఆర్‌ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20వ వార్షికోత్సవం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ నాయక్ నగర్ లో గల శ్రీ పెద్దమ్మ పోచమ్మ తల్లి ఆలయ 20వ వార్షిక మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపతో ఎస్.ఆర్.నాయక్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతిసమృద్ధిగా జీవించేలా ఆశీర్వదించాలని అమ్మవారిని ప్రార్థించానని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, కొంపల్లి మాజీ చైర్మెన్ సన్నా శ్రీశైలం యాదవ్, కొంపల్లి మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, భక్తులు, స్థానికులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎస్సీ వర్గీకరణపై హర్షం



- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కుమార్

నవతెలంగాణ-బాలానగర్

ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కమార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ తీర్మానం చేసి ఏబీసీడీ వర్గీకరణ అమలులో ముఖ్యపాత్ర పోషించిన.. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ నివాసంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కుమార్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ గత 30 ఏండ్ల దళితుల కల నేడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దళిత, బలహీన వర్గాల మేలు కోసం పనిచేస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకు నేందుకు దళితులంతా ఐక్యమై రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ, మాదిగ ఉపకులాల తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిటకోరు నరేష్, రాజు, శివ, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో కృష్ణ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పెద్ద అంబర్‌పేట నిధి కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన టీజీవో రాష్ట్ర కోశాధికారి మండాడి ఉపేందర్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలకు టీజీవో నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.శ్యామ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, కార్యదర్శి ఖాదర్, సిటీ అధ్యక్షులు వెంకట్ నిరంజన్‌రెడ్డి, కేంద్ర సంఘం నాయకురాలు దీపారెడ్డి, శిరీషారెడ్డి, డాక్టర్ నవీన్, జ్యోతి, స్వర్ణలత పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
12
శనివారం | ఫిబ్రవరి 08, 2025 | www.navatelangana.com

సమస్యల పరిష్కారానికి సీఈఓతో ఎమ్మెల్యే చర్చలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ ప్రాంతంలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ మధుకర్ నాయక్‌ను కలిసి సుదీర్ఘ చర్చలు జరిపారు. ముఖ్యంగా కాలనీలలో డ్రయినేజీ, విద్యుత్ దీపాలు, నీటి సరఫరా కోసం పవర్ బోర్ అంశంపై చర్చించారు. అలాగే తిరుమలగిరి చెరువు, రామన్న కుంట చెరువు, సుందరీకరణ పనుల గురించి చర్చించారు. నిధులు అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతానని ఎమ్మెల్యే ఈవోకు చెప్పారు. క్రీడలను ప్రోత్సహించడం కోసం మడ్ ఫోర్ట్ దోబీ ఘాట్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిధుల కోసం, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన టీపీసీ ఛార్జీలు నేరుగా బోర్డుకు ఇప్పించాలని ఆయన కోరారు.

పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

బౌద్ధ నగర్ డివిజన్‌లో సెయింట్ అల్బంట్స్ స్కూల్ వద్ద శుక్రవారం రూ.25 లక్షల బడ్జెట్‌తో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ కంది.శైలజ కాంగ్రెస్ నేతలతో కలిసి ప్రారంభించారు.

మీ ఉపాధికి ఇబ్బందులు రాకుండా అండగా ఉంటా

- నోటరీ, టైపిస్ట్, స్టాంప్ వెండర్‌లకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ భరోసా



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ కోర్ట్ వద్ద నోటరీ, టైపిస్ట్, స్టాంప్ వెండర్‌లుగా జీవనం సాగిస్తున్న వారు శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వారి సమస్యలను విన్నవించారు. ఎన్నో సంవత్సరాల నుంచి కోర్టు పరిసరాలలో ఫుట్ పాత్ లపై ఇదే వృత్తి చేసుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. కానీ మూడు రోజులలో ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయాలని ట్రాఫిక్ పోలీసు అధికా రులు నోటీసులు ఇచ్చారని, ఇప్పుడు ఖాళీ చేయాలంటే తాము ఉపాధిని కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ మీ ఉపాధికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూస్తానని, మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ప్రసాద్ రావు, కష్ణ, వనిత, ప్రవీణ్ కుమార్, వినోద్, సత్యనారాయణ, మదన్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం..

నవతెలంగాణ-బేగంపేట్

శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో శనివారం నుంచి నిర్వహించే కోటి కుంకుమ అర్చన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, వేదపండితులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ అశాస్త్రీయం అసంపూర్ణం

- వర్గీకరణలో 11 శాతం మాదిగల న్యాయమైన హక్కు
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు మాదిగ



నవతెలంగాణ - బంజారాహిల్స్

ప్రస్తుత ఎస్సీ వర్గీకరణ అశాస్త్రీయంగా, అసంపూర్ణంగా ఉందని ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు గొవిందు మాదిగ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటనికి న్యాయ బద్ధత కల్పించడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న వర్గీకరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అయితే జనాభా ప్రాతిపదికనను పరిగణలోకి తీసుకున్నా, వెనుకబాటు ఆధారంగా తీసుకున్నా ఎలా చూసినా మాదిగలకు 11 శాతం వాటా రావడం న్యాయమేనన్నారు. రిజర్వేషన్ల కేటాయింపులో వివిధ గ్రూప్‌లలో కులాలను చేర్చడంలో కొన్ని లోపాలు జరిగాయాని, ఆ లోపాలు సరిదిద్దితే లేదా సవరిస్తే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ సంపూర్ణంగా పూర్తవుతు ందని తెలిపారు. ప్రస్తుత ఎస్సీ వర్గీకరణ అసంపూర్ణంగా ఉండడంతో మాదిగలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. అందుకే ఏ గ్రామంలో ఒక్క కేక్ ముక్క కూడా కట్ కాలేదని, ఏ పల్లెలో ఒక టపాకాయ పేలలేదు, ఏ ఒక్కరి నోటిలో మిఠాయి పడలేదని అన్నారు. గ్రూప్ -1లో ఉన్న కులాలను అత్యంత వెనుకబడిన కులాలుగా గుర్తించి 1 శాతం రిజర్వే షన్లను కేటాయించిన ప్రభుత్వం అదే వెనుకబాటు ఆధారం గా మాదిగలకు 11 శాతం ఇవ్వాలని కోరారు. మాదిగలకు సంపూర్ణ న్యాయం జరిగలేదనే విషయం సీఎం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు కనుక తగిన న్యాయం జరిగేలా చూడాలన్నారు. అలాగే పంబాల మన్నే కులాలను గ్రూప్- 3లో పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, లక్షల డప్పులు - వేల గొంతుల స్టేట్ కోఆర్డినేటర్లు దరువు ఎల్లన్న, గిద్దె రాంనరసయ్య, నల్లిగంటి శరత్ చమర్, మచ్చ దేవేందర్ డప్పు స్వామి, అందే భాస్కర్,మల్లికా,అమూల్య అమంచ భరత్, డప్పోల రమేష్, శ్రవణ్, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పల పల్లి సోమశేఖర్ మాదిగ, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కార్తీక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు తాకట్టు పెట్టి గెలిచిన ఎమ్మెల్యే.. ఫార్మా కంపెనీ ఎలా పెట్టారు

- కాంగ్రెస్ సీనియర్ నేత ఆదం సంతోష్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

ఇల్లు తాకట్టు పెట్టి గెలిచిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఫార్మా కంపెనీ ఎలా పెట్టారని కాంగ్రెస్ సీనియర్ నేత అదం సంతోష్ కుమార్ ప్రశ్నించారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు రాజకీయ జీవితాన్నిచ్చిందే కాంగ్రెస్ అని, కాంగ్రెస్ టికెట్ ఇచ్చి 2001లో కార్పొరేటర్‌గా గెలిపించిందని, ఆ విషయం మరిచిపోయి కాంగ్రెస్ మీద విషం చిమ్ముతున్నారని..ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. శుక్రవారం అడ్డగుట్ట లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2004లో కాంగ్రెస్ బీఆర్ఎస్ మహాకూటమి తరపున పోటీ చేసిన పద్మారావును మొదటి సారి అసెంబ్లీకి పంపించింది కాంగ్రెస్, ఆదం కుటుంబం అన్న విషయన్ని గుర్తు చేయక తప్పడం లేదన్నారు. అప్పటికే సికింద్రాబాద్‌లోని మూడు డివిజన్ ల కార్పొరేటర్లుగా పనిచేసిన చరిత్ర ఆదమ్ కుటుంబందని చెప్పారు. గురువారం అడ్డగుట్టలో జరిగిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే పద్మరావు చేసిన వ్యాఖ్యలు నీచ నికృష్ట ప్రవత్తికి నిదర్శనంగా ఉందన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు రేవంత్ ప్రభుత్వం అమలు చేస్తుందన్న విషయాన్ని ప్రజలకు తెలియనీయకుండా చేసే ప్రయత్నంలో భాగంగానే ఈ వ్యాఖ్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు సందర్భంగా కాంగ్రెస్ నేతలు తప్పకుండా పాల్గొంటారని అది తమ హక్కు అన్న ధీమా వ్యక్తం చేశారు. 5వ డివిజన్‌లలో గెలిచిన కార్పొరేటర్లను కాకుండ నీ కొడుకులతో ప్రభుత్వ పథకాలను ఎలా ప్రారంభింపజేస్తావని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అప్పుడు గుర్తుకు రాలేదా ప్రోటోకాల్ ? అది కార్పొరేటర్లను నీవు అవమానించినట్టు కాదా ? అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో నీకు డిపాజిట్ రాలేదు అని ఎద్దేవా చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం చెప్పారు. గత 11 ఏండ్ల పరిపాలనలో సికింద్రాబాద్‌లో అభివద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నదన్నారు. కనీసం గుడి కమిటీలను వేయలేని అసమర్థ పాలన అని విమర్శించారు లబ్దిదారులతో మాట్లాడే నీ భాష వ్యవహార తీరు జుగుప్సాకరంగా ఉంటుందని ప్రజలు, అధికారులు, నీ పార్టీ నేతలు సైతం అంటున్నారని ఆరోపించారు. పద్మారావు వాడిన భాష బాగాలేదని..సికింద్రాబాద్ ప్రజలకు పద్మారావు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, దేవాలయ కమిటీలు, మార్కెట్ కమిటీలు వేస్తూ ముందుకు సాగుతున్నదన్నారు. అడ్డగుట్ట పహాడీ హనుమాన్ దేవాలయ కమిటీ కూడా వేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాలయాలు కూడా అభివద్ధికి నోచుకోలేదని, 2014 ఎన్నికల్లో తన భార్య మెడలోని పుస్తెలమ్ముకుని పోటీ చేస్తున్నానని చెప్పుకున్న పద్మారావు మరి ఇప్పుడు వేల కోట్ల ఆస్తి ఎలా సంపాదించాడని ప్రశ్నించారు. అంతేకాకుండా ఒక ఫార్మా కంపెనీని నెలకొల్పే స్థాయికి ఎలా ఎదిగావని ప్రజలే నిన్ను అడుగుతున్నారన్నారు. త్వరలోనే మీ అవినీతి చిట్టా అంతా బయటపెడతామన్నారు. సందీప్ రాజ్, జలందర్ రెడ్డి, షకీల్ ఖాన్, వహీద్ ఖాన్, శిల్పా చారి, గంట రాజు సాగర్, అనంత కష్ణ, కిషోర్ యాదవ్, గణేష్ యాదవ్, అమీర్, భూపతి హరి, మంద సురేష్, శివ కుమార్, రవి శంకర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ పుస్తక ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా "విడోస్ ఆఫ్ విదర్భ"

- కోట నీలిమ కొత్త పుస్తకం ..



నవతెలంగాణ-బేగంపేట

వ్యవసాయ రైతుల ఆత్మహత్యలు, గ్రామీణ కష్టాల్లో మహిళా వ్యవసాయకారులపై ఆధారపడి ఉన్న పుస్తకం "విడోస్ ఆఫ్ విదర్భ". ఈ పుస్తకం న్యూఢిల్లీ ప్రపంచ పుస్తక ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ద్వారా ప్రచురించిన డాక్టర్ కోట నీలిమ రచించిన "విడోస్ ఆఫ్ విదర్భ" పుస్తకం, పలు సంవత్సరాలపాటు చేసిన పరిశోధన ద్వారా వ్యవసాయ సంక్షోభం గురించి నిజాలను తెలియజేస్తుంది. భరత్ మండపంలో ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ స్టాల్ నెంబర్ 5 వద్ద జరిగిన కార్యక్రమంలో డా. నీలిమ మాట్లాడుతూ "మహిళా వ్యవసాయకారులు దుర్భరస్థితిలో జీవిస్తున్నారు. ఈ పుస్తకం ఆ మహిళల దీనగాథలను చెబుతుంది"అన్నారు. ఈ పుస్తక సంతక కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాఠకులు, నిపుణులు పాల్గొన్నారు. ఒక ప్రశ్నకు సమాధానంగా డా. నీలిమ మాట్లాడుతూ "రైతుల ఆత్మహత్యల కుటుంబాల్లో మహిళా వ్యవసాయకారుల జీవితాన్ని అర్థం చేసుకునే విధానం చాలా ముఖ్యం. నా పుస్తకం రచనలు వ్యవసాయ ఆత్మహత్యలు చేసుకున రైతుల భార్యలచే సమీక్షించడమైంది. నాకు ఈ విస్తత పరిశోధన చేయడానికి సమయం, మద్దతు ఇచ్చిన ఆక్స్ఫర్డ్ యూని వర్సిటీ ప్రెస్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నాను" అన్నారు. ఈ కార్యక్రమం ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ నిర్వహించింది. ఇందులో డా. నీలిమ 'Widows of Vidarbha" పుస్తకాలలో సంతకాలు చేశారు. ఈ లోతైన పరిశోధన , భావోద్వేగానికి తోడు, ఈ రచన మహారాష్ట్ర విదర్భ ప్రాంతంలో వ్యవసాయ ఆత్మహత్యల తర్వాత విధవల పోరాటాలను వెలుగులో పెట్టింది. వారి కథల ద్వారా ఈ పుస్తకం వ్యవసాయ సంక్షోభం, వ్యవసాయ ఆత్మహత్యలు, భారతదేశంలోని గ్రామీణ మహిళలు ఎదుర్కొనే కష్టాలను ప్రధానంగా చూపిస్తుంది. ఈ కార్యక్రమంలో డా. నీలిమ వ్యవసాయకారులకు, వారి కుటుంబాలు ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరించాల్సిన అత్యవసరతను ప్రస్తావించి, ఈ కీలక సమస్యపై అవగాహన పెంచేందుకు అవకాశం పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

కష్టపడి చదవండి.. లక్ష్యాన్ని సాధించండి

- తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 50 మంది పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే లక్ష్యం నిర్దేశించుకుని బాగా కష్టపడి చదవాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. శుక్రవారం గన్‌ఫౌండ్రీ మహబూబియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏవో హైదరాబాద్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా పాఠశాల విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ లక్ష్యం నిర్దేశించుకుని బాగా చదివితే ఏదైనా సాధించవచ్చన్నారు. ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదివినప్పుడే రాణించగలుగుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు వారికి అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. పదో తరగతి పరీక్షలు జీవితంలో టర్నింగ్ పాయింట్ అని.. బాగా చదివి విజయం సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ వారు అందించిన 50 సైకిళ్లను విద్యార్థినులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు సైకిళ్లను అందించినందుకు ఎస్‌బీఐ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్షలకు ఇంకా 40 రోజులకు పైగా సమయం ఉన్నందున విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉత్తీర్ణులు కావాలన్నారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజు చదవడం, రాయడం చేయాలని, చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు అని.. చదువుతోనే తాను ఈ స్థాయికి ఎదిగానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ ఏజీఎం సురేష్, ఎల్డీఎం సుబ్రహ్మణ్యం, డీఈవో ఆర్.రోహిణి, హెడ్‌మాస్టర్ గిరిజ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో రాణించేందుకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం

- ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం



నవతెలంగాణ-ఓయూ

ఆధునిక యుగంలో రాణించాలంటే సాంకేతకతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాల్సిందేనని ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగరం అన్నారు. సీఈసీ సహకారంతో ఎడ్యుకేషనల్ డిజిటల్ ఫ్రాంటియర్, మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ (మూక్స్) రూపకల్పనపై ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎమ్మార్సీ), ఓయూ నిర్వహించిన రెండు రోజుల జాతీయ సెమినార్ శుక్రవారం రాత్రి ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవిష్యత్తు విద్యా విధానంలో అనూహ్య మార్పులు తథ్యమన్నారు. అందుకు అనుగుణంగా సాంకేతికతను నేర్చుకున్న వాళ్లే రాణిస్తారని గుర్తు చేశారు. ఈఎమ్మార్సీ, సీఈసీ రూపొందిస్తున్న మాసివ్ ఆన్లైన్ కోర్సెస్ లో అధ్యాపకులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి అధ్యాపకులు ఈ కార్యశాలలో పాల్గొనటం వారికి సాంకేతికత అందిపుచ్చుకోవటం పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనమన్నారు.అధ్యాపకుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరిచేందుకు అవసరైన చర్యలు తీసుకునేందుకు ఓయూ సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. రెండు రోజుల కార్యశాలలో పాల్గొన్న 150 మందికి పైగా అధ్యాపకులు రోజువారీ పాఠ్య బోధనలో సాంకేతితను జోడించాలని సీఈసీ డైరెక్టర్ ప్రొ. జగత్ భూషణ్ నడ్డా సూచించారు. అధ్యాపకులు కనబరిచిన ఆసక్తి పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మరిన్ని కోర్సులు ఈఎమ్మార్సీ ద్వారా చేయాలన అధ్యాపకులకు సూచించారు. అత్యంత క్రమశిక్షణతో కార్యశాలను నిర్వహించిన ఈఎమ్మార్సీ సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఈఎంఆర్‌సీ డైరెక్టర్ రఘుపతి, ఉద్యోగులు,విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



జాన్ వెస్లీకి ఓయూ విద్యార్థుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఓయూ

సీపీఐ(ఎం) రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్ వెస్లీని ఓయూలోని వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు శుక్రవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి సంఘాల నాయకులు, పరిశోధక విద్యార్థులు ఉన్నారు.



మంత్రికి ఓయూ మాదిగ విద్యార్థుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-ఓయూ

వర్గీకరణ ప్రక్రియలో కీలక పాత్ర పోషించారని మంత్రి దామోదర రాజనరసింహకు శుక్రవారం ఓయూ మాదిగ విద్యార్థి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే దళిత, బలహీన వర్గాల మేలు కోసం పనిచేస్తుందని,ఇచ్చిన మాట కట్టుబడి రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించి అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చేశామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు దళితులంతా ఐక్యమై కాంగ్రెస్‌కు ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నాయకులు రీసెర్చ్ స్కాలర్స్ వలిగొండ నరసింహ, పేర్ల బాలు, రాజ్ కుమార్, పార్థు, ఆదిత్య నాగరాజు, పృథ్వీ పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ కారుపై 9 పెండింగ్ చలాన్లు





- మాజీ మంత్రి కొడుకు కారుపై 28..

నవతెలంగాణ - బంజారాహిల్స్

బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కారుపై 9 పెండింగ్ చలాన్లు ఉన్నట్టు ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌లో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కారును ఆపి తనిఖీ చేయగా 9 పెండింగ్ చలానాలు, రూ. 3145 అమౌంట్ ఉన్నట్టు గుర్తించారు. అయితే ఆ సమయంలో కారులో ఎంపీ లేరు. అలాగే మాజీ హెూం మంత్రి సబితా ఇంద్రారెడ్డి రెండో కొడుకు కౌశిక్ రెడ్డి కారును తనిఖీ చేయగా 28 పెండింగ్ చలానాలు గుర్తించారు. వీటిపై 26 వేలు ఉన్నాయని తెలిసింది. అనంతరం వారి చేత ఈ పెండింగ్ చలాన్లు కట్టించారు. ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ అదనపు కమిషనర్ విశ్వ ప్రసాద్, డీసీపీ రాహుల్ హెగ్డే, ఏసీపీ కట్ట హరి ప్రసాద్,బంజారా హిల్స్ సీఐ సాయి ప్రసాద్ లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



యూసఫ్ గూడ డివిజన్

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ శుక్రవారం యూసఫ్ గూడ డివిజన్ వెంకటగిరిలో 8 మంది లబ్దిదారులకు రూ.3,72,000/- విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 11 మంది లబ్దిదారులకు 11,01,276/- విలువ గల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ పేట్ మండల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, యూసఫ్ గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ ముదిరాజ్, నర్సింగ్ దాస్, సురేందర్ యాదవ్, బసవరాజు, అజాం, ఫహీం, గణేష్, శరత్, రేణుక, అశోక, ప్రసన్న, సాయి లక్ష్మి, రవి గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగడ్డ డివిజన్..

ఎర్రగడ్డ డివిజన్‌కు సంబంధించి రూ. 6,00,696/- విలువ గల షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను ఆరుగురు లబ్దిదారులకు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో అమీర్‌పేట్ మండల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, వంశీ తేజ్, డివిజన్ ప్రెసిడెంట్ సంజీవ్, షైక్ షరీఫ్ కురేషి, జావీద్, శ్రీకాంత్ దాసి, బాలకష్ణ, సైయాద్ రసూల్, తరుణ్, రాంచందర్, విజయ్, శేఖర్, అనిల్ గౌడ్, ప్రవీణ, యాదమ్మ, కళ్యాణి, సైదమ్మా, సుజాత, రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

షేక్‌పేటలో

షేక్ పేట్ డివిజన్ జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డివిజన్‌కు చెందిన 99 మంది లబ్దిదారులకు రూ. 99,11,484/- విలువ గల షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ పేట్ మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, వీఆర్వో నాగారాజ్, డివిజన్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్, ఎల్లేష్, లక్ష్మణ్, రాజ్ కుమార్, అక్బర్, విక్టర్ రాజు, సరస్వతి, సునీత, పార్వతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ డివిజన్



షేక్‌పేట డివిజన్

రూ. 100 కోట్లు కొల్లగొట్టి తప్పుడు ప్రచారం చేయడం తప్పు

- నిర్మాత శింగనమల రమేష్ చెప్పినవన్నీ అవాస్తవాలే
- బాధితుడు బండి సదానంద్

నవతెలంగాణ - బంజారా హిల్స్

రూ.100 కోట్లు కొల్లగొట్టి తప్పుడు ప్రచారం చేయడం తప్పని బాధితుడు బండి సదానంద్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖలేజా, కొమరం పులి, చిత్రాల నిర్మాత శింగనమల రమేష్ ఇటీవల ప్రెస్‌మీట్‌లో చెప్పినవన్నీ అవాస్తవాలేనని ఫైనాన్సియర్ వైజయంతిరెడ్డి భర్త సదానంద్ అన్నారు. రమేష్ బాబు మోసలు, బెదిరింపులు, అక్రమాస్తుల నిగ్గు తెలుస్తామన్నారు. తమ పెట్టుబడితో కొమరం పులి, ఖలేజా చిత్రలు తీసి తమ డబ్బులు తిరిగి ఇవ్వకుండా తమను మోసం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. తమతో పాటు ఇంకా ఎందరో బాధితులు ఉన్నారని, ఫిలింఛాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ వారు శింగనమల రమేష్ బాబును చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని కోరారు. హైదరాబాద్ సివిల్ కోర్ట్ లో అతని పై కేసు నడుస్తున్నదని, క్రిమినల్ కేసు పై హైకోర్ట్ లో అప్పీల్ కు సీఐడీతో పాటు తాము కూడా వెళ్ళబోతున్నామన్నారు. శింగనమల రమేష్ బాబు మోసాలు, బెదిరింపులు, అక్రమ ఆస్తులపై బాధితులందరం కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు.



ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను కలిసిన టీజీఎఫ్ నాయకులు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్‌ను శుక్రవారం టీజీఎఫ్ నేతలు పల్లా ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ వలమల్ల కష్ణ, సభ్యులు కలిసి విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ల వయోపరిమితి 65 సంవత్సరాల పెంచడానికి విరమించుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలలో పీహెచ్డీ,నెట్ ,సెట్ అర్హత సాధించి ఎంతో కాలంగా ప్రొఫెసర్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత చాలా ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు. ఈ నిర్ణయం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ జీవోను వెనుకకు తీసుకోవాలని, అదేవిధంగా యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న రెండు వేల పైచిలుకు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. యూనివర్సిటీలలో ప్రస్తుతం పీహెచ్డి చేస్తున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 25 వేలు చొప్పున ఫెలోషిప్స్ ఇవ్వాలని, యూనివర్సిటీలలో రీసెర్చ్ చేస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య వైద్యం భోజన సదుపాయాలు కల్పించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మృతి

నవతెలంగాణ-ముషీరాబాద్

నగరంలోని చిక్కడపల్లి మెట్రో స్టేషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రంగరాజు గౌడ్ (73) శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు, బీజేపీ శ్రేణులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బీజేపీ నాయకుడు రాగం రవికి చెందిన ద్విచక్ర వాహనంపై బర్కత్‌పుర బీజేపీ కార్యాలయానికి శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో వెళ్తున్నారు. చిక్కడపల్లి మెట్రోస్టేషన్ వద్దకు రాగానే వెనకాల గుర్తు తెలియని ఆటో వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి వేగంగా వెళ్లిపోయింది. ద్విచక్ర వాహనంపై వెనక సీటులో కూర్చున్న రంగరాజు గౌడ్ ఒక్కసారిగా ఎగిరికిందపడ్డాడు. దీంతో రంగరాజు గౌడ్ తలకు తీవ్ర గాయాలై ఘటనస్థలంలోనే మృతి చెందాడు. రంగరాజుగౌడ్‌కు భార్య బలిత, కొడుకు సంపత్, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ఆదివారం బన్సిలాల్‌పేట స్మశానవాటికలో అంత్యక్రియలు జరుగుతాయని పార్టీ నాయకులు తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి రంగరాజు గౌడ్ చనిపోవడానికి గల కారణమైన ఆటో డ్రైవర్ ఎవరనేది పోలీసులు విచారిస్తున్నారు. సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

సస్పెన్షన్‌లో ఉన్న అధికారిపై కేసు

నవతెలంగాణ కంటోన్మెంట్

ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి సస్పెన్షన్‌లో ఉన్న సెరీకల్చర్(పట్టు గూళ్ళ పరిశ్రమ శాఖ) అధికారి శివ కుమార్‌పై తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. స్వార్థ ప్రయోజనాల కోసం రూ.71 లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్మును తను మళ్లించుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. తిరుమలగిరిలోని ప్రభుత్వ పట్టు గూళ్ళ పరిశ్రమ ఖాతాకు రావాల్సిన నిధులను తన సొంత ఖాతాతో పాటు ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేసుకున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ మహిపాల్ ఫిర్యాదు చేసిన మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. తిరుమలగిరి పట్టుగూళ్ల పరిశ్రమ నుండి కర్ణాటకలోని రీలర్స్‌కు శివ కుమార్ పట్టుగూళ్ళను ఎగుమతి చేసినట్లు పోలీసులు తెలిపారు. తెలంగాణలో పట్టు ఉత్పత్తి చేసే వాళ్ళ ధరలు తక్కువ ఉండడం, సకాలంలో డబ్బులు రాకపోవడాన్ని ఆసరాగా చేసుకుని గత కొన్నేళ్లుగా కర్ణాటక రీలర్స్ కు పట్టు గూళ్ళ విక్రయాలు జరిగినట్లు ఇందులో జరిగిన అనేక అవకతవకులకు మార్కెట్ అధికారిగా ఉన్న శివకుమార్ కారణమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో



తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్, హైదరాబాద్ బ్రాంచ్ డైరీ, క్యాలెండర్‌ను హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ వెంకట్ మాట్లాడుతూ హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం వల్ల కార్యక్రమాలు, సేవల్లో ఎంతో పురోగతి, సత్ఫలితాలు పొందవచ్చు అన్నారు. ఈ డైరీ ఆరోగ్య సిబ్బందికి చాలా ఉపయుక్తంగా ఉందనీ, ఈ డైరీలో ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమాచారాన్ని పొందుపర్చారనీ, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ డైరీలో వైద్య, ఆరోగ్యశాఖకు సంబంధించిన గవర్నమెంట్ ఆర్డర్స్, క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్ట్, సీపీ పీఅండ్‌డీటీ యాక్టుల సమాచారాన్ని పొందుపర్చినట్టు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో ప్రతి ఆరోగ్య కార్యక్రమాలపై ఆరోగ్య ప్రదర్శనలు, అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ముఖ్యంగా స్లమ్ ఏరియాల్లో ఉన్న జనానికి ఆరోగ్య కార్యక్రమాలపై, సేవల లభ్యతపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జయమాలిని, డీఐఓ డాక్టర్ శ్రీధర్, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సునీల్ కుమార్, డిప్యూటీ డెమో, ఎస్‌పీహెచ్ఓ అంజయ్యగౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే రిక్రూట్‌మెంట్ చేయాలి

నవతెలంగాణ-ఓయూ



రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో పాత పద్ధతిలోనే ప్రొఫెసర్ల రిక్రూట్ మెంట్ చేపట్టాలని ఉన్నత విద్యా మండలి ఛైర్మెన్ ప్రొఫెసర్ బాలక్రిష్టా రెడ్డికి తెలంగాణ స్టేట్ డాక్టరేట్స్ అసోసియేషన్(టీజీడీఏ) విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పాలాడి రమణ రావు, అధ్యక్షులు డాక్టర్ పి.నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు డాక్టర్ బొల్లం తిరుపతి, డాక్టర్ ధాత్రిక స్వప్న, అధికార ప్రతినిధులు డాక్టర్ రవి తేజ, డాక్టర్ తిరుపతి, డాక్టర్ వినయ్, డాక్టర్ స్వామినాయక్‌లు శుక్రవారం ఛైర్మెన్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. స్క్రీనింగ్ టెస్టుల పేరుతో రిక్రూట్ మెంట్‌ను వివాదాస్పదం చేయకుండా యూజీసీ నిబంధనల మేరకు రిక్రూట్ మెంట్ ప్రక్రియను చేపట్టాల ని సూచించింది. 15 ఏండ్లుగా యూనివర్సిటీల్లో ఎలాం టి రిక్రూట్ మెంట్ లేక ఆందోళన చెందుతున్న నిరుద్యోగుల బాధలను, సమస్యలను గుర్తించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ప్రొఫెసర్ల రిక్రూట్ మెంట్ పై కొంత మంది ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే ప్రయ త్నం చేస్తున్నారని ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో విద్యారంగం భ్రష్టుపట్టేందుకు కారకులైన వారే ఇప్పుడు కీలక పాత్ర పోషించి నిరుద్యోగులకు అన్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీలో ప్రొఫెసర్ల నియామకం విధానంపై నియమించిన త్రిమెన్ కమిటీలో కీలక పాత్ర పోషిస్తున్న ఓ ప్రొఫెసర్ ప్రభుత్వానికి తప్పుడు రిపోర్టు ఇచ్చే ఆలోచనలో ఉన్నట్టు తెలిసిందని ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్లారు.

మాదిగలు సీఎం రేవంత్ రెడ్డి వెంటే ఉన్నారు



● డాక్టర్ పిడమర్తి రవి

నవతెలంగాణ-ఓయూ

మాదిగ విద్యార్థి, ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటే ఉన్నారని ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం ఓయూ న్యూ సెమినార్ హాల్లో బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి 9శాతం రిజర్వేషన్ కల్పించినందుకు రాష్ట్రంలోని విద్యార్థులు మేధావులు ఉద్యోగులు అంతా ఆనందంగా ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు విద్యా ఉద్యోగ రంగాలలో అనేక అవకాశాలు వస్తాయని ఆశాభావంతో ఉన్నారని చెప్పారు. అన్ని జిల్లాల నియోజకవర్గ కేంద్రాలలో సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదా సభలు నిర్వహిస్తామని తెలిపారు. మంద కృష్ణ మాదిగ మాదిగలకు రిజర్వేషన్లు దక్కకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. మూడు దశాబ్దాల ఉద్యమంలో ఏ రోజూ 11శాతం రిజర్వేషన్ అనే అడగలేదని 9 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన తర్వాత 11 శాతం అనడం బీజేపీ కోసమేనన్నారు. బీజేపీని రాష్ట్రంలో బలోపేతం చేసేందుకు మాదిగలకు దక్కిన వర్గీకరణ ఫలాలను తిరిగి దక్కకుండా చేయడం కోసం మరో కుట్ర జరుగుతోందని, అందుకు నాయకత్వం కృష్ణ మాదిగ వహిస్తున్నారని ఆరోపించారు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక అస్తిత్వ ఉద్యమాలలో పిడమర్తి రవి పాత్ర వెలకట్టలేనిదన్నారు. రాష్ట్రం సాధించుకున్న ఉద్యమ స్ఫూర్తితో మూడు దశాబ్దాలకు పైగా జరిగిన మాదిగ వర్గీకరణ ఉద్యమంలో మరో కొత్త ఆలోచనతో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కావాలని 2014 నుంచి సుమారు 11 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు పిడమర్తి రవి అన్నారు. వారి ఆధ్వర్యంలో రాష్ట్రంలో మాదిగలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ రావడానికి స్వాగతిస్తున్నామన్నారు. భవిష్యత్తులో కర్ణాటక పంజాబ్ రాష్ట్రాల వలే ఎస్సీ రిజర్వేషన్ల శాతం రాష్ట్రంలో పెరిగితే మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ మీసాల మల్లేశం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నరసింహ మాదిగ, మాదిగ విద్యార్థి చేసి ఛైర్మన్ డాక్టర్ రామగల సుందర్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొమ్మెర స్టాలిన్, బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలి గిద్ద ప్రసాద్, స్పోర్ట్స్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి రాజేష్, మాదిగ చేసి గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు చిరుమర్తి రాజు, బీఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌చార్జి కల్వకుర్తి శ్రీశైలం,ఓయూ రీసెర్చ్ స్కాలర్ శివ, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, మాదిగ జేఏసీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జెర్రిపోతుల సాయన్న తదితరులున్నారు.

ముగిసిన 4 రోజుల
వీడియో ఎడిటింగ్ బూట్‌క్యాంప్



నవతెలంగాణ-ఓయూ

ఓయూ హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో 'నాలుగు రోజుల వీడియో ఎడిటింగ్ బూట్‌క్యాంప్'ను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం హెచ్‌సీడీసీ కార్యాలయంలో నిర్వహించారు. క్యాంపస్‌లోని ఈ క్లాస్ రూమ్ లో ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించారు. శుక్రవారం నాటి ముగింపు కార్యక్రమానికి ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. ఐ. శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొ. సి.వి. రంజని, సమన్వయకర్త డాక్టర్ పి. మురళీధర్‌రెడ్డి ఈ శిక్షణా కార్యక్రమాన్ని నడిపించారు. వర్సిటీ క్యాంపస్, అనుబంధ కళాశాలల నుండి వచ్చిన పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణా శిబిరంలో ఎస్. వెంకట్, వి. అనామిక -వీడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్, ప్రాథమిక సాధనాల పరిచయం పై, వి. అనామిక - కటింగ్, ట్రిమ్మింగ్, ట్రాన్సిషన్లు, కథన సరళిని మెరుగుపరిచే ఎడిటింగ్ పద్ధతుల పై, శ్రీ రామ్ మోహన్, వి. అనామిక - విజువల్ ఎఫెక్ట్స్, కలర్ గ్రేడింగ్, ఎస్. వెంకట్ - విద్యార్థులు ఒక ప్రాజెక్ట్‌ను రూపొందించి, ఎక్స్‌పోర్టింగ్, రెండరింగ్ ఉత్తమ పద్ధతుల పై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొ.. శేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆసక్తిని అభినందిస్తూ, వీడియో ఎడిటింగ్ విద్యా ర్థులకు ప్రొఫెషనల్, పర్సనల్ ప్రాజెక్టులకు ఉపయోగపడే కీలకమైన నైపుణ్యం అని తెలిపారు. ప్రొ. సి.వి. రంజని, డాక్టర్ పి. మురళీధర్ రెడ్డి వీడియో ఎడిటింగ్ ఇంటర్న్‌షిప్‌లు, పూర్తి స్థాయి ఉద్యోగ అవకాశాలకు మార్గదర్శిగా నిలుస్తుందని తెలియజేశారు. విద్యార్థుల అభిప్రాయ సేకరణ, సర్టిఫికేట్‌ల పంపిణీతో విజయవంతంగా ముగిసింది.

CHANGE OF NAME

I, THAMMALA VIJAYA, W/o. THAMM ALA SHANKARAIAH Aged about 53 years, R/o. H.No: 2-127/B/1, Vijayapuri colony,Uppal,Medchal Malkajgiri (Dist) - 500039, TS. do here by Declare that I Have Changed My Name **T.VIJAYALAXMI To T.VIJAYA.**

IN THE COURT OF THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION:: RANGA REDDY DISTRICT, AT: L B NAGAR
C.C.NO. 681 OF 2024

Between:
M/s.Amarnath ID Solutions, A partnership Firm, Rep by its Managing Partner, Smt. Sujatha Malempati ...Plaintiffs
AND
M/s. Laasya Priya Traders, a Proprietary concern, Rep by its Propreitor, K. Narsimha Rao ...Defendants

To,
M/s.Laasya Priya Traders, a Proprietary concern, Rep by its Propreitor, K.Narsimha Rao, S/o. Not known to the Complainant, Aged Major, Occ: Business, Office at H.No.1-8-340, Patigadda, Opposite police lane, Begumpet, Hyderabad- 500003.
(Opposite Party)

NOTICE

Please take notice that, the Complainant, M/s.Amarnath ID Solutions, A partnership Firm, Rep by its Managing Partner, Smt. Sujatha Malempati, has filed a Complaint U/s 35 of The Consumer Protection Act, 2019, vide C.C.No. 681/2024, on the file of the Hon'ble District Consumer Disputes Redressal Commission, Rangareddy Dist. At L.B.Nagar Please take notice that the said matter is posted to 07-03-2025 for your appearance and Written Version, if any and you are hereby directed to appear either in person or through counsel along with related documents, if any, at 10.30 A.M before the District Consumer Disputes Redressal Commission, Rangareddy Dist. At L.B.Nagar on 07-03-2025, failing which the matter will be heard and decided ex-parte.

(By Order of the Hon'ble Commission)
[Counsel For Complainant]
Sri G. BHARATH REDDY
Advocate
First floor, Plot.No.33, Road No.2, Vasthu Colony, Siris Road, L.B.Nagar Hyderabad.Cell: 9000610460

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDITIONAL JUDICAL MAGISTRATE OF FIRST CLASS, AT: MEDCHAL.
O.S.NO.707 OF 2023

BETWEEN:
STATE BANK OF INDIA ...PLAINTIFF
AND
KOPPULA SHANKAR REDDY ...DEFENDANT

To,
KOPPULA SHANKAR REDDY, S/o.K Hanmanth Reddy, H No. 1-13-401/A, Vinayaknagar, Nizamabad, Telangana-503002.
AND
H.No.13-92, Beside Police Station, Medchal, Telangana-501401.
AND
H No.4-132, Lakshmi Narsimha residency, Balaji Nagar, Athvelly, Telangana-503002.

NOTICE

Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 04.03.2025 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 04.03.2025 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
VEERA SHIVA KUMAR
ADVOCATE
Off: # Flat No.104, 1 st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013, Mob No: 9154450333

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI.
O.S.NO.357 OF 2023

Between:
Sri Naveen UK Nair, ...Plaintiff
AND
Kothagundla Srikanth, ...Defendant

To
Kothagundla Srikanth, S/o.Late K. Appa Rao, Aged about 48years, Occ: Business, R/o.H.No.29-85/2/1, New Vidya Nagar, Neredmet, Secunderabad

NOTICE

The above named Plaintiff had filed the above suit for recovery of amount against the sole Defendant. The Hon'ble Court was pleased to order notice through paper publication in newspaper against the Sole Defendant, mentioned supra. Therefore, take the notice and appear before the Hon'ble Court, on 21-02-2025, at 10.30 AM., in person or through an Advocate. Otherwise, the court will dispose the suit in your absence.

//BY COURT ORDER//
SRI K.NAVEEN KUMAR, & B.V.ABHIJITH KUMAR
Advocates,
#406, IV Floor, Babu Khan Estate, Basheer Bagh, Hyderabad-500029, Ph: 9030884427

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDITIONAL JUDICAL MAGISTRATE OF FIRST CLASS, AT: MEDCHAL.
O.S.NO.710 OF 2023

BETWEEN:
STATE BANK OF INDIA ...PLAINTIFF
AND
PRAMOD KUMAR SAHOO ...DEFENDANT

To,
PRAMOD KUMAR SAHOO, S/o S Santhosh, R/o.Deopada, Ageibehera, Odisha-756121.
AND
1-12M, 1St Floor, Building Gundla Pochampally, Kompally, Hyderabad, Telangana-500014.
AND
Integrated Cleanroom Technologies Pvt Ltd, Sy No.23/2, Gundlapochampally, Medchal-500014.

NOTICE

Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 04.03.2025 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 04.03.2025 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
VEERA SHIVA KUMAR
ADVOCATE
Off: # Flat No.104, 1 st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013, Mob No: 9154450333

Notice to Sale
(Order XXI Rule 64 of CPC)
IN THE COURT OF III SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: SECUNDERABAD
E.P.No.47 OF 2022
IN
O.S.No.394 OF 2018

Between:
D.Swaroopa, ...Decree Holders
AND
Gujjar Sailesh Kumar ...Judgement debtor

To
1.Gujjar Sailesh Kumar, S/o Late G.Nagender Rao, aged 57 years, Occ: Business, R/o H.No.4-1-42, Old Bhoiguda, Secunderabad-500 003. ...Judgment Debtor
2.The Branch Manager, M/s.Indo Star Capital Finance Ltd., D.No. 7-1-621/276, 259/3 RT, 3 rd Floor, NKS Bharati Complex, Above Canara Bank, SR Nagar Main Road, Hyderabad – 500038. ...Mortgagee

Whereas in the above-named Suit, Smt.D.Swaroopa the Decree Holder has applied for the sale of under mentioned immoveable properties

SCHEDULE'A'PROPERTY

All that the part and parcel of H.No.4-1-46 consisting of Ground and First Floor having plinth area of 652 Square feet along with land admeasuring 36.21 Square Yards or 31.56 Square Meters, situated at Old Bhoiguda, Secunderabad, surrounded by following boundaries: North: H.No.2313 (New No.4-1-45), South:Portion Schedule-22 (H.No. 4-1-462), East: H.No.4-1-41, West : H.No.2313 (New No.4-1-45)

SCHEDULE 'B'PROPERTY

All that the part and parcel of H.No.4-1-42, 43, & 45 (old Nos.23 13 to 2315) consisting of Ground plus Four floors, along with land admeasuring 151 Square Yards, situated at Old Bhoiguda, Secunderabad. North:H.No.4-1-41, South: H.No.4-1-44, East: Road, West: H.No.4-1-46

You are hereby informed that on the 24 th day of March, 2025 has been fixed for settling the terms of the proclamation of Sale and Sale. Given under Order of the Court on the 3 rd of February, 2025

//By Order of the Court//
SRIDHAR LENDALAY
P.Lakshman, TV Arvind & P.MANJULA
ADVOCATES
Chambers at 6-3-74, Balanagar, HYD – 42, Mobile: 98480-82044, Off: 040-40242044

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-X ADDITIONAL JUDICAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY.
O.S.NO.337 OF 2024

BETWEEN:
STATE BANK OF INDIA ...PLAINTIFF
AND
MOM N BABE DESIGNER ART STUDIO (OPC) PVT LTD
And Another ...DEFENDANTS

To,
1.MOM N BABE DESIGNER ART STUDIO (OPC) PVT LTD, A Company Registered under the Companies Act' 1956, Having its Registered Office at H.No.1-41, Shankar Nagar Colony, Near Vinayaka Temple, Chandanagar-500050. Represented by its Director LAKSHMI PREETHI KETHA, W/o. Ketha Sudhakar
2.LAKSHMI PREETHI KETHA W/o. Ketha Sudhakar, Aged about 33 years, Occ: Business, H.No. 1-41, Shankar Nagar Colony, Near Vinayaka Temple, Chandanagar-500050.

NOTICE

Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 21.02.2025 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 21.02.2025 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
VEERA SHIVA KUMAR
ADVOCATE
Off: # Flat No.104, 1 st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013, Mob No: 9154450333

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDITIONAL JUDICAL MAGISTRATE OF FIRST CLASS, AT: MEDCHAL.
O.S.NO.703 OF 2023

BETWEEN:
STATE BANK OF INDIA ..PLAINTIFF
AND
BHOWMIK PRADEEP KUMAR ...DEFENDANT

To,
BHOWMIK PRADEEP KUMAR, S/o B Birendhar, R/o.1-6/3, Gundlapochampally Village, Medchal, Medchal Malkajgiri District-500100.

NOTICE

Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 04.03.2025 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 04.03.2025 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
VEERA SHIVA KUMAR
ADVOCATE
Off: # Flat No.104, 1 st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013, Mob No: 9154450333

IN THE COURT OF HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION: AT: HYDERABAD
R.A NO.1 OF 2023
IN
E.A.NO.08 OF 2008
IN
C.D.NO.80 OF 1997

Between:
Sri Gotety Phanindra ...Petitioner/Decree Holder/Complainant
And
Sri.Durga Prasada Rao and Others ...Respondents/Judgment Debtors/Opposite Parties

To,
Sri.Durga Prasada Rao S/o. Sri.S.Papaiah, Aged about: 66 yrs, Occ: Business, R/o.6-3-596/23/B, Sri Venkataramana Colony. Khairthabad, Hyderabad (Respondent No.1/Judgment Debtor No.1/Opposite Party No.1)

Please take notice that the above Petition is filed by the Petitioner/ Decree Holder/Complainant for execution of orders of the Hon'ble commission in CD 80 of 1997 of an amount of Rs.6,00,000/- @ 18% p.a. from 30.06.1992 till the date of realization and the case is posted to 12-03-2025 for your appearance. If you fail to appear in the above said Hon'ble Commission on the above said day at 10:30 A.M., in person or thorough Advocate, the case will be decided in your absence as per law.

"BY ORDER OF THE HON'BLE COURT"
PEARL LAW ASSOCIATES
(B.SANTHOSH KUMAR)
Advocate
HIG-II, PHASE-II, BLOCK-3, FLAT-8, Near Water Tank Bhaglingampally, Hyderabad-500044. Mobile: 9553221234,

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-X ADDITIONAL JUDICAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY.
O.S.NO.339 OF 2024

BETWEEN:
STATE BANK OF INDIA ... PLAINTIFF
AND
JASHWITHA ENTERPRISES
And Another ...DEFENDANTS

To,
1.JASHWITHA ENTERPRISES, A Proprietary Concern Represented by its Proprietor PEDDABALA PRAVEEN KUMAR GOUD S/o Peddabala Satyanarayana, Aged about 34yrs, Occ: Business, R/o. Plot Nos.63 &83, Pragathi Nagar, Bachupally-500090.
AND
Plot No.12, Marthanda Nagar, Hafeezpet, Near Kondapur, Kondapur, Serilingampally, Ranga Reddy District.
AND
Plot No.801/A, Flat No.201, Sri Ram Arch, Anjaneya Tower, Road No.4, Gopal Nagar, Kukatpally-500072.
2.PEDDABALA PRAVEEN KUMAR GOUD, S/o Peddabala Satyanarayana, Aged about 34yrs, Occ: Business, R/o. Plot No.12, Marthanda Nagar, Hafeezpet, Near Kondapur, Kondapur, Serilingampally, Ranga Reddy Dist
AND
Plot No.801/A, Flat No.201, Sri Ram Arch, Anjaneya Tower, Road No.4, Gopal Nagar, Kukatpally-500072.

NOTICE

Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 21.02.2025 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 21.02.2025 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this NOTICE.

[BY ORDER OF THE COURT]
VEERA SHIVA KUMAR
Advocate
Off: # Flat No.104, 1 st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013, Mob No: 9154450333

IN THE COURT OF HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT ::: MEDCHAL
O.S.No. 219 OF 2023

BETWEEN:
Smt. Megavath Jumani and Another represented by their GPA holder Sri. Kethavath Ramulu Naik ...PLAINTIFFS
AND
Malavath Pulya & Others ...DEFENDANTS

To,
D-18 Sri.Santosh Nair S/o Late Gopal Krishna Nair, Aged about 50 years, Occ: Business, R/o 502, SR's Kacham Pearl, Laxmi Ganga Enclave, Petbasheerabad, Quthbullapur Mandal,Medchal Mandal, Medchal-Malkajgiri District – 500 067
D-20 Sri.M.Rajashekar Reddy S/o M.Krishna Reddy, Aged about 52 years, Occ: Business, R/o H.No.9-5-68, SBI Colony, Champapet, Hyderabad– 500 079.
D-21 Sri.Potina Harikrishna S/o P.Hanumanth Rao, Aged about 44 yrs, Occ: Business, R/o Villa No.2, Kushal Serene, Kompally Bridge, Gundlapochampally, Medchal-Malkajgiri District – 500 043
D-22 Smt. Pothina Sumalatha W/o P.Hari Krishna, Aged about 43 yrs, occ: House-wife, R/o Villa No.2, Kushal Serene, Kompally Bridge, Gundlapochampally, Medchal-Malkajgiri District – 500 043
D-25 Sri. Appu Biju S/o Late Appu, Aged about 54 years, Occ: Business, R/o Flat No.412, Sundaram Block, Ramaraju Nagar, Suchitra, Jeedimetla, Quthbullapur Mandal, Medchal- Malkajgiri District – 500 055
D-26 Smt.Moka Krishnaveni W/o M.Sathaiah, Aged about 34 Years, Occ: House-wife, R/o H.No.1-65, Pothaipally Village, Shameerpet Mandal, Medchal-Malkajgiri District – 500 078

NOTICE

Please take notice that the Plaintiffs have filed the suit for Partition and Separate Possession against you and others. You are hereby summoned to appear before the above court on 21-02-2025 at 10.30 A.M. either in person or through an advocate failing which you will be set-exparte and the case will be determined in your absence in favour of the plaintiffs. Hence take notice.

//BY ORDER OF THE COURT//
M/S C.RAVINDRANATH REDDY, ADVOCATES
H.No.1-5-471, Ayyappa Nagar, Old Alwal, Secunderabad-500 010
Contact: 8008004027

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT:: NIZAMABAD.
O.S. No.159 of 2023

Between:-
Tagilapally Srinivas ..Plaintiff
and
Gudla Vijay Prakash & others ..Defendants

Notice

To,
Smt. Karchalkar Sandhya, W/o k.prakash rao (Defendant No-3),72 yrs, H.no:5-330, S.R.Naik Nagar, Quthbullapur mandal, Rangareddy Dist, T.S-500055.

whereas the above named petitioner filed the above case against you, for partition & separate possession, declare sale deeds: 7027/2019, AGPA 2073/2013 as null & void, Please take notice that the case stands posted on Dt: **18/02/2025** for your appearance. You are required to appear before Honble Court on Dt:**18/02/2025, at 10:30 A.M** in person or through Advocate, failing which the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE Honble Court //
J. VENKATESHWAR, Advocate,
H. No.6-52, Venkateshwara Colony, Arya Nagar, Nizamabad, Cell:90304 01114

IN THE COURT OF THE HON'BLE LADDL. JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT : RAJENDRA NAGAR.
E.P. NO. 08 OF 2020
IN
DISPUTE. NO. 1049 OF 2014

Between:
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., ... Decree Holder.
And
Mr. V.Yellaiah & Others, ..Judgment Debtors.

To,
Mr. S.Bhaskar, S/o. S.Siddeshwar, Rio, Occ: Doctor,Prop. Laxmi Multi Speciality Hospital, #6-8-108. Opp. Ramaiah Hospital, Old Kurnool Road, IDA.Katedan, R.R.District. ...J.D.No.02.

Please take notice that the above Execution Petition filed against you for recovery an amount Rs. 4,04,468 (Rupees Four Lakhs Four Thousand Four Hundred Sixty Eight Only) and the same is posted to **20th day of February, 2025** for your appearance before this Hon'ble Court at 10.30 A.M. If you fail to attend before this Hon'ble Court on that day the matter will be heard and decided exparte

BY ORDER OF THE COURT
KYADAGIRI RAO, ADVOCATE
FOR DECREE HOLDER.
OFF:104, ADITYA TOWERS, VINAYAKANAGAR, NEREDMET. SECUNDERABAD

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE :: RANGA REDDY DISTRICT: AT : KUKATPALLY
O.S.NO. 511 OF 2017

Between:
K.Rajamani &another ...Plaintiffs
AND
G.Bagaiah & others ...Defendants

To,
1. G.Bagaiah, S/o. Late Narsaiah, R/o. Gachibowli Village, Serilingampally Mandal,Ranga Reddy Dist.
2. G.Balraj, S/o. Late Narsaiah,R/o. Gachibowli Village, Serilingampally Mandal,Ranga Reddy District.
3. L.Sujatha, W/o. Babu Rao, R/o. Pupalguda Village, Narsing Mandal,Ranga Reddy District.
4. M.Sukandha, W/o. Laxman,R/o. Nizampet Village, Quthbullapur Mandal,Medchal District.
5. K.Ashwini, W/o. Raju,R/o. Nanakramguda Village, Serilingam pallyMandal, Ranga Reddy District.
6. S.Naresh, S/o. Yadaiah,R/o. Nanakramguda Village, Serilingam pallyMandal, Ranga Reddy District.
7. S.Mahesh, S/o. Yadaiah,R/o. Nanakramguda Village, Serilingam pally Mandal, Ranga Reddy Dist.
8. S.Rakesh, S/o. Yadaiah,R/o. Nanakramguda Village, Serilingam pally Mandal, Ranga Reddy District
9. P.Anantha Rao, S/o. Rajlingam, R/o. H.No.13-6-845, Karwan, Qulsumpura, Hyderabad.
10. G.Vishwanath, S/o. G.Bagaiah, R/o. Gachibowli Village, Serilingam pally Mandal, Ranga Reddy District
... Defendants 1 to 10
11. G.Durga Prasad, S/o. Subba Rao,R/o. H.No. A-289, HAL Colony, Balanagar,Medchal District.
...Defendant No.15
12. K.Naga Raju, S/o. K.Lingappa, R/o. H.No. 1-32, Old Gachibowli Village,Serilingampally Mandal, Ranga Reddy Dist
...Defendant No.16
13. M N Zafar, S/o. Mohd. Mujibuddin,R/o. H.No.16-2-705/1/13/A, Professors Colony, Malkpet, Hyderabad. ...Defendant No.20
14. K.Yeshoda Bai, W/o. Late Anjaiah,aged about 87 years, Occ: House Wife,R/o. 11-1-956, Old Mallepally, Hyderabad.
15. M.Gopala Krishna, S/o. Raja Rao,aged about 47 years, Occ: Employee,R/o. H.No. B-10/38, PTSNPPC Nagar,Jyothi Nagar, Karimnagar.
16. P.Venkata Narayana Reddy, S/o. Shivaram Reddy,aged about 58 years, Occ: Employee,R/o. H.No. B9-171, PTSNPPC Nagar, Jyothi Nagar, Karimnagar.
17. V.Boina Dasarath, S/o. V.M.Rajaiah,aged about 63 years, Occ: Retd. Employee,R/o. H.No. 8-1-136/74/A, Maruthi Nagar Colony, Shaikpet, Golconda Post, Hyd
18. K.Sucharitha, W/o. Willson, aged about 59 years, Occ: Employee,R/o. H.No.1-2-334/38, Domalaguda,Hyderabad.
19. A M Ghanekar, S/o. Muralidhar Ghanekar,R/o. Plant Quaraintine Unit, Icrisat Center,Patancheru.
20. M/s. Sri Sai Constructions Rep. by its Managing Partner Mendu Nagashwari Vijaya Laxmi,W/o. Shivaram Prasad, having Office at E-I Quarters,Chikadpally, Hyd.
21. R.Ramakrishnan, S/o. S.Ranganadhan,R/o. 73-C, Type-B, GPRA Quarters, Gachibowli, Serilingampally Mandal, Ranga Reddy District.
22. Jayanthi Ramakrishnan, W/o. R.Ramakrishnan,R/o. 73-C, Type-B, GPRA Quarters, Gachibowli, Serilingampally Mandal, Ranga Reddy District.
23. K.Seshachalapathi Rao, S/o. K.Rama Krishnaiah,R/o. Plot No.170, Doyens Township, Serilingampally Mandal, Ranga Reddy District.
24. K.Anand Kumar, S/o. K.Seshachalapathi Rao,R/o. Plot No.170, Doyens Township, Serilingampally Mandal, Ranga Reddy District.
25. Ashwini Kumar Bohra, S/o. Mohanlal Bohra,aged about 46 years, Occ: Business,R/o. 14-3-122/1, Sainatha Gunj, Begum bazar,Hyderabad.
26. G.Kondaiah, S/o. G.Chencha iah,R/o. H.No. 2-48/107, Telicom Nagar,Gachibowli, Serilingampally Mandal,Ranga Reddy District.
27. B.Narsing, S/o. B.Nagesh, R/o. H.No. 1-62/2/A/5, Gachibowli, Serilingampally Mandal, Ranga Reddy Dist.
28. Nighat Yasmeen, W/o. Mujeeb-Ur-Rehaman,R/o. H.No. 12-2-823/C/33, SBI Colony,Medhadipa tnam, Hyderabad.
... Defendant Nos.25 to 39

Take notice that the Plaintiffs filed the above case in O.S.No. 511 of 2017 seeking partition and separate possession of their share in respect of land admeasuring Ac.1-31 Gts, in Survey.No.84, situated at Gachibowli Village, Serilingampally Mandal, Ranga Reddy District, before the Hon'ble VI Addl. District Judge, Ranga Reddy District, at Kukatpally against you and other defendants. The said case stands posted to **11-02-2025** for your appearance. Please make it convenient to appear either in person or through duly instructed agent on the said date at 10.30 a.m. before the Hon'ble Court, as otherwise, the Hon'ble Court will proceed with the matter in your absence.

// BY ORDER OF THE COURT //
(S.SRINIVASA RAO)
ADVOCATE
Plot No.238, Doyens Township, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad - 19.

మంత్రిని కలసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కాప్రా

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా చేసిన కృషి వెలకట్టలేనిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాలగొని శ్రవణ్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి మంత్రి దామోదర్ రాజనర్సింహ్మాను మంత్రుల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రిగా పని చేసిన రాజనర్సింహ్మా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్.పీ కాలనీ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ దినేష్, అమీద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి అధ్యక్షులు బీ.రవి ప్రకాష్ అధ్యక్షతన టీఎన్జీవో యూనియన్ డైరీ, క్యాలెండర్‌ను నాంపల్లిలోని యూనియన్ కేంద్ర సంఘం భవన్‌లో అధ్యక్షులు మారం జగదీష్, జనరల్ సెక్రెటరీ ఎస్ ముజీబ్ హుసైని ముఖ్య అథితులుగా హాజరై ఆవిష్కరించారు. తదుపరి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు శామ్యూల్ పాల్, కార్యదర్శి భరత్, కోశాధికారి గిరికాంత్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వర్లు, పబ్లిక్ సెక్రెటరీ (సెంట్రల్) శైలజ, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-బోడుప్పల్

రజకవత్తి దారుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పైన అశయ్య కూతురు వివాహం శుక్రవారం మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ మేకల కమల బాల్ రెడ్డి గార్డెన్‌లో జరిగింది. ఈ వివాహానికి సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీ.వీ రాఘవులు, ఎస్.పుణ్యవతి, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్, సీపీఐ(ఎం) నాయకులు ఎస్.వీరయ్య, చుక్క రాములు, పోతినేని సుదర్శన్ రావు, పాలడుగు భాస్కర్, ఎస్.రమ, టీ.సాగర్, ఎండీ అబ్బాస్ తదితరులు హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఫుట్‌పాత్ వ్యాపారులపై జీహెచ్ఎంసీ కొరడా..!



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు రోడ్డులను ఆక్రమించి రోడ్డులపై అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై శుక్రవారం జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝులిపించారు. ఉప్పల్ ఉప కమిషనర్ అంజనేయులు పరిశీలించి మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని అన్ని రోడ్లపై పర్మినెంట్‌గా సముదాయం ఏర్పాటు చేసుకొని, అక్రమ వ్యాపారం చేస్తున్న వారిని ఉపేక్షించబోమని, పర్మినెంట్ స్ట్రక్చర్ ఏర్పాటు చేసుకున్న వారు స్వచ్ఛందంగా వారి వ్యాపార సముదాయం తొలగించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో వ్యాపార సముదాయాలను తాము తొలగిస్తామని హెచ్చరించారు. తాత్కాలికంగా వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న వారికి తాము ఎలాంటి వ్యతిరేకం కాదని, ఫుట్‌పాత్ ఆక్రమించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తే విధంగా ఉన్న షాపులను మాత్రం తొలగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ సురేష్, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

జాన్ వెస్లీకి ఘన సన్మానం



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ రాష్ట్ర సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో ఉన్న సాయి దత్త ఫర్నిచర్ అధినేత కుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో ఉంటున్న కుమార్ కమ్యూనిస్టు పార్టీకి నిరంతరం తన సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని తెలిపారు.

11న ఉపాసన సాహితీ సమర్చన



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు భాషా సాహిత్యాల అభివృధికి ఉపాసన సంస్థ స్థాపించి తమ వంతు కృషి చేస్తున్న డా.మహేశ్వరి డా. సీతాపతి వోలేటి దంపతులు ఈ నెల 11న మరో సాహితీ కార్యక్రమం చేపట్టారు. గాన సభలోని కళా సుబ్బారావు కళా వేదికపై జరిగిన విలేకరుల సమావేశంలో సంస్థ అధ్యక్షుడు దివాకర్‌రావు, కోసాధికారి కల్యాణిలతో కలసి వారు కార్యక్రమ వివరాలు తెలిపారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై గాన సభ సౌజన్యంతో జరిగే ఈ కార్యక్రమంలో పద్య కళా తపస్వి డా. ధూళిపాళ మహాదేవ మణి రచించిన బృహత్ శ్రీ ధరీయం పద్య కావ్యం ఆవిష్కరణ ఆయనకు ఉపాసన సన్మాన కార్యక్రమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు పాల్గొని కావ్యాన్ని ఆవిష్కరించగా సంస్కృత పండితుడు బంకుపల్లె రమేష్ శర్మ అధ్యక్షత వహిస్తారు. సాహిత్య వేత్తలు శ్రీరామ నాథ్ ఎం సూర్యనారాయణ మూర్తి ఎం దత్తాత్రేయ శర్మ వెంకట రమణ శర్మ అవధాని డాక్టర్ బులుసు అపర్ణ తాతా సందీప్ గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అతిథులుగా పాల్గొంటారు.

డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- పరమేశ్వర్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు



నవతెలంగాణ-చర్లపల్లి

గత 30 ఏండ్లుగా అన్నపూర్ణ కాలనీలో డ్రయినేజీ సమస్య ఉందని, మురుగు కాల్వలు సరిగా లేకపోవడం వల్ల ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరు, వర్షాల సమయంలో వరదనీరు రోడ్లపై పారుతూ తీవ్ర అపరిశుభ్రత నెలకొని ఉండేదని కాలనీ వాసులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పరమేశ్వర్ రెడ్డి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం శుక్రవారం అధికారులు అన్నపూర్ణ కాలనీలో పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలిపారు. మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో డ్రయినేజీ సమస్యల తక్షణమే పరిష్కరించాలని జీహెచ్ఎంసీ అధికారులు ఆదేశాల మేరకు శుక్రవారం డివిజన్‌లో ఇంజినీరింగ్ అధికారులు ఈఈ నాగేందర్, డిఈ రూప, ఏఈ స్రవంతి పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రత్యేక చొరవ చూపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న పరమేశ్వర్ రెడ్డి నెమలి అనిల్ కుమార్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలకు అన్నపూర్ణ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

- జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి



నవతెలంగాణ-చర్లపల్లి

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్‌ను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ కోరారు. శుక్రవారం నాచారం డివిజన్‌లోని పలు సమస్యలపై పరిష్కారం కోసం ముఖ్యంగా సీసీ రోడ్లు, భూగర్భ డ్రయినేజ్‌కు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌ను కలిసి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాచారం ఓల్డ్ విలేజ్‌లో ఇప్పటివరకు రూ.54 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు వేసినప్పటికీ, మరికొంత మిగిలి ఉన్నది. వాటికీ సంబంధించి నిధులు మంజూరు చేయవలసిందిగా, అలాగే పలు కాలనీలలో భూగర్భ డ్రయినేజీలు నిర్మించడం వల్ల పాడైన రోడ్ల స్థానంలో, కొత్త సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరారు. సుమారు కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ సౌకర్యం లేక ప్రారంభోత్సవం చేయలేకపోతున్నామని, కావున లిఫ్ట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరామని తెలిపారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి ముందుగా నాచారం ఓల్డ్ విలేజ్‌లలో సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి



- రెడ్డి సామాజిక వర్గం

నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై తగు చర్యలు తీసుకోవాలని రెడ్డి సామాజిక వర్గం ఫిర్యాదు చేసింది. ఇటీవల వరంగల్ బీసీ సభలో ప్రత్యేకంగా రెడ్డి వర్గీలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రెడ్డి సామాజిక వర్గం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, మాధవరెడ్డి, రామ్ రెడ్డి, రాజసింహారెడ్డి, బలవంత రెడ్డి, సంజీవరెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని మల్లన్న పవర్తనను తీవ్రంగా ఖండించారు. అతని వ్యాఖ్యలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఫిర్యాదును నమోదు చేసుకుని, విచారణ చేపడుతామని తెలియాజేశారు.

జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె కరపత్రం విడుదల



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ డిపోలో, ఈసీఐఎల్ బస్ స్టాండ్‌లో జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టీసీ యూనియన్ సమ్మెకు సమయాయత్తం చేయడంలో భాగంగా జేఏసీ చైర్మెన్ ఈదురు వెంకన్న, వైస్ చెర్మెన్ ఎం థామస్ రెడ్డి, కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్ యాదగిరిలు సమ్మె కరపత్రాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను మాత్రమే అడుగుతున్నామని కొత్తగా గొంతెమ్మ కోరికలు ఏమీ అడగడం లేదని స్పష్టం చేస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ సమ్మెను ఉక్కు పాదంతో అణిచివేసి 34 మంది ఆర్టీసీ కార్మికుల చావుకు కారణమైతే ఆ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మిక వర్గం అంతా ఒక్కటై తగిన బుద్ధి చెప్పారని ఇప్పుడు ఈ ప్రభుత్వం అదేవిధంగా అనుసరించే తగిన గుణపాఠం చేబుతామన్నారు. అది ఈ ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని తమ బతుకులు మారుతాయి అని ఎన్నో ఆశలతో విశ్వాసంతో ఆర్టీసీ కార్మిక వర్గం అంత ఏరి కోరి ఎన్నికల సమయంలో పూర్తి మద్దతుగా ఉన్న విషయాన్ని ప్రభుత్వము విస్మరించొద్దని తెలిపారు. ఆర్టీసీ కార్మికులను దూరం చేసుకోవద్దని కోరుతూ.. ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి మీద సంపూర్ణమైన గౌరవం నమ్మకం విశ్వాసం ఉంది కాబట్టి వెంటనే సమ్మె నివారణ చర్యలు చేపట్టి చర్చల ద్వారా తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మిక వర్గం డిపోలల్లో అధికారులు చెప్పే నీతి సూత్రాలు నమ్మి మోసపోవద్దని వారి వేదింపుల వలెనే మనం ప్రతి రోజు నరకయాతన పడుతున్న విషయం మీరు మర్చి పోవద్దని, వారి ఆగడాలను అరికట్టాలనే ఈ సమ్మెకు పిలుపునిచ్చామ్మని తెలిపారు. ప్రయివేటు ఎలక్ట్రిక్ బస్సులను రద్దు చేయాలి ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులను కొని ఆర్టీసీలకు ఇవ్వాలి. యూనియన్లపై ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలి. 2021 వేతన సవరణ జరిపించాలి, కొత్త నియమకాలు చేపట్టాలి, అన్ని ఖాళీలను భర్తీ చేయాలి, ఆర్టీసీ కార్మికులపై మోపిన అధిక పనిభారాలను తగ్గించాలి, కారుణ్య నియమాకాలను రెగ్యులర్ ప్రాతిపదికనా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు యాకుబ్ రాజ్ యుగంధర్ రెడ్డి, కిష్టయ్య, నజీర్, గణేష్, రాములు, రవీందర్ లతో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని సమ్మెకు సిద్దమని పేర్కొన్నారు.

అనురాగ్ యూనివర్సిటీలో ప్యానెల్ డిస్కషన్



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని అనురాగ్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగంలో శుక్రవారం ఎసెన్షియల్స్ ఆఫ్ కెరియర్ షెపింగ్ అనే ప్యానెల్ డిస్కషన్ జరిగింది. ఇందులో స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ప్రొ. పీఎస్-ఎస్ మూర్తి, ఫార్మర్ డైరెక్టర్ ఆఫ్ ఐసీఏఐ ప్రొ. ఏఎంరావు, ఫార్మర్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ టెక్ మహేంద్ర, ప్రొ. కే వేణుగోపాల్, గ్లోబల్ హెడ్ ఫర్ బిజినెస్ ప్రొ. ఎస్ సంపత్ కుమార్, ఫార్మల్ జనరల్ మేనేజర్ ఆఫ్ బీడీఎల్, డా. విష్ణు వందన హెచ్ఓడి స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ ప్యానలిస్టుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ, బీఏ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ లిటరసీ యొక్క ప్రాముఖ్యత, కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఎలా మెరుగుపరచుకోవాలో ఇటీవల అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఎలా ఉపయోగించుకోవాలో, ఇండస్ట్రీలో రాణించడానికి కావలసిన నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, గవర్నమెంట్ సెక్టార్స్, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ ఇండస్ట్రీ యొక్క ఎక్స్పెక్టేషన్స్ గురించి ఎంతో వివరంగా చర్చించారని ఇలాంటి విషయాలు తమకు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. ఎం శ్రీనివాసరావు, విభాగ ఇతర అధ్యాపకులు, కార్యక్రమ కోఆర్డినేటర్ డా. లక్ష్మి, పావని పాల్గొన్నారు.

రాక్‌వుడ్స్‌ను సందర్శించి జపాన్ టీం



నవతెలంగాణ-పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలోని ఘట్‌కేసర్ రాక్‌వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ శుక్రవారం బెనెస్సె, జపాన్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దైసుకే నకాజిమా తన బృందంతో కలిసి సందర్శించారు. రాక్‌వుడ్స్‌ను సందర్శించి విద్యా సంబంధాలను బలోపేతం చేశారు. ఈ సందర్శనలో నకాజిమా విద్యార్థులతో మమేకమై రాక్‌వుడ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో అమలు చేస్తున్న వినూత్న మూల్యాంకన విధానాలను ప్రశంసించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి జపాన్‌లో అనుసరించే క్రమశిక్షణాపరమైన విద్యా విధానాల గురించి విలువైన పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలకు అవకాశాలను అన్వేషిస్తూ, భవిష్యత్తులో రాక్‌వుడ్స్, జపాన్ పాఠశాలల మధ్య సహకారాన్ని అభివద్ధి చేసే దిశగా ఆసక్తి చూపారు.

విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- సెవెన్‌హిల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ శేషసాయి





నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున నగర్‌లోని ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్లే గ్రౌండ్‌లో శుక్రవారం సెవెన్ హిల్స్ హై స్కూల్ యాన్యువల్ డే, స్పోర్ట్స్, గేమ్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు, పాటలు, ఆటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హై స్కూల్ విద్యార్థులకు కబడ్డీ, కోకో, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ శేషసాయి, ప్రిన్సిపాల్ యామిని మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచి మంచి అలవాట్లు నేర్చుకుని జీవితంలో మరింత ఉన్నత స్థానంకు ఎదగాలని, మంచి చదువుతోపాటు క్రీడా రంగలలో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక నాయకులు, కాలనీ పెద్దలు కె విజయ ప్రసాద్ రెడ్డి, అచ్యుత రావు, బైరు అనిల్ కుమార్, బండారు రవి, వాసంశెట్టి శ్రీనివాస్, వెంకటయ్యల చేతుల మీదుగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు, సిల్డ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా అంచలంచలుగా ఎదుగుతూ, ఎంతో మంది పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్‌ను అందిస్తున్న స్కూల్ యాజమాన్యంను అభినందించారు. అనంతరం విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి కబడ్డీ, కోకో ఆటలో ప్రథమ, ద్వితీయ బహుమతిని గెలుపొందిన విద్యార్థులను ఎంకరేజ్ చేసారు. కాలనీ పెద్దలు కే విజయప్రసాద్ రెడ్డి భవిష్యత్‌లో మంచి చదువుతో పాటు, క్రీడలలో రాణించి, ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఏవో నాన్సి, స్కూల్ ఉపాధ్యాయులు రాజు, ఉమా, పద్మ, కవిత, రజిని, జ్యోతి, రమా, మహాలక్ష్మి, హారిక, ప్రేమ, సునీత, ఉమాదేవి, లలిత భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-చర్లపల్లి

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలని అధ్యక్షుడు ధీరావత్ హన్మంతు నాయక్ అన్నారు. చర్లపల్లి డివిజన్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకు న్నారు. అధ్యక్షుడిగా ధీరావత్ హన్మంతు నాయక్, కార్యదర్శ ధీరావత్ శ్రీనివాస్ నాయక్, కోశాధికారి ధీరావత్ రెడ్డి నాయక్, ముఖ్య సలహాదారులు ఎబీ ఎస్ఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీనివాస్ నాయక్, ఉప అధ్యక్షులు ఎం.కిషన్ నాయక్ తదితరుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.



ప్రొఫెసర్ టీ. గంగాధర్ డీఎఫ్ఏ, ఎంఎఫ్ఏ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఐసీ శుక్రవారం హైదరాబాద్‌లోని సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కె. రమేష్ బాబుకు 'దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్' (40 దశాబ్దాలకు పైగా జర్నలిజం సేవతో సంప్రదాయ శిల్పి, కళ, సంస్కృతి) సర్టిఫికెట్‌ను అందజేశారు. డా. దార్ల నాగేశ్వరరావు ఉన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు నేటి నుంచి 13 తేది వరకు నిర్వహించనున్నట్టు ఆలయ ధర్మకర్తలు అంబారిపేట వంశస్తులు తెలిపారు. శనివారం ఉదయం తొళ్లక్కం, దివ్యప్రబంధ పారాయణం, ద్రావిడ వేద పారాయణము, 9న స్వామివారికి సేవాకాలము. ప్రాభోదకి ఆరగింపు, మంటవ ప్రాకార సేవ, తీర్థప్రసాద గోష్టి, దివ్యప్రబంధ పారాయణము, 10న సేవాకాలము, వైకుంఠోత్సవము (పరమపదోత్సవము) 11న స్వామివారిని పల్లకిలో గ్రామసేవ, స్వామివారి తిరుక్కళ్యాణము(లగ్నము), 12న స్వామివారి విమానందోత్సవము. 13న చక్రతీర్థముతో ఆలయ బ్రహ్మోత్సవాలు అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయధర్మకర్తలు పేర్కొన్నారు.

హరి కథా సప్తాహం విజయవంతం



నవతెలంగాణ-కల్చరల్

గత ఆరు రోజులుగా నల్లకుంటలోని శంకర మఠంలో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కేవి రమణ జన్మదిన సందర్భంగా జరుగుతున్న హరి కథా సప్తాహం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఏడు రోజులు అధిక సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొని హరి కథకులు చెప్పిన కథలు ఆసక్తిగా ఆలకించారు. చివరి రోజు బుర్ర సుబ్రహ్మణ్య శర్మ భాగవతార్ (విజయవాడ) భక్త పోతన కథ గానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర హై కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ మాధవీ దేవి పాల్గొని మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలులో గతంలో గ్రామీణ ప్రాంతాల సామాన్య ప్రజలు సైతం హరికథలు బుర్రకథలు ఆదరించే వారనీ అన్నారు. ప్రస్తుతం ఆ కళా కారులు ఉపాధి అవకాశాలు కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. రమణా చారి పెద్ద మనస్సుతో హరి కథా ప్రక్రియను కాపాడుకోవాలి అనే తపనతో అవకాశం ఉన్న సందర్భాలలో హరి కథ కళాకారులను ప్రోత్సహిస్తున్నారని అభినందించారు. హరి కథ కేవలం వినటం కోసం కాదని అందులోని మంచిని గ్రహించి ఆచరించాలని చెప్పారు అనంతరం డాక్టర్ రమణ దంపతులను కిన్నెర ఆర్ట్స్ సంస్థ పక్షాన సత్కరించారు. అశ్వని సంస్థ సుబ్బారావు రసరంజనీ ముట్నూరి కామేశ్వర రావు, రాధా కష్ణ, సతీష్ చౌదరి తదితరులు రమణాచారిని అభినందించారు.

బుద్ధి శ్రీనివాస్‌కు సన్మానం




నవతెలంగాణ-కీసర

బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన బుద్ధి శ్రీనివాస్‌ను నాగారం మున్సిపాలిటీ బీజేపీ కార్యదర్శి జూపల్లి నరేష్, తడిసిన సూర్య శేఖర్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. బీజేపీ కోసం ఎన్నో ఏండ్లుగా పనిచేసిన కార్యకర్తలను కాపాడుకోవాల్సిందిగా కోరారు.

అనుమానం పెద్ద రోగం అంటారు పెద్దలు. ఒకసారి అది మనసులోకి వచ్చిందంటే పాత రోగంలా ఓ పట్టాన వదలదు. అనుమానం ఉన్నవాళ్లు సంతోషంగా ఉండలేరు. అంతేకాదు ఇతరులు సంతోషంగా ఉన్నా భరించలేరు. నేటి పరిస్థితుల్లో మారిన జీవన శైలిలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. దీని వల్ల కూడా అనేక అనుమానాలు రావడం సహజం. అయితే పొసెసివ్ వేరు, అనుమానం వేరు. రెండింటి మధ్య చాలా తేడా ఉంటుంది. పొసెసివ్ అంటే ఒక వ్యక్తికానీ, వస్తువుకానీ నాకు మాత్రమే సొంతం అనుకోవడం. కానీ అనుమానం అలా కాదు. తన జీవిత భాగస్వామి ఎవరితోనో ప్రేమలో ఉన్నారు, వేరే వారితో సంబంధం పెట్టుకున్నారని బాధ పడుతూ తాము ఇబ్బంది పడుతూ, భాగస్వామినీ ఇబ్బంది పెట్టడమే అనుమానం. అలాంటి ఓ సమస్యే ఈ వారం ఐద్వా అదాలత్‌లో...

ఊరికే అనుమానిస్తే ఎలా?



> 'మా ఇద్దరి మధ్య నువ్వు అనుకున్నట్టుగా ఏమీ లేదు' అని ఎంతగా చెప్పినా దివ్య వినిపించుకోలేదు. చాలా పెద్ద గొడవ చేసింది. ఆ విషయం రమేష్ మరదలికి తెలిసింది. 'నా వల్ల మీకు గొడవలు రావడం దేనికీ' అని ఆమె రమేష్‌తో మాట్లాడడం మానేసింది.

> దివ్యకు అనుమానం ఎక్కువ. నేను ఎవరితో మాట్లాడినా ఆమెకు నచ్చదు. వారితో నాకు ఏదో సంబంధం ఉందని అనుకుంటుంది. ఆమె వల్లనే నేను నా బంధువులకు దూరంగా ఉంటున్నాను. స్నేహితులు కూడా రావడం లేదు.

దివ్యకు 30 ఏండ్లు ఉంటాయి. ఆమెకు 32 ఏండ్ల రమేష్‌తో పెండ్లి జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమేష్ ప్రభుత్వ ఉద్యోగి. దివ్య ప్రయివేటు స్కూల్లో టీచర్‌గా ఉద్యోగం చేస్తుంది. పిల్లలు ఇద్దరూ స్కూల్‌కి వెళుతున్నారు. దివ్యకు అత్తమామలు లేరు. ఇద్దరూ చనిపోయారు. ఒక ఆడపడుచు ఉంది. ఆమె కూడా ఏడాదికి ఒకసారి ఇంటికి వస్తుంది. రాఖీ రోజు రాఖీ కట్టి వెళ్లిపోతుంది. రమేష్‌కు ఎక్కువగా బంధువులు ఎవరూ లేరు. ఉన్న కొద్ది మంది కూడా ఏదైనా పెండ్లి, ఫంక్షన్లు ఉంటేనే వచ్చి వెళ్లిపోతారు. అయితే రమేష్ మంచి మాటకారి. అందరితో కలివిడిగా ఉంటాడు. కొత్త పాత అనే భేదం లేకుండా అందరితో మాట్లాడుతూనే ఉంటాడు.

ఆఫీసు స్నేహితులతో కూడా బాగా మాట్లాడుతుంటాడు. దివ్యకు రమేష్ అలా అందరితో మాట్లాడడం ఇష్టం ఉండదు. నా భర్త నాతో మాత్రమే మాట్లాడాలి, నాకే సొంతం అనుకుంటూ ఇతరులు ఎవరితో మాట్లాడినా భరించలేకపోయేది. అంతే కాదు అనుమానించి గొడవ పెట్టుకునేది. ఎవరైనా ఫోన్ చేసినా ఎవరితో, ఎందుకు ఇంత సేపు మాట్లాడుతున్నావు, ఆఫీస్‌కు వెళ్లిన తర్వాత మాట్లాడుకోవచ్చు కదా! ఇంట్లో ఉన్నంత సేపు నాతో మాట్లాడవచ్చు కదా! ఇప్పుడు కూడా వారితోనే మాట్లాడాలా అంటుంది.

రమేష్ అక్క కూతురి పెండ్లి ఈ మధ్యనే జరిగింది. దానికి రమేష్ వాళ్ల బంధువులు అందరూ వచ్చారు. అయితే అందరూ వాళ్ల అక్క ఇంటికే వచ్చారు. కానీ రమేష్ మామయ్య కూతురు రమ్య ఆమెకు పెండ్లి అయ్యి ముగ్గురు పిల్లలున్నారు. రమేష్, ఆమె ఒకే వయసు వారు కావడంతో పెండ్లి కాక ముందు నుండి చనువుగా మాట్లాడుకునేవారు. పెండ్లిలో చాలా ఏండ్ల తర్వాత కలవడంతో ఇద్దరూ మాట్లాడుకుంటూ కూర్చున్నారు. అది చూసి దివ్యకు చాలా కోపం వచ్చింది. పెండ్లిలో నన్ను కాదని ఆమెతో మీకేంటి మాటలు అంటూ గొడవ చేసింది. దానికి రమేష్ 'మా ఇద్దరి మధ్య నువ్వు అనుకున్నట్టుగా ఏమీ లేదు' అని ఎంతగా చెప్పినా దివ్య వినిపించుకోలేదు. చాలా పెద్ద గొడవ చేసింది. ఆ విషయం రమేష్ మరదలికి తెలిసింది. 'నా వల్ల మీకు గొడవలు రావడం దేనికీ' అని ఆమె రమేష్‌తో మాట్లాడడం మానేసింది. ఆ రోజు నుండి రమేష్ కూడా అందరితో మాట్లాడడం తగ్గించేశాడు. అంతకు ముందులా సరదాగా ఉండడం లేదు. ఇంటికి వచ్చిన తర్వాత అన్నం పెడితే తింటున్నాడు లేకపోతే లేదు. రమేష్‌కి నచ్చని కూర వండినా కనీసం అడగడం లేదు. మూడీగా ఉంటున్నాడు. ఇలా అతని ప్రవర్తనలో చాలా మార్పు వచ్చింది. అతన్ని ఎలాగైనా తిరిగి మామూలు మనిషిని చేయాలని దివ్య చాలా ప్రయత్నించింది. కానీ ఎలాంటి లాభం లేకుండా పోయింది. ఇదంతా జరిగి ఇప్పటికి రెండేండ్లు అవుతుంది. కానీ ఆయనలో ఎలాంటి మార్పూ లేదు. దాంతో దివ్యకు మరింత అనుమానం వచ్చింది. 'మరదలితో ఏదో ప్రేమ వ్యవహారం ఉండే ఉంటుంది, ఆమెతో మాట్లాడవద్దన్నందుకు అతను ఇలా బాధ పడుతున్నాడు' అనే అభిప్రాయానికి వచ్చి 'ఎలాగైనా నాకు న్యాయం చేయండి, నేను చేసిన దాంట్లో తప్పేముంది. వాళ్ల మరదలితో మాట్లాడవద్దని గొడవ చేశాను' అంటూ ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చి తన సమస్య చెప్పుకుంది.

మేము రమేష్‌కు ఫోన్ చేసి పిలిపించాము. దివ్య చెప్పిన విషయాల గురించి అడిగితే 'దివ్యకు అనుమానం ఎక్కువ. నేను ఎవరితో మాట్లాడినా ఆమెకు నచ్చదు. వారితో నాకు ఏదో సంబంధం ఉందని అనుకుంటుంది. ఆమె వల్లనే నేను నా బంధువులకు దూరంగా ఉంటున్నాను. స్నేహితులు కూడా రావడం లేదు. చాలా ఏండ్ల తర్వాత ఈ మధ్య మా అక్క కూతురి పెండ్లిలో అందరం కలిసి మాట్లాడుకున్నాం. చాలా సంతోషంగా అనిపించింది. మా మామయ్య కూతురు అయితే దాదాపు పదేండ్ల తర్వాత కలిసింది. మేము చిన్నప్పటి నుండి కలిసి ఆడుకున్నాము. నేను అమ్మమ్మ వాళ్ల ఇంటికి వెళ్లడం, ఆమె మా ఇంటికి రావడం చేస్తుండేవాళ్లం. ఇద్దరిదీ దాదాపు ఒక్కటే వయసు. అందుకే మేమిద్దరం మంచి స్నేహితులుగా ఉండేవాళ్లం. అలాంటిది ఆమె పెండ్లి అయిన తర్వాత కలవడం బాగా తగ్గిపోయింది. 10 ఏండ్ల తర్వాత కలిస్తే పది నిమిషాలు మాట్లాడినందుకు దివ్య అంత పెద్ద గొడవ చేసింది. మేము ఇద్దరం భార్యాభర్తలం కదా ఆమెకు తెలియదా నా గురించి. అయినా ప్రతి సారి అలాగే గొడవ చేస్తుంది. పదేండ్ల తర్వాత కలిసిన అమ్మాయిని తన అనుమానంతో బాధపెట్టింది.

మా అమ్మకు, నాన్నకు రమ్య అంటే చాలా ఇష్టం. మేము ఎప్పుడూ తనను ఒక్క మాట కూడా అనేవాళ్లం కాదు. పైగా మా అమ్మ ఎప్పుడూ 'రమ్యలో మా అమ్మను చూసుకుంటున్నా' అనేది. అలాంటి రమ్యకు నా వల్ల ఎప్పుడూ బాధ కలగకూడదు అనుకున్నాను. కానీ ఇప్పుడు దివ్య వల్ల ఆమె బాధపడింది. పెండ్లిలోనే అందరి ముందు నన్నూ ఆమెను తిట్టింది. అది కూడా మాటల్లో చెప్పలేని పదాలు వాడింది. దివ్య మాటలకు రమ్య ఏడ్చేసింది. కానీ దివ్యను గానీ నన్ను గానీ ఒక్క మాట కూడా అనలేదు. అక్కడి నుండి వెళ్లిపోయింది. ఈమెకు వున్న అనుమానంతో రమ్యను బాధ పెట్టింది. పెండ్లిలో గొడవ చేయడం వల్ల మా అక్కకు వియ్యాల వారి ముందు పరువు పోయింది. ఇక అలాంటప్పుడు నేను దివ్యతో మామూలుగా ఎలా ఉండగలను. మా బావ నన్ను పిలిచి తిట్టాడు. అప్పటి నుండి మా అక్క కూడా నాతో సరిగ్గా మాట్లాడడం లేదు. గతంలో కనీసం రాఖీ అప్పుడైనా వచ్చేది. ఇప్పుడు అది కూడా లేదు. ఇలా దివ్య వల్ల మా వాళ్లందరికీ దూరం అయిపోతున్నాను. అందుకే నేను అప్పటి నుండి దివ్యతోనే కాదు వేరే ఎవ్వరితోనూ మాట్లాడడం లేదు. ఎవరితో మాట్లాడినా అనుమానిస్తూనే ఉంటుంది. లేని పోని సమస్యలు వస్తాయి. అందుకే మౌనంగా ఉంటున్నాను' అని చెప్పి బాధపడ్డాడు.

మొత్తం విన్న తర్వాత మేము దివ్యను కూర్చోబెట్టి 'చూడు దివ్య నువ్వు చేస్తుంది చాలా పెద్ద తప్పు. మీ పెండ్లి జరిగి పదేండ్లు అవుతుంది. అయినా నీ భర్త గురించి నువ్వు ఇంకా తెలుసుకోకపోతే ఎలా? ఎందుకు నీకు అతనిపై అంత అనుమానం. ఇంత పిచ్చిగా ఎలా ఆలోచిస్తున్నావు. ముందు నువ్వు రమేష్ వాళ్ల అక్క బావలను క్షమాపణ చెప్పాలి. అలాగే రమ్యకు కూడా చెప్పాలి. వారిద్దరూ చిన్నప్పటి నుండి కలిసి పెరిగారు. అలాంటి వారు కాస్త క్లోజ్‌గా ఉండడంలో తప్పేముంది. అనవసరంగా ప్రతి చిన్న విషయానికీ నీ భర్తను అనుమానించి లేని పోని సమస్యలు తెచ్చుకుంటున్నావు. నీ సంతోషాన్ని నువ్వే దూరం చేసుకుంటున్నావు. ఇలా ప్రతి చిన్న విషయానికి గొడవలు చేయడం నీ సంసారానికి మంచిది కాదు. రమేష్‌తో మంచిగా ఉండు. లేదంటే భవిష్యత్తులో నువ్వు ఎన్నో సమస్యలు ఎదుర్కోవలసి వస్తుంది' అని చెప్పాము.

రమేష్‌తో 'మీరు తిరిగి దివ్యతో మామూలుగా ఉండేందుకు ప్రయత్నించండి. తను చేసిన పొరపాటు తెలుసుకుంటుంది. లేదంటే ఆమెలో అనుమానం మరింత పెరుగుతుంది. ఇకపై మీ మధ్య ఎలాంటి గొడవ వచ్చినా మా దగ్గరకు రండి. దివ్య కచ్చితంగా మారుతుంది. దీనికి మీ సహకారం కూడా అవసరం. అప్పుడే మీ ఇద్దరూ సంతోషంగా ఉంటారు. లేదంటే ఈ ప్రభావం మీ పిల్లలపై కూడా పడుతుంది. తర్వాత మీ ఇష్టం' అని చెప్పి పంపించాము.

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

- వై వరలక్ష్మి,
9948794051

నిర్లక్ష్యం చేస్తున్నారా.. ?

ఈ రోజుల్లో చాలా మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చేసే పని, అలవాట్లే ఇందుకు కారణం. కొందరు అరికాళ్లలో మంటలతో ఇబ్బంది పడుతుంటారు. నడుస్తున్నప్పుడు, నిలబడ్డప్పుడు, ఒక్కోసారి పడుకున్నప్పుడు కూడా ఈ సమస్య ఇబ్బంది పెడుతుంది. ఈ సమస్యకు ఎలా చెక్ పెట్టాలో చూద్దాం.

విటమిన్ డెఫీషియన్సీ

ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ6, బీ12 లోపం వల్ల కూడా అరికాళ్లలో మంటలు పుడుతుంటాయి.



జనరల్‌గా ఈ విటమిన్లు నరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఒకవేళ ఇవి శరీరంలో లోపించినట్లయితే, పాదాల అడుగున మంటలతో పాటు నీరసం, ఆయాసం, బలహీనత వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి.

ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు

పాదాలకు చెమట అధికంగా రావడం వల్ల కూడా మంటలు వస్తుంటాయి. తడి సాక్సులు ధరించి, ఇన్‌ఫెక్షన్లు వస్తే మంట పుట్టడం, దురద, ఎర్రబారడం వంటి సమస్యలు వస్తాయి.

థైరాయిడ్ సమస్యలు..

హైపోథైరాయిడిజం వల్ల బాడీలో మెటబాలిజం రేటుపై ఎఫెక్ట్ పడుతుంది. ఇది నరాలను బలహీనపర్చి కాళ్లలో మంటలకు కారణమవుతుంది.

కిడ్నీలు లేదా లివర్ డ్యామేజ్

కిడ్నీలు లేదా లివర్ సరిగా పనిచేయకపోతే.. విషపూరితాలు పేరుకుపోతాయి. ఇది కూడా అరికాళ్లలో మంటలకు కారణమవుతుంటుంది.

నివారణ

హెల్తీ డైట్ ఫాలో అవ్వాలి. విటమిన్లు, ముఖ్యంగా 'బి' విటమిన్లు పుష్కలంగా ఉండేలా చూసుకోవాలి. బ్లడ్ షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవాలి. సరైన ఫుట్ వేర్‌ను ధరించాలి. ఎక్కువ సేపు నిలబడడం, నడవడం ఆపేయాలి. పాదాలు ఎప్పుడూ డ్రైగా, క్లీన్‌గా ఉండాలి. వీటిని పాటించినప్పటికీ.. ఇంకా సమస్య ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. ■

ఫార్మా గ్రామాల్లో మళ్లీ ఉద్రిక్తత

(మొదటిపేజి తరువాయి)

ఆ రోజు కలెక్టర్‌తోపాటు పలువురు అధికారులపై రైతులు దాడి చేశారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఆ ఘటనలో పలువురు రైతులు జైలుకు వెళ్లి బెయిల్‌పై విడుదలయ్యారు. ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు ఆందోళన చేయడంతో ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటుపై వెనక్కి తగ్గింది. అనంతరం ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో భూసేకరణ కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోటిబండ తండాలో సర్వే చేసేందుకు రాగా, విషయం తెలుసుకున్న రైతులు వారిని అడ్డుకున్నారు. దాంతో పోలీసులు భారీగా మోహరించి రైతులను సర్వే వైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సమయంలో రైతులు, పోలీసుల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయ పొలాన్ని పరిశ్రమల కోసం లాక్కుంటే ఎలా బతకాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. పోలీసుల నిర్బంధంతో సర్వే చేయడంపై రోటిబండ తండా రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే సర్వే నిలిపివేయించాలని డిమాండ్ చేశారు. లేదంటే తమకు ఆత్మహత్య శరణ్యమని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

భారీగా పోలీసు బలగాల మోహరింపు

భూ సేకరణ కోసం అధికారులు సర్వే చేపడుతున్న నేపథ్యంలో ఫార్మా కారిడార్ ఏర్పాటు చేసే గ్రామాల్లో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. గతంలో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. లగచర్ల, రోటిబండతండా గ్రామాల్లో పోలీసుల బందోబస్తు నిర్వహించారు. సర్వేను అడ్డుకునే ప్రయత్నం చేసిన రైతులను పోలీసులు కట్టడి చేశారు.

ఎట్టకేలకు పావు శాతం వడ్డీ కోత

ముంబయి : అధిక వడ్డీ రేట్లతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న రుణగ్రహీతలకు ఆర్బీఐ స్వల్ప ఊరట కల్పించింది. ఐదేండ్లలో తొలిసారి కీలక వడ్డీ రేటును పావు శాతం తగ్గించింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) శుక్రవారం ముగిసింది. గతేడాది డిసెంబర్‌లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజయ్ మల్హోత్రా ఆధ్వర్యంలో జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25 శాతంగా ప్రకటించారు. చివరి సారిగా 2020 మేలో ఆర్‌బిఐ వడ్డీ రేట్లను తగ్గించింది. ఆ తర్వాత క్రమంగా 2.50 శాతం మేర పెంచి 6.5 శాతానికి చేర్చింది. గడిచిన రెండేండ్ల నుంచి లేదా వరుసగా 11 ఎంపిసి భేటీల్లోనూ యథాతథంగా ప్రకటించింది. పెరిగిన వడ్డీ రేట్లతో రుణ గ్రహీతలపై తీవ్ర భారం పడుతోంది. అధిక వడ్డీ రేట్లు, జీఎస్టీ పన్నులు, ఆదాయపు పన్నులు, హెచ్చు ధరల భారాలతో ప్రజల కొనుగోలుశక్తి హరించుకుపోయింది. దీంతో మార్కెట్‌లో వినిమయం పడిపోవడంతో.. కార్పొరేట్ల ఆదాయాలపైనా తీవ్ర ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే పారిశ్రామిక వర్గాలు ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడితోనే ఇటీవల ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచినట్టు రిపోర్టులు వచ్చాయి. తాజాగా వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా మార్కెట్‌లో నగదు ప్రవాహం పెరిగి.. సరుకులకు, రుణాలకు డిమాండ్ పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు ఆశతో ఉన్నాయి.

జీడీపీ 6.4 శాతం ఉండొచ్చు

ఆర్బీఐ తాజా ఎంపీసీ భేటీలో రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించినట్టు మీడియాతో గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గనుందన్నారు. చివరి సారిగా కరోనా పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, దేశీయంగా ద్రవ్యోల్బణం ఎగిసిపడటంతో రెండేండ్ల పాటు వడ్డీ రేట్లను క్రమంగా పెంచింది. తాజా తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారత జీడీపీ 6.4 శాతంగా ఉండొచ్చని మల్హోత్రా అన్నారు. వచ్చే 2025-26లో 6.7 శాతంగా అంచనా వేశామన్నారు. 2024-25లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 4.8 శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయన్నారు. 2025-26లో ద్రవ్యోల్బణం 4.2 శాతానికి తగ్గొచ్చన్నారు. వాణిజ్య బ్యాంకుల ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. బ్యాంక్‌ల వద్ద సరిపడా ద్రవ్య లభ్యత ఉందన్నారు. దేశంలో సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో వీటిని అరికట్టేందుకు ప్రత్యేకంగా బ్యాంక్.ఇన్ డొమైన్‌ను తీసుకురానున్నట్టు గవర్నర్ తెలిపారు.

పోలవరం ముంపులో
గోదారి దేవరలు

(మొదటిపేజి తరువాయి)

వేట సాగిస్తారు. ఉదయం వలలు వేసేవారు సాయంత్రం తీస్తారు. సాయంత్రం వలలు వేస్తే తెల్లవారుజాము వేట సాగిస్తారు. వలలు వేయటం, తీయడం ఎంతో సాహసంతో కూడుకున్న పని. వేగంగా నడిచే మోటార్ పడవ నుంచి వల విసిరేటప్పుడు..తీసేటప్పుడు ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణం పోవాల్సిందే. నీటి ప్రవాహానికి ఎదురెళ్లి చేపల వేట సాగించాలంటే ఎంతో శక్తిసామర్థ్యాలు ఉండాలి. చెరువులు, కుంటల్లో నీరు నిలకడగా ఉంటాయి కాబట్టి అక్కడ వేట కొంత సులువు. కానీ గోదావరిలో చేపలు వలకు చిక్కకుండా కిలోమీటర్ల దూరం వెళ్తుంటాయి. అంతేసి దూరం ప్రయాణించి వేట సాగించినా ఒక్కో విడతకు కేవలం 20 నుంచి 30 కిలోలు మాత్రమే పడతాయి. కాకపోతే గోదావరిలో పెరిగిన చేపలు కాబట్టి ఎలాంటి వ్యర్థాలు తినకుండా ఆరోగ్యవంతంగా ఉంటాయి. అందుకే వీటికి డిమాండ్ ఎక్కువ. సాధారణ చేపలు కిలో రూ.130 వరకు ఉంటే గోదారిలో పట్టినవి మాత్రం రూ.200కు కిలో చొప్పున విక్రయిస్తారు.

ప్రభుత్వం నుంచి చేయూత శూన్యం

ప్రభుత్వాల నుంచి గోదారి దేవరలకు ఎటువంటి చేయూత లేదు. బోట్లు, వలలు ఇలా అన్నీ సొంత డబ్బులతో కొనాల్సిందే. డబ్బులు లేని వారు కాంట్రాక్టర్ల దగ్గర అప్పులు తీసుకుంటారు. ఒకవేళ ఎవరైనా అప్పు తీసుకుంటే ప్రతిరోజూ పట్టే చేపలు ఆయనకే ఇవ్వాల్సి ఉంటుంది. బయటవారికి అమ్మడానికి వీల్లేదు. బోటు కొనాలంటే రూ.2లక్షలు వెచ్చించాలి. కేజీ వల రూ.వెయ్యి చొప్పున 20-30 కేజీలు ఉండే వలలు, బోట్లకు ఎలాంటి రుణాలూ ఉండవు. ప్రభుత్వాలూ ఇవ్వవు. వీటన్నింటినీ సొంతంగా కొనుగోలు చేసి వేట సాగించాల్సిందే. వరదలు వచ్చినప్పుడు నామమాత్రపు పరిహారం ఇవ్వడం వరకే ప్రభుత్వాల వైపు నుంచి వీరికి అందే ఏకైక సాయం.

పోలవరంతో వృత్తికి దూరమవుతున్నాం
పోతాబత్తుల లక్ష్మణ్, మత్స్యకారుడు

చేపల వేటే మా ప్రధాన వృత్తి.. అది తప్ప ఇంకొకటి తెలియదు. వేరే పని చేయాలన్నా ఆలోచన రాదు. పోలవరం నిర్మాణం చేపట్టిన నాటి నుంచి కొందరు గత్యంతరం లేక వృత్తికి దూరమవుతున్నారు. ఇంతకుముందు ఈ కాపవరం రేవులోనే 20 కుటుంబాలకు పైగా ఉండేవి. మొత్తం అన్ని రేవుల్లో కలిపి రెండువేల కుటుంబాల దాక ఉండేవి. ఇప్పుడు చాలా మంది వృత్తి మానేశారు. పోలవరం నిర్మాణం పూర్తయితే అనాదిగా వస్తున్న చేపల వేటను వదిలి మేము కూడా ఏ కూలోనాలీకో వెళ్లక తప్పదేమో..!.

భవిష్యత్ తలుసుకుంటే భయమేస్తోంది
కర్రి నాగరాజు, మత్స్యకారుడు

ఎన్ని కష్టాలెదురైనా ఎదురీదాం. సాహసం చేసైనా చేపల వేట సాఫీగా సాగించాం. కానీ ఇప్పుడు పోలవరాన్ని తలచుకుంటేనే భయంగా ఉంది. నెలకు రూ.15వేల నుంచి రూ.20వేలు సంపాదిస్తాం. ఆ కొద్ది ఆదాయంతోనే కుటుంబాలను ఆనందంగా పోషించుకుంటున్నాం. ఇకపై వచ్చీరాని పనులకు వెళ్లాలంటే మాతో కాదు. చేపల వేటనే నమ్ముకున్న మాకు ప్రభుత్వాలు అదే వృత్తితో జీవనోపాధి కల్పించాలి. లేకుంటే మేము బతకటం కష్టమే.

'సొంత పద్ధతి పాటించినట్టు కనిపిస్తోంది'

న్యూఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి పంపిన కొన్ని బిల్లులకు తన సమ్మతిని తెలియచేయకుండా మూడేండ్లపాటు తన వద్దే ఎందుకు అట్టిపెట్టుకున్నారో చెప్పాలని సుప్రీం కోర్టు, తమిళనాడు గవర్నర్‌ను గురువారం ప్రశ్నించింది. ఆ బిల్లులను రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపించానని గవర్నర్ చెప్పడానికి ముందు సుదీర్ఘకాలం తన వద్దనే అట్టిపెట్టుకున్నారు. గవర్నర్ బిల్లులను ఆమోదించకుం డా ఇలా నిరవధిక కాలం తన వద్దనే అట్టిపెట్టుకోవడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తోందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. బిల్లు సమగ్రంగా లేదనే పేరుతో గవర్నర్ ఈ చర్య ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించింది. ఆ బిల్లుల్లో సరిగా లేదని కనుగొనడానికే మూడేండ్లు పట్టిన ఆ అంశం ఏమిటని జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన బెంచ్ ప్రశ్నించింది. పైగా అసెంబ్లీ తిరిగి సమావేశమై ఆ బిల్లులను ఆమోదించిన తర్వాత కూడా ఆ బిల్లుల్లో రెండింటిని రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపారని గుర్తు చేసింది. రాజ్యాంగంలోని 200వ అధికరణ (బిల్లులకు గవర్నర్ అనుమతి) లోని మొదటి నిబంధన కింద అనుసరించాల్సిన పద్ధతులను తప్పించుకోవడానికి మాత్రమే గవర్నర్ ఈ బిల్లులను రాష్ట్రపతి పరిశీలనకు పంపారా అని బెంచ్, గవర్నర్ తరపున వాదనలు వినిపిస్తున్న భారత అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణిని ప్రశ్నించింది. 200వ అధికరణ కింద బిల్లులను ఆమోదం నిమిత్తం తన వద్దకు పంపినపుడు గవర్నర్‌కు మూడు మార్గాలు వుంటాయి. ఒకటి ఆ బిల్లులను ఆమోదించడం రెండు, వాటిని ఆమోదించకుండా వెనక్కి పంపించడం మూడు, పరిశీలించాల్సిందిగా కోరుతూ రాష్ట్రపతికి బిల్లులను నివేదించడం - ఈ మూడు అవకాశాలు వుంటాయి. కానీ ఇక్కడ గవర్నర్ తన విచక్షణలో రెండు బిల్లులను రాష్ట్రపతికి నివేదించాలనుకున్నారు, మిగిలిన పదింటిని తన వద్దనే అట్టిపెట్టుకున్నారు. ఇక ఆ తర్వాత పరిస్థితి ఏమిటి? అని జస్టిస్ పార్దివాలా ప్రశ్నించారు. ఇక్కడ గవర్నర్ తన సొంత విధానాన్ని పాటించినట్లు కనిపిస్తోందని కోర్టు వ్యాఖ్యానించింది. 254వ అధికరణ కింద సమగ్రంగా లేకపోయినా లేదా ఏదైనా సమాచారం లోపించిన పక్షంలో మాత్రమే గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతికి నివేదించాల్సి వుంటుందని తమిళనాడు ప్రభుత్వం వాదిస్తోంది. అంటే ప్రతిపాదిత రాష్ట్ర ప్రభుత్వ బిల్లు, సమగ్రంగా లేనట్లుగా భావించినా లేదా ఇప్పటికే వున్న కేంద్ర చట్టం అధికారాలను ఆక్రమించేలా వుందని భావించినా లేదా రాష్ట్ర హైకోర్టు రాజ్యాంగ అధికారాలను దిగజార్చేలా ఈ బిల్లు ఉద్దేశించబడుతోందని భావించినపుడు మాత్రమే రాష్ట్రపతికి పంపాల్సి వుంటుందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోంది. 200వ అధికరణలోని మొదటి నిబంధన కింద, గవర్నర్ బిల్లుకు అనుమతి ఇవ్వకుండా తొక్కిపట్టాలని భావించినపుడు సాధ్యమైనంత త్వరగా ఆ బిల్లులను ఆయన అసెంబ్లీకి తిరిగి పంపాల్సి వుంటుంది. ప్రతిపాదిత బిల్లును పున:పరిశీలించాలనే సందేశంతోనైనా లేదా ఆ బిల్లుకు నిర్దిష్టంగా నిబంధనలు లేదా సవరణలు సూచిస్తూనైనా సభకు వాటిని తిప్పి పంపాల్సి వుంటుంది. కానీ అసెంబ్లీ ఆ బిల్లును మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు తిరిగి పంపితే ఇక గవర్నర్ తన సమ్మతిని తెలియచేయకుండా తొక్కిపట్టరాదు. ఒక్క మాటలో చెప్పాలంటే, గవర్నర్ దాన్ని అనుమతించాల్సిందేనని స్పష్టం చేస్తుంది. 2023 నవంబరు 13న ఆ బిల్లులను తాను ఆమోదించనని గవర్నర్ రవి ప్రకటించారు. దాంతో నవంబరు 18న అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమై ఆ బిల్లులను మళ్లీ ఆమోదించింది. 200వ అధికరణలోని మొదటి నిబంధన కింద అనుసరించాల్సిన పద్ధతులనే తాము పాటిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో కోర్టులో వాదించింది. ఈసారి గవర్నర్ మొత్తంగా ఆ పది బిల్లులను రాష్ట్రపతికి పంపారు. రాష్ట్రపతి ఒక బిల్లును ఆమోదించి, ఏడు బిల్లులను తిరస్కరించారు. మిగిలిన రెండు బిల్లులను పరిశీలించనే లేదు. రాజకీయ ప్రత్యర్థి తరహాలో గవర్నర్ వైఖరి వుందని రాష్ట్ర ప్రభుత్వం వాదిస్తోంది. కాగా దీనిపై అటార్నీ వాదిస్తూ ఆ బిల్లులకు ఆమోదం తెలియచేయకుండా నిలుపుచేస్తున్నట్లు మాత్రమే గవర్నర్ చెప్పారని, అంతేకానీ వాటిని తిరిగి వెనక్కి ప్రభుత్వానికి పంపలేదని అనానరు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆయన ఉద్దేశ్యాలను తప్పుగా భావించి ఆ 10 బిల్లులను తిరిగి ఆమోదించి పంపిందని చెప్పారు. అయితే బిల్లులను వెనక్కి పంపించకుండా, ఆమోదించమని ప్రకటించాలన్న నిర్ణయం రాజ్యాంగంలోని 200వ అధికరణలోని రెండో భాగాన్ని దెబ్బతీస్తుందని కోర్టు పేర్కొంది. ఈ విషయంలో ప్రభుత్వ కార్యదర్శిని ఉద్దేశిస్తూ ఒక లేఖ రాయడం మినహా గవర్నర్ ఎలా వ్యవహరించారనడానికి అసలు సమాచారమే అందుబాటులో లేదని కోర్టు విస్మయం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయానికి రావడానికి గవర్నర్ ఏ ఏ అంశాలను పరిశీలించారో, ఎలా ఆలోచించారో వారు కోర్టుకు తెలియచేయాల్సి వుంటుందని బెంచ్ పేర్కొంది. పున: పరిశీలించాల్సిన అంశాలు ఏ, బీ, సీ, డీ అంటూ వివరంగా గవర్నర్ పేర్కొంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సి వుండాల్సిందని బెంచ్ పేర్కొంది. అలా చేయకపోతే ఆయన ఎలా ఆలోచించారో కోర్టుకు ఎలా అర్థమవుతుందని ప్రశ్నించింది. ఏ అధికారితో నైనా అఫిడవిట్ దాఖలు చేయించాల్సిందని వ్యాఖ్యానించింది. ఒకవేళ రాష్ట్రపతి కూడా మొత్తంగా ఆ పది బిల్లులను ఆమోదించకుండా నిలుపుచేస్తే ఏం చేసేవారని ప్రశ్నించగా వాటిని ఇంకా 'తొలి దశ (స్టిల్ బార్న్)'లోనే వున్నాయని పరిగణించేవారమని అటార్నీ పేర్కొన్నారు. ఈ కేసులో తుది విచారణను 10వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

వీసీ నియామకాలపై బిల్లులే ఎక్కువ

2020 జనవరి, 2023 ఏప్రిల్ మధ్య కాలంలో 12 బిల్లులను తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ, గవర్నర్ ఆమోదం నిమిత్తం పంపింది. వీటిలో రాష్ట్రంలోని యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించిన బిల్లులే ఎక్కువగా వున్నాయి. కానీ గవర్నర్ వాటినే తొక్కిపట్టి వుంచడంతో అంతిమంగా, గవర్నర్ నిష్క్రియాపరత్వంపై 2023 నవంబరులో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంను ఆశ్రయించింది. దాంతో గవర్నర్ వాటిల్లో రెండు బిల్లులను రాష్ట్రపతికి నివేదించారు. మిగిలిన 10 బిల్లులకు ఆమోదం తెలియచేయకుండా తన వద్దనే అట్టిపెట్టుకున్నారు.

ఎలక్ట్రిక్ బస్సులపై దుష్ప్రచారం నమ్మొద్దు

డిపోల ప్రయివేటీకరణ అబద్ధం...ఒక్క ఉద్యోగిని కూడా తొలగించం

జీసీసీ పద్ధతిలోనే సంస్థలోకి ఎలక్ట్రిక్ బస్సులు :
టీజీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ స్పష్టీకరణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సంస్థలో కొత్తగా ప్రవేశపెడుతున్న పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగానే డిపోల ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. ఈ ప్రచారాన్ని అస్సలు నమ్మొద్దనీ, ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితే ఉండదని తేల్చిచెప్పారు. ప్రజలు ఉన్నంత కాలం ఆర్టీసీ ఉంటుందని, ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులకు అపోహ, ఆందోళన అవసరం లేదన్నారు. శుక్రవారంనాడాయన బస్‌భవన్ నుంచి వర్చువల్‌లో రెండు విడతలుగా క్షేత్రస్థాయి ఉద్యోగులు, అధికారులతో సమావేశమయ్యారు. సంస్థ పనితీరు, సంక్రాంతి ఆపరేషన్స్, ఉద్యోగుల సంక్షేమం, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా సౌకర్య పథకం అమలు, తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కొందరు ఉద్యోగులు ఎలక్ట్రిక్ బస్సులు, ప్రయివేటీకరణ అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రజలకు కాలుష్యరహిత రవాణా సదుపాయంతో సాంకేతికతను అందుబాటులోకి తెస్తూ, పర్యావరణహితమైన 40 ఎలక్ట్రిక్ బస్సులను 2019లో ఆర్టీసీలో ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) పాలసీ ప్రకారమే గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) పద్ధతిన ఈ బస్సులను ఆర్టీసీ సమకూర్చుకుంటున్నదని వివరించారు. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా సంస్థ ఆధ్వర్యంలోనే జరుగుతుందనీ, దీనిలో ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేదన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను అన్ని రూట్లలో తిప్పడం సాధ్యపడదనీ, ప్రయివేటు అద్దె బస్సుల మాదిరిగానే ఎలక్ట్రిక్ బస్సులన్నీ టీజీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నడుస్తాయనీ, ఆ బస్సుల ద్వారా వచ్చే టికెట్ ఆదాయం నేరుగా సంస్థకే వస్తుందని చెప్పారు. అందువల్ల ఎలక్ట్రిక్ బస్సులపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దన్నారు. సంక్రాంతికి సిబ్బంది అద్భుతంగా పనిచేశారనీ, కుటుంబాలకు దూరంగా, పండుగను త్యాగం చేసి ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారంటూ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తున్నారనీ, గడచిన మూడేండ్లుగా సంస్థ ఇచ్చిన ప్రతి ఛాలెంజ్‌ను ఉద్యోగులు విజయవంతం చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా సంస్థ పనితీరును మెరుగుపరుచుకునేందుకు క్షేత్రస్థాయి ఉద్యోగులు, అధికారులు ఇచ్చిన సలహాలు, సూచనలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం వల్ల ఆర్టీసీ బలోపేతమవుతున్నదని చెప్పారు. మహాలక్ష్మి వల్ల పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సంస్థ సమకూర్చుకుంటున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సంస్థలో 3,038 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిందనీ, ప్రస్తుతం వాటి నియామక ప్రక్రియ కొనసాగుతున్నదని వివరించారు. ఉద్యోగుల పెండింగ్ అంశాలన్నీ పరిశీలనలో ఉన్నాయనీ, దశల వారీగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యాజమాన్యం పరిష్కరిస్తుందని స్పష్టం చేశారు. గడచిన మూడేండ్లుగా ఉద్యోగుల సంక్షేమానికి ఆర్టీసీ పెద్ద పీట వేస్తున్నదనీ, జీతాలు చెల్లించలేని స్థితి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలను అందజేసే స్థితికి ఎదిగిందని గుర్తుచేశారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న 2017 పీఆర్సీని 21 శాతం ఫిట్‌మెంట్‌తో అందించి, పెండింగ్‌లో ఉన్న 11 డీఏలను 2019 నుంచి దశలవారీగా ఉద్యోగులకు విడుదల చేశామన్నారు. ఆర్పీఎస్-2013 బాండ్లకు సంబంధించి రూ.280 కోట్లను ఆర్టీసీ ఉద్యోగుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఆర్టీసీ సిబ్బంది ఆరోగ్య సంరక్షణ కోసం 'గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్' నిర్వహించి, తీవ్రమైన గుండె జబ్బులతో బాధపడుతున్న దాదాపు 800 మంది సిబ్బందికి ప్రాణాపాయం తప్పించామని వివరించారు. జీవిత భాగస్వాములు బాగుంటేనే ఉద్యోగులు మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని భావించి, వారికి కూడా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. సిబ్బందికి మెరుగైన వైద్యం అందించేందుకు తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా మార్చామని చెప్పారు. వర్చువల్ సమావేశంలో బస్‌భవన్ నుంచి సీఓఓ డాక్టర్ రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, వివిధ విభాగాల అధిపతులు (హెచ్‌ఓడీ) శ్రీదేవి, శ్రీధర్, వెంకన్న, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఆయా జోన్ల ఈడీలు, డిపో మేనేజర్లు, రీజినల్ మేనేజర్లు (ఆర్ఎమ్), డిప్యూటీ ఆర్ఎమ్‌లు సహా పలువురు కార్మికులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇక హెచ్1బీ భారమే

అధిక ఫీజులు..ట్రంప్ కొత్త నిబంధనలు





వాషింగ్టన్ : ఈ ఏడాది మార్చి 7 నుంచి హెచ్1బీ క్యాప్ రిజిస్ట్రేషన్ ప్రారంభం కానున్నది. హెచ్1బీ వీసా క్యాప్ లాటరీ కోసం ఆసక్తి కలవారు నమోదు చేసుకోవచ్చు. ఇది మార్చి 24 వరకు కొనసాగుతుంది. ఇక ఇదే ఏడాది అక్టోబర్ 1 నుంచి వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు ఉపాధిని చేర్చనున్నారు. వీసా లాటరీ పటిష్టతను మెరుగుపర్చాలనే కోరిక నుంచి పెరిగిన రిజిస్ట్రేషన్ ఫీజులు, టాప్-డౌన్ షిఫ్టింగ్‌తో సహా లాటరీకి కొత్త మార్పులు ఉద్భవించాయని విశ్లేషకులు చెబుతున్నారు.

మార్చి 7 నుంచి హెచ్1బీ క్యాప్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

దరఖాస్తుదారుని రిజిస్ట్రేషన్ ఫీజు తీవ్రంగా పది డాలర్ల నుంచి 215 డాలర్లకు పెరిగింది. ఇది చాలా ఖర్చుతో కూడుకున్నదిగా చెప్తున్నారు. ఇక మునుపటిలాగే, దరఖాస్తును సమర్పించటా నికి ఒకే ప్రత్యేకమైన పాస్‌పోర్ట్ నెంబర్‌ను మాత్రమే ఉపయోగించవచ్చు. ఆమోద వ్యవధి ముగిసిన తర్వాత యూఎస్‌సీఐఎస్.. ఈ ఏడాది మార్చి 31 నాటికి పేర్ల ఎంపికను పూర్తి చేస్తుందని అంచనా. ఎంపిక చేసిన ఉద్యోగుల యజమానులు.. దానిని స్వీకరించిన తర్వాత వారు హెచ్1బీ వీసా దరఖాస్తుకు అనుగుణంగా ఉండాలి. అవసరమైన సహాయక పత్రాలు, రుసుములను సమర్పించాల్సి ఉంటుంది.

గతంలో అనేక మంది యూఎస్ ఉద్యోగులు అంతకముందు దాఖలు చేయకపోతే, తిరస్కరణలు ఉంటే.. మిగిలిన హెచ్1బీ వీసా కోటాను పూరించటానికి యూఎస్‌సీఐఎస్ రెండో లాటరీని నిర్వహించింది. అయితే, కొత్త వ్యవస్థ కింద.. ఏజెన్సీ దీనిని వీలైనంత అరుదుగా చేయాలని కోరుకుంటున్నది. ఒకవైపు రుసుము పెంపు, రిజిస్ట్రేషన్ మార్పులు అమలులోకి వచ్చాయి. మరోవైపు, కొత్త హెచ్1బీ ఆధునీకరణ నియమాలు గతేడాది జనవరి 17న అమలు చేయబడ్డాయి.

హెచ్1బీ వీసాలలో 72 శాతానికి పైగా భారతీయులే : కేంద్రం

అక్టోబర్ 2022 నుంచి సెప్టెంబర్ 2023 వరకు అమెరికా జారీ చేసిన మొత్తం హెచ్1బీ వీసాలలో 72.3 శాతం భారతీయ పౌరులే పొందారు. యూఎస్ పౌరసత్వ వలస సేవల డేటాను ఉటంకిస్తూ రాజ్యసభకు కేంద్రం తెలిపింది. ఉక్రెయిన్‌లో వివాదం ప్రారంభానికి ముందు 21,928 మంది భారతీయ విద్యార్థులున్నారనీ, కానీ నవంబర్ 01, 2024 నాటికి వివిధ ఉక్రెయిన్ విశ్వవిద్యాలయాల్లో 1802 మంది విద్యార్థులే చేరారని ప్రభుత్వం ఎగువ సభకు వివరించింది. రాజ్యసభలో ఒక ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖిత పూర్వక సమాధానాన్ని వెల్లడించారు. హెచ్1బీ వీసా కార్యక్రమానికి సంబంధించిన అన్ని అంశాలపై సంబంధిత ద్వైపాక్షిక సంభాషణ విధానాల ద్వారా భారత ప్రభుత్వం అమెరికాతో, ఇతర వాటాదారులతో సన్నిహితంగా వ్యవహరిస్తున్నదని వివరించారు. విదేశాలలో ఆర్థిక మాంద్యం, ఉపాధి నష్టం, ఆర్థిక అస్థిరత కారణంగా భారత్‌కు తిరిగి వచ్చిన భారతీయుల సంఖ్యపై డేటా అందుబాటులో లేదని కేంద్రం తెలపటం గమనార్హం.ఇజ్రాయిల్, పాలస్తీనా, ఉక్రెయిన్‌లలో ఇప్పటి వరకు జరుగుతున్న ఘర్షణల వల్ల ప్రభావితమైన మొత్తం భారతీయ విద్యార్థుల సంఖ్య ఎంత అని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు ఒక ప్రత్యేక ప్రశ్నలో అడిగారు. "ఉక్రెయిన్‌లో వివాదం ప్రారంభానికి ముందు 21,928 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. గతేడాది నవంబర్ 1 నాటికి, వివిధ ఉక్రేనియన్ విశ్వవిద్యాలయాలలో 1802 మంది విద్యార్థులు మాత్రమే చేరారు" అని జైశంకర్ తన ప్రతిస్పందనలో వివరించారు. ఇక ఇజ్రాయిల్‌లో దాదాపు 900 మంది భారతీయ విద్యార్థులు ఉన్నారనీ, వీరు ఎక్కువగా స్టెమ్ రంగాలలో పీహెచ్‌డీ లేదా పోస్ట్‌డాక్టోరల్ అధ్యయనాలలో చేరారన్నారు. ఇజ్రాయెల్‌లో జరిగిన దాడుల తర్వాత భారత ప్రభుత్వం భారతీయ పౌరులను సురక్షితంగా తీసుకురావటానికి 'ఆపరేషన్ అజయ్'ను ప్రారంభించిన విషయం విదితమే. దీని కింద 1309 మంది భారతీయులు దేశానికి తిరిగి వచ్చారు. ఇందులో 768 మంది భారతీయ విద్యార్థులూ ఉన్నారు. పాలస్తీనాలో భారతీయ విద్యార్థి ఒక్కరు కూడా లేరని విదేశాంగ మంత్రి తెలిపారు.

యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు..!

9,700 మంది తొలగింపునకు ట్రంప్ చర్యలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు కలకలంరేపుతున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివ ృద్ధి సంస్థ' (యూఎస్ఎయిడ్)లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు చేస్తోంది.ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా ద ృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివ ద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికి యూఎస్ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.



38వ జాతీయ క్రీడలు

హర్ష ప్రదకు సిల్వర్ మెడల్

డెహ్రాడూన్ : 38వ జాతీయ క్రీడల్లో తెలంగాణ తైక్వాండో క్రీడాకారిణి పాయం హర్ష ప్రద సత్తా చాటింది. మహిళల 73 కేజీల విభాగంలో ఫైనల్స్‌కు చేరుకుని సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. క్వార్టర్‌ఫైనల్లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయిపై అలవోక విజయం సాధించిన హర్ష ప్రద.. సెమీస్‌లోనూ అదే జోరు చూపించింది. ఉత్తరాఖాండ్ క్రీడాకారిణిపై సులువుగా గెలుపొంది ఫైనల్స్‌కు చేరుకుంది. పసిడి పోరులో చంఢీగడ్ అమ్మాయికి గట్టి పోటీ ఇచ్చినా.. సిల్వర్ మెడల్ దక్కించుకుంది. జాతీయ క్రీడల్లో రజత పతకం సాధించిన హర్ష ప్రదను శాట్ చైర్మెన్ కే. శివసేనా రెడ్డి, తెలంగాణ తైక్వాండో సంఘం అధ్యక్షుడు, తెలంగాణ ఒలింపిక్ సంఘం కోశాధికారి డి. సతీశ్ గౌడ్‌లు అభినందించారు.

మార్చి 1న బీసీసీఐ ఎస్‌జీఎం


జాయింట్ సెక్రెటరీని ఎన్నుకోనున్న బోర్డు



ముంబయి : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) రెండు నెలల వ్యవధిలో రెండోసారి సమావేశం కానుంది. సంయుక్త కార్యదర్శి పదవికి ఎన్నిక కోసం బీసీసీఐ ప్రత్యేక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసింది. ఎస్‌జీఎం నిర్వహణకు కనీసం 21 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వాలి. జాయింట్ సెక్రెటరీ ఎన్నిక సింగిల్ ఎజెండాతో మార్చిన 1న ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఎస్‌జీఎం సమావేశం కానుంది. బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) అధ్యక్షుడు అవిషేక్ దాల్మియా, ఢిల్లీ అండ్ డిస్ట్రిక్స్ క్రికెట్ సంఘం (డీడీసీఏ) ప్రెసిడెంట్ రోహన్ జైట్లీ సహా ముంబయి క్రికెట్ సంఘం (ఎంసీఏ) నుంచయి సంజయ్ నాయక్‌లు సంయుక్త కార్యదర్శి పదవి రేసులో ఉన్నారు. ఇటీవల, జనవరి 12న బీసీసీఐ ప్రత్యేక సర్వ సభ్య సమావేశం (ఎస్‌జీఎం) నిర్వహించగా.. కార్యదర్శి, కోశాధికారి పదవులు ఏకగ్రీవం అయ్యాయి. అస్సాం క్రికెట్ సంఘం (ఏసీఏ) నుంచి దేవజిత సైకియ బోర్డు కార్యదర్శిగా, ప్రభుతేజ్ సింగ్ భాటియా కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జై షా ఐసీసీ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టగా.. బీసీసీఐలో ఆయన స్థానాన్ని దేవజిత్ సైకియ భర్తీ చేశారు. అప్పటివరకు బోర్డు సంయుక్త కోశాధికారిగా కొనసాగిన దేవజిత్ సైకియ పదవి ఖాళీ అయ్యింది. దీంతో సంయుక్త కార్యదర్శి మార్చిన 1న ఎన్నుకోనున్నారు. ఎటువంటి ఎన్నికలు అవసరం లేకుండా.. ఏకగ్రీవంగా కొత్త జాయింట్ సెక్రెటరీని ఎన్నుకునే అవకాశం ఉంది.

ఫైనల్లో సన్‌రైజర్స్

● సెమీస్‌లో పార్ల్ రాయల్స్‌పై గెలుపు ● వరుసగా మూడోసారి టైటిల్ పోరుకు



సెంచూరియన్ (దక్షిణాఫ్రికా): ఎస్ఏ20లో సన్‌రైజర్స్ అద్భుత జైత్రయాత్ర మూడో సీజన్‌లోనూ విజయవంతంగా కొనసాగుతుంది. తొలి రెండు సీజన్లలో చాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ముచ్చటగా మూడోసారి టైటిల్ పోరుకు చేరుకుంది. శుక్రవారం జరిగిన క్వాలిఫయర్2లో పార్ల్ రాయల్స్‌పై 8 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఘన విజయం సాధించింది. క్వాలిఫయర్1లో పార్ల్ రాయల్‌పై గెలుపుతో ముంబయి ఇండియన్స్ కేప్‌టౌన్ (ఎంఐ సీటీ) ఇప్పటికే ఫైనల్లోకి చేరుకుంది. ఆదివారం జరిగే ఫైనల్లో ఎంఐ కేప్‌టౌన్‌తో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ తలపడనుంది. క్వాలిఫయర్2లో తొలుత బ్యాటింగ్ చేసిన పార్ల్ రాయల్ 20 ఓవర్లలో 174/4 పరుగులు చేసింది. రూబిన్ (81), ప్రిటోరియస్ (59) అర్థ సెంచరీలతో మెరిశారు. టోనీ (78), జోర్డాన్ (69 నాటౌట్) ధనాధన్ మెరుపులతో 19.2 ఓవర్లలోనే 177/2తో సన్‌రైజర్స్ లక్ష్యాన్ని ఛేదించింది. మరో నాలుగు బంతులు ఉండగానే 8 వికెట్ల తేడాతో గెలుపొందింది.

అఫ్గాన్, ఇంగ్లాండ్ పోరు యథాతథం



2025 ఐసీసీ మెన్స్ చాంపియన్స్ ట్రోఫీ

లండన్ : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో అఫ్గనిస్థాన్, ఇంగ్లాండ్ మ్యాచ్‌పై నెలకొన్న నీలినీడలు నెమ్మదిగా తొలుగుతున్నాయి. అఫ్గనిస్థాన్‌లో తాలిబన్లు మహిళలపై జరుపుతున్న నిరంకుశ లింగ వివక్షకు వ్యతిరేకంగా ఇంగ్లాండ్‌లో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అవుతోంది. సుమారు 160 మంది బ్రిటీష్ రాజకీయ నాయకులు చాంపియన్స్ ట్రోఫీలో అఫ్గనిస్తాన్‌తో మ్యాచ్‌ను బహిష్కరించాలని గళం విప్పారు. అఫ్గనిస్థాన్, ఇంగ్లాండ్ మ్యాచ్ లాహోర్‌లో ఫిబ్రవరి 26న షెడ్యూల్ చేశారు. తాజా వివాదంపై ఇంగ్లాండ్, వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) చైర్మెన్ రిచర్డ్ థామ్సన్ స్పందించారు. 'అఫ్గనిస్థాన్‌లో లింగ వివక్ష జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్‌లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తుండగా.. అఫ్గనిస్థాన్‌లో అవకాశాలను నిరాకరిస్తున్నారు. అఫ్గాన్‌ను వీడిన మహిళా క్రికెటర్లను ఏ విధంగా సహాయం చేయాలనే కోణంలో బోర్డు ఆలోచన చేస్తుంది. అఫ్గనిస్థాన్‌లో మహిళల క్రికెట్‌పై ఐసీసీతో మాట్లాడుతాం. ఎంతోమంది సాధారణ అఫ్గాన్ పౌరులకు అతికొద్ది వినోదాల్లో క్రికెట్ ఒకటి. చాంపియన్స్ ట్రోఫీలో ఆ జట్టుతో మ్యాచ్‌లో ఇంగ్లాండ్ పోటీపడుతుంది' అని రిచర్డ్ తెలిపాడు.



'లవ్‌స్టోరీ'తో హిట్ కాంబినేషన్‌గా మారిన నాగచైతన్య, సాయిపల్లవి నటించిన చిత్రం..
'కార్తికేయ 2'తో జాతీయ అవార్డు సొంతం చేసుకున్న దర్శకుడు చందూమొండేటి దర్శకత్వంలో రూపొందిన చిత్రం..
'100% లవ్' బ్లాక్‌బస్టర్ తర్వాత నాగచైతన్యతో గీతాఆర్ట్స్ నిర్మించిన చిత్రం..
'బుజ్జితల్లి..', 'హైలెస్సో', 'ఓం నమఃశివాయ' వంటి పాటలు విశేష ప్రేక్షకాదరణ పొందడం..
వెరసి ప్రేక్షకులను థియేటర్లకు రప్పించాల్సిన అన్ని అంశాల్లో 'తండేల్' నూటికి నూరు శాతం మార్కుల్ని సొంతం చేసుకుంది.
అయితే థియేటర్లకి వచ్చిన ప్రేక్షకులతో అదే స్థాయి మార్కుల్ని సొంతం చేసుకుందా లేదా అనేది చూద్దాం.

'తండేల్' రివ్యూ

పలు కారణాలతో సముద్రాల్లో సరిహద్దుల్ని దాటి అటు పాకిస్తాన్, ఇటు శ్రీలంక పోలీసులకో పట్టుబడిన జాలర్ల గురించి మనం తరచూ వార్తల్లో వింటుంటాం, చదువుతుంటాం. ఇలాంటి వార్తలు, వాస్తవ సంఘటనల ఆధారంగా తయారు చేసుకున్న కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

జాలర్ల కుటుంబాలకు చెందిన రాజు (నాగచైతన్య), సత్య (సాయి పల్లవి) ప్రేమకథని చూపిస్తూనే, మరో వైపు పాకిస్తాన్‌లాంటి శత్రు దేశంలో చిక్కుకుపోయి విలవిలలాడుతున్న జాలర్ల వెతలతో దేశభక్తిని చాటే యత్నం చేశాడు దర్శకుడు.

అయితే ఈ ప్రయత్నంలో ఆయన తడబడిన వైనం స్పష్టంగా కనిపిస్తుంది. అటు ప్రేమకథలో, ఇటు దేశభక్తిని చాటే అత్యంత కీలక సన్నివేశాలు బలంగా లేకపోవడమే ఇందుకు కారణం. పైగా ఆ సన్నివేశాల్లో సైతం ఫ్రెష్‌నెస్ కనిపించకపోవడం మరో కారణం.

'తండేల్' అంటే లీడర్ అని అర్థం. ఆ లక్షణాలు రాజులో ఉన్నాయని చూపించే సన్నివేశాలూ ఇదే కోవలో ఉన్నాయి. ఇక సినిమా ప్రారంభమైన గంట సేపు వరకు నత్తనడకలా సాగుతూ సహనానికి పరీక్ష పెడుతుంది. ఈ సినిమా చూస్తున్నంత సేపూ మణిరత్నం 'రోజా', ఐశ్వర్యరాయ్ ప్రధాన పాత్రలో నటించిన 'సర్జజీత్' సినిమాల్లోని సన్నివేశాలు గుర్తొస్తుంటాయి.

నటన పరంగా ఇందులో సరికొత్త నాగచైతన్య కనిపించారు. తండేల్ రాజుగా తన పాత్ర కోసం ఆయన మారిన విధానం, అలాగే మాట్లాడిన శ్రీకాకుళం యాస కూడా బాగుంది. ఇక సత్యగా నటించిన సాయిపల్లవి కూడా అద్భుతంగా నటించింది. ఆన్‌స్క్రీన్ వీరిద్దరి కెమిస్ట్రీ చాలా బాగుంది. అలాగే ఆడుకాలం నరేన్, కరుణాకరన్, ప్రకాష్ బెలవాడి, ప ృధ్వీ తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు.

దేవిశ్రీ ప్రసాద్ తన మ్యూజిక్ మ్యాజిక్ ఏంటో మరోసారి ప్రూవ్ చేసుకున్నాడు. ఈ సినిమాకి తన మ్యూజిక్కే బలమైన శక్తి. కొన్ని సన్నివేశాలకు ఆయన సమకూర్చిన నేపథ్య సంగీతం అద్భుతం. 'బుజ్జితల్లి', 'హైలెస్సో', 'నమః శివాయ' పాటలు స్క్రీన్‌పై విజువల్ ట్రీట్ ఇచ్చాయి. శ్యామ్‌దత్ కెమెరా పనితనం, శ్రీనాగేంద్రతంగల కళాదర్శకత్వం బాగున్నాయి. ఎడిటింగ్‌ని నవీన్‌నూలీ ఇంకా బాగా చేయాల్సింది. నిర్మాణ విలువలు బాగున్నాయి.

ఓ భావోద్వేగభరిత ప్రేమకథని, దేశభక్తితో సమ్మిళితం చేసి వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించడంలో 'తండేల్' తడబడి ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాడు. దీంతో ఇది ఫర్వాలేదనిపించే సినిమాగా నిలిచింది. అయితే నాగచైతన్య మెస్మరైజింగ్ పర్‌ఫార్మెన్స్‌కి మాత్రం ఆయన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

- రెడ్డి హనుమంతరావు

నటీనటులు

నాగచైతన్య సాయిపల్లవి, ప్రకాశ్ బెలవాడి, కల్పలత, ఆడుకాలం నరేన్, కరుణాకరన్, ప ృథ్వీరాజ్, చరణ్‌దీప్, మహేష్, పార్వతీశం తదితరులు

సాంకేతిక నిపుణులు

సంగీతం: దేవిశ్రీప్రసాద్, ఎడిటింగ్ : నవీన్ నూలి, సినిమాటోగ్రఫీ : శ్యామ్‌దత్, కథ: కార్తీక్ తీడ, నిర్మాత : బన్నీవాసు, సమర్పణ : అల్లు అరవింద్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : చందూ మొండేటి.

విడుదల : 7-2-2025

బలాలు :

- నాగచైతన్య, సాయిపల్లవి నటన
- దేవిశ్రీ ప్రసాద్ సంగీతం
- శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీ
- శ్రీ నాగేంద్రతంగల కళా దర్శకత్వం

బలహీనతలు :

- తెలిసిన కథ
- నత్తనడకలా సాగే తొలి గంట సన్నివేశాలు..
- పేలవమైన పాకిస్తాన్ ఎపిసోడ్

నవచిత్రం

ప్రేక్షకులకు కృతజ్ఞతలు



నాగచైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో గీతాఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీవాసు నిర్మించారు. భారీ అంచనాలతో శుక్రవారం విడుదలైన ఈ చిత్రం అన్ని చోట్ల మంచి రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని సొంతం చేసుకుంది.
ఈ సందర్భంగా టీమ్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ని నిర్వహించింది.
హీరో నాగచైతన్య మాట్లాడుతూ,'సినిమాకి వస్తున్న పాజిటివ్ రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా కాలంగా ఇది మిస్ అయ్యాను. ఫైనల్‌గా మళ్ళీ నాకు తిరిగి వచ్చింది. మార్నింగ్ షో నుంచి సూపర్ హిట్ టాక్ పెరుగుతూ వెళ్తోంది. ఇంకా ఫ్యామిలీస్ థియేటర్స్‌కి రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో ఫ్యామిలీ ఆడియన్స్, లేడీస్‌కి నచ్చే ఎన్నో ఎమోషన్స్ ఉన్నాయి. వాళ్ళంతా వస్తే సినిమాకి ఇంకా మంచి పేరు వస్తుందని నమ్ముతున్నాను' అని తెలిపారు. 'మా సినిమాని విజయవంతం చేసిన ప్రేక్షక దేవుళ్ళకి కృతజ్ఞతలు. ఈ సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయని ముందే చెప్పాం. ఇందులో బెస్ట్ సర్ ప్రైజ్ మా హీరో. దుల్లగొట్టేశాడు. మాకు ఇంకో హీరో దేవిశ్రీ ప్రసాద్. తన మ్యూజిక్ అదిరిపోయింది. మా అందరికీ 'తండేల్' డైరెక్టర్ చందూ. శ్యాం దత్ విజువల్స్ ఆడియన్స్‌ని హత్తుకున్నాయి. ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర అద్భుతమైన ఆర్ట్ వర్క్ ఇచ్చారు. వాసుకి కంగ్రాట్స్. ఈ రోజు నుంచి పండగ మొదలౌతుంది' అని నిర్మాత అల్లు అరవింద్ చెప్పారు.



తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన హీరో బాలకృష్ణకి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మ భూషణ్ పురస్కారాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పి. భరత్ భూషణ్, సెక్రటరీ కె.ఎల్.దామోదర్ ప్రసాద్, కోశాధికారి టి. ప్రసన్న కుమార్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామోదర్ ప్రసాద్, 'మా' వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కె అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్, సెక్రటరీ కె అమ్మిరాజు, కోశాధికారి వి.సురేష్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఉమర్జీ అనురాధ, తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్, స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ కోశాధికారి రమేష్ రాజా..ఇలా దాదాపు 10 అసోసియేషన్ల ప్రతినిధులు బాలకృష్ణని ఆయన నివాసంలో కలిసి, శాలువా కప్పి అభినందించారు.
త్వరలో బాలకృష్ణని సన్మానించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘనంగా ఏర్పాట్లు చేస్తునట్టు తెలిపారు.

నవ్వించే 'జాక్..'

హీరో సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న కొత్త చిత్రం 'జాక్ - కొంచెం క్రాక్'. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం హీరో సిద్ధు జొన్నలగడ్డ బర్త్‌డే సందర్భంగా మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు.
తండ్రీకొడుకులు నరేష్, సిద్ధు మధ్య వచ్చే సన్నివేశాలు వినోదాత్మకంగా ఉన్నాయి. ఇక హీరో పాత్రలోని డిఫరెంట్ షేడ్స్ చూపిస్తూ అసలు హీరో ఏ ఉద్యోగం చేస్తున్నాడు? లక్ష్యం ఏంటి? గమ్యం ఏంటి? ఆ పోరాటాలు ఏంటి? ఈ ప్రేమ కథ ఏంటి? అని ఇలా సినిమా మీద ఆసక్తి పెంచేలా టీజర్‌ను కట్ చేశారు. వైష్ణవి చైతన్య, సిద్ధు జంట చాలా రిఫ్రెషింగ్‌గా అనిపిస్తోంది. బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది.



సిద్ధు జొన్నలగడ్డ

శివరాత్రి కానుకగా రిలీజ్

సందీప్ కిషన్ హీరోగా త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మజాకా'. ఇది సందీప్ కిషన్ నటిస్తున్న 30వ చిత్రం. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత.
రీతు వర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా, మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.
శుక్రవారం మేకర్స్ ఈ చిత్ర రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. శివరాత్రి కానుకగా ఈనెల 26న థియేటర్లలో గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ పోస్టర్‌లో సందీప్ కిషన్, రీతు వర్మ చేస్తున్న కలర్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్ అందరినీ ఆకట్టుకుంటోంది.
మాస్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో దర్శకుడు త్రినాథ రావు నక్కిన మరోసారి తన మార్క్ చూపించబోతున్నారు.



రీతు వర్మ, సందీప్ కిషన్

ఆయనతో విజయవంతమైన ప్రాజెక్టులలో కలిసి పని చేసిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాస్తున్నారు. ఈ కాంబోలో ఇదో మెమరబుల్ ఎంటర్‌టైనర్ అవుతుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు.
'ఇందులో తండ్రీకొడుకులుగా సందీప్‌కిషన్, రావురమేష్‌ల పాత్రలు ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేస్తాయి. అసలు వీళ్ళిద్దరికి వచ్చిన సమస్య ఏమిటి?, దాన్ని వీళ్ళు ఎలా పరిష్కరించుకున్నారు అనేది ఆద్యంతం ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్విస్తుంది. రీతువర్మ, అన్షు పాత్రలు సైతం ఆసక్తికరంగా ఉంటాయి. అన్ని వర్గాలకు కావాల్సిన అన్ని హంగులు ఉన్న ఈ చిత్రం కచ్చితంగా మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి దర్శకత్వం: త్రినాధరావు నక్కిన, నిర్మాతలు: రాజేష్ దండా, కథ, స్క్రీన్ ప్లే, మాటలు: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: బాలాజీ గుత్తా, లైన్ ప్రొడ్యూసర్: కిరణ్ పోపూరి, సంగీతం: లియోన్ జేమ్స్, డిఓపీ : నిజార్ షఫీ, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి, స్టంట్స్: ప ృథ్వీ.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఎల్ఐసీ లాభాల్లో 17 శాతం వృద్ధి



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 17 శాతం వృద్ధితో రూ.11,056 కోట్ల నికర లాభాలు సాధించింది. ఈ ప్రభుత్వ రంగ సంస్థ 2023-24 ఇదే త్రైమాసికంలో రూ. 9,444 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1,17,017 కోట్ల నికర ప్రీమియం వసూళ్లు చేయగా.. గడిచిన క్యూ3లో 8.6 శాతం తగ్గి రూ.1,06,891 కోట్లుగా చోటు చేసుకుంది. అయినప్పటికీ లాభాల్లో మెరుగైన వృద్ధిని కనబర్చడం విశేషం. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో సంస్థ మొత్తం ఆదాయం రూ.2,01,994 కోట్లుగా నమోదయ్యింది. ఇంతక్రితం ఏడాది త్రైమాసికంలో రూ.2,12,447 కోట్ల ఆదాయం ఆర్జించింది. ఎల్ఐసీ మొత్తం ఆస్తుల విలువ 10.29 శాతం పెరిగి రూ.54,77,651 కోట్లకు చేరింది. 2024-25 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది మాసాల కాలంలో ఎల్ఐసీ లాభాలు 8.27 శాతం పెరిగి రూ.29,138 కోట్లుగా నమోదయ్యింది.

జాగల్ రెవెన్యూలో 69 శాతం వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఫిన్‌టెక్ కంపెనీ జాగల్ నికర లాభాలు 30 శాతం పెరిగి రూ.19.74 కోట్లకు చేరాయి. 2023-24 ఇదే క్యూ3లో రూ.15.22 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.199.51 కోట్లుగా ఉన్న రెవెన్యూ. గడిచిన క్యూ3లో 69 శాతం పెరిగి రూ.336.89 కోట్లుగా నమోదయ్యింది. ఇదే సమయంలో మొత్తం వ్యయం 72 శాతం పెరిగి రూ.314.15 కోట్లుగా చోటు చేసుకుంది.

ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లాభాల్లో 17 శాతం వృద్ధి

కోల్‌కత్తా : ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ 2024 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 17 శాతం వృద్ధితో రూ.239 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.203 కోట్ల లాభాలు ఆర్జించింది. 2024-25 డిసెంబర్ త్రైమాసికంలో సంస్థ మొత్తం ఆదాయం 19 శాతం పెరిగి రూ.785 కోట్లకు చేరింది. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ఆదాయపు పన్ను పరిమితి పెంచడం, తాజా ఆర్బీఐ ఎంపీసీ సమీక్షాలో కీలక వడ్డీ రేట్లను పావు శాతం తగ్గించడంతో గృహ రుణాలకు డిమాండ్ పెరగొచ్చని ఆ సంస్థ ఎండీ రిషి ఆనంద్ పేర్కొన్నారు.

ఇన్ఫోసిస్‌లో ట్రైనీలపై వేటు

బెంగళూరు : దేశంలోనే రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ వందలాది ట్రైనీ ఉద్యోగులపై వేటు వేసిందని సమాచారం. మైసూరు క్యాంపస్‌లో శిక్షణ పొందుతున్న దాదాపు 400 మందిని ఇంటికి పంపిస్తోందని తెలుస్తోంది. వరుసగా మూడు సార్లు అంచనా పరీక్షల్లో విఫలమైన కారణంగా వారిని తొలగిస్తున్నట్టు ఆ సంస్థ వర్గాలు పేర్కొనట్లు మీడియాలో రిపోర్టులు వస్తోన్నాయి. ఉన్నపళంగా సాయంత్రం ఆరు గంటల్లోపే ట్రైనీలంతా క్యాంపస్‌ను వదిలి వెళ్లాలని ఆదేశించినట్టు తెలుస్తోంది. కాగా.. ఎన్నో ఆశలతో అడుగుపెట్టిన తమను ఇన్ఫోసిస్ అత్యంత బాధాకరంగా తొలగిస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం. తమను కావాలనే ఫెయిల్ అయ్యేలా పరీక్షలను చాలా కఠినంగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖాతాదారుల భద్రత మరింత బలోపేతం

- ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ వెల్లడి

న్యూఢిల్లీ : ఖాతాదారుల భద్రతను బలోపేతం చేసేందుకు 14సి రియల్ టైమ్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ (ఏపీఐ)తో లైవ్ అవుతున్న మొదటి చెల్లింపుల బ్యాంకుగా తమ సంస్థ నిలిచిందని ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ తెలిపింది. కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ (ఏపీఐ) ద్వారా ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సి) నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్, సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో తమ వ్యవస్థలను విజయవంతంగా అనుసంధానించినట్టు పేర్కొంది. ఈ సేవలు అందిస్తోన్న నాలుగు బ్యాంక్‌ల్లో తమదొక్కటని తెలిపింది.

సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక ప్యాకేజీ

- ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ వెల్లడి



హైదరాబాద్ : సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ప్యాకేజీని పరిచయం చేసినట్టు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ తెలిపింది. ఇందులో అనుకూల మొబైల్ బ్యాంకింగ్ యాప్, కాంప్లిమెంటరీ హెల్త్‌కేర్ ప్రయోజనాలు, సైబర్ ఇన్సూరెన్స్‌తో సహా పలు ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంది. తమ మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లో సీనియర్ సిటిజన్ స్పెషల్స్' అనే ప్రత్యేక ఫీచర్‌ను ప్రవేశపెట్టినట్టు తెలిపింది. ఇందులో అనేక ప్రయోజనాలను పొందుపర్చామని ఆ బ్యాంక్ వెల్లడించింది.

ఎన్ఎస్ఈలో మాగెల్లానిక్ క్లౌడ్ లిస్టింగ్



ముంబయి : నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ)లో మాగెల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ లిస్టింగ్ అయ్యింది. ఇది సాంకేతిక రంగంలో అసాధారణమైన వృద్ధి, కంపెనీ అవిశ్రాంత ప్రయత్నాలకు నిదర్శనమని ఆ సంస్థ పేర్కొంది. ఇది తమకు కొత్త అధ్యాయంగా నిలవటంతో పాటుగా సాంకేతిక రంగంలో తమ స్థానాన్ని బలోపేతం చేసే ఒక చోదక శక్తిగా ఉంటుందని మాగెల్లానిక్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ, ఎండీ జోసెఫ్ సుధీర్ తుమ్మ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇది తమ ఆధిక్యతకు దోహదం చేయనుందన్నారు. ఈ సంస్థ ఐటీ, ఐటీ ఆధారిత సేవలు, డ్రోన్ తయారీలో ప్రత్యేకతలను కలిగి ఉంది.

ఎఐ సవాళ్లపై 'ఫోర్త్‌వర్స్' రౌండ్‌టేబుల్‌లో చర్చ

హైదరాబాద్ : గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) విలువ పెంపులో ఎఐ పాత్ర, రెండవ తరం ఎఐలో సవాళ్లు, అవకాశాలపై 'ఫోర్గ్‌వర్డ్స్' జీసీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించారు. దీన్ని హైదరాబాద్‌లో ఎఐ ఇంజనీరింగ్ సంస్థ గాలెంట్ నిర్వహించింది. మొత్తం 60 మంది జీసీసీ లీడర్లు, 12కి పైగా ఫార్చ్యూన్ 200, 25కి పైగా ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 5 లక్షలకుపైగా ఉద్యోగులను నిర్వహిస్తున్న వారు, ప్రధాన పరిశ్రమ రంగాలన్నింటినుంచి ఈ సమావేశంలో భాగమయ్యారని గాలెంట్ వర్గాలు తెలిపాయి. దీనికి కాగ్నిజెంట్ మాజీ సీఈఓ ఫ్రాన్సిస్కో డిసౌజా, థాట్‌లింక్స్ చీఫ్ సుబీత్ చాబ్రియా, గాలెంట్ సీఈఓ అశ్విన్ భరత్, ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ రెవెచర్ హాజరై ఎఐలోని అవకాశాలు, సవాళ్లపై మాట్లాడారు.

ఆదాయం వచ్చే పంటలకే ప్రోత్సాహం

- హార్టికల్చర్, ఆక్వాకు ప్రాధాన్యం
- పిడిఎస్ కోసం ప్రజలు తినే వెరైటీల సేద్యం
- టెక్నాలజీతో సాగు కొత్త పుంతలు
- వ్యవసాయశాఖలపై సిఎం సమీక్షలో నిర్ణయం



అమరావతి : రైతులకు ఆదాయం వచ్చే పంటలనే ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం 'అగ్రివాచ్'తో ఎప్పటికప్పుడు అధ్యయనం చేయించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని అధికారులను కోరింది. రైతులు ఇష్టానుసారం పంటలు సాగు చేస్తున్నారని, ఈ పాత పద్ధతులు మారాలని సూచించింది. ఉద్యానవన పంటలను, ప్రకృతి సేద్యాన్ని పెంచాలని ఆదేశించింది. వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటును తప్పనిసరిగా 20 శాతానికి పెంచాలని, రాబోయే ఐదేళ్లలో వృద్ధి రేటును 30 శాతానికి తీసికెళ్లాలని, అందుకనుగుణంగా ప్రణాళికలు, లక్ష్యాలు నిర్ణయించాలని కోరింది. వ్యవసాయ అనుబంధ రంగాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం సమీక్షించారు. ఆ వివరాలను వ్యవసాయ మంత్రి కె అచ్చెన్నాయుడు మీడియాకు వివరించారు... ప్రస్తుతం వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటు 15.86 శాతంగా ఉందని. ఎట్టి పరిస్థితుల్లో 20 శాతానికి తక్షణం పెంచాలన్నారు. వ్యవసాయ పంటల కంటే హార్టికల్చర్ పంటలపై రైతులకు ఆదాయం రావట్లేదన్నారు. '18 లక్షల హెక్టార్లలో హార్టికల్చర్ వలన స్థూల ఆదాయం 1.52 లక్షల కోట్లు కాగా, వ్యవసాయ పంటలు ఖరీఫ్, రబీ కలుపుకొని 52 లక్షల హెక్టార్ల సాగు ద్వారా 57 వేల కోట్ల ఆదాయం వస్తోంది. అందుకే పామాయిల్, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి వాటిని సర్కారు ప్రోత్సహిస్తుంది' అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. పామాయిల్ పరిశ్రమలను పిపిపి పద్ధతిలో నెలకొల్పుతామని. తక్షణం 50 వేల ఎకరాల్లో సూక్ష్మ సేద్యాన్ని అదనంగా ప్రవేశపెడతామన్నారు. సబ్సిడీలిస్తామని చెప్పారు. కుప్పంలో హార్టికల్చర్ పంటలను నిల్వ చేసేందుకు కూలర్లు ఏర్పాటు చేయడంతో. ఆ ప్రయోగం విజయవంతమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఈ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. 'అనంతపురంలో పైలెట్ ప్రాజెక్టు కింద హార్టికల్చర్ హబ్‌గా నిర్ణయించాం... అటువంటి వాటిని రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లాల వారీగా నిర్వహిస్తాం. హార్టికల్చర్ కోసం గ్రామీణ ఉపాధి హామీ నిధుల వాడకాన్ని రూ.200 కోట్ల వరకు పెంచుతాం. పురుగుమందులు, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించేందుకు ప్రకృతి సేద్యాన్ని పెద్ద ఎత్తున ప్రవేశపెడతాం. అందుకోసం అదనంగా కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తాం. ఒకప్పుడు ధాన్యం పండించిన రైతులు ధనవంతులుగా ఉండేవారు. ప్రస్తుతం పరిస్థితి రివర్స్ అయింది. హార్టికల్చర్ పంటలు పండించే రైతులు ధనవంతులవుతున్నారు. ఆక్వానూ ప్రోత్సహిస్తాం. తృణ ధాన్యాలను ప్రోత్సహిస్తాం. పిడిఎస్ బియ్యం రీసైక్లింగ్ అవుతోంది. అందుకోసం ప్రజలు ఏ రకాలను ఇష్టపడతారో వాటినే రైతులు పండించేలా చర్యలు చేపడతాం...' అని మంత్రి తెలిపారు.

కృష్ణానదిపై తొమ్మిది వంతెనలు



కేంద్రం వద్దకు రాష్ట్ర ప్రతిపాదనలు

అమరావతి : అమరావతి రాజధానికి అనుసంధానంగా కృష్ణానదిపై మొత్తం తొమ్మిది వంతెనలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అదే జరిగితే కృష్ణా, గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్, బాపట్ల జిల్లాలో కొంతభాగం కలిపి అతి పెద్దనగరంగా అమరావతి రూపొందుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అమరావతి కొత్త రైల్వేలైన్‌తో సమానంగా వీటిని కూడా పూర్తిచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. దీనిని దృష్టిలో ఉంచుకురనే ఈ వంతెనలకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పంపినట్లు తెలిసింది.

ఎక్కడెక్కడ...!

ప్రసుతం కృష్ణానదిపై కృష్ణా, గుంటూరు జిల్లాల మధ్యలో ప్రకాశం బ్యారేజీ, కనకదుర్గ వారధి ఉన్నాయి. కృష్ణా, బాపట్ల జిల్లాలను కలుపుతూ పెనుమూడి వారధి ఉంది. వీటికితోడు త్వరలో రాజధానిలో నుండి వెళ్లే పశ్చిమ జాతీయ రహదారి వంతెన అందుబాటులోకి రానుంది. ఇవి కాకుండా మరో ఆరు వంతెనలు ఏర్పాటు చేయనున్నారు. ఔటర్‌రింగురోడ్డుకు అనుసంధానంగా అమరావతి పశ్చిమ ప్రాంతంలో అమరావతి, మున్నలూరు మధ్య అతిపెద్ద వంతెన నిర్మించనున్నారు. వైకుంఠపురం కేతనకొండ మధ్యలో ఇన్నర్‌రింగురోడ్డుపై మరో వంతెన నిర్మిస్తారు. ఉద్దండ్రాయునిపాలెం, ఇబ్రహీంపట్నం మధ్య రాజధాని ఐకానిక్ బ్రిడ్జి కట్టనున్నారు. వీటితోపాటు వెంకటపాలెం, సూరాయపాలెం మధ్యలో పశ్చిమ జాతీయ రహదారి వంతెన పూర్తవుతోంది. మొత్తం నాలుగు వంతెనలు అమరావతి నూతన నగరంతో కలిసే విధంగా నిర్మించనున్నారు. ఇవి కాకుండా రాజధాని తూర్పుభాగంలో పెనమలూరు మండలం చోడవరం గుంటూరు జిల్లా రామచంద్రాపురం దగ్గర్లో ఇన్నర్‌రింగురోడ్డు వంతెన కట్టనున్నారు. కృష్ణా జిల్లా కాసరనేనివారిపాలెం గుంటూరు జిల్లా పెదకొండూరు మధ్య తూర్పు జాతీయ రహదారి బ్రిడ్జి రానుంది. వల్లూరుపాలెం మున్నంగి మధ్యలో జాతీయ రహదారి వస్తుంది. వీటికి దిగువలో పెనుమూడి వారధి కూడా ఉంది. కృష్ణానదిపై కొత్తగా నిర్మించే వంతెనలన్నీ ఒక్కోదానికి 10 లేదా 15 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండనుంది. దీంతో ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం చెబుతోంది.

కృష్ణానదిలో పర్యాటకానికి ప్రణాళిక

కొత్తగా నిర్మించబోయే వంతెనలతోపాటు ఒకటీ రెండు బ్యారేజీలు నిర్మించడం ద్వారా నీటిని నిల్వచేసి కృష్ణానదిలో వాటర్ ఎమ్యూజ్‌మెంట్ ఏర్పాటు చేయాలంటూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా విడుదల చేసిన విజన్ 2020-21 డాక్యుమెంటులో ప్రస్తావించారు. దీనిలో భాగంగానే ప్రకాశం బ్యారేజీ నుండి అటు కృష్ణాజిల్లా(ప్రస్తుత ఎన్‌టిఆర్), గుంటూరు జిల్లావైపు తాడేపల్లి దగ్గర ట్రైనింగ్ వాల్స్ నిర్మించి పర్యాటకం, నీటిలో బోటు షికార్లు ఏర్పాటు చేయాలనేది గతంలో ఉన్న ప్లాను. దీన్ని ప్రస్తుతం అమలు చేసేందుకు వీలుగా ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు రిటైనింగ్ వాల్స్ చేపడుతున్నారు.

ఎన్‌టిఆర్ జిల్లావైపు గోడ నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యింది. గుంటూరు జిల్లావైపు నిర్మాణానికి ఇటీవల రూ.294 కోట్లు కేటాయించారు. దీనిలో భాగంగానే పెదపులిపాక సమీపంలో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలనేది గత ప్లాను. ఇటీవల ఇచ్చిన మాస్టర్‌ప్లానులో దీన్ని కూడా చూపించారు.

స్వర్ణాంధ్ర 2047కు చేయూత

నీతిఆయోగ్ వైస్‌ఛైర్మన్‌ను కోరిన చంద్రబాబు



అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు చేయూతనందించాలని నీతిఆయోగ్ వైస్ ఛైర్మన్ సుమన్ భేరీని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. రాష్ట్ర సచివాలయానికి నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ శుక్రవారం వచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో ఆయన భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో అభివృద్ధికి ఉన్న అవకాశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు. ఆవిష్కరణలకు సాంకేతికత అందించడంతో పాటు నూతన విధానాల అమలుకు తోడ్పాటు ఇవ్వాలని నీతిఆయోగ్‌ను కోరారు. ప్రతి ఏటా 15 శాతం వృద్ధిరేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను నెలకొల్పడం, తద్వారా 42 వేల డాలర్ల తలసరి ఆదాయాన్ని చేరుకునేలా ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధనకు నీతి ఆయోగ్ సహకారం అవసరమని చెప్పారు. ఆర్థిక, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు, సుస్థిరత ప్రధానాంశాలుగా స్వర్ణాంధ్ర 2047పై దృష్టి పెట్టిన్లు సిఎం తెలిపారు. మానవాభివృద్ధి ఉత్తమ పాలన అంశాల్లో గ్లోబల్ లీడర్‌గా ఎపిని తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో రాష్ట్రం కొన్ని సవాళ్లను ఎదుర్కుంటోందని, విభజన వల్ల ఆర్థిక వివాదాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రోత్ ఇంజన్ లాంటి హైదరాబాద్‌ను కోల్పోవడం, ఎపి పూర్తిగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రం కావడంతోపాటు గత ఐదేళ్లలో మూలధన వ్యయంపై నిర్లక్ష్యం వల్ల మౌలిక వసతులు కల్పించకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని వివరించారు.

మూడు నెలలకు ఒకసారి సమీక్షించండి

దేశంలో నాలుగు గ్రోత్ హబ్‌లలో ఒకటిగా ఉన్న విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌తోపాటు, తిరుపతి అమరావతిని రీజినల్ గ్రోత్ హబ్‌లుగా మార్చేందుకు నీతి ఆయోగ్ సహకారం అందించాలని కోరారు. బ్లూఎకానమీ, గ్రీన్ హైడ్రోజన్, ఎఐ అభివృద్ధిని గ్రోత్ ఇంజన్‌గా గుర్తించామని అన్నారు. వీటిపై మూడు నెలలకు ఒకసారి సమీక్షించాలని నీతిఆయోగ్‌ను సిఎం కోరారు. ఎపి తీసుకున్న కీలక కార్యక్రమాలైన నదుల అనుసంధానం, పి4 విధానం ద్వారా పేదరిక నిర్మూలన, 2047 విజన్‌లో పది ప్రధాన సూత్రాల అమలుకు నీతిఆయోగ్ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మూడు సీపోర్టులు, మూడు ఎయిర్‌పోర్టులు ఉన్న తిరుపతి చెన్నై, నెల్లూరును ట్రైసిటీగా తీర్చిదిద్దితే ఆ ప్రాంతం అభివృద్ధిలో దూసుకు వెళుతుందని సూచించారు . అనంతరం నీతిఆయోగ్ వైస్‌ఛైర్మన్ సుమన్ భేరీ మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 సాధనలో ఎపి మోడల్ రాష్ట్రంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రానికి రాష్ట్రానికి ఇది అనుకూల సమయమని, అభివృద్ధికి ఎంతో ఆస్కారం ఉందని, అందులో నీతి ఆయోగ్ భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటుందని సుమన్‌భేరీ పేర్కొన్నారు. సచివాలయానికి తొలిసారి వచ్చిన సుమన్‌భేరీకి సిఎం ఘనస్వాగతం పలకడంతో పాటు సమావేశం ముగిసిన అనంతరం కారువద్దకు వచ్చి వీడ్కోలు పలికారు.

షాక్ కొడుతున్న స్మార్ట్ మీటర్లు

- పాత మీటర్ ఉన్నప్పుడు రూ.3,452
- స్మార్ట్ మీటర్ బిగించాక రూ. 41,650
- బిల్లును చూసి ఖంగుతిన్న వెల్డింగ్ షాపు నిర్వాహకుడు

కర్నూలు : కర్నూలు జిల్లా తుగ్గలి మండల కేంద్రంలో చిన్న వెల్డింగ్ షాపుకు స్మార్ట్ మీటరు బిగించిన తర్వాత మొదటి బిల్లు రూ. 24 వేలు, రెండో నెల విద్యుత్ బిల్లు రూ.41,650 వచ్చింది. ఈ బిల్లును చూసి షాపు నిర్వాహకుడు కృష్ణ ఖంగుతిన్నాడు. ఆయన స్వగ్రామం పత్తికొండ మండలం నరశ్యామల గ్రామం. పది సంవత్సరాల క్రితం బతుకు తెరువు కోసం తుగ్గలి మండల కేంద్రానికి వచ్చారు. చిన్న వెల్డింగ్ షాప్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. షాపునకు ప్రతి నెలా రూ. మూడు వేల నుండి రూ. ఐదు వేల లోపు కరెంటు బిల్లు వచ్చేది. గతేడాది 2024 జులైలో రూ.3,800, నవంబర్‌లో రూ.3,452 బిల్లు వచ్చింది. డిసెంబర్‌లో స్మార్ట్ మీటర్ బిగించిన తర్వాత మొదటి బిల్లు రూ. 24 వేలు వచ్చిందని విద్యుత్ అధికారులు కృష్ణకు తెలిపారు. అయితే, బిల్లు మాత్రం ఇవ్వలేదు. ఇంత బిల్లు కట్టలేనని అధికారులకు ఆయన చెప్పడంతో రూ.10 వేలు కట్టించుకున్నారు. ఈ నెల రెండవ తేదీన విద్యుత్ బిల్లు రూ. 41,650 ఇచ్చారు.357 యూనిట్లకు అన్ని కలిపి రూ.41,650 బిల్లు వచ్చింది. ఈ బిల్లులో ఎనర్జీ ఛార్జీ రూ. 28,186, ఫిక్స్‌డ్ ఛార్జీ రూ.1050, కస్టమర్ ఛార్జీ రూ.45, ఎలక్ట్రిసిటీ డ్యూటీ రూ.357, ఎఫ్‌పిపిసిఎ (2022-06) రూ.401, ఎఫ్‌పిపిసిఎ (2023-05) రూ. 193, ఎఫ్‌పిపిసిఎ (2025-01) రూ. 747, ఇంట్రెస్ట్ అన్ డీడ్ రూ. 2.20, సర్ ఛార్జీ రూ. 150, ట్రూ అప్ ఛార్జీ రూ.94.91 ఇలా అన్ని కలిపి రూ. 41,650 బిల్లు వేశారు. బిల్లు ఇచ్చిన మరుసటి రోజే విద్యుత్ కనెక్షన్‌ను అధికారులు తొలగించారు. నెల అంతా కష్టపడి పని చేసినా తనకు 40 వేల రూపాయలు ఆదాయం రాదని, ఈ కరెంటు బిల్లు తాను కట్టలేనని షాప్ నిర్వాహకుడు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజుల నుండి పని లేక ఖాళీగా ఉన్నానని, స్మార్ట్ మీటర్ తొలగించి పాత మీటర్‌నే బిగించాలని అధికారులను కోరుతున్నారు.

కెపాసిటర్ ఉండడం వల్లే అధిక బిల్లు

వెల్డింగ్ షాప్‌లో కెపాసిటర్ హెవీ పెట్టుకోవడం వల్ల బిల్లు ఎక్కువగా వచ్చింది. మోటర్ ఆఫ్ చేసిన తర్వాత కెపాసిటర్ కూడా ఆఫ్ చేయాలి. అలా ఆఫ్ చేయని పక్షాన కరెంట్ రన్ అవుతూనే ఉంటుంది. అందువల్ల కరెంటు బిల్లు ఎక్కువగా వచ్చింది. బిల్లు కట్టాల్సిందే. కరెంట్ బిల్లులు ఎక్కువగా రాకుండా విద్యుత్ ఎలా వినియోగించుకోవాలో స్మార్ట్ మీటర్లు బిగించేటప్పుడే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

\- తుగ్గలి విద్యుత్ శాఖ ఏఈ మహేశ్వర్ రెడ్డి

పోలీసుల విచారణకు రామ్‌గోపాల్‌వర్మ

ఒంగోలు: సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోల మార్ఫింగ్ కేసులో దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ ఎట్టకేలకు శుక్రవారం పోలీసుల విచారణకు హాజరయ్యారు. ప్రకాశం జిల్లా ఒంగోలు రూరల్ పోలీసు స్టేషన్‌లో సిఐ శ్రీకాంత్ విచారణ చేపట్టారు. గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, లోకేష్, పవన్ వ్యక్తిత్వాలను కించపరిచేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓ టిడిపి కార్యకర్త మద్దిపాడు పోలీసుస్టేషన్‌లో వర్మపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా గతంలో హైదరాబాద్‌కు వెళ్లి నోటీసులు ఇచ్చినా రామ్‌గోపాల్‌వర్మ గైర్హాజరయ్యారు. దీంతో ఆయన్ను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా కొన్నాళ్లపాటు అజ్ఞాతంలోకి వెళ్లారు. హైదరాబాద్‌లోని ఆయన ఇంటి వద్ద పోలీసులు నిఘా పెట్టారు. అయితే, వర్మ కోర్టును ఆశ్రయించిన బెయిల్ పొందారు. కోర్టు ఆయనకు బెయిల్ ఇవ్వడంతోపాటు విచారణకు సహకరించాలని సూచించింది. ఈ నేపథ్యంలో మరోసారి పోలీసులు నోటీసులు ఇవ్వడంతో న్యాయవాదితో కలిసి రామ్‌గోపాల్‌వర్మ విచారణకు హాజరయ్యారు. విచారణకు ముందు వెల్లంపల్లిలో ఓ హోటల్ వర్మను వైసిపి నేతలు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కలిసి మంతనాలు జరిపారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు సమాచారం.

మాజీ ఎంపి ఎంవివికి ఇడి షాక్

రూ.42.03 కోట్ల ఆస్తులు తాత్కాలిక జప్తు

విజయవాడ : వైసిపి విశాఖ మాజీ ఎంపి ఎంవివి.సత్యనారాయణకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) షాక్ ఇచ్చింది. హయగ్రీవా ఫామ్స్‌కు చెందిన రూ.42.03 కోట్ల ఆస్తులను తాత్కాలికంగా శుక్రవారం జప్తు చేసింది. ఇందులో 14 స్థిరాస్తులు, రూ.2.71 కోట్ల విలువైన ఆరు చరాస్తులు ఉన్నాయి. విశాఖ నగరంలోని ఎండాడలోగల హయగ్రీవ ప్రాజెక్టుకు చెందిన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా లాక్కొన్నారని గతేడాది జూన్ 22న చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి ఆరిలోవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి గతేడాది అక్టోబర్‌లో ఎంవివి.సత్యనారాయణ, ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావు (జివి) ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించింది. ఈ భూముల అమ్మకాల్లో ఎంవివి బిల్డర్స్, మెస్సర్స్ హయగ్రీవా ఇన్‌ఫ్రా టెక్ ప్రాజెక్ట్సు లిమిటెడ్, గద్దె బ్రహ్మాజీలు భాగస్వాములై దాదాపు రూ.150 కోట్లు ఆర్జించి నట్లు గుర్తించి చర్యలకు ఉపక్రమించింది.

ఇండ్లు ఖాళీ చేయాలని ఒత్తిడి

- పూర్తిస్థాయి పరిహారం ఇవ్వాలి : చర్లగూడెం రిజర్వాయర్ ముంపు గ్రామాల బాధితుల ఆవేదన
- ఇప్పటికిప్పుడే ఖాళీ చేయాలంటే ఎలా?
- పెట్రోల్, పురుగుల మందుల డబ్బాలతో నిరసన



నవతెలంగాణ- మర్రిగూడ

తమకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకముందే ఇండ్లు ఖాళీ చేయాలంటే తమ పరిస్థితి ఏంటని నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం చర్లగూడ రిజర్వాయర్ ముంపు గ్రామాల బాధితులు శుక్రవారం పనులను అడ్డుకున్నారు. పెట్రోలు, పురుగుల మందు డబ్బాలు పట్టుకుని ఆందోళన చేశారు. అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం గ్రామాన్ని ఈ నెల 10వ తేదీ లోపు ఖాళీ చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ స్తంభాలను కూల్చేసి రాత్రి సమయంలో కరెంట్ కట్ చేస్తున్నారని, అంధకారంలో ఉంటున్నామని చెప్పారు. 6వ తేదీన గ్రామాన్ని ఖాళీ చేసే కుటుంబానికి రూ.30వేలు, 10వ తేదీ లోపు ఖాళీ చేస్తే రూ.20వేలు ఇస్తామని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10వ తేదీ తర్వాత ఖాళీ చేస్తే ఎలాంటి పరిహారమూ ఇవ్వబోమని, తమకెలాంటి సంబంధం లేదని అధికారులు బెదిరిస్తున్నారని, దాంతో భయపడి కొంతమంది గ్రామాన్ని ఖాళీ చేస్తున్నారని బాధితులు తెలిపారు. ఎలాంటి నోటీసులూ అందజేయకుండా అర్ధాంతరంగా ఖాళీ చేయాలనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో 289 మందికి ఇండ్ల ప్లాట్లను చింతపల్లి మండల కేంద్రంలో కేటాయించారని, ఇంకా 35 మందికి కేటాయించలేదని, 15 మందికి ఆర్ఎన్ఆర్ ప్యాకేజీ వివరించారు. కానీ, కొందరిని మచ్చిక చేసుకుని వారికి కొంత సొమ్ము ముట్టజెప్పి మాలో మాకే గొడవలు పెట్టేందుకు అధికారులు, కాంట్రాక్టర్లు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పూర్తిస్థాయిలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చేవరకు ఖాళీ చేసేది లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వారితో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.